Telugu/తెలుగు

सत्यमेव जयते

# జాతీయ విద్యా విధానం 2020

## విద్యా మంత్రిత్వశాఖ

## భారత ప్రభుత్వం

| అధ్యాయం | విషయం | పేజి నెం. |
|---|---|---|
| | ఉపోద్ఘాతం | 3 |
| | **Iవ భాగం : పాఠశాల విద్య** | |
| 1 | ప్రారంభ బాల్య సంరక్షణ, విద్య: అభ్యాసానికి పునాది | 8 |
| 2 | పునాదిపూర్వక అక్షరాస్యత, సంఖ్యా జ్ఞానం : అభ్యాసానికి ముందస్తుగా అవసరమైనది | 10 |
| 3 | మధ్యలో పాఠశాల మానేసిన పిల్లలసంఖ్య(డ్రాపౌట్ రేట్)ను తగ్గించడం, విద్యను అన్ని స్థాయిల్లో అందరికీ అందుబాటులోకి తీసుకురావడం | 12 |
| 4 | పాఠశాలలో పాఠ్యప్రణాళిక, బోధనాశాస్త్రం: చదువు తప్పనిసరిగా సమగ్రంగా, ఏకీకృతంగా, ఆనందదాయకంగా, ఆసక్తికరంగా వుండాలి | 14 |
| 5 | ఉపాధ్యాయులు | 27 |
| 6 | నిష్పక్షపాత, సమ్మిళిత విద్య: అందరికీ విద్య | 33 |
| 7 | పాఠశాల సముదాయాల ద్వారా సమర్థవంతమైన వనరులు, ప్రభావశీల పాలన | 39 |
| 8 | పాఠశాల విద్యకు ప్రామాణికత నిర్ణయం, అధికారిక గుర్తింపు | 42 |
| | **IIవ భాగం : ఉన్నత విద్య** | |
| 9 | నాణ్యమైన విశ్వవిద్యాలయాలు, కళాశాలలు: భారతీయ ఉన్నత విద్యా వ్యవస్థకు ఒక కొత్త ముందుచూపు, దృక్పథం | 45 |
| 10 | సంస్థాగత పునర్నిర్మాణం, ఏకీకరణ | 47 |
| 11 | మరింత సమగ్రమైన, బహుశాస్త్ర విషయ (మల్టీడిసిప్లినరీ) విద్యవైపు | 50 |
| 12 | ఉత్తమ అభ్యాస వాతావరణాలు, విద్యార్థులకు మద్దతు | 53 |
| 13 | ప్రేరణాత్మక, శక్తివంత, సమర్థవంతమైన ఉపాధ్యాయ వర్గం | 56 |
| 14 | ఉన్నత విద్యలో నిష్పాక్షికత, సమ్మిళితత్వం | 58 |
| 15 | ఉపాధ్యాయ విద్య | 59 |
| 16 | వృత్తి విద్య నూతన భావన | 61 |

| | | |
|---|---|---|
| 17 | నూతన జాతీయ పరిశోధనా ఫౌండేషన్ ద్వారా అన్ని క్షేత్రాలలో నాణ్యమైన విద్యా పరిశోధనకు ప్రేరణ | 63 |
| 18 | ఉన్నత విద్య క్రమబద్ధీకరణ వ్యవస్థను మార్చడం | 66 |
| 19 | ఉన్నత విద్యాసంస్థల కోసం సమర్ధవంతమైన పాలన, నాయకత్వం | 69 |
| | **IIIవ భాగం : దృష్టి పెట్టాల్సిన ఇతర ముఖ్యాంశాలు** | |
| 20 | వృత్తిపరమైన విద్య | 70 |
| 21 | వయోజన విద్య, జీవన పర్యంతం నేర్చుకోవడం | 72 |
| 22 | భారతీయ భాషలను, కళలను, సంస్కృతిని పెంపొందించడం | 75 |
| 23 | సాంకేతిక పరిజ్ఞాన వినియోగం, అనుసంధానం | 80 |
| 24 | ఆన్‌లైన్, డిజిటల్ విద్య: సాంకేతిక పరిజ్ఞానాన్ని సమరీతిలో వినియోగిం చేలా చూడటం | 83 |
| | **IVవ భాగం: ఆచరణ** | |
| 25 | సెంట్రల్ అడ్వైసరీ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ను బలోపేతం చేయడం | 86 |
| 26 | ఆర్థిక పెట్టుబడి (ఫైనాన్సింగ్) : అందుబాటులో అందరికీ నాణ్యమైన విద్య | 86 |
| 27 | అమలు | 88 |
| | **ఉపయోగించిన సంక్షిప్తాక్షరాల జాబితా** | 90 |

## ఉపోద్ఘాతం

సంపూర్ణ మానవ సామర్థ్యాన్ని సాధించేందుకు, నిష్పాక్షికమైన, న్యాయబద్ధమైన సమాజాన్ని స్థాపించేందుకు, జాతీయ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లేందుకు విద్యే మౌలికమైనది. భారతదేశ నిరంతర ప్రగతికి; అలాగే ఆర్థికాభివృద్ధి, సామాజిక న్యాయం, సమానత్వం, వైజ్ఞానిక ఉన్నతి, జాతీయ సమైక్యత, సంస్కృతి పరిరక్షణల రీత్యా ప్రపంచ వేదిక మీద నాయకత్వం వహించేందుకు గాను నాణ్యమైన విద్య అందరికీ అందుబాటులో వుండేలా చూడటం చాలా ముఖ్యమైన అంశం. వ్యక్తి, సమాజ, దేశ, ప్రపంచ శ్రేయస్సు కోసం మన దేశ సుసంపన్న సామర్థ్యాలను, వనరులను అభివృద్ధిపరచుకుంటూ ముందుకువెళ్లేందుకు విశ్వజనీన, సర్వశ్రేష్ఠ విద్యే ఉత్తమమైన మార్గం. వచ్చే దశాబ్దం నాటికి భారతదేశం ప్రపంచంలోనే అత్యధిక యువజన జనాభా వున్న దేశంగా మారుతుంది. వారికి అత్యంత నాణ్యమైన విద్యావకాశాలు కల్పించడం మన దేశ భవిష్యత్తును నిర్దేశిస్తుంది.

నిరంతర అభివృద్ధి కోసం భారతదేశం 2015లో రూపొందించుకున్న 2030 ఎజెండా లక్ష్యం-4 (ఎస్‌డిజి4)లో ప్రపంచ విద్యాభివృద్ధి ఎజెండా ప్రతిబింబించింది. 2030 నాటికి సమ్మిళిత, నిష్పాక్షిక నాణ్యమైన విద్యను అందుబాటులోకి తీసుకురావడం, అందరికీ జీవితపర్యంతం నేర్చుకునే అవకాశాలను కల్పించడం దీని ఉద్దేశం. నేర్చుకోవడానికి మద్దతును, ప్రోత్సాహాన్ని అందించే మహత్తరమైన ధ్యేయాన్ని సాధించేందుకు గాను మొత్తం విద్యా వ్యవస్థను పునర్వ్యవస్థీకరించాలి. తద్వారా 2030 ఎజెండాలోని సంక్లిష్టమైన టార్గెట్లను, లక్ష్యాలను, నిలకడతో కూడిన అభివృద్ధి లక్ష్యాలను (సస్టైనబుల్ డెవెలప్మెంట్ గోల్స్- ఎస్ డి జి ) సాధించవచ్చు.

జ్ఞానంలో ప్రపంచమంతా వేగంగా మార్పులకు గురవుతోంది. బిగ్ డాటా, మెషిన్ లెర్నింగ్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ వంటి రంగాలలో వస్తున్న ప్రగతి కారణంగా ప్రపంచవ్యాప్తంగా అంతగా నైపుణ్యం అవసరం లేని ఉద్యోగాలను అనేక యంత్రాలే నిర్వహించవచ్చు. అయితే ప్రత్యేకించి గణితం, కంప్యూటర్ సైన్స్, డాటా సైన్స్ ల విషయంలో మాత్రం విజ్ఞాన శాస్త్రాలు, సామాజిక శాస్త్రాలు, మానవీయ శాస్త్రాలు, బహుశాస్త్ర విషయ సామర్థ్యాలతో కలగలసి నైపుణ్యంతో కూడిన ఉద్యోగాల ఆవశ్యకత చాలా పెరుగుతోంది. వాతావరణ మార్పు, పెరుగుతున్న కాలుష్యం, తరుగుతున్న ప్రకృతి వనరుల కారణంగా ప్రపంచ ఇంధన, నీటి, ఆహార, పారిశుధ్య అవసరాలను ఎలా తీర్చాలి అనే విషయంలో గణనీయమైన మార్పులు చోటుచేసుకుంటున్నాయి. తత్ఫలితంగా కూడా ముఖ్యంగా జీవశాస్త్రం, రసాయన శాస్త్రం, భౌతికశాస్త్రం, వ్యవసాయం, వాతావరణ విజ్ఞానం, సామాజిక శాస్త్రం రంగాలలో నూతన నైపుణ్యంతో కూడిన శ్రామిక శక్తి అవసరం ఎక్కువవుతోంది. అంటువ్యాధులు, మహమ్మారులు ప్రబలిపోతున్నందు వల్ల అంటువ్యాధుల యాజమాన్యం విషయంలో పరస్పర సహకారంతో కూడిన పరిశోధనలు, రోగనిరోధక టీకాలు, పెరుగుతున్న సామాజిక సమస్యలు మొదలైనవాటి కారణంగా బహుశాస్త్ర విషయాలతో కూడిన విద్య ఆవశ్యకత ఎక్కువవుతోంది. భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా, ప్రపంచంలోని మూడు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా ఎదుగుతున్న క్రమంలో మానవ విజ్ఞాన శాస్త్రాలకు, కళలకు ఎంతో డిమాండ్ ఏర్పడుతోంది.

నిజానికి వేగంగా మారుతున్న ఉపాధి రంగం, ప్రపంచ జీవావరణ వ్యవస్థల వల్ల పిల్లలు కేవలం నేర్చుకుంటే సరిపోదు, ఎలా నేర్చుకోవాలో అనే దానిని కూడా నేర్చుకోవాల్సి వుంటుందనేది అంతకంతకూ స్పష్టమవుతోంది. అందువల్ల విద్య తక్కువ కంటెంట్‌తో, తార్కికంగా ఎలా ఆలోచించాలి, సమస్యలను ఎలా పరిష్కరించాలి, సృజనాత్మకంగా ఎలా వుండాలి, బహుశాస్త్ర విషయాలను ఎలా అలవర్చుకోవాలి, పరిశోధనాత్మకంగా ఎలా వుండాలి, మారుతున్న రంగాలలో నూతన వస్తువును ఎలా అవగాహన చేసుకోవాలి, ఎలా అలవర్చుకోవాలి అనే దిశలో ఎక్కువగా ముందుకు సాగాలి. బోధనాశాస్త్రం విద్యను మరింత అనుభవసహితంగా, సమగ్రంగా, సంఘటితంగా, జిజ్ఞాసను రేకెత్తించేదిగా, శోధనాత్మకంగా, నేర్చుకునే వ్యక్తి కేంద్రంగా, చర్చలపై ఆధారపడేదిగా, సులభమయ్యేదిగా అదే

సమయంలో ఆనందదాయకంగా వుండాలి. పాఠ్యప్రణాళికలో నేర్చుకునేవారి అన్ని రకాల సామర్థ్యాలను పెంపొందించేందుకు గాను సైన్సు, గణిత శాస్త్రాలతో పాటు ప్రాథమిక కళలు, వృత్తి నైపుణ్యాలు, మానవ విజ్ఞాన శాస్త్రాలు, ఆటలు, క్రీడలు, ఫిట్‌నెస్, భాషలు, సాహిత్యం, సంస్కృతి, విలువలు మొదలైనవాటిని చేర్చాలి; విద్యను సమగ్రమైనదిగా, ఉపయుక్తమైనదిగా, నేర్చుకునేవారి అవసరాలను నెరవేర్చేదిగా; అలాగే వారి వ్యక్తిత్వాన్ని పెంపొందించేదిగా, వారిలో నైతిక విలువలు, హేతుబద్ధత, దయ, సంరక్షించే గుణం పెంపొందించేదిగా, అదేసమయంలో వారిని ఉద్యోగాలకోసం యోగ్యులుగా, ఉపయుక్తమైన వారిగా సంసిద్ధుల్ని చేసేదిగా వుండాలి.

చదువు నేర్చుకోవడం వల్ల ఒనగూడుతున్న ప్రస్తుత స్థితికీ- అసలు ఏం కావాలి అనే దానికీ మధ్య - ప్రారంభ బాల్య సంరక్షణ, విద్య మొదలుకుని ఉన్నత విద్య వరకు భారీ సంస్కరణలు చేపడుతూ అత్యంత నాణ్యతను, సమానతను, సమగ్రతనూ తీసుకొస్తూ తప్పనిసరిగా ఏ అగాధం లేకుండా చూడాలి.

2040 నాటికి భారతదేశం కోసం సామాజిక, ఆర్థిక నేపథ్యాలతో నిమిత్తం లేకుండా విద్యార్థులందరికీ అత్యంత నాణ్యమైన విద్యను సమానంగా అందుబాటులోకి తెచ్చేవిధంగా అమాధ్యమికమైన విద్యావిధానాన్ని లక్ష్యంగా పెట్టుకోవాలి.

21వ శతాబ్దంలో జాతీయ విద్యావిధానం 2020 తొలి విద్యావిధానం. ఇది మన దేశంలో పెరుగుతున్న అనేక అభివృద్ధి అవసరాలను నెరవేర్చడం దీని లక్ష్యం. ఈ విధానం భారతదేశపు సంప్రదాయాలను, విలువలను ఆధారంగా చేసుకుంటూనే ఎస్‌డిజి-4 సహా క్రమబద్ధీకరించడం, నిర్వహించడంతోపాటు అభిలషణీయమైన లక్ష్యాలతో సంస్కరించి పునర్వ్యవస్థీకరించాలని ప్రతిపాదిస్తోంది. జాతీయ విద్యావిధానం ప్రతి వ్యక్తిలోని సృజనాత్మక సామర్థ్యాలను పెంపొందించడంపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తుంది. విద్య గ్రహణ సామర్థ్యాలను, అక్షరాస్యతకు, సంఖ్యాశాస్త్రానికి సంబంధించిన పునాది సామర్థ్యాలను, విమర్శనాత్మకంగా ఆలోచించడం, సమస్యలను పరిష్కరించడం మొదలైనవి మాత్రమే కాకుండా సామాజిక, నైతిక, భావోద్వేగపూరితమైన సామర్థ్యాలను, మనోవైఖరులను పెంపొందించడం అనే సూత్రం పై కూడా ఆధారపడింది.

ప్రాచీన, సనాతన భారతీయ జ్ఞాన పరంపర, ఆలోచన ఈ విద్యావిధానానికి మార్గనిర్దేశనం చేస్తుంది. భారతీయ ఆలోచనాధార జ్ఞానం, తెలివి, సత్యాలను ఎప్పుడూ పరిగణనలోకి తీసుకుంటూ, తాత్వికతను అత్యున్నత మానవ గమ్యంగా చేసుకుంటూ వచ్చింది. ప్రాచీన భారతదేశంలో విద్య లక్ష్యం కేవలం జ్ఞాన సముపార్జనకు తద్వారా ప్రాపంచిక జీవనానికి, లేదా పాఠశాల అనంతర జీవితానికి సంసిద్ధం చేయడం మాత్రమే కాకుండా పరిపూర్ణమైన జ్ఞానసాధనకు, స్వీయ ముక్తికి ఉద్దేశించబడింది. తక్షశిల, నలంద, విక్రమసింహ, వల్లభి వంటి ప్రపంచ స్థాయి విద్యాసంస్థలు బహుశాస్త్ర విషయ బోధనలో, పరిశోధనల్లో అత్యున్నతమైన ప్రమాణాలు నెలకొల్పి వివిధ దేశాల, విభిన్న నేపథ్యాల మేధావులకు, విద్యార్థులకు జ్ఞానాన్ని అందించాయి. భారతీయ విద్యావ్యవస్థ చరకుడు, శుశ్రూతుడు, ఆర్యభట్ట, వరహామిహిరుడు, భాస్కరాచార్యులు, బ్రహ్మగుప్త, చాణక్యుడు, చక్రపాణి దత్త, మాధవ, పాణిని, పతంజలి, నాగార్జునుడు, గౌతముడు, పింగళ, శంకరదేవ్, మైత్రేయ, గార్గి, తిరువళ్లువార్ వంటి ఎందరో మహత్తర మేధావులను సృష్టించింది. వాళ్లు గణితశాస్త్రం, ఖగోళశాస్త్రం, లోహశోధనశాస్త్రం, వైద్యవిజ్ఞానం, శస్త్రచికిత్స, సివిల్ ఇంజనీరింగ్, భవన నిర్మాణం, నౌకా నిర్మాణం, నౌకాయానం, యోగా, లలిత కళలు, చదరంగం వంటి వైవిధ్య భరితమైన అనేక రంగాలలో ప్రపంచ విజ్ఞానాన్ని పరిపుష్టం చేశారు. భారతీయ సంస్కృతి, తాత్వికత ప్రభావం ప్రపంచం మీద అపారంగా వుంది. ప్రపంచ వారసత్వాన్ని సుసంపన్నం చేసిన వీటిని ముందు తరాల కోసం కేవలం సంరక్షించడమే కాకుండా మన విద్యా విధానం ద్వారా పరిశోధించి, మెరుగుపరిచి, నూతన వినియోగం లోకి తీసుకురావాల్సిన ఆవశ్యకత వుంది.

విద్యా వ్యవస్థ మౌలిక సంస్కరణల్లో ఉపాధ్యాయుడు తప్పనిసరిగా కేంద్ర బిందువుగా వుండాలి. అన్ని స్థాయిల్లోనూ అత్యంత గౌరవనీయులైనవారిగా, సమాజానికి ఎంతో అవసరమైనవారిగా వారిని ప్రతిష్టించాలి. ఎందుకంటే భావి భారత పౌరులను నిజంగా తీర్చిదిద్దేది వారే. ఉపాధ్యాయులకు సాధికారత కల్పించేందుకు సాధ్యమైన అన్ని చర్యలూ చేపట్టాలి, వారు తమ ఉద్యోగాన్ని సాధ్యమైనంత సమర్థవంతంగా నిర్వహించేలా సహకారం అందించాలి. నూతన విద్యా విధానం- నాణ్యత, జవాబుదారీతనం తాలూకు ప్రాథమిక అంశాలకు చోటు కల్పిస్తూనే, అన్ని స్థాయిల్లో అత్యంత తెలివైనవారు బోధనా వృత్తిలో ప్రవేశించే విధంగా, వారి జీవనోపాధి, గౌరవం, మర్యాద, స్వయం ప్రతిపత్తులకు భరోసా కల్పించాలి.

నూతన విద్యా విధానం చారిత్రకంగా వెనుకపాటశాలన, అననుకూల పరిస్థితుల్లో వున్న, తక్కువ ప్రాతినిధ్యం వున్న వర్గాలవారిపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ విద్యార్థులందరికీ వారు ఏ ప్రాంతంలో నివసిస్తున్నారనేదానితో నిమిత్తం లేకుండా నాణ్యమైన విద్యను అందించాలి. సమానతను, ఆర్థిక, సామాజిక చైతన్యాన్ని, సమతను సాధించేందుకు విద్య ఒక గొప్ప సాధనం. స్వాభావిక అడ్డంకులు ఎలా వున్నా ఇలాంటి వర్గాల విద్యార్థులందరూ ముందుకొచ్చేలా చర్యలు తీసుకోవాలి, వారు విద్యారంగంలో ప్రవేశించి ముందుకు దూసుకుపోయేలా వివిధ నిర్ధారిత అవకాశాలను కల్పించాలి.

దేశ స్థానిక, ప్రాపంచిక అవసరాలను దృష్టిలో పెట్టుకుంటూ, మన మహత్తర వైవిధ్యాన్ని, సంస్కృతిని గౌరవిస్తూ ఈ అంశాలనన్నింటినీ విద్యావిధానంలో చేర్చాలి. జాతి గౌరవం, ఆత్మవిశ్వాసం, స్వీయ అవగాహన, సహకారం, సమగ్రతలకోసం-భారతదేశం గురించిన పరిజ్ఞానాన్ని, దేశ విభిన్న సామాజిక, సాంస్కృతిక అవసరాలు, అసమానమైన దేశ కళా, భాషా, విజ్ఞాన సంప్రదాయాలు, నైతిక విలువల గురించిన జ్ఞానాన్ని యువతరంలో కల్పించడం చాలా కీలకమైన అంశం.

## గత విధానాలు

విద్యకు సంబంధించిన గత విధానాల అమలు ప్రధానంగా అందుబాటు, సమానత్వాల మీదా దృష్టిపెట్టాయి. 1992లో సవరించపాఠశాలన 1986 నాటి విద్యా విధానం (ఎన్‌పిఇ 1986/92) తాలూకు అసంపూర్ణంగా మిగిలిపోయిన ఎజెండాను ఈ విద్యావిధానంలో చేర్చడం జరిగింది. 1986/92 నాటి గత విధానం తరువాత చోటుచేసుకున్న కీలక పరిణామం పిల్లల నిర్బంధ విద్యా హక్కు చట్టం 2009, దానిలోని విశ్వజనీన ప్రాథమిక విద్యకు న్యాయపరంగా వున్న అడ్డంకులను తొలగించడం.

## ఈ విధానం సూత్రాలు

ఈ విద్యా విధానం ఉద్దేశం- ఆరోగ్యవంతమైన నైతిక విలువలతోపాటు తార్కికత, కార్యశీలత, కారుణ్యం, సహానుభూతి, ధైర్యం, లాఘువం, శాస్త్రీయ ఆలోచన, సృజనాత్మక శక్తి వున్న మంచి మనుషులుగా తీర్చిదిద్దడం. మన రాజ్యాంగం ప్రవచించిన సమానత్వం సమ్మిళితత్వం, బహు త్వం వున్న సమాజ నిర్మాణానికి గాను ఉత్పాదకశీలుర్ని, ఉత్తమ పౌరులను తయారుచేయడమే ఈ విధానం ధ్యేయం.

ఉత్తమ విద్యా సంస్థ అంటే ఎక్కడైతే ప్రతి విద్యార్థి తనను ఆహ్వానిస్తున్నట్టు, తన పట్ల శ్రద్ధవహిస్తున్నట్టు భావిస్తారో, ఎక్కడైతే సురక్షిత ప్రేరణాత్మక నేర్చుకునే వాతావరణం వుంటుందో, ఎక్కడైతే విస్తృతమైన విద్యావకాశాలను విభిన్న అనుభవాలను అందించడం జరుగుతుందో, ఎక్కడైతే మంచి మౌలిక సదుపాయాలు, తగిన వనరులు విద్యార్థులందరికీ అందుబాటులో వుంటాయో అదే ఉత్తమ విద్యా సంస్థ అవుతుంది. ఈ గుణాలను సాధించడం ప్రతి

విద్యా సంస్థ లక్ష్యం కావాలి. అయితే, అదేసమయంలో అన్ని విద్యా సంస్థల మధ్య, విద్యకు సంబంధించిన అన్ని దశల్లో అద్భుతమైన సమన్వయం, పరస్పర సహకారం వుండాలి.

మొత్తం విద్యా వ్యవస్థకూ, అందులోని ఆయా విద్యా సంస్థలకూ మార్గదర్శకమైన మౌలిక సూత్రాలు:

- **ప్రతి విద్యార్థిని గుర్తించడం, గమనించడం, వారిలోని** ప్రత్యేక సామర్థ్యాలను పరిరక్షించడం – సునిశిత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రతి విద్యార్థిని విద్యయిక, విద్యయికేతర రంగాలలో సమగ్రాంగా అభివృద్ధి చెందేలా కృషి చేయాలి.
- విద్యార్థులందరూ 3వ తరగతి కల్లా **పునాదిపూర్వక అక్షరాస్యతను, సంఖ్యా జ్ఞానాన్ని సాధించే అంశానికి అత్యధిక ప్రాధాన్యత**నివ్వాలి.
- **సరళత్వం** - విద్యార్థులకు తాము నేర్చుకునే అంశాలను, మార్గాలను ఎంచుకోగల సామర్థ్యం సిద్ధిస్తుంది. తద్వారా తమ ప్రతిభ, ఆసక్తిని బట్టి తమ జీవన మార్గాన్ని ఎన్నిక చేసుకోగలుగుతారు.
- హానికరమైన ఆధిపత్యాలను, చదువుకు సంబంధించిన విభిన్న అంశాల **మధ్య అగాధాలను**, నిర్మూలించేందుకు గాను కళలకూ విజ్ఞాన శాస్త్రాలకూ మధ్య, విద్యా- విద్యేతర కార్యక్రమాల మధ్య,
- వృత్తివిద్య విద్యయిక విద్య మొదలైన వాటి మధ్య **ఎలాంటి కఠినమైన విభజనలు** వుండకూడదు. అన్ని రకాల జ్ఞానాల మధ్య బహు త్వ ప్రపంచం కోసం సమైక్యతను, సమగ్రతను కాపాడేందుకు విజ్ఞాన శాస్త్రాలు, సామాజిక శాస్త్రాలు, కళలు, మానవ శాస్త్రాలు, క్రీడలు అన్నింటిలోనూ **బహుశాస్త్ర విషయాలతో ఒక సమగ్ర విద్యను** అందించాలి.
- బట్టీ పట్టడం ద్వారా నేర్చుకోవడం, పరీక్షలకోసం నేర్చుకోవడం కాకుండా **భావనాత్మకంగా అర్థం చేసుకోవడంపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలి**.
- తార్కికంగా నిర్ణయాలు తీసుకోవడాన్ని, కొత్త భావనలను ప్రోత్సహించేందుకు గాను **సృజనాత్మకత, తార్కిక (విమర్శనాత్మక) ఆలోచన**.
- సహానుభూతి, ఇతర్లను గౌరవించడం, పరిశుభ్రత, మర్యాద, ప్రజాస్వామిక స్ఫూర్తి, సేవాభావం, ప్రభుత్వ ఆస్తులపై గౌరవం, శాస్త్రీయ స్పృహ, స్వతంత్రత, బాధ్యతాయుతంగా వుండటం, సమానత్వం, న్యాయం **వంటి నైతిక విలువలు, మానవ విలువలు, రాజ్యాంగ విలువలు**.
- **బహుభాషావిధానాన్ని పెంపొందించడం - బోధనలో**, నేర్చుకోవడంలో భాష ప్రాధాన్యత.
- కమ్యూనికేషన్, సహకారం, సామూహిక పని, తిరిగి ఎదగగల సమర్థత వంటి **జీవన నైపుణ్యాలు**.
- సంవత్సరాంతంలో పరీక్షలు పెట్టి ప్రతిభను నిర్ణయించే ప్రస్తుత విధానం వల్ల తర్ఫీదు(కోచింగ్) సంస్కృతి'కే మేలు జరుగుతుంది. దాని బదులు **నేర్చుకునే స్థాయిని క్రమబద్ధంగా ఎప్పటికప్పుడు అంచనావేయడంపై దృష్టిని కేంద్రీకరించాలి**.
- బోధించడానికి, నేర్చుకోడానికి భాషాపరమైన అడ్డంకులు తొలగించడంలో, దివ్యాంగ విద్యార్థులకు అందుబాటును పెంచడంలో, విద్యా ప్రణాళికా రచనలో, యాజమాన్యంలో **సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించడం**.


- విద్య ఒక సమకాలిక అంశం అనే విషయాన్ని దృష్టిలో పెట్టుకుని పాఠ్యప్రణాళిక, **బోధనాశాస్త్రంలో, వైవిధ్యతలో** అన్నింటిలోనూ **వైవిధ్యతనూ స్థానిక సందర్భాన్నీ గౌరవించాలి**.
- విద్యారంగంలో విద్యార్థులంతా అభివృద్ధి చెందేందుకు విద్యకు సంబంధించిన అన్ని నిర్ణయాలలో **పూర్తి సమదృష్టి, సమ్మిళితత్వం** మూలస్తంభం.
- తొలి బాల్య సంరక్షణ, చదువు మొదలుకుని పాఠశాల విద్య, **ఉన్నత విద్య వరకు అన్ని స్థాయిల విద్యా పాఠ్యప్రణాళికలో సమన్వయం** వుండాలి.
- **నేర్చుకునే ప్రక్రియలో ఉపాధ్యాయులు, అధ్యాపక వర్గం కేంద్రబిందువులు**. వారి నియామకం, వృత్తిపరమైన నిరంతర అభివృద్ధి, సానుకూల పనిపరిస్థితులు, సేవా స్థితిగతులు.
- **స్వయం ప్రతిపత్తి, సుపరిపాలన, సాధికారతల** ద్వారా కొత్త మార్పును, 'ఔట్ ఆఫ్ ది బాక్స్' ఉన్నతమైన బయటి ఆలోచనలను ప్రోత్సహిస్తూనే **విద్యా వ్యవస్థ సమగ్రతను, పారదర్శకతను, వనరుల సామర్థ్యాన్ని పరిరక్షించేందుకుగాను** ఆడిట్, బయటి ప్రకటనల ద్వారా **'సరళమైన-సుదృఢమైన' క్రమబద్ధీకరణ రూపురేఖ/చట్రం.**
- అసాధారణమైన విద్యకు, అభివృద్ధికి **విశిష్టమైన పరిశోధన** ఒక ముందస్తు అవసరం.
- నిరంతర పరిశోధన, విద్యారంగ నిపుణుల క్రమబద్ధ అంచనాల ఆధారంగా ప్రగతిని **నిరంతరంగా సమీక్షించడం**.
- **భారతదేశ ప్రతిష్టతో పెనవేసుకుని వుండటం**, సుసంపన్నమైన, వైవిధ్యభరితమైన, ప్రాచీన, ఆధునిక సంస్కృతి, జ్ఞాన వ్యవస్థలు, సంప్రదాయాలు.
- **విద్య ఒక ప్రజా సేవ.** నాణ్యమైన విద్యను పొందడమనేది ప్రతి బిడ్డ ప్రాథమిక హక్కుగా పరిగణించాలి.
- ఒక **బలమైన, సచేతనమైన ప్రభుత్వ విద్యా వ్యవస్థలో గణనీయమైన పెట్టుబడులు** అదేసమయంలో నిజమైన దాతృత్వ ప్రైవేట్ సంస్థలకు, కమ్యూనిటీ భాగస్వామ్యానికి చోటు కల్పించడం, ప్రోత్సహించడం.

## ఈ విధానం దృక్పథం

భారతదేశాన్ని నిలకడగా ఒక సమాన, శక్తివంత జ్ఞాన వ్యవస్థగా మార్చేందుకు ప్రత్యక్షంగా దోహదపడే భారతీయ మౌలికనీతి, విలువలమీద ఆధారపడిన విద్యా వ్యవస్థను రూపొందించాలని ఈ జాతీయ విద్యా విధానం ఆశిస్తోంది. అందరికీ అత్యంత నాణ్యమైన విద్యను అందిస్తూ, భారతదేశాన్ని ఒక ప్రపంచ విజ్ఞాన మహాశక్తిగా తయారుచేయడం దీని లక్ష్యం. మన విద్యాలయాల పాఠ్యప్రణాళిక, బోధనాశాస్త్రాలు విద్యార్థులలో ప్రాథమిక విధులపట్ల, రాజ్యాంగ విలువలపట్ల గౌరవాన్ని, దేశంపై అంకితభావాన్ని, మారుతున్న ప్రపంచంలో తమ పాత్ర, బాధ్యత గురించిన చైతన్యాన్ని, అవగాహనను పెంపొందించేవిధంగా వుండాలని ఈ విధానం భావిస్తోంది. విద్యార్థులలో భారతీయులమైనందుకు అణువణువునా గర్వపడేతత్వాన్ని, కేవలం ఆలోచనల్లోనే కాకుండా ఆచరణలో, స్ఫూర్తిలో, తెలివిలో, పనుల్లో అది కనిపించేలా, వారి జ్ఞానాన్ని, నైపుణ్యాలను, విలువలను; అలాగే మానవ హక్కులు, నిలకడతో కూడిన ప్రగతి, జీవనం నిమిత్తం బాధ్యతాయుతమైన అంకితభావాన్ని పెంపొందించేవిధంగా వుండాలన్నది, తద్వారా వారు నిజమైన ప్రపంచ పౌరులుగా ఎదిగేందుకు దోహదపడాలన్నది ఈ విద్యావిధానపు దృక్పథం.

# Iవ భాగం: పాఠశాల విద్య

ఇప్పటికీ అమలులో వున్న 10+2 పాఠశాల విద్యా పద్ధతిని మార్చాలని, దాని స్థానంలో 3 నుంచి 18 సంవత్సరాల వయసు విద్యార్థులకోసం 5+3+3+4 పద్ధతితో పునర్వ్యవస్థీకరించి ఒక కొత్త బోధనాశాస్త్ర, పాఠ్యప్రణాళికను ప్రవేశపెట్టాలని ఈ విధానం భావిస్తోంది. ఆ వివరాలను ఈ చిత్రంలోనూ, సవివరమైన వివరణను 4వ అధ్యాయంలోనూ చూడవచ్చు.




పద్ధతి ప్రకారం 6 సంవత్సరాల వయసులో 1వ తరగతి మొదలవుతుంది కాబట్టి 3 నుంచి 6 సంవత్సరాల లోపు వయసు పిల్లలు అందులో లేరు. కొత్త 5+3+3+4 పద్ధతిలో 3 సంవత్సరాల వయసు పిల్లల్ని చేర్చుకోవడం వల్ల ఒక బలమైన ప్రారంభ బాల్య సంరక్షణ విద్య (ఇసిసిఇ)కి పునాది పడుతుంది. విద్యార్థుల సమగ్ర అభ్యాసం, అభివృద్ధి, శ్రేయస్సుకు దోహదపడేందుకు ఇది ఉద్దేశించబడింది.

## 1. ప్రారంభ బాల్య సంరక్షణ, విద్య: అభ్యాసానికి పునాది

1.1 85 శాతంకు పైగా పిల్లల్లో మెదడు ఎదుగుదల 6 సంవత్సరాల వయసు కంటే ముందే మొదలవుతుంది. మెదడు ఆరోగ్యంగా అభివృద్ధిచెందేందుకు తొలి సంవత్సరాలలో తగిన సంరక్షణ, ఉద్దీపన అందించడమనేది చాలా ముఖ్యమైన అంశం. ప్రస్తుతం కోట్లాది మంది చిన్న పిల్లలకు ముఖ్యంగా సామాజికంగా- ఆర్థికంగా వెనుకపాఠశాలన నేపథ్యం వున్న పిల్లలకు నాణ్యమైన ప్రారంభ బాల్య సంరక్షణ విద్య (ఇసిసిఇ) అందుబాటులో లేదు. పిల్లలందరికీ అది అందుబాటులోకి తెచ్చేందుకు, తద్వారా వాళ్లు తమ జీవితపర్యంతం విద్యా వ్యవస్థలో పాలుపంచుకుంటూ ఎదిగేందుకు ఇసిసిఇలో భారీ పెట్టుబడులు దోహదం చేస్తాయి. అందువల్ల సాధ్యమైనంత త్వరగా అందరికీ నాణ్యమైన ప్రారంభ బాల్యదశ అభివృద్ధి, సంరక్షణ, విద్యను 2030 నాటికి సాధించి పిల్లలందరూ 1వ తరగతిలో పాఠశాలలో చేరేలా చూడాలి.

1.2 ప్రారంభ బాల్య సంరక్షణ విద్య (ఇసిసిఇ) ఎంతో సరళమైనది, బహుముఖమైనది, బహుశాస్త్ర స్థాయిలతో- ఆటల ఆధారిత కార్యక్రమాలతో, విచారణా ప్రాతిపదికతతో కూడుకున్నట్టిది.ఇందులో అక్షరాలు, భాషలు, సంఖ్యలు లెక్కించడం, రంగులు, ఆకారాలు, ఇంటి లోపలా వెలుపలా ఆడే ఆటలు, పజిల్స్ (చిక్కుముడుల ఆటలు), తార్కిక ఆలోచనలు, సమస్య పరిష్కారాలు, చిత్రలేఖనం, పెయింటింగ్, ఇతర దృశ్యమాన కళలు, హస్తకళలు, నాటకాలు, తోలుబొమ్మలాటలు, సంగీతం వంటివి వుంటాయి. సామాజిక సామర్థ్యాలు అభివృద్ధి, సూక్ష్మ గ్రాహ్యత, సత్ప్రవర్తన, మర్యాద, నీతి, వ్యక్తిగత పరిశుభ్రత, సామూహిక కార్యం, సహకారం వంటివి చేర్చడంపై ఇది దృష్టిని కేంద్రీకరిస్తుంది. మొత్తంగా ఇసిసిఇ లక్ష్యం పిల్లల శారీరక, మానసిక వికాసం, సమగ్ర ఎదుగుదల, సామాజిక భావోద్వేగపరమైన, నైతికపరమైన అభివృద్ధి, సాంస్కృతిక కళాత్మకపమైన ఎదుగుదల, కమ్యూనికేషన్‌లో ప్రారంభ భాష, అక్షరాస్యత, సంఖ్యా జ్ఞానంలో అభివృద్ధి మొదలైనవాటిని సాధ్యమైనంత వరకూ సాధించడం.

1.3 8 సంవత్సరాల వయసు వరకూ గల పిల్లల కోసం ఒక జాతీయ పాఠ్యప్రణాళిక, బోధనా శాస్త్ర రూపురేఖ (ఎన్‌సిపిఎఫ్ ఇసిసిఇ)ని నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎన్‌సిఇఆర్‌టి) అభివృద్ధిపరుస్తుంది. పై మార్గ దర్శక సూత్రాలూ ఇటీవల ప్రారంభ బాల్య సంరక్షణ విద్య (ఇసిసిఇ) చేసిన పరిశోధన, జాతీయ అంతర్జాతీయ ఉత్తమ అనుభవాల ఆధారంగా ఇది 3 సంవత్సరాల లోపు పిల్లలకు ఉప రూపురేఖ 3 నుంచి 8 సంవత్సరాల పిల్లలకు మరోసట్ ఉప రూపురేఖ రూపంలో రెండు భాగాలుగా వుంటుంది. ముఖ్యంగా కళలు, కథలు, కవితలు, ఆటలు, పాటలు మొదలైన వాటితో సుసంపన్నమైన అనేక స్థానిక భారతీయ సాంప్రదాయాలతో గత అనేక శతాబ్దాలుగా ఇసిసిఇలో జరిగిన ప్రగతిని కూడా ఇందులో సముచిత రీతిలో చేర్చడం జరుగుతుంది. ఈ రూపురేఖ తల్లిదండ్రులకూ, ప్రారంభ బాల్య సంరక్షణకూ, విద్యా సంస్థలకూ ఒక మార్గదర్శిలాగా ఉపయోగపడుతుంది.

1.4 అత్యంత నాణ్యమైన ఇసిసిఇని దశల వారీగా దేశమంతటా అందరికీ అందుబాటులోకి తీసుకురావడమనేది ఒక బృహత్ లక్ష్యం. ప్రత్యేకించి సామాజికంగా, ఆర్థికంగా వెనుకపాఠశాలల జిల్లాలకు, ప్రాంతాలకు ప్రాధాన్యత ఇవ్వడం, వాటిపై ప్రత్యేకంగా శ్రద్ధవహించడం జరుగుతుంది. ప్రారంభ బాల్య సంరక్షణ విద్య (ఇసిసిఇ)ని గణనీయంగా విస్తరించి, బలోపేతమైవున్న శిశు విద్యా సంస్థల ద్వారా అందించడం జరుగుతుంది. అవి (అ) ఒంటరిగా నడిచే అంగన్‌వాడీలు (ఆ) ప్రాథమిక పాఠశాలలతో కలసి వున్న అంగన్‌వాడీలు (ఇ) కనీసం 5 నుంచి 6 సంవత్సరాల వయసు పిల్లలతో కూడిన ప్రి-ప్రైమరీ పాఠశాలలు/సెక్షన్లు ప్రస్తుత ప్రాథమిక పాఠశాలలు వున్న ప్రాంతాల్లోనివి. (ఈ) ఒంటరిగా నడపబడుతున్న ప్రీ-స్కూల్స్. ఇవన్నీ కూడా ఇసిసిఇ పాఠ్య ప్రణాళిక, బోధనాశాస్త్రంలో ప్రత్యేకంగా శిక్షణ పొందిన వారిని కార్యకర్తలుగా/ఉపాధ్యాయులుగా నియమించుకుంటాయి.

1.5 అందరికీ అందుబాటులో వుండేలా అత్యంత నాణ్యమైన మౌలిక సదుపాయాలతో, ఆటవస్తువులు, సుశిక్షితులైన అంగన్‌వాడీ వర్కర్లు/ఉపాధ్యాయులతో అంగన్‌వాడీ కేంద్రాలను ఇసిసిఇ బలోపేతం చేస్తుంది. ప్రతి అంగన్‌వాడీ ధారాళమైన గాలి, వెలుతురువుండే, కొత్తగా డిజైన్ చేసిన, పిల్లలకు స్నేహపూర్వకంగా వుండేలా చక్కగా నిర్మించిన నేర్చుకునేందుకు ఎంతో అనువుగా వుండే భవనాన్ని కలగివుంటుంది. అంగన్‌వాడీ కేంద్రాల పిల్లలకు కార్యకలాపాలతో కూడిన విహారయాత్రలను ఏర్పాటుచేయడం, వారిని ఆ ప్రాంతంలోని ప్రాథమిక పాఠశాలలకు తీసుకెళ్లి ఉపాధ్యాయులతో, విద్యార్థులతో పరిచయం చేస్తారు, తద్వారా అంగన్‌వాడీ కేంద్రం నుంచి ప్రాథమిక పాఠశాలకు మారే ప్రక్రియ సులభతరం అవుతుంది. అంగన్‌వాడీ కేంద్రాలను పాఠశాల సముదాయాల(క్లస్టర్ల)తో పూర్తిగా మమేకం చేస్తారు, అంగన్‌వాడీ పిల్లల్నీ, వారి తల్లిదండ్రులనీ, ఉపాధ్యాయులనీ పాఠశాలలో నిర్వహించే ఈ కార్యక్రమాలకు ఆహ్వానించి వాటిలో పాలుపంచుకునేట్టు చేస్తారు, అలాగే పాఠశాలల ఉపాధ్యాయులను, విద్యార్థులను కూడా అంగన్‌వాడీ కేంద్రాలకు ఆహ్వానించడం జరుగుతుంటుంది.

1.6. ఐదేళ్ల వయసు కంటే ముందు ప్రతి బిడ్డ సిద్ధపాటు తరగతి(ప్రిపరేటరీ క్లాస్)కి లేదా బాలవాటికకు (అంటే ఒకటవ తరగతి కంటే ముందరి తరగతికి) హాజరు కావాలని ప్రతిపాదించడం జరుగుతోంది. అక్కడ ఇసిసిఇలో అర్హత పొందిన టీచర్ వుంటారు. సిద్ధపాటు తరగతిలో నేర్చుకోవడం ప్రధానంగా ఆటపాటల పద్ధతిలో వుంటుంది, అక్కడ పిల్లల తెలివి, మానసిక సామర్థ్యాల మీద దృష్టిని కేంద్రీకరించి ప్రారంభ అక్షరాస్యతను, అంకెలను నేర్పిస్తారు. ప్రాథమిక పాఠశాలల్లోని ఈ సిద్ధపాటు తరగతుల పిల్లలకు కూడా మధ్యాహ్న భోజన పథకంను వర్తింపజేస్తారు. అంగన్‌వాడీల్లో అందుబాటులో వుండే ఆరోగ్య పరీక్షలు, ఎదుగుదల పర్యవేక్షణలు సిద్ధపాటు తరగతి విద్యార్థులకు, ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు విస్తరిస్తారు.

1.7. అంగన్‌వాడీలలో ఉన్నత ప్రమాణాలతో కూడిన ఇసిసిఇ ఉపాధ్యాయులతో ఒక ప్రారంభ కేడర్‌ను సిద్ధం చేసేందుకు గాను ప్రస్తుత అంగన్‌వాడీ వర్కర్లకు, ఉపాధ్యాయులుకు ఎన్‌సిఇఆర్‌టి అభివృద్ధిపరచిన -పాఠ్యప్రణాళిక/బోధనాంశాల రూపురేఖ ప్రకారం క్రమబద్ధమైన శిక్షణ ఇస్తారు. 10+2, అంతకంటే ఎక్కువ విద్యార్హతలున్న అంగన్‌వాడీ వర్కర్లకు/ఉపాధ్యాయులకు ఇసిసిఇలో 6 నెలల సర్టిఫికెట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అంతకంటే తక్కువ విద్యార్హతలున్న వారికి అక్షరాస్యతకు, అంకెలకు సంబంధించిన ఇతర ఇసిసిఇ అంశాలతో ఒక సంవత్సరం డిప్లొమా కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. వాటిని డిటిహెచ్ ఛానెళ్లు, స్మార్ట్‌ఫోన్లు ఉపయోగిస్తూ డిజిటల్/డిస్టెన్స్ పద్ధతిలో నిర్వహించవచ్చు. తమ ప్రస్తుత ఉద్యోగానికి పెద్దగా అంతరాయం లేకుండా ఇసిసిఇ అర్హతలను పొందేందుకు ఉపాధ్యాయులకు అనుమతిని ఇస్తారు. పాఠశాల విద్యా శాఖ సముదాయ వనరు(క్లస్టర్ రిసోర్స్) కేంద్రాల నిర్వాహకులు అంగన్‌వాడీ వర్కర్లకు, ఉపాధ్యాయులకు ఇసిసిఇ శిక్షణ ఇస్తారు. వారు నిరంతర మూల్యాంకనం నిమిత్తం కనీసం నెలకు ఒకసారైనా సంప్రదింపు తరగతులను నిర్వహిస్తారు. దీర్ఘకాలిక ప్రాతిపదికన రాష్ట్ర ప్రభుత్వాలు ప్రారంభ బాల్య సంరక్షణ విద్యకు వృత్తిపరమైన శిక్షణ, పర్యవేక్షణ యంత్రాంగాలు, కెరీర్ మ్యాపింగ్ ద్వారా వృత్తిపరంగా అర్హులైన విద్యావంతుల కేడర్‌ను తయారు చేస్తాయి. ఆ విద్యావంతులు మొదట్లో వృత్తిపరంగా సంసిద్ధులయ్యేందుకు, వారి నిరంతర వృత్తిపర అభివృద్ధికి (సిపిడి) కావలసిన సౌకర్యాలను కల్పిస్తారు.

1.8. ఆదివాసీలు అధికంగా వుండే ప్రాంతాలలోని ఆశ్రమశాలల్లో అన్ని రకాల ప్రత్యామ్నాయ పాఠశాలల నిర్దిష్ట రూపాలను దశలవారీగా ఇసిసిఇ ప్రవేశపెడుతుంది. ఆశ్రమశాలలు, ప్రత్యామ్నాయ పాఠశాలలు పైన వివరించినపద్ధతిలో వుంటాయి.

1.9. ప్రాథమిక పూర్వ పాఠశాలను ప్రాథమిక పాఠశాల ద్వారా కొనసాగించేందుకు, విద్యకు సంబంధించిన పునాది అంశాలపట్ల తగిన శ్రద్ధ వహించేందుకు ఇసిసిఇ పాఠ్యప్రణాళిక, బోధనా శాస్త్రం బాధ్యత మానవ వనరుల అభివృద్ధి అభివృద్ధి మంత్రిత్వ శాఖపై వుంటుంది. ప్రారంభ బాల్య సంరక్షణ విద్య పాఠ్యక్రమానికి సంబంధించిన ప్రణాళిక అమలును మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ (ఎంహెచ్‌ఆర్‌డి), స్త్రీ శిశు అభివృద్ధి శాఖ (డబ్ల్యుసిడి), ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ (హెచ్‌ఎఫ్‌డబ్ల్యు), ఆదివాసీ వ్యవహారాల శాఖ సంయుక్తంగా నిర్వహిస్తాయి. ప్రారంభ బాల్య సంరక్షణ విద్యను పాఠశాల విద్యతో సజావుగా జోడించేందుకు నిరంతర మార్గదర్శనం కోసం ఒక ప్రత్యేక ఉమ్మడి కార్యాచరణ దళాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుంది.

## 2. పునాదిపూర్వక అక్షరాస్యత, సంఖ్యా జ్ఞానం: నేర్చుకునేందుకు అత్యవసర, అవశ్య ముందస్తు అర్హత

2.1. చదవడం, రాయడం, అంకెలను ప్రాథమికంగా వినియోగించడంలో సామర్థ్యం అన్ని భవిష్యత్ పాఠశాల చదువులకు, జీవితాంతం నేర్చుకునే ప్రక్రియకు ఒక అవసరమైన, అనివార్యమైన ముందస్తు అర్హత. అయితే, ప్రభుత్వ, ప్రభుత్వేతర సర్వేల వల్ల తేలిందేమంటే ప్రస్తుతం నేర్చుకునే ప్రక్రియలో ఒక సంక్షోభం వుంది. ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులలో అత్యధికులు- సుమారు ఐదు కోట్ల మందికి ఎలాంటి పునాదిపూర్వక

అక్షరాస్యత, సంఖ్యా జ్ఞానం లేదు, అంటే వారికి చదవడం, ప్రాథమిక వచనాన్ని అర్థం చేసుకోవడం, భారతీయ అంకెలతో ప్రాథమికంగా కూడికలు, తీసివేతలు చేయడం రాదు.

2.2. అందువల్ల విద్యార్థులంతా పునాదిపూర్వక అక్షరాస్యత, సంఖ్యా పరిజ్ఞానం సంపాదించుకోవడం ఒక అత్యవసర జాతీయ లక్ష్యంగా మారింది, కాబట్టి వెంటనే అనేక రంగాలలో స్పష్టమైన లక్ష్యాలతో దానిని ప్రతి విద్యార్థి 3వ తరగతి నాటికి పునాదిపూర్వక అక్షరాస్యత, సంఖ్యా జ్ఞానం కలిగివుండటంతో పాటు అందరికీ పునాది పూర్వక అక్షరాస్యత, సంఖ్యా జ్ఞానం సాధించడమనేది విద్యా వ్యవస్థకు అత్యంత ప్రాధాన్యతాంశం. నేర్చుకునే ప్రక్రియకు ప్రాథమిక అవసరమైన దీనిని (అంటే పునాదిస్థాయిలో చదవడం, రాయడం, లెక్కలు) సాధించినప్పుడే మన విద్యార్థులకు ఈ విద్యా విధానంలోని మిగతా అంశాలు వర్తిస్తాయి. ఇందుకు గాను మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ (ఎంహెచ్ఆర్డి) పునాదిపూర్వక అక్షరాస్యత, సంఖ్యా జ్ఞానం మీద ఒక జాతీయ మిషన్ని చేపడుతుంది. తదనుగుణంగా అన్ని రాష్ట్ర/కేంద్ర పాలిత ప్రాంత ప్రభుత్వాలు అన్ని ప్రాథమిక పాఠశాలల్లో అందరికీ పునాదిపూర్వక అక్షరాస్యత, సంఖ్యా జ్ఞానాన్ని 2025నాటికి సాధించేందుకు వెంటనే ఒక కార్యాచరణ ప్రణాళికను దశలవారీ టార్గెట్లతో లక్ష్యాలతో రూపొందిస్తాయి, ఇందులో ప్రగతిని ఎప్పటికప్పుడు సమీక్షించేందుకు, పర్యవేక్షించేందుకు చర్యలు తీసుకుంటాయి.

2.3 మొట్టమొదట, ప్రత్యేకించి వెనుకపాఠశాలన ప్రాంతాల్లో విద్యార్థి-ఉపాధ్యాయ నిష్పత్తి అత్యధికంగా వున్న లేదా నిరక్షరాస్యత అత్యధికంగా వున్న ప్రాంతాల్లో ఒక నిర్ణీత సమయ ప్రాతిపదికన ఉపాధ్యాయ ఖాళీల నన్నింటినీ భర్తీ చేయడం జరుగుతుంది. స్థానిక ఉపాధ్యాయులను లేదా స్థానిక భాషలు బాగా తెలిసిన వారిని ఉద్యోగ నియమాకంలో ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. ప్రతి పాఠశాల స్థాయిలో విద్యార్థి-ఉపాధ్యాయ నిష్పత్తి (పిటిఆర్) 30:1 లోపు, సామాజికంగా, ఆర్థికంగా వెనుకపాఠశాలన విద్యార్థులు అత్యధికంగా వున్న ప్రదేశాల్లో ఈ నిష్పత్తి 25:1 కంటే తక్కువగా వుండేట్టు లక్ష్యంగా పెట్టుకోవాలి. పునాది పూర్వక అక్షరాస్యత, సంఖ్యా జ్ఞానం బోధనలో వృత్తిపరంగా నిరంతర అభివృద్ధికి ఉపాధ్యాయులకు శిక్షణ, ప్రోత్సాహం, మద్దతు ఇవ్వడం జరుగుతుంది.

2.4. పాఠ్యప్రణాళిక విషయానికి వస్తే పునాదిపూర్వక అక్షరాస్యత, సంఖ్యా జ్ఞానంపై మరింత దృష్టిని కేంద్రీకరించడం, అలాగే సాధారణంగా చదవడం, రాయడం, మాట్లాడటం, లెక్కించడం, అంకగణితం, గణితంపరంగా ఆలోచించడం మీద ప్రారంభ, మాధ్యమిక పాఠశాల పాఠ్యప్రణాళిక అంతటా ఒక బలమైన వ్యవస్థగా నిరంతరం నిర్మాణాత్మకంగా/ అనుకూలంగా అంచనా వేయడం, తద్వారా వ్యక్తిగతంగా ప్రతీ విద్యార్థి నేర్చుకునే స్థాయిని గమనించడం జరుగుతుంది. విద్యార్థులను ప్రోత్సహించేందుకు వారిలో స్ఫూర్తిని నింపేందుకు పై అంశాలలో ప్రతిరోజూ నిర్దిష్ట గంటలపాటు ఏడాది పొడవునా క్రమబద్ధమైన కార్యక్రమాలు నిర్వహిస్తారు. పునాదిపూర్వక అక్షరాస్యత, సంఖ్యా జ్ఞానం మీద నూతనంగా దృష్టి సారించేందుకు ఉపాధ్యాయ విద్య, ప్రారంభ తరగతి పాఠ్య ప్రణాళికను తిరిగి రూపకల్పన చేయడం జరుగుతుంది.

2.5. ప్రస్తుతం ఇసిసిఇ అందరికీ అందుబాటులో లేకపోవడం వల్ల మొదటి తరగతిలో చేరిన కొద్ది వారాల్లోనే పిల్లల్లో చాలామంది వెనుకపాఠశాలపోతున్నారు. అందువల్ల విద్యార్థులనందరినీ పాఠశాలకు సిద్ధం చేసే విధంగా 1వ తరగతి విద్యార్థులందరి కోసం అక్షరాలు, ధ్వనులు, పదాలు, రంగులు, ఆకారాలు, సంఖ్యలు నేర్చుకునేందుకు ఆటలు, అభ్యాస పనిపుస్తాకాలపై ఆధారపడిన ఒక తాత్కాలిక 3 నెలల 'స్కూల్ ప్రిపరేటరీ మాడ్యుల్'ని (తోటి పిల్లల్ని, తల్లిదండ్రుల్ని కూడా భాగస్వాముల్ని చేసి నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎన్సిఇఆర్టి), స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎస్సిఇఆర్టి)లు రూపొందిస్తాయి.

2.6. పునాదిపూర్వక అక్షరాస్యత, సంఖ్యా జ్ఞానంపై అత్యంత నాణ్యమైన వనరులతో ఒక జాతీయ భాండాగారాన్ని 'డిజిటల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫర్ నాలెడ్జ్ షేరింగ్ (డిఐకెఎస్హెచ్ఎ) అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుంది.

ఉపాధ్యాయులకూ విద్యార్థులకూ మధ్య వుండే భాషాపరమైన అడ్డంకులను అధిగమించేందుకు ఉపాధ్యాయులకు సహాయకారిగా వుండే సాంకేతికపరమైన సదుపాయాలను రూపొందించి ఆచరణలోకి తీసుకురావడం జరుగుతుంది. నేర్చుకునే విధానంలో ఒక విద్యార్థి తన తోటి మరో విద్యార్థికి చెప్పడం అనేది ప్రభావశీలంగా పనిచేస్తుందని, కేవలం నేర్చుకునే విద్యార్థికే కాకుండా నేర్పే విద్యార్థికి కూడా అది ఎంతో ఉపయోగకరమని స్పష్టమయింది. అందువల్ల భద్రత అంశాల పట్ల జాగ్రత్తలు వహిస్తూనే సుశిక్షిత ఉపాధ్యాయుల పర్యవేక్షణలో తోటి విద్యార్థులకోసం ఒక స్వచ్ఛంద, సంతోషకర కార్యక్రమంగా ఈ సహవిద్యార్థుల బోధన ('పీర్ ట్యూటరింగ్') ను చేపట్టవచ్చు. ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నప్పుడు సుశిక్షితులైన వాలంటీర్లను స్థానిక సమాజం నుంచి, బయటి నుంచి తీసుకుంటే మరింత సౌకర్యంగా వుంటుంది. సమాజంలో అక్షరాస్యుడైన ప్రతి వ్యక్తీ ఒక విద్యార్థికి/మరో వ్యక్తికి చదవడం నేర్పిస్తే దేశ స్వరూపమే త్వరితగతిన మారిపోతుంది. రాష్ట్రాలు ఈ జాతీయస్థాయి పునాదిపూర్వక అక్షరాస్యత, సంఖ్యాజ్ఞాన కార్యక్రమానికి మద్దతుగా విద్యార్థులకు ఉపయోగపడేవిధంగా సహవిద్యార్థుల బోధన స్వచ్ఛంద సేవ కార్యక్రమానికి తోడుగా ఇతర సృజనాత్మక నమూనాలను ప్రవేశపెట్టాలి.

2.8. అన్ని స్థాయిల్లోని విద్యార్థులకోసం ఆహ్లాదకరమైన, ప్రేరణాత్మకమైన పుస్తకాలను అగ్రశ్రేణి అనువాదాలతో సహా (అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి) అన్ని స్థానిక, భారతీయ భాషల్లో పెద్ద ఎత్తున రూపొందించి పాఠశాల గ్రంథాలయాల్లో అందుబాటులో వుంచడం జరుగుతుంది. దేశ వ్యాప్తంగా పుస్తకాలు చదివే అలవాటును గణనీయంగా పెంచేందుకు ప్రభుత్వ గ్రంథాలయాలు, పాఠశాల గ్రంథాలయాలు పాటుపడతాయి. అంకాత్మక గ్రంథాలయాలను (డిజిటల్ లైబ్రరీస్) కూడా నెలకొల్పడం జరుగుతుంది. ముఖ్యంగా గ్రామాల్లో సామాజిక అవసరాలను తీర్చేందుకు పాఠశాల సమయం అనంతరం అందుబాటులో వుండే గ్రంథాలయాలు ఏర్పాటు చేయబడతాయి. చదివే అలవాటును విస్తృతంగా పెంపొందించేందుకు ప్రభుత్వ/పాఠశాల గ్రంథాలయాల్లో పుస్తక క్లబ్బులు సమావేశ మవుతుంటాయి. భౌగోళిక అంశాలు, భాషలు, స్థాయిలు, చిత్రలేఖనాల్లో పుస్తకాలు నాణ్యతతో, చదివించే గుణంతో అందుబాటులో వుండేలా, పొందగలిగేలా ఒక జాతీయ పుస్తక అభివృద్ధి విధానాన్ని రూపొందించడం జరుగుతుంది.

2.9. పౌష్టిక ఆహారం లేని లేదా ఆరోగ్యం సరిగా లేని పిల్లలు పూర్తి స్థాయిలో నేర్చుకోలేకపోతుంటారు. అందువల్ల పిల్లల పోషకాహారం, ఆరోగ్యం (మానసిక ఆరోగ్యంతో సహా) పరిగణనలోకి తీసుకుని పౌష్టిక ఆహారాల ద్వారా పాఠశాల వ్యవస్థలో సుశిక్షితులైన సామాజిక కార్యకర్తలను, కౌన్సెలర్లను, సమాజ భాగస్వామ్యాన్ని ప్రవేశపెట్టడం జరుగుతుంది. అదేవిధంగా పరిశోధనల ప్రకారం ఉదయం పూట పౌష్టిక అల్పాహారం తీసుకున్న తరువాత కఠినమైన సబ్జెక్టులను చదవడం వల్ల పన్నో సత్ఫలితాలు వస్తాయని తేలింది. కాబట్టి మధ్యాహ్న భోజన పథకానికి తోడు అదనంగా పౌష్టిక అల్పాహారం అందించాలని భావించబడుతోంది. వేడి ఆహార పదార్థాల సరఫరా సాధ్యం కాని ప్రదేశాల్లో సులువైన పౌష్టికాహారం అంటే వేరుశనగ/శనగ గింజలను బెల్లంతో కలిపి పెట్టడం లేదా స్థానిక పళ్లను అందించడం చేయవచ్చు. పాఠశాల విద్యార్థులందరికీ క్రమబద్ధంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలి, ముఖ్యంగా పాఠశాలల్లో 100 శాతం విద్యార్థులకు రోగనిరోధక టీకాలు ఇప్పించాలి, దీని పర్యవేక్షణ నిమిత్తం ఆరోగ్య గుర్తింపు కార్డులను జారీచేయాలి.

## 3. మధ్యలో పాఠశాల మానేసిన పిల్లలసంఖ్య(డ్రాపౌట్ రేట్)ను తగ్గించడం, విద్యను అన్ని స్థాయిల్లో అందరికీ అందుబాటులోకి తీసుకురావడం

3.1 పిల్లలు పాఠశాలల్లో చేరేలా, వారు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చూడటమనేది పాఠశాల వ్యవస్థ ప్రాథమిక లక్ష్యాలలో ఒకటి. ఇటీవలి కాలంలో సర్వ శిక్షా అభియాన్ (ప్రస్తుతం సమగ్ర శిక్ష), విద్యా హక్కు చట్టంల ద్వారా భారతదేశం పిల్లలందరినీ ప్రాథమిక విద్యలో చేర్చే విషయంలో గణనీయమైన ముందడుగు వేసింది. అయితే ఆ

తరువాతి తరగతుల పరిస్థితిని చూసినప్పుడు పాఠశాల వ్యవస్థలో పిల్లల్ని కొనసాగేలా చేయడంలో చాలా తీవ్రమైన సమస్యలు వున్నట్టు తేలింది. 6 నుంచి 8 తరగతుల్లో (/గ్రేడ్లలో) పాఠశాలలో చేరే మొత్తం పిల్లల నిష్పత్తి (జిఇఆర్) 90.9 శాతంగా వుంటే, 9 నుంచి 10 తరగతుల్లో అది కేవలం 79.3 శాతంగా, అలాగే 11 నుంచి 12 తరగతుల్లో కేవలం 56.5 శాతంగా వుంది. 5వ తరగతి తరువాత, మరీముఖ్యంగా 8వ తరగతి తరువాత విద్యార్థులు ఎక్కువగా పాఠశాల మానేస్తున్నట్టు ఇది సూచిస్తోంది. ఎన్ఎస్ఎస్ఓ ఆధ్వర్యంలో 2017-18లో నిర్వహించిన 75వ విడత ఇంటింటి సర్వే ప్రకారం 6 నుంచి 17 సంవత్సరాల వయసు కలిగిన పాఠశాల వెలుపల వున్న విద్యార్థుల సంఖ్య 3.22 కోట్లు. 2030 సంవత్సరం నాటికి పాఠశాల పూర్వ స్థాయి (ప్రి స్కూల్ ) మొదలుకొని మాధ్యమిక స్థాయి వరకు 100 శాతం 'గ్రాస్ నమోదు రేషియో' (జిఇఆర్)ను సాధించడం, మధ్యలో పాఠశాల మానేసిన పిల్లల సంఖ్యను తగ్గించి వాళ్లందరినీ విద్యా వ్యవస్థలోకి తిరిగి తీసుకురావడం అత్యంత ప్రాధాన్యతాంశం. పాఠశాల పూర్వ (ప్రి స్కూల్ ) దశ నుంచి 12వ తరగతి వరకు దేశంలోని పిల్లలందరూ వృత్తి విద్యతో సహా నాణ్యమైన సమగ్ర విద్యను పొందే అవకాశం కల్పించడం విద్యను అందరికీ అందుబాటులోకి తీసుకురావడం అనేది ఒక జాతీయ స్థాయి విశిష్ట కృషి.

3.2. మధ్యలో పాఠశాల మానేసిన పిల్లల్ని తిరిగి పాఠశాలకు తీసుకురావడానికి, భవిష్యత్తులో పిల్లలు పాఠశాల మానేయకుండా చూడడానికి మొత్తం మీద రెండు కార్యక్రమాలు చేపట్టాలి. మొదటిది, ప్రాథమిక పూర్వ పాఠశాల (ప్రీ-ప్రైమరీ స్కూల్) స్థాయి నుంచి 12వ తరగతి వరకు అన్ని స్థాయిల్లో పిల్లలందరికీ సురక్షితమైన, ఆకట్టుకునే పాఠశాల విద్య అందుబాటులో వుండేవిధంగా సమర్థవంతమైన, సమగ్రమైన మౌలిక సదుపాయాలను కల్పించడం. ప్రతి పాఠశాలలోనూ మౌలిక సదుపాయాలలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. ప్రభుత్వ పాఠశాలల విశ్వసనీయతను పునరుద్ధరించాలి, ఇప్పటికే వున్న పాఠశాలలను విస్తరించి స్థాయిని పెంచడంతో పాటు, పాఠశాలలు లేనిచోట అవసరమైన నాణ్యమైన పాఠశాలల్ని అదనంగా నిర్మించాలి. విద్యార్థులకు, ముఖ్యంగా ఆడపిల్లలకు సురక్షితమైన ప్రయాణ సౌకర్యాలు కల్పించి లేదా హాస్టళ్లను ఏర్పాటు చేసి తద్వారా విద్యార్థులందరూ అన్ని స్థాయిల్లో నాణ్యమైన పాఠశాల విద్యను పొందేట్టుచేయాలి. వివిధ పరిస్థితుల ప్రభావం వల్ల మధ్యలో పాఠశాల మానేసిన వలస కార్మికుల పిల్లలను, ఇతర పిల్లలను తిరిగి ప్రధాన స్రవంతి విద్యలోకి తీసుకువచ్చేందుకు గాను పౌర సమాజ సహకారంతో ప్రత్యామ్నాయ వినూత్న విద్యా కేంద్రాలను నెలకొల్పాలి.

3.3. రెండవది, పిల్లలంతా పాఠశాలల్లో చదవుకునేలా చూడటం. పిల్లల్ని, వారి నేర్చుకునే స్థాయిలను జాగ్రత్తగా అంచనా వేస్తూ (అ) వారు పాఠశాలకు క్రమంతప్పకుండా హాజరు అయ్యేట్టు (ఆ) చదువులో వెనుకబడ్డ, మధ్యలో పాఠశాలమానేసిన పిల్లల్ని కనుగొని వారికి తిరిగి పాఠశాలలో ప్రవేశించేందుకు తగిన అవకాశాలు కల్పించాలి. పునాది దశ నుంచి 12వ తరగతి వరకు అంటే 18 సంవత్సరాల వయసు వరకు పిల్లలంతా చదువుకునేందుకు అనువైన వ్యవస్థను ఏర్పాటు చేయాలి. పాఠశాల వయసు పిల్లలందరూ పాఠశాలలకు హాజరవుతూ చదువును కొనసాగించేలా ఆయా పాఠశాలలకు, పాఠశాల సముదాయాలకు సంబంధించిన కౌన్సెలర్లు లేదా సుశిక్షితులైన సామాజిక కార్యకర్తలు, ఉపాధ్యాయులు నిరంతరం విద్యార్థులతో, వారి తల్లిదండ్రులతో కలసి పనిచేస్తూ, పర్యటిస్తూ సమాజాలను చైతన్యపరుస్తూ తగిన చర్యలు తీసుకుంటుండాలి. పౌర సమాజంలోని వివిధ సంస్థల నుంచి, సామాజిక న్యాయం, సాధికారతా శాఖల నుంచి సుశిక్షితులైన, విద్యార్హతలున్న సామాజిక కార్యకర్తలను; రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో దివ్యాంగుల సాధికారత కోసం పనిచేసే ప్రభుత్వ కార్యకర్తలను ఈ ముఖ్యమైన కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వాలు/కేంద్ర పాలిత ప్రాంత ప్రభుత్వాలు అనుసరిస్తున్న వివిధ సృజనాత్మక యంత్రాగాల ద్వారా పాఠశాలలకు అనుసంధానించవచ్చు.

3.4. ఒకసారి మౌలిక సదుపాయాలకల్పన పూర్తయి, పాఠశాలలు నడుస్తున్నాయంటే ఇక విద్యార్థులు (ముఖ్యంగా బాలికలు, సామాజికంగా ఆర్థికంగా వెనుకపాఠశాలన వర్గాల నుంచి వచ్చినవారు) పాఠశాలకు హాజరుకావడంలో

ఆసక్తిని కోల్పోకుండా కొనసాగడంలో నాణ్యతను కాపాడడ మనేది కీలకమైన పాత్రను పోషిస్తుంది. ఇందుకు గాను మధ్యలో పాఠశాలమానేసిన పిల్లల సంఖ్య (డ్రాపౌట్ రేట్) ఎక్కువగా వున్న ప్రాంతాల్లో స్థానిక భాషలో మంచి పట్టున్న ఉపాధ్యాయులను నియమించేందుకు, అలాగే పాఠ్యప్రణాళికను మరింత సానుకూలంగా, ఉపయుక్తంగా తీర్చిదిద్దేందుకు ఒక 'సిస్టమ్ ఆఫ్ ఇన్సెంటివ్' (ప్రోత్సాహకాల వ్యవస్థ) అవసరమవుతుంది.

3.5 సామాజికంగా, ఆర్థికంగా అననుకూల స్థితిలో వున్న గ్రూపులవారికి (ఎస్ఇడిజి) ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ అందరు విద్యార్థులు నేర్చుకునేందుకు దోహదపడేలా నియత, అనియత పద్ధతుల్లో నేర్చుకునేందుకు బహుముఖ అవకాశాలను కల్పిస్తూ పాఠశాల విద్య పరిధిని విస్తృతం చేయాల్సివుంది. భారతదేశంలో పాఠశాలలకు స్వయంగా హాజరుకాలేకపోతున్న యువజనుల అవసరాలను తీర్చేందుకు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూలింగ్ (ఎన్ఐఓఎస్) అందిస్తున్న ఓపెన్ అండ్ డిస్టెన్స్ లెర్నింగ్ (ఒడిఎల్) కార్యక్రమాలను విస్తరించి, బలోపేతం చేయాల్సిన అవసరం వుంది. ఎన్ఐఓఎస్, స్టేట్ ఓపెన్ స్కూల్స్ తమ ప్రస్తుత కార్యక్రమాలకు తోడు అదనంగా ఈ కింది కార్యక్రమాలను అందిస్తాయి: నియతపాఠశాల (ఫార్మల్ స్కూల్) విధానంలోని 3, 5, 8 తరగతులకు సమానమైన ఎ, బి, సి స్థాయిలు; మాధ్యమిక విద్యా కార్యక్రమాలు 10వ, 12వ తరగతులతో సమానవైనవి; వృత్తి విద్యా కోర్సులు; వయోజన విద్య; జీవన సుసంపన్నత(లైఫ్ ఎన్‌రిచ్‌మెంట్)కార్యక్రమాలు. వీటన్నింటినీ ప్రస్తుత స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూలింగ్ (ఎస్ఐఓఎస్)ని అభివృద్ధిపరచి/కొత్తవి స్థాపించి ప్రాంతీయ భాషల్లో అభివృద్ధిపరచేలా రాష్ట్రాలను ప్రోత్సహించడం జరుగుతుంది.

3.6. ప్రభుత్వ, ప్రభుత్వేతర దాతృత్వ సంస్థలు రెండూ పాఠశాలల్ని నిర్మించడాన్ని సులభతరం చేసేందుకు, సంస్కృతి, భౌగోళిక పరిస్థితులు, జనాభాకు సంబంధించిన స్థానిక వైవిధ్యతలను ప్రోత్సహించేందుకు, ప్రత్యామ్నాయ విద్యా నమూనాలను అనుమతించేందుకు పాఠశాలలకు కావలసిన అంశాలు తక్కువ ప్రతిబంధకాలతో వుండాలి. నివిష్టాల మీద తక్కువగా, నేర్చుకోవడంలో ఆశించిన ఫలితాల ఉత్పత్తి మీద ఎక్కువగా దృష్టిని కేంద్రీకరించాల్సి వుంటుంది. 8వ అధ్యాయంలో వివరించినట్టు కొన్ని అంశాలలో నివిష్టాలపై నిబంధనలు పరిమితంగా వుంటాయి. ప్రభుత్వ, దాతృత్వ సంస్థల ఉమ్మడి భాగస్వామ్యం వంటి ఇతర పాఠశాల నమూనాలను కూడా పరిశీలించాలి.

3.7. ఈ సదుపాయాలను అందుబాటులోకి తెచ్చి నేర్చుకోవడాన్ని పెంపొందించేందుకు గాను స్వచ్ఛంద సేవ కార్యక్రమాల్లో సమాజాన్నీ, పూర్వ విద్యార్థులనూ ఈ కిందివాటిలో భాగస్వాముల్ని చేసేందుకు ప్రయత్నించడంజరుగుతుంది: ఒకరికి ఒకరు బోధించడం, అక్షరాస్యతను నేర్పించడం, అదనపు సహాయ తరగతులను నిర్వహించడం, శిక్షణ ఇచ్చే వారికి బోధనలో సహాయం, మార్గదర్శకత్వం; జీవనోపాధి మార్గదర్శకత్వం (కెరీర్ గైడెన్స్), విద్యార్థులకు ఉపదేశాలు మొదలైనవి. ఇందుకు చురుకుగా ఆరోగ్యంగా వున్న వయో వృద్ధుల, పాఠశాల పూర్వ విద్యార్థుల, స్థానిక వ్యక్తుల మద్దతును తగువిధంగా పొందాలి. ఈ లక్ష్యం కోసం చదువుకున్న స్వచ్ఛంద సేవకులతో, పదవీ విరమణ చేసిన సైంటిస్టులు/ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగులు, పూర్వవిద్యార్థుల వివరాలను సేకరించి శిక్షణ ఇచ్చేవారు ఒక సమాచార నిధి (డేటాబేస్)ని రూపొందించాలి.

## 4. పాఠశాలలో పాఠ్యప్రణాళిక, బోధనాశాస్త్రం: చదువు తప్పనిసరిగా సమగ్రంగా, ఏకీకృతంగా, ఆనందదాయకంగా, ఆసక్తికరంగా వుండాలి

### ఒక కొత్త 5+3+3+4 రూపకల్పనతో పాఠశాల పాఠ్యప్రణాళిక, బోధనాశాస్త్రం పునర్నిర్మాణం

4.1. పాఠ్యప్రణాళిక, బోధనాశాస్త్రాలను పాఠశాల విద్య మరింతగా ప్రతిఫలించే విధంగా వివిధ స్థాయిల విద్యార్థుల ఆసక్తులను, అభివృద్ధి అవసరాలకు అనుగుణంగా, వయసు దశలను బట్టి అంటే 3-8, 8-11, 11-14, 14-18 సంవత్సరాల వయసు దశలను బట్టి పునర్వ్యవస్థీకరించడం జరుగుతుంది. పాఠశాల పాఠ్యప్రణాళిక, బోధనాశాస్త్రాల

రూపురేఖలు, పాఠ్య ప్రణాళిక రూపురేఖ 5+3+3+4 నమూనాకి అనుగుణంగా వుంటాయి. ఇందులో పునాది దశ (ఫౌండేషనల్ స్టేజ్) (రెండు భాగాల్లో అంటే అంగన్‌వాడీ/ప్రీ-స్కూల్ 3 సంవత్సరాలు + ప్రాథమిక పాఠశాలలో 2 సంవత్సరాల 1వ, 2వ తరగతులు- మొత్తం కలిపి 3 నుంచి 8 సంవత్సరాల వయసు); సిద్ధపాటు దశ (ప్రిపరేటరీ స్టేజ్) (3 నుంచి 5 తరగతులు - 8 నుంచి 11 సంవత్సరాల వయసు); మధ్య దశ (మిడిల్ స్టేజ్) (6 నుంచి 8 తరగతులు - 11 నుంచి 14 సంవత్సరాలు); మాధ్యమిక దశ (మాధ్యమిక స్టేజ్) (9 నుంచి 12 తరగతులు - 14 నుంచి 18 సంవత్సరాల వయసు వరకు) వుంటాయి.

4.2. పునాది దశ ఐదు సంవత్సరాలపాటు సరళమైన, బహుశాస్త్ర స్థాయి, ఆటలు/కార్యక్రమాల ఆధారంగా నేర్చుకునే పద్ధతిలో 1.2 పేరాలో వివరించిన ఇసిసిఇ పాఠ్య ప్రణాళిక, బోధనాశాస్త్రాల ప్రకారం వుంటుంది. సిద్ధపాటు దశ మూడు సంవత్సరాలు- ఆటలు, కనుక్కోవడం, కార్యకలాపాల ప్రాతిపదిక, పునాది దశ పాఠ్య ప్రణాళిక పద్ధతిలోనే వుంటుంది. ఆయా సబ్జెక్టుల్లో ముందస్తు ఏర్పాట్ల నిమిత్తం కొన్ని పాఠ్య పుస్తకాలు కూడా ప్రవేశపెట్టబడతాయి. ఇందులో చదవడం, రాయడం, మాట్లాడటం, భౌతిక విద్య, కళలు, భాషలు, సైన్సు, గణితంలను చేరుస్తారు. మధ్య దశ 3 సంవత్సరాల విద్య. దీని నిర్మాణం సిద్ధపాటు దశ బోధనాశాస్త్రం, పాఠ్యప్రణాళికల మీదే ఆధారపడివుంటుంది. కానీ, ఇందులో స్పెషలైజ్డ్ సబ్జెక్టులను, సబ్జెక్ట్ ఉపాధ్యాయులును ప్రవేశపెట్టినప్పటికీ ప్రతి సబ్జెక్ట్‌నీ అనుభవపూర్వక పద్ధతిలో నేర్చుకోవడాన్ని, వివిధ సబ్జెక్టుల మధ్య పరస్పర సబంధాలు అన్వేషించడాన్ని ప్రోత్సహించడం, విశ్లేషించడం జరుగుతుంది. ఇక మాధ్యమిక దశ4 సంవత్సరాల బహుశాస్త్ర విషయాల అధ్యయనంతో కూడుకుని వుంటుంది. ఇది మాధ్యమిక దశ విషయ ప్రాధాన్య బోధనా శాస్త్రం, పాఠ్య ప్రణాళిక విధానంపై ఆధారపడి రూపొందుతుంది. అయితే, ఎంతో లోతైన, సంక్లిష్టమైన ఆలోచనతో, జీవన ఆకాంక్షల పట్ల అపరిమిత శ్రద్ధతో, అపూర్వ సరళత్వంతో, విద్యార్థులు ఎంచుకునేందుకు అవకాశం వున్న సబ్జెక్టులతో కూడుకుని వుంటుంది. ముఖ్యంగా విద్యార్థులకు10వ తరగతి తరువాత తదుపరి ఫేజ్‌ని- వొకేషనల్ లేదా 11- 12 తరగతుల్లో అందుబాటులో వున్న మరేదైనా కోర్సులో పున:ప్రవేశించి, లేదా మరింత ప్రత్యేకతలతో కూడిన పాఠశాలలలో చేరి కొనసాగించే అవకాశం వుంటుంది.

4.3. పైన వివరించిన దశలు పూర్తిగా పాఠ్యప్రణాళిక, బోధనాశాస్త్రపరమైనవి, పిల్లల సమగ్ర ఎదుగుదల ప్రాతిపదికతతో నేర్చుకునే ప్రక్రియను సానుకూలం చేసేలా రూపొందించబడ్డాయి. అవి జాతీయ, రాష్ట్ర పాఠ్య ప్రణాళికలో, బోధన–అభ్యాస వ్యూహాల్లో వస్తున్న మార్పులను తెలియజేస్తాయి, కానీ భౌతికరపరమైన మౌలిక సదుపాయాలలో సమాంతర మార్పుల అవసరం ఏమీ వుండదు.

## విద్యార్థుల సమగ్రాభివృద్ధి

4.4. అన్ని దశల పాఠ్యప్రణాళికను, బోధనాశాస్త్రాన్ని సంస్కరించడంలోని ముఖ్యోద్దేశం విద్యా విధానాన్నినిజమైన అవగాహన దిశలో, ఎలా నేర్చుకోవాలో నేర్చుకునే దిశలో, అలాగే ప్రస్తుతం కొనసాగుతున్నబట్టీపడుతూ నేర్చుకునే పద్ధతికి దూరంగా తీసుకెళ్లేందుకు ఉద్దేశించింది. విద్య లక్ష్యం సమగ్రాభివృద్ధి ఒక్కటే కాదు, అది వ్యక్తిత్వాన్ని కూడా నిర్మించాలి, 21వ శతాబ్దపు నైపుణ్యాలతో విద్యార్థులను బహుముఖంగా తీర్చిదిద్దాలి. జ్ఞానం అనేది ఒక చెక్కుచెదరని గుప్తనిధి, వ్యక్తిలో సామర్థ్యం అంతర్గతంగా వుంటుంది కాబట్టి విద్య దాని అభివ్యక్తికి దోహదం చేస్తుంది. ఈ కీలకమైన లక్ష్యాలను సాధించేందుకే పాఠ్య ప్రణాళిక, బోధనా శాస్త్రంలోని అన్ని అంశాలను పునర్నిర్మించడం జరుగుతుంది. ప్రీ-స్కూల్ మొదలుకుని ఉన్నత విద్య వరకు అన్ని దశల్లో ఏకీకరించి ప్రవేశపెట్టేందుకు ఆయా విషయాల్లోని నిర్దిష్టమైన నైపుణ్యాలను, విలువలను గుర్తించడం జరుగుతుంది. ఈ నైపుణ్యాలను, విలువలను బోధన – అభ్యాస ప్రక్రియల ద్వారా పూర్తిగా ఆకళింపు చేసుకునేవిధంగా పాఠ్య ప్రణాళిక రూపురేఖని, నిర్వహణా యంత్రాంగాలని అభివృద్ధిపరుస్తారు. ఎన్‌సిఇఆర్‌టి ఈ అవసరమైన నైపుణ్యాలను గుర్తించి, వాటిని ప్రారంభ బాల్య, పాఠశాల విద్య కోసం జాతీయ పాఠ్య ప్రణాళిక రూపురేఖలో పొందుపరుస్తుంది.

## అవసరమైన అభ్యాసాన్నీ, విమర్శనాత్మక ఆలోచననూ పెంపొందించేందుకు పాఠ్య ప్రణాళిక వస్తువును తగ్గించడం

4.5. విమర్శనాత్మక ఆలోచనకోసం, మరింత సమగ్రమైన విచారణ, కనుగొనడం, చర్చ, విశ్లేషణలపై ఆధారపడిన అభ్యాసం కోసం చోటు కల్పించేందుకు గాను ప్రతి సబ్జెక్ట్ లో అవసరమైనంతమేర పాఠ్య ప్రణాళిక విషయా(కంటెంట్)న్ని తగ్గించడం జరుగుతుంది. తప్పనిసరి అయిన విషయం, ముఖ్యమైన భావన (కాన్సెప్ట్) లు, ఐడియాలు, అప్లికేషన్లు, ప్రాబ్లమ్ సాల్వింగ్‌లపై (భావనలు, ఆలోచనలు, అనువర్తనలు, సమస్య పరిష్కారాలపై) దృష్టిని కేంద్రీకరిస్తుంది. బోధించడం, నేర్చుకోవడం అనేది మరింత పరస్పర చర్చ పద్ధతిలో నిర్వహించబడుతుంది, ప్రశ్నించడాన్ని ప్రోత్సహిస్తారు, తరగతిగది సమావేశాలు విద్యార్థుల గాఢమైన, మరింత అనుభవపూర్వకమైన అభ్యాసం కోసం క్రమబద్ధంగా మరింత ఆహ్లాదభరితంగా, సృజనాత్మకంగా, సంయుక్తంగా, అన్వేషణాపూరిత కార్యకలాపాలతో కూడి వుంటాయి.

## అనుభవపూర్వక అభ్యాసం

4.6. అన్ని దశల్లోనూ అనుభవపూర్వక అభ్యాసా (ఎక్స్‌పీరియెన్షియల్ లెర్నింగ్)న్ని అనుసరించడం జరుగుతుంది. ఇందులో ఇతర పద్ధతులతోపాటు చేస్తూ నేర్చుకోవడం, కళలు ఆటలతో కూడిన విద్య, కథలు చెప్పడంపై ఆధారపడిన బోధన వంటివి ప్రతి సబ్జెక్ట్‌లోనూ ప్రామాణిక బోధనా పద్ధతిగా వుంటుంది. అలాగే విభిన్న సబ్జెక్టుల మధ్య సంబంధాలని అన్వేషించడంతో కూడి వుంటుంది. నేర్చుకునే విషయంలో ఫలితాల సాధనలో అగాధం లేకుండా చేసేందుకు తరగతి గది లావాదేవీలను యోగ్యత ఆధారిత అభ్యాసం (కాంపిటెన్సీ బేస్డ్ లెర్నింగ్), విద్యకు మారడం జరుగుతుంది. ఆ తరగతి తాలూకు ప్రతి సబ్జెక్ట్‌లో పేర్కొన్న విధంగా అంచనావేసే సాధనాలను కూడా (నేర్చుకోడానికి సంబంధించిన ''వలె'', ''యొక్క'', ''కొరకు'' అంచనాలతో సహా) అభ్యాస ఫలితాలు, సామర్థ్యాలు, వైఖరులతో కలిపి సమరేఖలోకి తీసుకురావడం జరుగుతుంది.

4.7. కళా సమన్వయం (ఆర్ట్ ఇంటిగ్రేషన్) అనేది ఒక క్రాస్ కరిక్యులర్ బోధనాశాస్త్ర విధానం. వివిధ సబ్జెక్టుల భావనలను నేర్చుకునేందుకు రకరకాల కళా, సాంస్కృతిక రూపాలను వినియోగించడం జరుగుతుంది. అనుభవపూర్వక అభ్యాస కృషిలో భాగంగా తరగతి గది కార్యకలాపాలలో కళా సమన్వయంతో కూడిన విద్యను ప్రవేశపెట్టడం తరగతిగదిలో ఆహ్లాదాన్ని సృష్టిస్తుంది. అంతే కాకుండా ప్రతి దశలోని బోధన-అభ్యాస ప్రక్రియలో భారతీయ కళలను, సంస్కృతిని జోడించడం వల్ల భారతీయ నీతినియమాల ఆకళింపునకు కూడా ఇది దోహదపడుతుంది. కళా సమన్వయంతో కూడిన ఈ విధానం విద్యకూ సంస్కృతికీ మధ్య వున్న అనుబంధాన్ని బలోపేతం చేస్తుంది.

4.8. క్రీడలతో సమన్వయం అనేది భిన్న పాఠ్యప్రణాళికా, బోధనా శాస్త్ర విధానం. ఇది సమన్వయం, స్వీయ చొరవ, స్వీయ ప్రేరణ, స్వీయ మార్గదర్శకత్వం, స్వీయ క్రమశిక్షణ, ఒక బృందంగా పనిచేయడం, బాధ్యత, పౌరసత్వం వంటి నైపుణ్యాల అభివృద్ధికి దోహదం చేసేందుకు గాను బోధనాశాస్త్ర ఆచరణల్లో దేశవాళీ ఆటలతోసహా భౌతిక కార్యకలాపాలను వినియోగించుకుంటుంది. క్రీడల సమన్వయంతో కూడిన అభ్యాసాన్ని విద్యార్థులు దృఢత్వం (ఫిట్‌నెస్)ను తమ జీవితపర్యంత వైఖరిగా అలవర్చుకునేందుకు, 'ఫిట్ ఇండియా ఉద్యమం'లో పేర్కొన్న దృఢత్వ స్థాయిలతో సహా తత్సంబంధ జీవన నైపుణ్యాలను సాధించేందుకు సాయంగా తరగతి గది కార్యకలాపాలలో చేపట్టడం జరుగుతుంది. అన్ని సామర్థ్యాలను విస్తృతం చేయడంతోపాటు శారీరక, మానసిక ఆరోగ్యాన్నిపెంచి తద్వారా సమగ్ర అభివృద్ధికి దోహదపడుతుంది కాబట్టి క్రీడల సమన్వయాన్ని విద్యలో ప్రవేశపెట్టాల్సిన ఆవశ్యకతకు ఎంతో గుర్తింపు వుంది.

## కోర్సుల ఎంపికలో సరళత్వం ద్వారా విద్యార్థులకు సాధికారత

4.9. ముఖ్యంగా మాధ్యమిక పాఠశాలలో విద్యార్థులకు తాము చదవాలనుకునే విషయా (సబ్జెక్టు) లను- శారీరక విద్య (ఫిజికల్ ఎడ్యుకేషన్), కళలు (ఆర్ట్స్), చేతిపనులు, వృత్తి నైపుణ్యాలు మొదలైన వాటితో సహా ఎంచుకునే అవకాశాన్నిమరింత సరళం చేయడం జరుగుతుంది. తద్వారా వారు తమ అధ్యయన మార్గాలను, జీవన ప్రణాళికలను స్వయంగా రూపుదిద్దుకోగలుగుతారు. సమగ్ర అభివృద్ధి, ప్రతి ఏటా సబ్జెక్టులనూ, కోర్సులనూ ఎంచుకునేందుకు విస్తృత అవకాశమే మాధ్యమిక పాఠశాల విద్య ప్రత్యేక లక్షణం. పాఠ్య ప్రణాళికకూ, అదనపు పాఠ్య ప్రణాళికకూ లేదా సహ పాఠ్య ప్రణాళికకూ మధ్య; కళలు, మానవ శాస్త్రాలు, విజ్ఞాన శాస్త్రాల మధ్య లేదా వొకేషనల్ విద్యయిక విధానాల మధ్య కఠినమైన విభజన ఏమీ వుండదు. ఏ వయసు దశలో ఏది ఆసక్తికరం, ఏది సురక్షితం అనే అంశాన్ని పరిగణనలోకి తీసుకుని పాఠశాల పాఠ్య ప్రణాళిక పొడవునా విజ్ఞాన శాస్త్ర, మానవీయ శాస్త్ర, గణిత శాస్త్రాలకు తోడు – వ్యాయామ విద్య, కళలు, చేతిపనులు, వృత్తి నైపుణ్యాలు వంటి విషయాలను చేర్చడం జరుగుతుంది.

4.10. పాఠశాల విద్య నాలుగు దశల్లోని ప్రతి దశలోనూ ఆయా ప్రాంతాల్లోని సాధ్యాసాధ్యాలను బట్టి రోజు విడిచి రోజు బోధించేందుకు స్వల్పకాల వ్యవధి గుణకాల (మాడ్యూల్స్)ని లేదా కోర్సుల్ని చేర్చడానికి అనువైన సెమిస్టర్ లేదా ఇతర విధానాన్ని ప్రవేశపెట్టే అంశాన్ని పరిశీలించవచ్చు. దానివల్ల మరిన్ని ఎక్కువ విషయాలు (సబ్జెక్టులు), మరింత వెసులుబాటు విద్యార్థులకు అందుబాటులోకి వస్తాయి. కళలు, విజ్ఞాన శాస్త్రాలు, మానవీయ శాస్త్రాలు, భాషలు, క్రీడలు, వృత్తివిద్యా విషయాలతో పాటు ఎన్నో రకాల విషయాలు అందుబాటులోకి వచ్చి ఎంతో ఆనందదాయక సరళతతో కూడిన ఈ లక్ష్యాలను సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ సృజనాత్మక పద్ధతులను అన్వేషించవచ్చు.

## బహుభాషా వాదం, భాష శక్తి

4.11. చిన్న పిల్లలు అనేక విషయాలను తమ ఇంటి భాషలో/మాతృభాషలో అయితే చాలా త్వరగా, సులభంగా నేర్చుకోగలుగుతారు, అర్థం చేసుకోగలుగుతారనేది అందరికీ తెలిసిన సంగతే. ఇంటి భాష సాధారణంగా మాతృభాషే లేదా స్థానిక సమాజం మాట్లాడే భాషే అయివుంటుంది. అయితే కొన్ని సందర్భాల్లో బహుభాషలు మాట్లాడే కుటుంబాల్లో ఇతర కుటుంబ సభ్యులు మాట్లాడేది ఇంటి భాష అవుతుంది. ఒకోసారి అది మాతృభాషకు లేదా స్థానిక భాషకు భిన్నమైనదిగా కూడా వుండొచ్చు. వీలైన ప్రతిచోట కనీసం 5వ తరగతి వరకు, ఇంకా వీలైతే 8వ తరగతి వరకు ఆపై వరకు కూడా బోధనా మాధ్యమంగా ఇంటి భాష/మాతృభాష/స్థానిక భాషే వుండాలి. ఆ తదనంతరం ఇంటి/స్థానిక భాషను ఒక భాషగా బోధించడాన్ని కొనసాగించవచ్చు. ఈ విధానాన్నిప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు రెండూ కూడా పాటించాలి. సైన్సుతో పాటు అగ్రశ్రేణి పాఠ్య పుస్తకాలను ఇంటి భాషలో/మాతృ భాషలో అందుబాటులోకి తేవాలి. పిల్లలు మాట్లాడే భాషకీ, బోధనా మాధ్యమంగా వున్న భాషకీ మధ్య ఎలాంటి అగాధం లేకుండా సత్వరమే అన్ని చర్యలూ తీసుకోవాలి. ఇంటిభాషలో/మాతృభాషలో పాఠ్యపుస్తకాలు లేనిచోట కూడా సాధ్యమైనంతవరకు ఉపాధ్యాయులకూ విద్యార్థులకూ మధ్య ఇంటిభాష/మాతృభాషలోనే సంభాషణలు సాగాలి. బోధనా మాధ్యమంగా వున్న భాష ఇంటిభాషకు భిన్నంగా వుంటే ఆ విద్యార్థులతో ఉపాధ్యాయులు ద్విభాషా సూత్రాన్ని, అదేవిధంగా ద్విభాషా టీచింగ్-లెర్నింగ్ సామాగ్రిని ఉపయోగించేలా ప్రోత్సహించాలి. అన్ని భాషలను అత్యంత నాణ్యతతో విద్యార్థులందరికీ నేర్పించాలి. ఒక భాషను బోధించాలన్నా, నేర్చుకోవాలన్నా అది బోధనా మాధ్యమంగా వుండనవసరం లేదు.

4.12. పిల్లలు 2 నుంచి 8 ఏళ్ల వయసు లోపల చాలా వేగంగా భాషలను నేర్చుకుంటారని పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి. బహుభాషల వల్ల యువ విద్యార్థులకు ఎన్నో లాభాలుంటాయి. పిల్లలకు విభిన్న భాషలను

చిన్నతనంలోనే, పునాది దశనుంచే నేర్పించాలి. (అయితే మాతృభాషకు స్పష్టమైన ప్రాధాన్యత నివ్వాలి). అన్ని భాషలను ఆహ్లాదకరంగా, పరస్పరం మాట్లాడుకుంటున్న శైలిలో, అనేక పరస్పర సంభాషణలతో బోధించాలి; మాతృభాషలో తొలి సంవత్సరాలలోనే చదవడం, రాయడంను అభివృద్ధిపరచాలి; దానితోపాటు 3వ తరగతి, ఆపైనా ఇతర భాషలను చదివే, రాసే నైపుణ్యాలను పెంపొందించాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశవ్యాప్తంగా అన్ని ప్రాంతీయ భాషల్లో, ముఖ్యంగా భారత రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో పేర్కొన్న భాషల్లో పెద్ద ఎత్తున భాషా ఉపాధ్యాయులను నియమించేందుకు కృషి చేస్తున్నాయి. రాష్ట్రాలు ముఖ్యంగా దేశంలోని విభిన్న ప్రాంతాలకు చెందిన రాష్ట్రాలు త్రిభాషా సూత్రాన్ని తమ రాష్ట్రాల్లో అమలుపరిచేందుకు, అలాగే దేశ వ్యాప్తంగా భారతీయ భాషల అధ్యయనాన్ని ప్రోత్సహించేందుకు, ఒక రాష్ట్రం నుంచి మరొక రాష్ట్రం ద్వైపాక్షిక ఒప్పందాల ద్వారా పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులను దిగుమతి చేసుకోవచ్చు. విభిన్న భాషలను బోధించేందుకు, నేర్చుకునేందుకు, భాషా అధ్యయనాన్ని ప్రాచుర్యంలోకి తెచ్చేందుకు పెద్ద ఎత్తున సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం జరుగుతుంది.

4.13. రాజ్యాంగ నిబంధనలను, ప్రజల, ప్రాంతాల, దేశ ఆకాంక్షలను దృష్టిలో పెట్టుకుని బహుభాషా విధానాన్ని, జాతీయ సమైక్యతని పెంపొందించేందుకు త్రిభాషా సూత్ర అమలు కొనసాగుతుంది. ఈ సూత్రంలో ఎంతో సరళత వుంటుంది, ఏ భాషనీ ఏ ప్రాంతం మీదా రుద్దడమనేది జరగదు. పిల్లలు నేర్చుకోవాల్సిన మూడు భాషలు ఆయా రాష్ట్రాలలో, ప్రాంతాలలో ఆ కోర్సును చదివే పిల్లల అభిరుచి ప్రకారం వుంటాయి. అయితే, ఆ మూడు భాషల్లో కనీసం రెండు భాషలు భారతీయ భాషలైవుండాలి. ముఖ్యంగా విద్యార్థులు ఆ మూడు భాషల్లో ఒకటి లేదా అంత కంటే ఎక్కువ భాషల్ని మార్చుకోవాలనుకుంటే 6వ లేదా 7వ తరగతిలో మార్చుకోవచ్చు, అయితే మాధ్యమిక పాఠశాల చదువు చివరి నాటికి వారు మూడు భాషల్లో (ఒక భారతీయ భాషలో సాహిత్య స్థాయితో కలిపి) ప్రాథమిక పరిజ్ఞానాన్ని ప్రదర్శించగలిగి వుండాలి.

4.14. విజ్ఞానం, గణితం, విషయాలకోసం అత్యంత నాణ్యమైన ద్విభాషా పాఠ్యపుస్తకాలను, బోధనా అభ్యాస సామాగ్రిని రూపొందించేందుకు ప్రయత్నాలు జరుగుతాయి, తద్వారా విద్యార్థులు తమ ఇంటి భాషలో/మాతృభాషలో, ఆంగ్లంలో ఆ రెండు సబ్జెక్టుల గురించి ఆలోచించేందుకు, మాట్లాడేందుకు వీలవుతుంది.

4.15 ప్రపంచ వ్యాప్తంగా అనేక అభివృద్ధిచెందిన దేశాల్లో రుజువయిందేమంటే ఎవరైనా సరే తమ భాష, సంస్కృతి, సంప్రదాయాల్లో పరిపూర్ణత సాధించడం వల్ల నష్టం ఏమీ లేకపోగా విద్య, సామాజిక, సాంకేతిక ప్రగతికి అది ఎంతో దోహదపడుతుందని. భారతీయ భాషలు ప్రపంచంలోనే సుసంపన్నమైన, అత్యంత శాస్త్రీయమైన, సుందరమైన, ఎంతో అభివ్యక్తీకరణ కలిగిన భాషల కోవలోకి వస్తాయి. అద్భుతమైన ప్రాచీన సాహిత్యం, అలాగే ఈ భాషల్లో వెలువడుతున్న ఆధునిక సాహిత్యం (వచనం/కవిత్వం రెండింటిలో) సినిమాలు, సంగీతం భారతదేశ జాతీయ గుర్తింపును, భారతీయ సంపదను రూపొందించేందుకు దోహదం చేస్తున్నాయి. సాంస్కృతిక వైభవానికి, జాతీయ సమగ్రతకు భారత యువజనులంతా తమ దేశ భాషల సమాహారాన్ని గురించి, వాటిలోని సాహిత్య సంపద గురించి తప్పనిసరిగా తెలుసుకుని వుండాలి.

4.16. అదేవిధంగా 'ది లాంగ్వేజెస్ ఆఫ్ ఇండియా' (భారతీయ భాషలు) అనే వినోదాత్మక పథకంలో/కార్యక్రమంలో, అలాగే అప్పుడప్పుడు 6 నుంచి 8 తరగతులవారికోసం నిర్వహించే 'ఏక్ భారత్ శ్రేష్ట్ భారత్' వంటి కార్యక్రమాల్లో ప్రతి విద్యార్థీ పాల్గోవాలి. ఈ పథకం/కార్యక్రమం ద్వారా అనేక భారతీయ భాషల అద్భుత ఏకత్వం, వాటి సంయుక్త ధ్వని తీరు, శాస్త్రీయంగా అమర్చిన అక్షరమాలలు, రచనలు, సాధారణ వ్యాకరణ స్వరూపాలు, వాటి మూలాలు, సంస్కృతం ఇతర శాస్త్రీయ భాషలనుంచి వచ్చి చేరిన పద సంపద, వాటి పరస్పర ప్రభావాలు, వైవిధ్యతల గురించి విద్యార్థులు తెలుసుకుంటారు. ఏ భౌగోళిక ప్రాంతాల్లో ఏ భాషలు మాట్లాడుతున్నారో గ్రహిస్తారు; ప్రకృతి, ఆదివాసీ భాషల

స్వరూపం గురించిన అవగాహన వారికి కలుగుతుంది, ప్రతి భారతీయ భాషలోని సాధారణంగా మాట్లాడే కొన్ని పదబంధాలను, వాక్యాలను ఉచ్చరించగలుగుతారు, ప్రతి భాషలోని గొప్ప ప్రేరణాత్మక రచనల గురించి (సముచిత అనువాదాల ద్వారా) తెలుసుకోగలుగుతారు. ఇలాంటి కార్యక్రమాలు వారిలో సమైక్యతా భావనను, భారత అద్భుత సాంస్కృతిక వారసత్వం, వైవిధ్యత గురించిన అవగాహనను పెంపొందిస్తాయి. ఇదొక పెన్నిధి లాంటిది. భారాతదేశంలోని ఇతర ప్రాంతాల ప్రజల్ని కలిసినప్పుడు వారికి ఈ అనుభవం విశేషంగా ఉపయోగపడుతుంది. ఈ పథకం/కార్యక్రమం ఎలాంటి పరీక్షలతో సంబంధం లేకుండా ఆహ్లాదభరితంగా వుంటుంది.

4.17. భారత దేశ శాస్త్రీయ భాషా సాహిత్యాల ఔన్నత్యం, వాటి ప్రాముఖ్యత, ప్రాసంగికత విస్మరించడానికి వీల్లేనటువంటివి. భారత రాజ్యాంగం 8వ షెడ్యూల్‌లో పేర్కొనబడ్డ సంస్కృతం కూడా ఒక ముఖ్యమైన, ఆధునికమైన భాష. లాటిన్, గ్రీకు రెండు భాషల్లో కలిపి ఎంత శాస్త్రీయ సాహిత్యం వుందో అంతకంటే ఎక్కువ సాహిత్యం సంస్కృతంలో వుంది. గణితం, తత్వశాస్త్రం, వ్యాకరణం, సంగీతం రాజకీయాలు, వైద్యం, వాస్తుశాస్త్రం, లోహశాస్త్రం, నాటకం, కవిత్వం, కథలు చెప్పడం ఇంకా అనేక రంగాలలో (సంస్కృత జ్ఞాన వ్యవస్థలు) అపార నిధులున్నాయి. వివిధ మతాలకు చెందిన వ్యక్తులు, మతేతర వ్యక్తులు, వివిధ సామాజిక ఆర్థిక నేపథ్యాలున్నవారు వేలాది సంవత్సరాలనుంచి వాటిని సృష్టిస్తూ వచ్చారు. అందుకే సంస్కృత భాషను పాఠశాల విద్య, ఉన్నత విద్య తాలూకు అన్ని దశల్లో (త్రిభాషా సూత్రంలో సైతం ఒకటిగా) ఒక ముఖ్యమైన, ఉన్నతిస్థితికి దోహదం చేసే ఐచ్చికం(ఆప్షన్)గా పొందుపరచడం జరిగింది. ఈ భాషని ఆసక్తిదాయకమైన, ప్రయోగాత్మకమైన రీతిలో, అదే సమయంలో సమకాలీనంగా ప్రాసంగికత వుండేలా ముఖ్యంగా సంస్కృత జ్ఞాన వ్యవస్థలతో ప్రత్యేకించి ధ్వని, ఉచ్చారణలతో నేర్పించడం జరుగుతుంది. సంస్కృతాన్ని సంస్కృతంలో బోధించేందుకు, సంస్కృత అధ్యయనం ఆనందదాయకంగా వుండేలా పునాది స్థాయి, మధ్య స్థాయిలో సాధారణ ప్రామాణిక సంస్కృతం (ఎస్‌ఎస్‌సి)లో పాఠ్యపుస్తకాలు రూపొందించబడతాయి.

4.18. భారతదేశంలో తమిళ, తెలుగు, కన్నడ, మలయాళ, ఒడియా భాషలతో సహా ఇతర శాస్త్రీయ భాషల్లో ఎంతో సంపన్నమైన సాహిత్యం వుంది. వాటికి తోడుగా పాళి, పర్షియన్, ప్రాకృతం వంటి శాస్త్రీయ భాషల్లోని సాహిత్యాన్ని కూడా వాటి ఔన్నత్యం రీత్యా భావితరాల ఆనందంకోసం, సమృద్ధికోసం కాపాడాల్సిన అవసరం వుంది. భారతదేశం పూర్తి అభివృద్ధి చెందిన దేశంగా మారుతున్న క్రమంలో భావితరం భారతదేశపు విస్తృతమైన, అందమైన శాస్త్రీయ పాలుపంచుకోవాలని కోరుకోవచ్చు. సంస్కృసతానికి తోడు తమిళ, తెలుగు, కన్నడ, మలయాళ, ఒడియా, పాళి, పర్షియన్, ప్రాకృతం వంటి ఇతర శాస్త్రీయ భాషా సాహిత్యాలు పాఠశాలల్లో విద్యార్థులకు ఒక ఐచ్చికంగా బాగా అందుబాటులో వుండాలి. ఈ భాషా సాహిత్యాలు సజీవంగా సమున్నతంగా వుండేందుకు గాను సాధ్యమైనంత వరకు అనుభవపూర్వక, వినూత్న పద్ధతుల ద్వారా ఆన్‌లైన్ మాడ్యూల్స్ ని బోధించాలి. సమున్నతమైన మౌఖిక, లిఖిత సాహిత్యాలు, సాంస్కృతిక సంప్రదాయాలు, జ్ఞానం కలిగిన అన్ని భారతీయ భాషల విషయంలో సైతం ఇలాంటి కృషి జరగాలి.

4.19. పిల్లల మేలు కోసం, సుసంపన్నమైన ఈ భాషలనూ వాటి కళాత్మక సంపదలనూ సంరక్షించుకోవడం కోసం అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లోని పిల్లలందరూ కనీసం ఒక శాస్త్రీయ భారతీయ భాషనూ ఆ భాషా సాహిత్యాన్నీ కనీసం రెండు సంవత్సరాలపాటు నేర్చుకునేందుకు అవకాశం వుంటుంది. అనుభవపూర్వక, వినూత్న విధానాలతో, సాంకేతిక పరిజ్ఞాన్ని కూడా జోడించిన బోధనాపద్ధతితో 6 నుంచి 12 తరగతులలో, మధ్య దశ నుంచి మాధ్యమికోన్నత దశ వరకూ ఆ తరువాత కూడా కొనసాగించే ఆప్షన్‌తో అభ్యసించవచ్చు.

4.20. భారతీయ భాషల్లోనూ, ఇంగ్లీషులోనూ ఉన్నత శ్రేణి విద్యావకాశాలను కల్పించడంతోపాటు, విద్యార్థులు తమ ఆసక్తులూ ఆకాంక్షలను బట్టి ప్రపంచ సంస్కృతులను తెలుసుకునేందుకు గాను కొరియన్, జపనీస్, థాయ్, ఫ్రెంచ్,

జర్మన్, స్పానిష్, పోర్చుగీస్, రష్యన్ వంటి విదేశీ భాషలను నేర్చుకునేందుకు తద్వారా తమ ప్రపంచ జ్ఞానాన్ని, పర్యటనలని సుసంపన్నం చేసుకునేందుకు మాధ్యమిక స్థాయి నుంచే అవకాశం వుంటుంది.

4.21 అన్ని భాషల బోధనను వినూత్నమైన, అనుభవపూర్వకమైన పద్ధతులతో తీర్చిదిద్దడం జరుగుతుంది. అందులో భాషా సాంస్కృతుల అంశాలను అంటే చలన చిత్రాలు, థియేటర్, కథారూపాలు, కవిత్వం, సంగీతం, వివిధ సంబంధిత అంశాలను నిజ జీవిత అనుభవాలను సరళీకరించి జోడించడం వంటివి కూడా వుంటాయి. ఈవిధంగా భాషా బోధన కూడా అనుభవపూర్వక- అభ్యాస బోధనా శాస్త్రంపై ఆధారపడి వుంటుంది.

4.22. భారతీయ సంకేత భాష (ఇండియన్ సైన్ లాంగ్వేజ్ -ఐఎస్ఎల్)ని దేశవ్యాప్తంగా ప్రామాణీకరించడం జరుగుతుంది. ఇందుకు గాను వినికిడి సమస్య వున్న విద్యార్థులకోసం జాతీయ, రాష్ట్ర పాఠ్య ప్రణాళికను అభివృద్ధిపరచడం జరుగుతుంది. అవకాశం, అవసరం వున్న చోట స్థానిక సంకేతాల భాషలను గౌరవిస్తూ వాటిని బోధిస్తారు.

## అవసరమైన విషయాలు (సబ్జెక్టులు), నైపుణ్యాలు, సామర్థ్యాల పాఠ్యప్రణాళిక ఏకీకరణ

4.23 తమ వ్యక్తిగత పాఠ్యప్రణాళికను ఎంచుకునేందుకు విద్యార్థులకు అపరిమిత అవకాశం వుండాలి. అదేవిధంగా వేగంగా మారిపోతున్న ప్రస్తుత ప్రపంచంలో తమను తాము మంచిగా, విజేయులుగా, వినూత్నమైనవారిగా, సర్దుబాటు చేసుకోగాలవారిగా, ఉత్పాదకశీలురుగా రూపొందించుకునేందుకు విద్యార్థులు కొన్ని విషయాలను, నైపుణ్యాలను, సామర్థ్యాలను నేర్చుకోవాల్సి వుంటుంది. భాషల్లో ప్రావీణ్యతతో పాటు ఈ నైపుణ్యాలను పెంపొందించుకోవాలి : శాస్త్రీయ స్పృహ, రుజులపై ఆధారపడిన ఆలోచన, సృజనాత్మకత, వినూత్నత, సౌందర్యాత్మక కళాత్మక దృష్టి, మౌఖిక లిఖిత కమ్యూనికేషన్, ఆరోగ్యం పోషకాహారం; వ్యాయామ విద్య, దృఢత్వం (ఫిట్‌నెస్), ఆరోగ్యవంతం(వెల్‌నెస్), క్రీడలు; సహకారం, కలసికట్టుగా పనిచేయడం; సమస్యలను పరిష్కరించడం, తార్కికంగా విశ్లేషించడం; వృత్తివిద్య- నైపుణ్యాలు; డిజిటల్ అక్షరాస్యత, కంప్యూటర్ భాష(లో రాయటం) (కోడింగ్), కంప్యుటర్ పరమైన ఆలోచన (కంప్యుటేషనల్ థింకింగ్) ; నైతికత, నైతిక తర్కం; మానవ, రాజ్యాంగ విలువల గురించిన జ్ఞానం, ఆచరణ; జెండర్ (లింగ) స్పృహ, ప్రాథమిక విధులు; పౌరసత్వ నైపుణ్యాలు, విలువలు; భారతీయ పరిజ్ఞానం; నీరు, వనరుల పొదుపు, పారిశుధ్యం, పరిశుభ్రతలతో పాటు పర్యావరణ చైతన్యం; వర్తమాన విషయాలు, స్థానిక సమాజాలు, రాష్ట్రాలు, దేశాలు, ప్రపంచం ఎదుర్కొంటున్న సమకాలిక, సంక్లిష్ట సమస్యలు.

4.24. అన్ని స్థాయిల విద్యార్థులలో వివిధ రకాల ఈ కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్), రూపకల్పన ఆలోచన (డిజైన్ థింకింగ్), సమగ్ర ఆరోగ్యం, సేంద్రియ జీవనం; పర్యావరణ విద్య; ప్రపంచ పౌరసత్వ విద్య (జిసిఇడి) మొదలైన సమకాలిక విషయాలతో కూడిన పటిష్టమైన పాఠ్యప్రణాళిక, బోధనాశాస్త్రపర చర్యలు ఆయా దశల్లో చేపట్టడం జరుగుతుంది.

4.25. గణిత శాస్త్రమూ, గణిత శాస్త్రపరమైన ఆలోచనా భారతదేశ భవిష్యత్తుకు చాలా ముఖ్యం కృత్రిమ మేధస్సు, యంత్ర అభ్యాసం (మెషిన్ లెర్నింగ్), సమాచార విజ్ఞానం (డాటా సైన్స్) మొదలైన వాటితో కూడిన అనేక రానున్న రంగాలలో, వృత్తులలో భారతదేశం నాయకత్వ పాత్ర పోషించడానికి చాలా కీలకం అవుతుంది. అందువల్ల పునాది దశ నుంచీ పాఠశాల విద్య అంతటా గణిత శాస్త్రానికీ, కంప్యూటేషనల్ థింకింగ్ (కంప్యూటర్ పరమైన ఆలోచన)కి అలాగే గణిత శాస్త్రపరమైన ఆలోచనను మరింత ఆహ్లాదకరంగా, ఆసక్తిదాయకంగా మార్చే పజిల్స్ ని, ఆటలను క్రమబద్ధంగా వాడటంతో పాటు వివిధ రకాల వినూత్న పద్ధతులకు మరింత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. కోడింగ్ (కంప్యూటర్ అవగాహనకు రాసే ద్విఅంకాత్మక నిర్దేశభాష)ని ఉపయోగించే కార్యకలాపాలను మధ్య దశలో ప్రవేశపెడతారు.

4.26. ప్రతి విద్యార్థీ 6 నుంచి 8 తరగతులప్పుడు ఒక సరదా కోర్సులో పాలుపంచుకుంటాడు. అది వారికి- రాష్ట్రాలు, స్థానిక సమాజాలు, స్థానికంగా కావలసిన నైపుణ్యాలు నిర్దేశించినట్టు వడ్రంగం, విద్యుత్‌పనులు, లోహపనులు, ఉద్యానవనం, కుండలు చేయడం వంటి ముఖ్యమైన వృత్తివిద్యా కళల సర్వేకు, తమ చేతులతో తయారుచేసిన అనుభవాన్ని ఇస్తాయి. పాఠశాల విద్య జాతీయ పాఠ్యప్రణాళిక రూపురేఖని (ఎన్‌సిఎఫ్‌ఎస్‌ఇ) 2020-21 రూపొందిస్తున్నప్పుడు 6-8 తరగతుల కోసం ఆచరణపై ఆధారపడిన పాఠ్య ప్రణాళికను ఎన్‌సిఇఆర్‌టి తగినవిధంగా తయారుచేస్తుంది. 6-8 తరగతులలో ఏదో ఒక సమయంలో అందరు విద్యార్థులు 10 రోజుల పాటు పుస్తకాల సంచీలు లేకుండా వెళ్లి వడ్రంగులు, తోటమాలులు, కుమ్మరివాళ్ళు, కళాకారులు, మొదలైన స్థానిక వృత్తివిద్యా నిపుణుల వద్ద 'ఇన్‌టర్న్' (ఉద్యోగుల శిక్షణ)లో వుంటూ నేర్చుకుంటారు. అలాగే 6 నుంచి 12 తరగతుల పొడవునా సెలవుల్లో కూడా ఇలాంటి ఇంటర్న్‌షిప్(ఉద్యోగుల శిక్షణ పొందే) అవకాశాలను కల్పిస్తారు. ఆన్‌లైన్ పద్ధతిలో వృత్తివిద్యా కోర్సులను అందుబాటులో వుంచడం కూడా జరుగుతుంది. కళలు, క్విజ్‌లు, క్రీడలు, వృత్తివిద్యలతో కూడిన వివిధ రకాల ప్రగతిదాయక కార్యక్రమాలకోసం ఏడాది పొడవునా ఇలాంటి పుస్తకాల సంచీలు అవసరం లేని రోజులను ప్రోత్సహించిడం జరుగుతుంది. అప్పుడప్పుడు పాఠశాల బయటి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వీలుగా పిల్లలను చారిత్రక, సాంస్కృతిక, పర్యాటక ప్రాధాన్యత వున్న ప్రదేశాలకు, కట్టడాలకు తీసుకెళ్లడం; స్థానిక కళాకారులు, వృత్తి కళాకారులతో సమావేశాలు ఏర్పాటు చేయడం; తమ గ్రామం/తహశీల్/జిల్లా/రాష్ట్రంలోని ఉన్నత విద్యా సంస్థల సందర్శన వంటివి నిర్వహించడం జరుగుతుంది.

4.27. 'భారతదేశపు జ్ఞానం'లో- ప్రాచీన భారతదేశం, ఆధునిక భారతదేశానికి అది అందించిన సేవలు, దాని విజయాలు, సవాళ్లు; విద్య, ఆరోగ్యం, పర్యావరణం మొదలైన విషయాల్లో భారతదేశపు భవిష్యత్ ఆకాంక్షలపట్ల స్పష్టమైన అవగాహన మొదలైనవి వుంటాయి. వీటిని పాఠశాల పాఠ్యప్రణాళికలో సందర్భమున్న ప్రతిచోటా ఒక విస్పష్ట శాస్త్రీయ పద్ధతిలో చేర్చబడతాయి. ముఖ్యంగా ఆదివాసీ జ్ఞానాన్ని, దేశవాళీ సంప్రదాయక అభ్యాస విధానాలను గణితశాస్త్రం, ఖగోళ శాస్త్రం, తత్వశాస్త్రం, యోగా, వాస్తు శాస్త్రం, వైద్యం, వ్యవసాయం, ఇంజనీరింగ్, భాషలు, సాహిత్యం, క్రీడలు అలాగే పాలన, రాజకీయాలు, పరిరక్షణ వంటి అంశాల్లో చేర్చడం జరుగుతుంది. ఆదివాసీ వైద్య చికిత్సా పద్ధతులు, అడవుల నిర్వహణ, సంప్రదాయ (సేంద్రియ) వ్యవసాయం, ప్రకృతి వ్యవసాయం మొదలైన వాటిలో నిర్దిష్టమైన కోర్సులు కూడా అందుబాటులో వుంటాయి. మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు ఎంచుకునే ప్రాతిపదికన 'భారతదేశపు విజ్ఞానం' పై ఒక ఆసక్తికర కోర్సు కూడా అందుబాటులో వుంటుంది. వినోదాత్మక, దేశవాళీ ఆటల ద్వారా వివిధ అంశాలను, విషయాలను నేర్చుకునేందుకు గాను పోటీలు నిర్వహించవచ్చు. పాఠశాల విద్యా కాలమంతా సముచిత సమయాల్లో విజ్ఞానం తదితర క్షేత్రాల్లో ప్రాచీన, ఆధునిక ధృవతారలవంటి ప్రేరణాత్మక మహనీయులపై వీడియో చిత్రాలను ప్రదర్శించవచ్చు. పరస్పర సాంస్కృతిక అవగాహనా కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థులు వివిధ రాష్ట్రాలను సందర్శించడాన్ని ప్రోత్సహించడం జరుగుతుంది.

4.28. విద్యార్థులకు పిన్నవయసులోనే 'మంచి చేయడం' అనేదాని ప్రాధాన్యతను, అలాగే నైతిక నిర్ణయాలు తీసుకునేందుకు ఒక తార్కిక విధానాన్ని వివరించాలి. ఆ తరువాతి సంవత్సరాలలో వాటిని మరింతగా వివరించడమే కాక మోసగించడం, హింస, దోపిడి, చెడును వ్యాప్తి చేయడం, సహనం, సమానత్వం, సానుభూతి వంటి ఇతివృత్తాలను గురించి చెప్పాలి. పిల్లలు తమ జీవితంలో నీతివంతమైన/నైతికపరమైన పద్ధతులను అనుసరించేందుకు, నైతిక విషయాలను బహుకోణాల్లో తార్కికంగా విశ్లేషించేందుకు, అన్ని పనుల్లో నైతిక విలువలను పాటించేందుకు ఇది దోహదం చేస్తుంది. ఈ ప్రాథమిక నైతిక విశ్లేషణ, సంప్రదాయిక భారతీయ విలువలు, అన్ని ప్రాథమిక రాజ్యాంగ విలువలు (అంటే సేవ, అహింస, స్వచ్ఛత, సత్యం, నిష్కామ కర్మ, శాంతి, త్యాగం, సహనం, వైవిధ్యత, బహు త్వం, సత్ప్రవర్తన, జెండర్ స్పృహ, పెద్దల పట్ల గౌరవం, అందరికీ మర్యాద, వారి నేపథ్యంతో నిమిత్తంలేకుండా వారిలోని

సామర్థ్యాలను గుర్తించడం, పర్యావరణం పట్ల గౌరవం, సహాయంచేసే తత్వం, సౌజన్యం, సహనం, క్షమాగుణం, సహానుభూతి, జాలి, దేశభక్తి, ప్రజాస్వామిక దృక్పథం, సమైక్యత, బాధ్యత, న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం మొదలైన వాటిని) విద్యార్థులందరిలో పెంపొందించేందుకు వీలవుతుంది. పంచతంత్రం, జాతక కథలు, హితోపదేశం, ఇంకా ఇతర ఆహ్లాదకరమైన కల్పిత కథలు, భారత సంస్కృతిలోని ప్రభావశీలమైన గాథల్ని చదివే; ప్రపంచ సాహిత్యం మీద వాటి ప్రభావాన్ని తెలుసుకునే అవకాశం లభిస్తుంది. భారత రాజ్యాంగంలోని కొన్ని అంశాలను విద్యార్థులంతా తప్పనిసరిగా చదవడాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలి. వ్యాధి నివారణా ఆరోగ్యం, మానసిక ఆరోగ్యం, మంచి పుష్టికరమైన ఆహారం, వ్యక్తిగత-సార్వజనిక పరిశుభ్రత, ఆపదలప్పుడు ప్రతిస్పందించడం, ప్రథమ చికిత్స మొదలైనవాటితో సహా ఆరోగ్యానికి సంబంధించిన ప్రాథమిక శిక్షణను కూడా పాఠ్యప్రణాళికలో చేర్చడం జరుగుతుంది. అలాగే మద్యం, పొగాకు, మాదకద్రవ్యాల వినాశకరమైన ప్రభావాల గురించి శాస్త్రీయ విశ్లేషణలు కూడా అందులో వుంటాయి.

4.29. భారతీయతను, స్థానికతను బలంగా నాటేవిధంగా పునాది దశ మొదలుకుని మొత్తం పాఠ్యప్రణాళికను, బోధనా శాస్త్రాన్ని పునర్వ్యవస్థీకరించడం జరుగుతుంది. ఇందులో సంస్కృతి, సంప్రదాయాలు, వారసత్వం, ఆచారాలు, భాష, తత్వశాస్త్రం భూగోళశాస్త్రం, ప్రాచీన-వర్తమాన జ్ఞానం, సామాజిక శాస్త్రీయ అవసరాలు, దేశవాళీ సంప్రదాయిక అభ్యాస పద్ధతులు మొదలైనవి అంతర్గతంగా వుంటాయి. ఎందుకంటే విద్య మన విద్యార్థులకు వీలైనంతమేర ఆసక్తిదాయకంగా తమకు సంబంధించినదిగా, ప్రాసంగికతతో, ప్రభావశీలంగా వుండాలి. సాధ్యమైనంతవరకు భారతీయ స్థానిక, భౌగోళిక నేపథ్యంతో కథలు, కళలు, ఆటపాటలు, ఉదాహరణలు, సమస్యలు మొదలైనవాటిని ఎంచుకోవాలి. అలా చేయడం వల్ల సృజనాత్మకతతో పాటు నేర్చుకోవడమనేది విస్తృతమవుతుంది.

## పాఠశాల విద్యకు జాతీయ పాఠ్య ప్రణాళిక రూపురేఖ (ఎన్‌సిఎఫ్ఎస్ఇ)

4.30. పాఠశాల విద్య కోసం ఒక వినూత్న, సమగ్ర జాతీయ పాఠ్య ప్రణాళిక రూపురేఖ (ఫ్రేమ్‌వర్క్) - ఎన్‌సిఎఫ్ఎస్ఇ 2020-21 రూపకల్పనను ఎన్‌సిఇఆర్‌టి చేపడుతుంది. జాతీయ విద్యా విధానం 2020 సూత్రాల ప్రాతిపదికన, ముందువరస పాఠ్యప్రణాళిక అవసరాలకు తగిన విధంగా- రాష్ట్ర ప్రభుత్వాలు, మంత్రిత్వ విభాగాలు, కేంద్ర ప్రభుత్వంలోని సంబంధిత విభాగాలు, ఇతర నిపుణుల బృందాల వంటి భాగస్వాములందరితో చర్చించి రూపొందించడం, దానిని అన్ని ప్రాంతీయ భాషలలో అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుంది. ఈ ఎన్‌సిఎఫ్ఎస్ఇ దస్తావేజు(డాక్యుమెంటు)ను ముందువరస పాఠ్య ప్రణాళికను పరిగణనలోకి తీసుకుంటూ ప్రతీ 5-10 సంవత్సరాలకోసారి పునస్సమీక్షించి నవీనీకరించడం జరుగుతుంది.

## స్థానిక విషయాలతో, అభిరుచులతో కూడిన జాతీయ పాఠ్యపుస్తకాలు

4.31. పాఠశాల పాఠ్యపుస్తకాల్లో సమాంతర మార్పులు చేస్తున్నప్పుడు తప్పనిసరిగా వస్తువును తగ్గించాలి, పాఠశాల పాఠ్యప్రణాళికను మరింత సరళతరం చేయాలి, బట్టీపట్టి నేర్చుకునే విధానం స్థానంలో సృజనాత్మకంగా నేర్చుకోవడాన్ని విస్తృతం చేయాలి. అన్ని పాఠ్యపుస్తకాలు జాతీయ స్థాయి ప్రాధాన్యత వుండే అవసరమైన, ముఖ్యమైన అంశాలతో (చర్చ, విశ్లేషణ, ఉదాహరణలు, అన్వయాలతో పాటు) వుండాలి. కానీ అదేసమయంలో స్థానిక సందర్భానికి, అవసరాలకు అనుగుణంగా ఏదైనా అవసరమైన స్వల్ప మార్పులతో, అనుబంధ సామాగ్రిని కూడా జతచేయాలి. సాధ్యమైన చోట జాతీయ,స్థానిక విషయాలు వున్న పాఠ్యపుస్తకాల జతలోంచి తమకు అనువైన వాటిని ఎంచుకునే అవకాశం పాఠశాలలకు, ఉపాధ్యాయులకు వుంటుంది. తద్వారా వారు తమ సొంత బోధనాశైలికి, విద్యార్థుల, సామాజిక అవసరాలకు అనుగుణమైన రీతిలో బోధించగలుగుతారు.

4.32 నాణ్యమైన పాఠ్యపుస్తకాలను సాధ్యమైనంత తక్కువ ధరకు అంటే తయారీ/ముద్రణాఖర్చుల ధరకు అందించి తద్వారా విద్యార్థులపై, విద్యా వ్యవస్థపై పాఠ్యపుస్తకాల భారాన్ని తగ్గించడం లక్ష్యంగా వుంటుంది. ఎస్‌సిఇఆర్‌టిల సహకారంతో ఎన్‌సిఇఆర్‌టి అభివృద్ధిపరచిన అత్యంత నాణ్యమైన పాఠ్యపుస్తక సామాగ్రిని ఉపయోగించి దీనిని సాధించవచ్చు. అదనపు పాఠ్యపుస్తక సామాగ్రికి ప్రభుత్వ-దాతృత్వ సంస్థల భాగస్వామ్యంతో, నిధులను సమకూర్చవచ్చు. ఉత్పత్తి వ్యయానికే అత్యంత నాణ్యమైన పాఠ్యపుస్తకాలు అందించేలా సమూహ ఉత్పాదన వనరు (క్రౌడ్ సోర్సింగ్) నిపుణులకు ప్రోత్సాహాన్ని అందిస్తుంది. రాష్ట్రాలు తమ సొంత పాఠ్య ప్రణాళికను (సాధ్యమైనంతవరకు ఎన్‌సిఎఫ్ఎస్ఇ పై ఆధారపడి ఎన్‌సిఇఆర్‌టి రూపొందించినదిగా వుండాలి). అలాగే పాఠ్యపుస్తకాలను (సాధ్యమైనంతవరకు ఎన్‌సిఇఆర్‌టి పాఠ్యపుస్తక ప్రాతిపదికన) అవసరమైనంత వరకు రాష్ట్ర స్పృహను, సామాగ్రిని జొప్పించి తయారుచేయవచ్చు. అలా చేస్తున్నప్పుడు ఎన్‌సిఇఆర్‌టి పాఠ్యప్రణాళికకు జాతీయ స్థాయి ఆమోదం వుందన్న విషయాన్ని తప్పనిసరిగా గుర్తుంచుకోవాలి. ఈ పాఠ్యపుస్తకాలన్నీ అన్ని ప్రాంతీయ భాషల్లో అందుబాటులో వుంచడానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. దానివల్ల విద్యార్థులందరికీ ఉన్నత శ్రేణి నాణ్యమైన అభ్యాసం అందుబాటులోకి వస్తుంది. పాఠశాలలు పాఠ్య పుస్తకాలను సకాలంలో సిద్ధంగా వుంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలి. పర్యావరణ పరిరక్షణను, వ్యవస్థాపక భారాన్ని తగ్గించడానికి అన్ని పాఠ్యపుస్తకాలను దిగుమతి(డౌన్‌లోడ్) చేసుకునేందుకు, ముద్రణ చేసుకునేందుకు వీలైన పాఠాంతరాలను అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, ఎన్‌సిఇఆర్‌టి అందుబాటులో పెట్టాలి.

4.33. పాఠ్యప్రణాళికలో, బోధనాశాస్త్రంలో తగిన మార్పుల ద్వారా పాఠశాల బ్యాగుల, పాఠ్యపుస్తకాల బరువును గణనీయంగా తగ్గించేందుకు ఎన్‌సిఇఆర్‌టి, ఎస్‌సిఇఆర్‌టిలు తీవ్రంగా కృషి చేస్తాయి.

## విద్యార్థుల అభివృద్ధి కోసం అసెస్‌మెంట్ మార్పు

4.34. మన పాఠశాల వ్యవస్థ సంస్కృతిలో అసెస్‌మెంట్ (మూల్యాంకన) లక్ష్యం ప్రధానంగా ఇప్పుడున్న బట్టీపట్టే నైపుణ్యాలను పరీక్షించే పద్ధతి నుంచి పక్కకు జరిగి- క్రమబద్ధత, నిర్మాణాత్మకత వైపు, మరింత సమర్థతపై ఆధారపడిన విధానం వైపు మారడం. నేర్చుకోవడానికీ, విద్యార్థుల అభివృద్ధికీ ఇది తోడ్పడుతుంది, విశ్లేషణ, విమర్శనాత్మక ఆలోచన, భావనాత్మక స్పష్టత వంటి అగ్రశ్రేణి నైపుణ్యాలను పరిరక్షిస్తుంది. ఈ మూల్యాంకన ప్రాథమిక లక్ష్యం నేర్చుకోవడాన్ని అంచనావేయడమే. ఇది ఉపాధ్యాయుడికీ, విద్యార్థికీ, మొత్తం పాఠశాల వ్యవస్థకూ ఉపయోగ పడుతుంది. విద్యార్థులందరి అభ్యాసాన్ని, అభివృద్ధి చెందడాన్ని విస్తృతపరిచేందుకు బోధన-అభ్యాస ప్రక్రియలను నిరంతరం సవరించడం జరుగుతుంటుంది. మూల్యాంకన సూత్రం వెనక అంతర్లీనంగా వున్న ఉద్దేశం ఇదే.

4.35. ప్రతిపాదిత జాతీయ మూల్యాంకన కేంద్రం, ఎన్‌సిఇఆర్‌టి, ఎస్‌సిఇఆర్‌టిల మార్గదర్శకత్వంలో రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాలు- పాఠశాల ప్రాతిపదికన విద్యార్థులందరి మూల్యాంకన నిమిత్తం పాఠశాల ద్వారా తల్లిదండ్రులకు అందజేసే ప్రగతిపత్రా(ప్రోగ్రెస్ కార్డు)న్ని పూర్తిగా పున:రూపకల్పన చేస్తాయి. ప్రగతిపత్రం సమగ్రంగా, 360 డిగ్రీలలో, బహుళార్థక నివేదికలా వుంటొంది. అలాగే మానసిక గ్రహణ శక్తి (కాగ్నిటివ్), ప్రభావశీల (అఫెక్టివ్), మానసిక యాంత్రిక స్పందన (సైకోమోటర్) శాస్త్రపరిధుల్లో ప్రతి విద్యార్థి ప్రగతి, విశిష్టతల వివరాలు అందులో వుంటాయి. ఉపాధ్యాయుల మూల్యాంకనతో పాటు స్వీయ మూల్యాంకనం, తోటివారి మూల్యాంకనం, అలాగే ఉత్తమ ప్రణాళిక ఆధార, సంశోధన ఆధారిత నేర్చుకోవడంలో (ఇంక్వైరీ బేస్డ్ లెర్నింగ్), క్విజ్‌లో, పాత్ర పోషణలలో, కలసికట్టుగా చేసే పనిలో, వ్యక్తిత్వసూక్ష్మచిత్రణ మొదలైన వాటిలో పిల్లల ప్రగతిని అంచనా వేయడం వుంటాయి. ఈ సమగ్రమైన ప్రగతి పత్రం ఇంటికీ పాఠశాలకూ మధ్య ఒక ముఖ్యమైన అనుబంధాన్ని ఏర్పరుస్తుంది. తమ పిల్లల సమగ్ర విద్య, అభివృద్ధిలో తల్లిదండ్రులు చురుకుగా పాల్గొనేందుకు తల్లిదండ్రుల-ఉపాధ్యాయుల సమావేశాలు కూడా

నిర్వహించబడతాయి. తరగతి లోపలా-బయటా ప్రతి విద్యార్థికి ఏవిధంగా తోడ్పడాలి అనే అంశంలో ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు విలువైన సమాచారాన్ని కూడా ఈ ప్రగతి పత్రాలను అందిస్తాయి. ఎఐ బేస్డ్ సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధిపరచి విద్యార్థులు ఉపయోగించవచ్చు. పాఠశాల సంవత్సరాలలో నేర్చుకున్న డాటా ఆధారంగా; అలాగే తల్లిదండ్రుల, విద్యార్థుల, ఉపాధ్యాయుల పరస్పర ప్రశ్నావళి ఆధారంగా తమ ఎదుగుదలను శోధించేందుకు తోడ్పడుతుంది; తమ బలాలు, ఆసక్తులు, దృష్టి నిలపాల్సిన అంశాలకు సంబంధించిన విలువైన సమాచారాన్ని విద్యార్థులకు అందించి వారు తమ కెరీర్ అవకాశాలను గణనీయంగా పొందేందుకు దోహదపడుతుంది.

4.36. బోర్డ్ పరీక్షలు, ప్రవేశ పరీక్షలతో సహా మాధ్యమిక పాఠశాల పరీక్షల ప్రస్తుత స్వభావం, శిక్షణ (కోచింగ్) సంస్కృతికి దారితీస్తుండడం వల్ల ప్రత్యేకించి మాధ్యమిక పాఠశాల స్థాయిలో తీవ్రమైన హాని వాటిల్లుతోంది. నిజంగా నేర్చుకోవడానికి వెచ్చించాల్సిన విలువైన సమయాన్ని అధిక శిక్షణ పరీక్షలకు వాటికి సిద్ధం కావడానికి వృధా చేస్తోంది. విద్యార్థులకు భవిష్యత్తులో ఎంతో అవసరమైన సరళతను, ఎంచుకునే అవకాశాన్ని ఇవ్వకుండా ఆ పరీక్షలు విద్యార్థుల అభ్యాస పరిధిని సంకుచితం చేస్తున్నాయి. ఏకధార విధానంలో నేర్చుకునేలా విద్యార్థులపై ఒత్తిడిని పెంచుతున్నాయి.

4.37. 10, 12 తరగతులకు బోర్డు పరీక్షలను కొనసాగిస్తూనే కోచింగ్ తరగతులకు వెళ్లాల్సిన అవసరాన్ని లేకుండా చేయడానికి ప్రస్తుత బోర్డు, ప్రవేశ పరీక్షలను సంస్కరించడం జరుగుతుంది. ప్రస్తుత మూల్యాంకన విధానపు హానికర ప్రభావాలను నిర్మూలించేందుకు, సమగ్రాభివృద్ధికి దోహదపడేందుకు బోర్డ్ పరీక్షలను పున:రూపకల్పన చేయడం జరుగుతుంది. తాము రాసే బోర్డు పరీక్షలకు సంబంధించి విద్యార్థులు తమ ఆసక్తులను బట్టి వివిధ విషయా(సబ్జెక్టు) లను ఎంచుకునేందుకు వీలుంటుంది. బోర్డు పరీక్షలను సులభతరం చేయడం కూడా జరుగుతుంది. అవి నెలల తరపాఠశాల తర్ఫీదు(కోచింగ్)ను, కంఠస్థం చేయాల్సిన అవసరాన్ని నివారిస్తూ ప్రధానంగా కీలకమైన సామర్థ్యాలను/యోగ్యతలను పరీక్షిస్తాయి; ఏ విద్యార్థి అయినా పాఠశాల తరగతికి వెళ్తూ ప్రాథమిక ప్రయత్నం చేస్తే చాలు ఆ తరువాతి బోర్డు పరీక్షను అదనపు కృషి అవసరం లేకుండానే ఉత్తీర్ణుడు/ఉత్తీర్ణురాలు కాగలుగుతారు.. బోర్డు పరీక్షల్లో ఎక్కువ నష్టాన్ని కలిగించే అంశాన్ని నిర్మూలించడం జరుగుతుంది. సంబంధిత పాఠశాల సంవత్సరం దేనిలోనైనా బోర్డు పరీక్షలని కావాలనుకుంటే రెండు సార్లు అంటే ఒకటి ప్రధాన పరీక్ష ఇంకొక పరీక్ష మార్కుల మెరుగుదలకోసం రాయవచ్చు.

4.38. అపూర్వమైన సరళత్వం, విద్యార్థులకు ఎంచుకునే అవకాశం, రెండు ప్రయత్నాలు చేసే అవకాశం, కీలక సామర్థ్యాలను ప్రాథమికంగా పరీక్షించే అసెస్‌మెంట్లు- ఇవన్నీ కూడా వెంటనే అన్ని బోర్డు పరీక్షల్లో ప్రవేశపెట్టాల్సిన కీలకమైన సంస్కరణలు. విద్యార్థులపై బోర్డు పరీక్షల ఒత్తిడిని తగ్గించేందుకు, కోచింగ్ సంస్కృతిని రూపుమాపేందుకు, వీలైన మరిన్ని నమూనాలను అభివృద్ధి పరిచేందుకు బోర్డులు మునుముందు ప్రయత్నించవచ్చు. సాధ్యమైన అలాంటి వాటిలో కొన్ని :వార్షిక/సెమిస్టర్/మాడ్యులర్ బోర్డు పరీక్షల విధానాన్ని అభివృద్ధిపరచవచ్చు, అందులో ప్రతి పరీక్షకు చాలా తక్కువ సామాగ్రి వుంటుంది; పాఠశాలలో సంబంధిత కోర్సు పూర్తయిన వెంటనే పరీక్ష నిర్వహించబడుతుంది, తత్ఫలితంగా పరీక్ష ఒత్తిడి సమంగా తగ్గుతుంది, మాధ్యమిక దశలో ప్రత్యేక పరీక్షల మీద అంత ఎక్కువ సమయం వెచ్చించాల్సిన అవసరం వుండదు; గణిత శాస్త్రంతో మొదలుపెట్టి అన్ని సబ్జెక్టులు, సంబంధిత మూల్యాంకనం రెండు స్థాయిలలో నిర్వహించవచ్చు, విద్యార్థులు తమ సబ్జెక్టుల్లో కొన్నింటిని ప్రమాణస్థాయిలో, మరికొన్నింటిని ఉన్నత స్థాయిలో చదువుకుంటారు. అలాగే కొన్ని సబ్జెక్టుల్లో బోర్డు పరీక్షను పునఃరూపకల్పన చేసి రెండు భాగాలుగా అంటే ఇచ్చిన సమాధానల్లోంచి సరైన దానిని గుర్తించే బహుళైచ్ఛిక ప్రశ్నలతో ఒకటి లక్ష్యాత్మక పద్ధతిలో వుంటే, మరొకటి వివరణాత్మక ప్రశ్నలతో వుంటుంది.

4.39. పైన వివరించిన మార్గదర్శకాలనన్నింటినీ ఎన్సిఇఆర్టి తన ప్రధాన భాగస్వాములైన ఎస్సిఇఆర్టి, బోర్డ్ ఆఫ్ అసెస్మెంట్ (బిఓఏ)లు, ప్రతిపాదిత నేషనల్ అసెస్మెంట్ సెంటర్ మొదలైన వాటితో, ఉపాధ్యాయులతో సంప్రదించి 2022-23 విద్యయిక సెషన్ (విద్యా కాలం) నాటికి రూపొందిస్తుంది; ఆతరువాత దానిని ఎన్సిఎఫ్ఎస్ఇ 2021తో జోడించడం జరుగుతుంది.

4.40. పాఠశాల విద్యా సంవత్సరాల పొడవునా అభివృద్ధిని తెలుసుకునేందుకు, కేవలం 10, 12 తరగతుల చివర్లో మాత్రమే కాకుండా- విద్యార్థుల, తల్లిదండ్రుల, ప్రధానోపాధ్యాయుల ప్రయోజనం కోసం మొత్తం పాఠశాల వ్యవస్థనూ, పాఠశాలల-బోధనా అభ్యాస ప్రక్రియలనూ మెరుగు పరిచేందుకు గాను విద్యార్థులంతా పాఠశాల పరీక్షలను 3, 5, 8 తరగతుల్లో రాస్తారు. వాటిని తగిన అధికారి నిర్వహిస్తారు. ఈ పరీక్షలు ప్రాథమిక అభ్యాస ఫలితాలను, సాధించిన విజయాలను సమీక్షిస్తాయి. జాతీయ, స్థానిక పాఠ్యప్రణాళిక నుంచి కీలక భావనలను, జ్ఞానాన్ని అసెస్మెంట్ ద్వారా, బట్టీపట్టి గుర్తుంచుకోవడాన్ని కాకుండా సంబంధిత అగ్రశ్రేణి నైపుణ్యాలను, నిజ జీవిత పరిస్థితులకు ఆ జ్ఞానాన్ని వర్తింపజేయడాన్ని పరీక్షిస్తాయి. ముఖ్యంగా 3వ తరగతి పరీక్షలు ప్రాథమిక అక్షరాస్యతను, సంఖ్యా జ్ఞానాన్ని, ఇతర పునాదిపూర్వక నైపుణ్యాలను పరీక్షిస్తాయి. పాఠశాల పరీక్షల్లో వచ్చే ఫలితాలను కేవలం పాఠశాల విద్యా వ్యవస్థ ప్రగతికోసం ఉపయోగిస్తారు. అలాగే తమ విద్యార్థులు సాధించిన ప్రగతిని ప్రజలకు వివరించేందుకు, పాఠశాల వ్యవస్థ నిరంతర పర్యవేక్షణకు, అభివృద్ధికి వినియోగిస్తారు.

4.41. మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ (ఎంహెచ్ఆర్డి) ఆధ్వర్యంలో ఒక ప్రామాణిక వ్యవస్థ లాగా నేషనల్ అసెస్మెంట్ సెంటర్, పరఖ్ (పెర్ఫార్మెన్స్ అసెస్మెంట్ రివ్యూ అండ్ అనాలిసిస్ ఆఫ్ నాలెడ్జ్ ఫర్ హోలిస్టిక్ డెవెలప్మెంట్- పిఎఆర్ఎకెహెచ్)ని ఏర్పాటు చేయాలని ప్రతిపాదించబడింది. ఇది గుర్తింపు పొందిన భారతదేశ పాఠశాల బోర్డులన్నింటికోసం విద్యార్థుల మూల్యాంకన, ఇవాల్యుయేషన్ ప్రాథమిక లక్ష్యాలైన నియమాలను, ప్రమాణాలను, మార్గదర్శకాలను రూపొందిస్తుంది; స్టేట్ అచీవ్మెంట్ సర్వే (ఎస్ఎఎస్)కు మార్గదర్శకత్వం వహిస్తూ నేషనల్ అచీవ్మెంట్ సర్వే (ఎన్ఎఎస్)ను చేపడుతుంది; దేశంలో అభ్యాస ఫలితాల ప్రగతిని పర్యవేక్షిస్తుంది; విద్యా విధానం లక్ష్యాలలో పేర్కొన్నవిధంగా పాఠశాల బోర్డులు 21వ శతాబ్దపు నైపుణ్య అవసరాలకు అనుగుణంగా తమ మూల్యాంకన పద్ధతులను మార్చుకునేలా ప్రోత్సహిస్తుంది, సహాయం అందిస్తుంది. నూతన మూల్యాంకన పద్ధతుల గురించీ, ఇటీవలి పరిశోధనల గురించీ ఈ కేంద్రం పాఠశాల బోర్డులకు సలహాలు కూడా ఇస్తుంది; పాఠశాల బోర్డుల మధ్య సమన్వయాన్ని పెంపొందిస్తుంది. పాఠశాల బోర్డులు ఉత్తమ పద్ధతులను పరస్పరం పంచుకోవడంలో అన్ని పాఠశాల బోర్డులలోని విద్యార్థుల విద్యా ప్రమాణాలు సమంగా వుండేలా చేయడంలో ఈ కేంద్రం ఒక సాధనంగా వ్యవహరిస్తుంది.

4.42. విశ్వవిద్యాలయ ప్రవేశ పరీక్షల సూత్రాలన్నీ ఒకేవిధంగా వుంటాయి. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టిఏ) అత్యంత నాణ్యమైన కామన్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ను, అలాగే విజ్ఞానశాస్త్రాలు, మానవ విజ్ఞానశాస్త్రాలు, భాషలు, కళలు, వృత్తివిద్యా విషయాలలో ప్రతి సంవత్సరం కనీసం రెండు సార్లు సబ్జెక్టు పరీక్షలను నిర్వహిస్తుంది. ఈ పరీక్షలు భావనాత్మక అవగాహనను, తెలివిని ఉపయోగించే సామర్థ్యాన్ని పరీక్షిస్తాయి. ఈ పరీక్షలకోసం శిక్షణ తీసుకోవలసిన ఆగత్యం వుండదు. ఈ పరీక్షలకోసం విద్యార్థులు తమ సబ్జెక్టులను తామే ఎంచుకోగలుగుతారు; ప్రతి విశ్వవిద్యాలయం ప్రతి విద్యార్థి తీసుకునే సబ్జెక్ట్ వివరాలను చూడగలుగుతుంది, అలాగే వ్యక్తిగత ఆసక్తులు, సామర్థ్యాలు అనుసరించి విద్యార్థులను తమ కార్యక్రమాల్లో చేర్చుకోగలుగుతుంది. ఉన్నత విద్యా సంస్థల్లో అండర్ గ్రాడ్యుయేట్ ఫెలోషిప్ అడ్మిషన్లకు సంబంధించి ప్రవేశ పరీక్షలు నిర్వహించేందుకు ఎన్టిఏ ఒక ప్రధాన నైపుణ్యంతో కూడిన, స్వయం ప్రతిపత్తిగల పరీక్షా సంస్థగా సేవలు అందిస్తుంది. ఎన్టిఏ టెస్టింగ్ సేవల ఉన్నతమైన నాణ్యత, శ్రేణి, సరళత్వం

కారణంగా అనేక విశ్వవిద్యాలయాలు ఈ ఉమ్మడి ప్రవేశ పరీక్షల సేవను ఉపయోగించుకోగలుగుతాయి. వందలాది విశ్వవిద్యాలయాలు ఒక్కొక్కటి తన సొంత ప్రవేశ పరీక్షలు నిర్వహించడం వల్ల విద్యార్థులు, విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, మొత్తం విద్యా వ్యవస్థపై పడుతున్న అపారమైన భారాన్ని నివారించడానికి వీలవుతుంది. తమ అడ్మిషన్లకోసం ఆయా విశ్వవిద్యాలయాలు, కళాశాలు ఎన్‌టిఎ మూల్యాంకనను వినియోగించుకోవాలా లేదా అని నిర్ణయించుకునే అధికారం వాటికే వదిలిపేయడం జరుగుతుంది.

## ప్రత్యేక ప్రతిభలున్న విద్యార్థులకు, మేధో విద్యార్థులకు మద్దతు

4.43. ప్రతి విద్యార్థిలో సహజసిద్ధమైన ప్రతిభా సామర్థ్యాలుంటాయి; వాటిని కనుగొని పోషించడం, ప్రోత్సహించడం, అభివృద్ధిపరచడం అవసరం. వివిధ ఆసక్తుల, వైఖరుల, సామర్థ్యాల రూపంలో ఈ ప్రతిభలు తమను తాము వ్యక్తపరచుకుంటాయి. ఒక పరిధిలో ప్రత్యేకించి బలమైన ఆసక్తులను, సామర్థ్యాలను వ్యక్తం చేసే విద్యార్థులకు పాఠశాల పాఠ్యప్రణాళికకు అతీతంగా ఆ పరిధిలో వారు కృషి చేసేలా ప్రోత్సహించాలి. అలాంటి విద్యార్థుల ప్రతిభలను, ఆసక్తులను గుర్తించి ప్రోత్సహించేందుకు గాను ఉపాధ్యాయ విద్యలో తగిన పద్ధతులను ప్రవేశపెట్టడం జరుగుతుంది. మేధో విద్యార్థుల విద్యకు మార్గదర్శక సూత్రాలను నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎన్‌సిఇఆర్‌టి), నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ (ఎన్‌సిటిఇ)లు అభివృద్ధిపరుస్తాయి. బిఇడి కార్యక్రమంలో కూడా మేధో విద్యార్థుల విద్య విషయంలో ఒక విశిష్టాధ్యయనా (స్పెషలైజేషన్)న్ని అనుమతించవచ్చు.

4.44. తరగతి గదిలో పరిమిత ఆసక్తులు లేదా ప్రతిభ వున్న విద్యార్థులను ఉపాధ్యాయులు అనుబంధ అభివృద్ధి సామాగ్రిని అందిస్తూ ప్రోత్సహించేలా చూడాలి. పాఠశాల, పాఠశాలల సముదాయాలు, జిల్లాలు మొదలైన వాటి స్థాయిల్లో టాపిక్-సెంటర్డ్, ప్రాజెక్ట్ బేస్డ్ క్లబ్బులను, సర్కిళ్లను ప్రోత్సహించడం, మద్దతు ఇవ్వడం జరుగుతుంది. ఉదాహరణకు సైన్స్ సమూహాలు(సర్కిళ్లు), సంగీత నృత్య ప్రదర్శన సమూహాలు, చదరంగ సమూహాలు, కవితా సమూహాలు, భాషా సమూహాలు, నాటక సమూహాలు, చర్చా సమూహాలు, క్రీడా సమూహాలు, పర్యావరణ (ఎకో) క్లబ్బులు, ఆరోగ్య శ్రేయస్సు బృందాలు, యోగా బృందాలు మొదలైనవి. వీటితోపాటు వివిధ విషయాలలో మాధ్యమిక పాఠశాలల విద్యార్థుల కోసం అత్యంత నాణ్యతతో కూడిన జాతీయ రెసిడెన్షియల్ వేసవి కార్యక్రమాలను కూడా ప్రోత్సహించడం జరుగుతుంది. అందులో ప్రతిభ ప్రాతిపదికతన అలాగే సామాజికంగా ఆర్థికంగా వెనుకపాఠశాలన వర్గాల నుంచి వచ్చిన వారితో సహా దేశమంతటి నుంచి అత్యుత్తమ విద్యార్థులను, ఉపాధ్యాయులను నిష్పక్షపాతమైన స్వీకార ప్రక్రియ ద్వారా ఆకర్షిస్తారు.

4.45. దేశవ్యాప్తంగా వివిధ సబ్జెక్టుల్లో ఒలంపియాడ్‌లను, పోటీలను నిర్వహించడం జరుగుతుంది. వాటిలో అర్హత సాధించిన విద్యార్థులంతా అన్ని స్థాయిల్లో పాల్గొనేందుకు వీలుగా పాఠశాల, స్థానిక, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో సమన్వయంతో ముందుకు వెళ్లడం జరుగుతుంది. విద్యార్థులు విస్తృతంగా పాల్గొనేందుకు వీలుగా గ్రామీణ ప్రాంతాలలో, ప్రాంతీయ భాషలలో కూడా ఇవి అందుబాటులో వుండేలా చర్యలు తీసుకుంటారు. ప్రభుత్వ, ప్రవేటు విశ్వవిద్యాలయాలు; ఐఐటీలు, ఎన్‌ఐటీలు వంటి ఉన్నత సంస్థలతో సహా అన్నీ తమ అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో అడ్మిషన్లకోసం ఈ జాతీయ అంతర్జాతీయ స్థాయి ఒలంపియాడ్‌లో ఇతర జాతీయ కార్యక్రమాల్లో వెలువడిన ప్రతిభ ఆధారిత ఫలితాలను పరిగణనలోకి తీసుకునేలా ప్రోత్సహించడం జరుగుతుంది.

4.46. అన్ని ఇళ్లల్లో లేదా పాఠశాలల్లో ఇంటర్నెట్ కనెక్షన్ వున్న స్మార్ట్ ఫోన్లు లేదా టాబ్స్ అందుబాటులోకి వచ్చిన తరువాత క్విజ్‌లు, పోటీలు, మూల్యాంకనలు, సుసంపన్నత సామగ్రి వంటివి ఆన్‌లైన్ ఆప్‌ల రూపంలో అభివృద్ధిపరచడం; పైన పేర్కొన్న కార్యక్రమాలన్నింటినీ సామూహిక కార్యక్రమాలుగా తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల

పర్యవేక్షణలో విద్యార్థులకు అందుబాటులోకి తేవడం జరుగుతుంది. డిజిటల్ బోధనా శాస్త్రం కోసం పాఠశాలలు దశలవారీగా స్మార్ట్ క్లాస్ రూంలను రూపొందిస్తాయి. తద్వారా బోధనా అభ్యాస ప్రక్రియలు ఆన్‌లైన్ వనరులను, సహ భాగస్వామ్యాలను వినియోగించుకుని మెరుగుపడతాయి.

## 5. ఉపాధ్యాయులు

5.1. వాస్తవానికి మన పిల్లల భవిష్యత్తును, తద్వారా మన దేశ భవిష్యత్తును ఉపాధ్యాయులు తీర్చిదిద్దుతారు. భారతదేశంలో ఉపాధ్యాయులు నిర్వహిస్తున్న ఈ మహోన్నతమైన పాత్ర వల్లనే మన సమాజంలో వారు అత్యంత గౌరవనీయులయ్యారు. తమ జ్ఞానాన్ని, నైపుణ్యాలను, నైతికతను విద్యార్థులకు అభిలషణీయమైనంత మేర నేర్పేందుకు గాను మన సమాజం ఉపాధ్యాయులకు కావలసిన వాటన్నింటినీ తగువిధంగా సమకూరుస్తుంది. ఉపాధ్యాయ విద్య, నియామకం, కేటాయింపు, సర్వీస్ స్థితిగతులు, సాధికారత ఏ స్థాయిలో వుండాలో ఆ స్థాయిలో లేకపోవడం వల్ల ఉపాధ్యాయుల నాణ్యత, ప్రేరణ ఆశించిన ప్రమాణాలను అందుకోలేకపోతోంది. ఉపాధ్యాయుల పట్ల అత్యంత గౌరవాన్ని, ఉపాధ్యాయ వృత్తికి అత్యున్నత స్థాయిని పునరుద్ధరించి ఆ వృత్తిలో ప్రవేశించేవారికి ప్రేరణ కల్పించాలి. మన పిల్లల, మన దేశ ఉన్నత భవిష్యత్తుకోసం ఉపాధ్యాయులకు ప్రేరణను, సాధికారతను కల్పించాల్సిన అవసరం ఎంతైనా వుంది.

### నియమాకాలు, కేటాయింపులు

5.2. అత్యుత్తమ విద్యార్థులు ఉపాధ్యాయ వృత్తిలో, ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాలలో ప్రవేశించేందుకు వీలుగా దేశవ్యాప్తంగా 4 సంవత్సరాల సమీకృతబిఇడి చేస్తున్న వారికి పెద్ద ఎత్తున ప్రతిభ ఆధారిత ఉపకార వేతనాలను ఇవ్వడం జరుగుతుంది. గ్రామీణ ప్రాంతాలలో ప్రత్యేక ప్రతిభ ఆధారిత ఉపకార వేతనాలను నెలకొల్పడమేకాక, వారు విజయవంతంగా బిఇడి పూర్తిచేసిన పిదప వారి అభీష్టం మేరకు వారి స్థానిక ప్రాంతాల్లో ఉపాధిని కల్పించడం జరుగుతుంది. ఈ ఉపకార వేతనాలు స్థానిక విద్యార్థులకు, ముఖ్యంగా విద్యార్థినులకు స్థానికంగా ఉపాధి అవకాశాలను అందిస్తాయి. తద్వారా వీరు స్థానిక భాష తెలిసిన, అత్యంత అర్హత కలిగిన ఉపాధ్యాయులుగా స్థానిక ఆదర్శపాత్రలుగా సేవలు అందించగలుగుతారు. గ్రామీణ ప్రాంతాలలో, ప్రత్యేకించి నాణ్యమైన ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా వున్న ప్రదేశాలలో ఉపాధ్యాయ వృత్తి చేస్తున్నవారికి ప్రోత్సాహకాలు కల్పించడం జరుగుతుంది. గ్రామీణ ప్రాంతాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నవారికి స్థానికంగా పాఠశాల సమీపంలో లేదా పాఠశాల ఆవరణలో వసతి సౌకర్యం కల్పించడం లేదా హౌజింగ్ అలవెన్సులు పెంచడం ఒక కీలకమైన ప్రోత్సాహకం.

5.3. అతిగా ఉపాధ్యాయులను బదిలీ చేసే హానికరమైన విధానాన్ని నిలిపివేయడం జరుగుతుంది. తత్ఫలితంగా విద్యార్థులు తమకు ఆదర్శప్రాయంగా వున్న తమ ఆదర్శపాత్రలతో నిరంతరం అనుబంధం కలిగివుండేందుకు, మంచి విద్యా వాతావరణం నెలకొనేందుకు వీలవుతుంది. బదిలీలు అరుదైన ప్రత్యేక పరిస్థితుల్లో, రాష్ట్ర/కేంద్రపాలిత ప్రభుత్వాలు నిర్దేశించిన వ్యవస్థీకృత పద్ధతి ప్రకారమే జరుగుతాయి. అంతేకాకుండా పారదర్శకతకు చోటు కల్పించేందుకు బదిలీలను ఆన్‌లైన్ కంప్యూటరైజ్డ్ పద్ధతిలో నిర్వహిస్తారు.

5.4 . వస్తువులోనూ, బోధనాశాస్త్రంలోనూ మెరుగైన బోధనా సామాగ్రిని పెంపొందించేందుకు ఉపాధ్యాయ అర్హతా పరీక్షలను (టిఇటి) బలోపేతం చేయడం జరుగుతుంది. పాఠశాల విద్యలోని అన్ని దశల్లో (పునాదిపూర్వక, సిద్ధపాటు, మధ్య, మాధ్యమిక) ఉపాధ్యాయులను కలుపుకునేందుకు టిఇటిలను కూడా విస్తరిస్తారు. సబ్జెక్ట్ ఉపాధ్యాయుల కోసం నియమాకాలకు సంబంధించిన సబ్జెక్టుల్లో తగిన టిఇటి లేదా ఎన్‌టిఎ (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) టెస్ట్ స్కోర్లను కూడా పరిగణనలోకి తీసుకుంటారు. బోధించడంలో అభిరుచి, ఉత్సాహాలను కొలిచేందుకు ఒక తరగతి గది ప్రదర్శన లేదా

ఇంటర్వ్యూ అనేది పాఠశాలలకు, పాఠశాల సముదాయాలకు ఉపాధ్యాయుల ఎంపిక ప్రక్రియలో అంతర్భాగం అవుతుంది. స్థానిక భాషలో బోధించడం ఎంత సౌకర్యవంతంగా, ఎంత సమర్ధవంతంగా వుందో తెలుసుకునేందుకు కూడా ఈ మౌఖిక పరీక్షలు దోహదం చేస్తాయి. తద్వారా ప్రతి పాఠశాలలో/పాఠశాల సముదాయంలో కనీసం కొందరు ఉపాధ్యాయులైనా విద్యార్థులతో స్థానిక భాషలో, చాలామంది మాట్లాడే ఇంటి భాషలో మాట్లాడగలిగే వారు అందుబాటులో వుంటారు. ఇదేవిధంగా ప్రైవేటు పాఠశాలల్లో ఉపాధ్యాయులు టిఇటి ద్వారా అర్హత పొందినవారై వుండాలి. ప్రదర్శన/ఇంటర్వ్యూ ఇచ్చిన వారై, స్థానిక భాష తెలిసినవారై వుండాలి.

5.5. ఆయా విషయాలలో ముఖ్యంగా కళలు, వ్యాయామ విద్య, వృత్తి విద్య, భాషలు మొదలైన వాటిలో ఉపాధ్యాయులు తగినంతమంది వుండేలా పాఠశాలల/పాఠశాల సముదాయాల ఉపాధ్యాయ నియమాకాలు జరగాలి. అలాగే పాఠశాలల మధ్య పరస్పరం ఉపాధ్యాయులను పంచుకోవడమనేది రాష్ట్ర/కేంద్ర పాలిత ప్రాంత ప్రభుత్వాలు అనుసరించే 'గ్రూపింగ్ ఆఫ్ స్కూల్స్' విధానానికి అనుగుణంగా జరగాలి.

5.6. పాఠశాలలు/పాఠశాల సముదాయాలు విద్యార్థుల ప్రయోజనం కోసం, స్థానిక జ్ఞాన సంపదను పరిరక్షించడం, పెంపొందించడం కోసం వివిధ విషయాలలో స్థానిక ప్రముఖులను లేదా నిపుణులను 'మాస్టర్ ఇన్‌స్ట్రక్టర్లు' గా వినియోగించుకోవడాన్ని ప్రోత్సహించడం జరుగుతుంది; ఆ విషయాలు సంప్రదాయిక, స్థానిక కళలు, చేతివృత్తులు, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, వ్యవసాయం అలాగే స్థానిక నిపుణులు అందుబాటులో వున్న ఇతర సబ్జెక్టులు.

5.7. రానున్న రెండు దశాబ్దాలలో సబ్జెక్టులవారీగా ఉపాధ్యాయ ఖాళీలు ఎన్ని ఏర్పడనున్నాయో అంచనావేసేందుకు సాంకేతిక పరిజ్ఞానం ఆధారంతో ఒక సమగ్ర ఉపాధ్యాయ అవసరాల ప్రణాళికా రచనను ప్రతి రాష్ట్రం చేపట్టాలి. నియమాకం, కేటాయింపు విషయంలో పైన వివరించిన చర్యలను రాబోయే అవసరాన్ని బట్టి తీసుకుని అన్ని ఖాళీలను అర్హులైన ఉపాధ్యాయులతో, అలాగే స్థానిక ఉపాధ్యాయులతో పూరించాలి. వారికి వృత్తి నిర్వహణ (కెరీర్ మేనేజ్‌మెంట్) కోసం, అభివృద్ధి కోసం దిగువ పేర్కొన్న విధంగా తగిన ప్రోత్సాహకాలు అందించాలి. ఉపాధ్యాయ విద్యా కార్యక్రమాలు, సమర్పణలు కూడా వెల్లడైన ఖాళీలతో సమంగా వుంటాయి.

## పని వాతావరణం, సంస్కృతి

5.8. పాఠశాలల్లో పని వాతావరణాన్నీ, సంస్కృతినీ మెరుగుపరచడం వంటి వాటి ప్రాథమిక ఉద్దేశం విధి నిర్వహణలో ఉపాధ్యాయుల సామర్థ్యాన్ని గణనీయంగా పెంచడం. తాము కూడా సచేతన, సంరక్షించే, సమ్మిళిత వర్గాలలో అంతర్భాగం అన్న భావనను వారికి కలిగించడం; ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రధానోపాధ్యాయులు, ఇతర సహాయక సిబ్బంది అందరూ ఈ ఉమ్మడి లక్ష్యసాధనకు అంకితమై మన పిల్లలు బాగా చదువుకునేలా చేస్తారు.

5.9. ఈ దిశలో ముందుగా కావలసింది పాఠశాలల పని వాతావరణం మెరుగుపరచి చక్కగా వుండేలా చూడటం. మంచి స్థితిలో వున్న మరుగుదొడ్లు, శుభ్రమైన తాగునీరు, పరిసరాలన్నీ పరిశుభ్రంగా, ఆకర్షణీయంగా వుండటం, విద్యుత్తు, కంప్యూటర్ పరికరాలు, ఇంటర్నెట్, గ్రంథాలయాలు, ఆటపాటలకు కావలసిన వనరులు మొదలైన వాటితో సహా సురక్షితమైన మౌలిక సదుపాయాలు సమృద్ధిగా అందుబాటులో వుంచాలి. తద్వారా ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థినులు, వికలాంగులు సురక్షితమైన, సమ్మిళితమైన నేర్చుకునే వాతావరణాన్ని కలిగివుండాలి. తమ పాఠశాలల్లో బోధించేందుకు, చదువుకునేందుకు ఈ వాతావరణం స్ఫూర్తిదాయకంగా, సౌకర్యవంతంగా, సమర్ధవంతంగా వుండాలి. ఈ అవసరాలపట్ల ఉపాధ్యాయులందరినీ చైతన్యపరిచేందుకు గాను ఉద్యోగకాల శిక్షణ (ఇన్‌సర్వీస్ ట్రైనింగ్)లో పని ప్రదేశాల్లో భద్రత, ఆరోగ్యం, మంచి వాతావరణంకు సంబంధించిన అంశాలుంటాయి.

5.10 సమర్థవంతమైన పాఠశాల నిర్వహణ, వనరుల భాగస్వామ్యం, కమ్యూనిటీ నిర్మాణం మొదలైన వాటి అందుబాటును ఏమాత్రం తగ్గించకుండానే పాఠశాల సముదాయాల, పాఠశాలల హేతుబద్ధీకరణ విషయంలో రాష్ట్ర/కేంద్రపాలిత ప్రాంత ప్రభుత్వాలు వినూత్న విధానాలను అనుసరించాలి. పాఠశాల సముదాయాల నిర్మాణం ఎంతోకాలం, ఎంతగానో తోడ్పడుతుంది. పాఠశాల సముదాయాలకు ఉపాధ్యాయులను సమీకరించడం అనేది పాఠశాలల మధ్య, పాఠశాల సముదాయాల మధ్య స్వయం చాలకంగా సంబంధాలను ఏర్పరుస్తుంది; విషయాలవారిగా ఉపాధ్యాయుల పంపిణీ చక్కగా జరిగేందుకు కూడా సాయపడుతుంది. మరింత సచేతనమైన జ్ఞాన నిధిని సృష్టిస్తుంది. చిన్న చిన్న పాఠశాలల లోని ఉపాధ్యాయులు ఇక ఏమాత్రం ఏకాకుల్లా వుండకుండా పెద్ద పాఠశాల సముదాయ వర్గాలలో భాగస్వాములవుతారు, ఒకరితో ఒకరు కలసి పనిచేస్తూ అనుభవాలను పంచుకుంటారు తద్వారా పిల్లలందరి అభ్యాసానికి మరింతగా దోహదపడతారు. ఉపాధ్యాయులకు ఇంకా ఎక్కువ మద్దతును సమకూర్చడానికి ఒక సమర్థవంతమైన అభ్యాస వాతావరణాన్ని సృష్టించడానికి దోహదపడేలా పాఠశాల సముదాయాలు కౌన్సెలర్లను, సుశిక్షితులైన సామాజిక కార్యకర్తలను, సాంకేతిక నిర్వహణా సిబ్బందిని కూడా పంచుకుంటాయి.

5.11. పాఠశాల/పాఠశాలసముదాయాల యాజమాన్య కమిటీల్లో సభ్యులుగానే కాకుండా ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో, ఇతర ముఖ్యమైన స్థానిక భాగస్వాములతో కలసి పాఠశాల/పాఠశాలసముదాయాల నిర్వహణలో మరింతగా పాలుపంచుకుంటారు.

5.12. బోధనేతర కార్యక్రమాల కోసం ఉపాధ్యాయులు ఎంతో సమయాన్ని వెచ్చించాల్సి వస్తున్న విధానాన్ని నివారించేందుకుగాను ఇకనుంచి బోధనతో సంబంధంలేని పనులకు ఉపాధ్యాయులను వినియోగించడమనేది జరగదు. ముఖ్యంగా శ్రమదాయక పరిపాలనాపరమైన పనులకు, మధ్యాహ్న భోజన పథకానికి హేతుబద్ధీకరించిన పరిమిత సమయానికి మించి వినియోగించడం వుండదు. దానివల్ల వారు పూర్తి సమయాన్ని తమ బోధనా అభ్యాస విధులపై వెచ్చించేందుకు వీలవుతుంది.

5.13. సమర్థవంతమైన అభ్యాసం కోసం, భాగస్వాములందరి ప్రయోజనం కోసం పాఠశాలలు సానుకూల అభ్యాస వాతావరణాన్ని కలిగివుండేందుకు దోహదపడేలా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు నిర్వహించాల్సిన పాత్రలో తమ పాఠశాలల్లో సంరక్షణాయుతమైన, సమ్మిళితమైన సంస్కృతిని పెంపొందించడం ఒకటని స్పష్టంగా చేర్చాలి.

5.14..తరగతి గదిలో విద్యార్థులకు అత్యంత సమర్థవంతంగా బోధించగలిగేందుకు గాను బోధనా శాస్త్ర విధానాలను ఎంచుకోవడంలో ఉపాధ్యాయులకు మరింత స్వయంప్రతిపత్తిని కల్పించడం జరుగుతుంది. ఏ విద్యార్థి సమగ్రాభివృద్ధిలోనైనా కీలకాంశంగా వుండే సామాజిక భావోద్వేగ అభ్యాసంపై కూడా ఉపాధ్యాయులు తమ దృష్టిని కేంద్రీకరిస్తారు. తమ తరగతి గదుల్లో మెరుగైన అభ్యాస ఫలితాలను సాధించేందుకు వినూత్న బోధనా పద్ధతులు అనుసరించడాన్ని గుర్తించడం జరుగుతుంది.

## నిరంతర వృత్తిపరమైన అభివృద్ధి (సిపిడి)

5.15. ఉపాధ్యాయులు తమను తాము వృత్తిపరంగా అభివృద్ధిపరచుకునేందుకు, తాజా మార్పులను, పరిణామాలను తెలుసుకునేందుకు వారికి నిరంతర అవకాశాలు కల్పించడం జరుగుతుంది. స్థానిక, ప్రాంతీయ, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి వర్క్ షాప్‌లు, ఆన్‌లైన్ ఉపాధ్యాయ అభివృద్ధి మాడ్యూల్స్‌సదుపాయాలతో సహా అనేక పద్ధతుల్లో ఆ అవకాశాలను కల్పిస్తారు. తమ ఆలోచనలను, ఉత్తమ ఆచరణలను పంచుకునేందుకు గాను ఉపాధ్యాయులకు వేదికలను (ప్రత్యేకించి ఆన్‌లైన్ వేదికలను) అభివృద్ధిపరచడం జరుగుతుంది. తద్వారా ప్రతి

ఉపాధ్యాయుడు ప్రతి సంవత్సరం స్వీయ వృత్తిపర ప్రగతికోసం, స్వీయ ఆసక్తులను బట్టి కనీసం 50 గంటలు నిరంతర వృత్తిపరమైన అభివృద్ధి (సిపిడి) కార్యక్రమాల కోసం వెచ్చించాలని భావించబడతోంది. ఈ సిపిడి అవకాశాలు ముఖ్యంగా, క్రమబద్ధంగా తాజా బోధనా శాస్త్రాలను అంటే పునాది పూర్వక అక్షరాస్యత, సంఖ్యా జ్ఞానం, అభ్యాస ఫలితాలను నిర్మాణాత్మకంగా, అనుసరించే విధంగా అంచనావేసే సమర్ధతపై ఆధారపడిన అభ్యాసం, అలాగే అనుభవపూర్వక అభ్యాసం, కళలతో క్రీడలతో జోడించపాఠశాలన అభ్యాసాలు, కథలు చెప్పడంపై ఆధారపడిన విధానాలు మొదలైన సంబంధిత బోధనా శాస్త్రాలన్నీ ఇందులో మిళితమై వుంటాయి.

5.16. పాఠశాల ప్రధానోపాధ్యాయులకు, పాఠశాల సముదాయాల నేతలకు కూడా ఇలాంటి మాడ్యులార్ లీడర్‌షిప్/మేనేజ్‌మెంట్ వర్క్ షాప్‌లు ఆన్‌లైన్ అభివృద్ధి అవకాశాలు, తమ నాయకత్వ, యాజమాన్య నైపుణ్యాలను నిరంతరంగా అభివృద్ధిపరచుకునే ఆన్‌లైన్ వేదికలూ అందుబాటులో వుంటాయి; వాటి ద్వారా వారు ఉత్తమ పద్ధతులను పరస్పరం పంచుకోవచ్చు. లీడర్‌షిప్, మేనేజ్‌మెంట్ అలాగే బోధనాశాస్త్రం, కంటెంట్ ప్రత్యేకించి సమర్ధతమీద ఆధారపడిన, విద్యపై ఆధారపడిన బోధనాపరమైన ప్రణాళికల అమలు వంటివాటిపై దృష్టిని కేంద్రీకరించి వీరు కూడా సంవత్సరానికి సిపిడి మాడ్యూల్‌లో 50 గంటలు లేదా అంతకంటే ఎక్కువ గంటలు పొల్గొంటారని ఆశించబడుతోంది.

## కెరీర్ మేనేజ్‌మెంట్, అభివృద్ధి (సిఎంపి)

5.17. విశిష్టమైన పనితీరును కనబరుస్తున్న ఉపాధ్యాయులను తప్పనిసరిగా గుర్తించి, పదోన్నతులు కల్పించాలి, వేతనాలు పెంచాలి, తద్వారా మిగతా ఉపాధ్యాయులందరికీ మరింత బాగాపనిచేయాలన్నస్ఫూర్తి లభిస్తుంది. ఇందుకుగాను పదవీకాలానికి సంబంధించి పదోన్నతి, వేతన స్వరూపంతో కూడిన ఒక అద్భుతమైన ప్రతిభ ఆధారిత వ్యవస్థను అభివృద్ధిపరచడం జరుగుతుంది. ఇందులో ప్రతి ఉపాధ్యాయ దశలో బహుశాస్త్ర దశలుంటాయి అది అత్యుత్తమ ఉపాధ్యాయులను గుర్తించి ప్రోత్సాహకలను అందిస్తుంది. ఇందుకోసం విద్యా ప్రగతిని కచ్చితంగా అంచనావేసేందుకు రాష్ట్ర/కేంద్ర పాలిత ప్రాంత ప్రభుత్వాలు వివిధ కొలబద్దలతో కూడిన వ్యవస్థను రూపొందిస్తాయి. సహచరుల సమీక్షలు, హాజరు, నిబద్ధత, సిపిడి గంటలు, ఇంకా పాఠశాలకూ సమాజానికీ చేసిన ఇతర రకాల సేవలు లేదా పేరా 5.20లో పేర్కొన్న నేషనల్ ప్రొఫెషనల్ స్టాండర్డ్స్ ఫర్ టీచర్స్ (ఎన్‌పిఎస్‌టి) ప్రాతిపదికత మీద ఇది ఆధారపడి వుంటుంది. ఈ విధానంలో జీవనోపాధి నేపథ్య పదవీకాలం అనేది శాశ్వత ఉద్యోగిగా నిర్ధారణను సూచిస్తుంది.

5.18. దీనితోపాటు కెరీర్‌లో ఎదుగుదల (ఉద్యోగకాలం, పదోన్నతులు, వేతన పెరుగుదల మొదలైన వాటి రీత్యా) ఏక పాఠశాల దశలో పునాది, సిద్ధపాటు, మాధ్యమిక, మాధ్యమికోన్నత ఉపాధ్యాయులకు అందుబాటులో వుంది. తొలిదశ నుంచి ఆపై దశకి వెళ్లే ఉపాధ్యాయులకు లేదా తద్విరుద్ధ దిశలో వెళ్లేవారికి (కెరీర్ వివిధ దశల మధ్య మార్పునకు అనుమతించినా తగిన విద్యార్హతలు వుంటే తప్ప వారికి కెరీర్ అభివృద్ధిపర ప్రోత్సాహకాలు మాత్రం వుండవు) ఇలా ఎందుకంటే పాఠశాల విద్యలో అన్ని దశలకు ఉన్నత నాణ్యతలు కలిగిన ఉపాధ్యాయులు అవసరం, ఆలాగే ఏదశ కూడా మరో దశ కంటే ముఖ్యమైనదిగా పరిగణించడం జరగదు.

5.19. ప్రతిభపై ఆధారపడి చేసే ఉపాధ్యాయుల ఊర్ధ్వకదలిక కూడా ఉన్నతంగా వుంటుంది. నాయకత్వ లక్షణాలు, యాజమాన్య నైపుణ్యాలు ప్రదర్శించిన విశిష్ఠ ఉపాధ్యాయులకు పాఠశాలల్లో, పాఠశాల సముదాయాల్లో, బ్లాక్ రిసోర్స్ సెంటర్ (బిఆర్‌సి)లు, క్లస్టర్ రిసోర్స్ సెంటర్ (సిఆర్‌సి)లు, బ్లాక్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టీచర్స్ ఎడ్యుకేషన్ (బిఐటిఇ)లు, డిస్ట్రిక్ట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ ట్రెనింగ్ (డిఐటిఇ)లలో అలాగే సంబంధిత ప్రభుత్వ విభాగాలలో విద్యా నాయకత్వ స్థానాలను చేపట్టేందుకు క్రమానుగతంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.

## ఉపాధ్యాయులకు వృత్తిపర ప్రమాణాలు

5.20. నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ పునర్వ్యవస్థీకరించపాఠశాల ప్రొఫెషనల్ స్టాండర్డ్ సెటింగ్స్ బాడీ (పిఎస్ఎస్‌బి) అన్న కొత్తపేరుతో జనరల్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ (జిఇసి) ఆధ్వర్యంలో- ఎన్‌సిఇఆర్‌టి, ఎస్‌సిఇఆర్‌టిలను; అన్ని స్థాయిల, అన్ని ప్రాంతాల ఉపాధ్యాయులను; ఉపాధ్యాయులను తయారుచేసే, అభివృద్ధిపరిచే నైపుణ్య సంస్థలను; వృత్తివిద్య నైపుణ్య సంస్థలను, ఉన్నత విద్యా సంస్థలను సంప్రదించి 2022 నాటికి ఒక కామన్ గైడింగ్ సెట్‌ని రూపొందిస్తుంది. నైపుణ్య సంబంధ విభిన్న స్థాయిల్లోని ఉపాధ్యాయులు ఎలాంటి పాత్రను పోషించాలని ఆశించడం జరుగుతోందో ఆ అంశాలను, ఆస్థాయికి కావలసిన నైపుణ్యాలను ఈ ప్రమాణాలలో పొందుపరచడం జరుగుతుంది. పనితీరును మదింపు చేసేందుకు తగిన ప్రమాణాలు కూడా ఇందులో వుంటాయి; ప్రతి దశలో నిర్ణీత కాలవ్యవధి ప్రకారం వాటిని చేపడతారు. ప్రీ-సర్వీస్ టీచర్ ఎడ్యుకేషన్ కార్యక్రమాల రూపకల్పనను ఎన్‌పిఎస్‌టి కూడా రూపొందిస్తుంది. ఆ తరువాత రాష్ట్రాలు స్వీకరించి ఉపాధ్యాయ కెరీర్ మేనేజ్‌మెంట్‌కు సంబంధించిన అన్ని అంశాలను- వృత్తిపర అభ్యవృద్ధి కృషి, వేతన పెరుగుదలలు, పదోన్నతులు, ఇతర గుర్తింపులతో సహా నిర్ధారిస్తాయి. పదోన్నతులు, వేతన పెరుగుదలలు పదవీ కాలం నిడివిని లేదా సీనియారిటీని బట్టి కాకుండా కేవలం ఇంటి నివేదికల ప్రాతిపదికనే జరుగుతాయి. వృత్తిపరమైన ప్రమాణాలను 2030 నాటికి సమీక్షించి సవరించడం జరుగుతుంది; ఆతరువాత ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి ఈ విధానపు సామర్ధ్యాన్ని కఠినమైన అనుభవపూర్వక విశ్లేషణ చేయడం జరుగుతుంది.

## ప్రత్యేక అధ్యాపకులు

5.21. పాఠశాల విద్యలోని కొన్ని విషయాలలో తక్షణమే అదనపు ప్రత్యేక అధ్యాపకుల అవసరం వుంది. అలాంటి ప్రత్యేక నిపుణులు అంగవైకల్యం వున్న/దివ్యాంగ విద్యార్థులకు, నిర్దిష్టమైన అభ్యాస వైకల్యాలు వున్న వారికి మాధ్యమిక, మాధ్యమికోన్నత స్థాయిలో సబ్జెక్టులను బోధించేందుకు చాలా అవసరం. అలాంటి ఉపాధ్యాయులకు విషయ బోధనా పరిజ్ఞానం, ఉపాధ్యాయుల విషయ సంబంధ లక్ష్యాల పట్ల అవగాహన వుంటే సరిపోదు, పిల్లల ప్రత్యేక అవసరాలను అర్థం చేసుకునేందుకు కావలసిన నైపుణ్యాలు కూడా వుండాలి. అందువల్ల సబ్జెక్టు ఉపాధ్యాయుల లేదా జనరల్ ఉపాధ్యాయులకు అలాంటి వాటిని ప్రీసర్వీస్ టీచర్ ప్రిపరేషన్ (సేవకుపూర్వఉపాధ్యాయ సిద్ధపాటు) సమయంలో గానీ, ఆతరువాత గానీ మాధ్యమిక స్పెషలైజేషన్‌గా అభివృద్ధిపరచవచ్చు. వారికి సర్టిఫికెట్ కోర్సులను ప్రీ సర్వీస్ అప్పుడు లేదా ఇన్ సర్వీస్‌లో పూర్తి/పార్ట్‌టైం కోర్సులుగా తిరిగి ఆ తరువాత బహుశాస్త్రవిషయ కళాశాలల్లో, విశ్వవిద్యాలయాల్లో వాటిని అందించాలి. సబ్జెక్టు బోధనను కూడా నిర్వహించగల అర్హులైన ప్రత్యేక అధ్యాపకులు కావలసినంతమంది అందుబాటులో వుండేందుకుగాను నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్స్ ఎడ్యుకేషన్ (ఎన్‌సిటిఇ) మరియు రిహాబిలిటేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఆర్‌సిఐ)ల పాఠ్యప్రణాళికా కోర్సుల మధ్య సమన్వయం వుండేలా చూడాలి.

## ఉపాధ్యాయ విద్య దృక్పథం

5.22. బోధనాశాస్త్రంతో పాటు అత్యంత నాణ్యమైన విషయం(కంటెంట్)లో ఉపాధ్యాయులకు శిక్షణ అవసరాన్ని గుర్తిస్తూ- ఉపాధ్యాయ విద్య క్రమంగా 2030 నాటికి బహుశాస్త్ర విషయ కళాశాలల్లోకి, విశ్వవిద్యాలయాల్లోకి తరలుతుంది. కళాశాలలు, విశ్వవిద్యాలయాలు సైతం బహుశాస్త్ర విషయాలవిగా మారాలనుకుంటున్నప్పుడు అవి కూడా విద్యారంగంలో బిఇడి, ఎంఇడి, పిహెచ్‌డి డిగ్రీలను అందించగల అద్భుతమైన ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంటులను నెలకొల్పడం లక్ష్యంగా పెట్టుకోవాలి.

5.23. 2030 నాటికి ఉపాధ్యాయ వృత్తికి కావలసిన విద్యార్హత నాలుగు సంవత్సరాల బిఇడి డిగ్రీ, అందులో స్థానిక పాఠశాలల్లో విద్యార్థులకు బోధించేందుకు బలమైన ప్రాయోగిక శిక్షణతో పాటు విస్తృత స్థాయిలో జ్ఞానాన్ని, బోధనా శాస్త్రాన్ని బోధించడం కూడా వుంటుంది. 4 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ బిఇడి కోర్సును అందించే బహుశాస్త్ర విషయ విద్యా సంస్థలే అప్పటికే ఇతర స్పెషలైజ్డ్ సబ్జెక్టులతో బాచలర్స్ డిగ్రీ చేసినవారికోసం 2 సంవత్సరాల బిఇడి ప్రోగ్రాములను కూడా అందిస్తాయి. అలాగే 4 సంవత్సరాల బహుశాస్త్ర విషయ డిగ్రీలతో సమానమైన వాటిని పూర్తి చేసిన లేదా ఏదో ఒక స్పెషాలిటీతో మాస్టర్స్ డిగ్రీ చేసి ఆ సబ్జెక్టులో ఉపాధ్యాయుడిగా పనిచేయాలనుకుంటున్న వారికోసం తగు మార్పులతో 1 సంవత్సరం బిఇడి కోర్సును కూడా అందిస్తాయి. ఈ బిఇడి డిగ్రీలనన్నింటినీ కేవలం 4 సంవత్సరాల ఇన్-క్లాస్ ఇంటిగ్రేటెడ్ బిఇడి ప్రోగ్రామ్‌ని అందించే బహుశాస్త్ర విషయ ఉన్నత విద్యా సంస్థలే ఒడిఎల్ అక్రిడిటేషన్ కలిగిన ఉన్నత విద్యా సంస్థలు మారుమూల ప్రాంత విద్యార్థులకు, సౌకర్యాలు లేని ప్రాంతాల విద్యార్థులకు అలాగే తమ విద్యార్హతలను పెంచుకోవాలనుకుంటున్న ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు మిశ్రమ లేదా ఒడిఎల్ పద్ధతిలో అత్యంత నాణ్యమైన బిఇడిని కూడా అందించవచ్చు. అందుకుగాను అవి పర్యవేక్షణకు, ప్రాయోగిక శిక్షణకు, విద్యార్థి-బోధన భాగాల (స్టూడెంట్-టీచింగ్ కాంపోనెంట్స్) కోసం తగిన విస్తృతమైన ఏర్పాట్లు చేసుకోవాల్సి వుంటుంది.

5.24. అన్ని బిఇడి కార్యక్రమాలు కాల పరీక్షకు నిలిచిన శిక్షణను, బోధనాశాస్త్రంలో ఇటీవల వచ్చిన సాంకేతిక పద్ధతులను అలాగే పునాదిపూర్వక అక్షరాస్యత, సంఖ్యాజ్ఞానం, బహుశాస్త్ర స్థాయి బోధన, మూల్యాంకనం, వికలాంగులైన పిల్లలకు బోధించడం, ప్రత్యేక ఆసక్తులు లేదా ప్రతిభ కలిగిన పిల్లలకు బోధించడం, విద్యాపరమైన సాంకేతిక పరిజ్ఞానం, అభ్యాసకులు కేంద్రీయంగా, భాగస్వామ్యాలతో నేర్చుకునే పద్ధతులు మొదలైనవి వుంటాయి. అన్ని బిఇడి కార్యక్రమాల్లో స్థానిక పాఠశాలల్లో తరగతి గదిలో బోధించే పద్ధతిలో ప్రాయోగిక శిక్షణలు కూడా వుంటాయి. అలాగే అన్ని బిఇడి కార్యక్రమాలు ఏ విషయాన్ని బోధించేటప్పుడైనా లేక ఏ కార్యక్రమం నిర్వహించేటప్పుడైనా భారత రాజ్యాంగంలోని ప్రాథమిక విధులను (అధికరణం 51ఎ) ఆచరించడాన్ని ఇతర రాజ్యాంగ నిబంధనలతో పాటు బోధిస్తాయి. దీర్ఘకాలిక అభివృద్ధికోసం పర్యావరణ విద్య పాఠశాల పాఠ్యప్రణాళికలో ఒక అంతర్గత భాగం అయ్యేలా, పర్యావరణ చైతన్యంతో, పర్యావరణ పరిరక్షణతో ఈ బిఇడి కార్యక్రమాలు సంఘటితం చేస్తాయి.

5.25. ప్రత్యేక స్వల్పకాలిక స్థానిక ఉపాధ్యాయ విద్యా కార్యక్రమాలు ప్రముఖ స్థానిక వ్యక్తుల కోసం బిఐఇటి, డిఐఇటిలలో లేదా పాఠశాల సముదాయాలలో కూడా అందుబాటులో వుంటాయి. స్థానిక వృత్తులను, జ్ఞానాన్ని, నైపుణ్యాలను అంటే ఉదాహరణకు స్థానిక కళలు, సంగీతం, వ్యవసాయం వ్యాపారం, క్రీడలు, వడ్రంగం, ఇతర వృత్తివిద్యలను ప్రోత్సహించేందుకు వారిని పాఠశాలల్లో, పాఠశాల సముదాయాల్లో ముఖ్య శిక్షకులుగా బోధనకోసం నియమించవచ్చు.

5.26. బిఇడి అనంతర స్వల్పకాలిక సర్టిఫికేషన్ కోర్సులు బహుశాస్త్ర విషయ విద్యా శిక్షణ కళాశాలల్లో, విశ్వవిద్యాలయాల్లో విస్తృతంగా అందుబాటులోకి తేవడం జరుగుతుంది. ప్రత్యేక బోధనా క్షేత్రాల్లో పనిచేయాలనుకునే ఉపాధ్యాయులకు అంటే వివిధ లోపాలున్న విద్యార్థులకు బోధించడం, పాఠశాల వ్యవస్థలో నాయకత్వ, యాజమాన్య హోదాల్లో ప్రవేశించడం, పునాది, సిద్ధపాటు, మాధ్యమిక,,మాధ్యమికోన్నత దశల్లో ఒకదాని నుంచి మరో దానిలోకి వెళ్లాలనుకునేవారికి ఇవి ఉపయోగపడతాయి.

5.27. ప్రత్యేక సబ్జెక్టుల బోధనకు అంతర్జాతీయంగా అనేక రకాల బోధనా విధానాలు వుండవచ్చన్న విషయాన్ని గుర్తించడం జరిగింది. ఎన్‌సిఇఆర్‌టి విభిన్న విషయాల బోధనకు సంబంధించిన వివిధ అంతర్జాతీయ బోధనాశాస్త్ర విధానాలను అధ్యయనం చేసి, పరిశోధించి, నమోదు చేసి, క్రోడీకరించి వాటినుండి మనం నేర్చుకోతగ్గవి ఏమిటని విశ్లేషించి భారతదేశంలోని బోధనాశాస్త్రంలో అనుసరించాల్సిన అంశాలను సిఫారసు చేస్తుంది.

5.28. జాతీయ విద్యా విధానం 2020 సూత్రాల ఆధారంగా నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్స్ ఎడ్యుకేషన్ (ఎన్‌సిటిఇ), నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎన్‌సిఇఆర్‌టి)తో కలసి 2021 నాటికి ఉపాధ్యాయ విద్యకోసం ఒక కొత్త సమగ్ర జాతీయ పాఠ్యప్రణాళికా రూపురేఖని తయారుచేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రప్రభుత్వంలోని సంబంధిత మంత్రిత్వ శాఖలు/విభాగాలు తదితర భాగస్వాములందరితో చర్చించి ఈ రూపురేఖని రూపొందించి అన్ని ప్రాంతీయ భాషల్లో అందుబాటులో వుంచడం జరుగుతుంది. వృత్తి విద్య కోసం ఉపాధ్యాయ విద్య పాఠ్యప్రణాళిక అవసరాలను కూడా ఎన్‌సిఎఫ్‌టిఇ 2021 పరిగణనలోకి తీసుకుంటుంది. ఆతరువాత సమీకరించిన నేషనల్ కరిక్యులమ్ ఫ్రేమ్‌వర్క్ (ఎన్‌సిఫ్)లలోని మార్పులను జోడిస్తూ ఉపాధ్యాయ విద్య అవసరాలను గమనిస్తూ నేషనల్ కరిక్యులమ్ ఫ్రేమ్ వర్క్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ (ఎన్‌సిఎఫ్‌టిఇ) ప్రతి 5-10 సంవత్సరాలకు ఒకసారి దీనిని సవరిస్తుంది.

5.29. చివరగా ఉపాధ్యాయ విద్యా వ్యవస్థను ప్రామాణికతను పూర్తిగా పునరుద్ధరించేందుకు గాను దేశంలోని నాసిరకం ఉపాధ్యాయ విద్యా సంస్థ (టిఇఐ)లపై అవసరమైతే మూసివేతతో సహా కఠినమైన చర్యలు తీసుకుంటుంది.

## 6. నిష్పక్షపాత, సమ్మిళిత విద్య: అందరికీ విద్య

6.1. సామాజిక న్యాయాన్ని, సమానత్వాన్ని సాధించేందుకు ఏకైక విశిష్ట సాధనం విద్య. సమ్మిళిత, సమానత్వ సమాజ సాధనకు సమ్మిళితమైన, సమానమైన విద్య అనేది ఒక అత్యవసర లక్ష్యం. ఆ సమాజంలో ప్రతి పౌరునికి దేశం కోసం కలలు కనేందుకు, కష్టపడేందుకు, సేవలు చేసేందుకు అవకాశం లభిస్తుంది. విద్యా వ్యవస్థ తప్పనిసరిగా భారతదేశ పిల్లల ప్రయోజనాలను లక్ష్యంగా పెట్టుకోవాలి, తద్వారా పుట్టిన పరిస్థితులు, నేపథ్యం కారణంగా ఏ విద్యార్థీ నేర్చుకోడానికి, అభివృద్ధిచెందాడానికి వీలుకాని పరిస్థితిలేకుండా చూడాలి. పాఠశాల విద్య అందుబాటు, భాగస్వామ్యం, అభ్యాస ఫలితాలు మొదలైన వాటిలో సామాజిక అగాధాలను ఈ విద్యావిధానం నిర్మూలించి విద్యారంగ అభివృద్ధి కార్యక్రమాలన్నింటి ప్రధాన లక్ష్యాలలో ఇది ఒకటిగా కొనసాగాలి. ఈ అధ్యాయాన్ని 14వ అధ్యాయంతో కలిపి చదవాలి. అందులో ఉన్నత విద్యలో సమానత్వం, సమ్మిళితత్వం సంబంధ సారూప్య సమస్యలు చర్చించబడ్డాయి.

6.2. భారతీయ విద్యావ్యవస్థ, వరుస ప్రభుత్వ విధానాలు అన్ని స్థాయిల పాఠశాల విద్యలో జెండర్ (లింగ) పరమైన, సామాజిక తరగతిపరమైన అగాధాలను పూడ్చే విషయంలో నిలకడైన ప్రగతిని సాధించాయి. అయినప్పటికీ ఎన్నో అసమానతలు ముఖ్యంగా మాధ్యమిక స్థాయిలో ప్రత్యేకించి చారిత్రకంగా విద్యలో తక్కువ ప్రాతినిధ్యం వున్న సామాజికంగా, ఆర్థికంగా వెనుకపాఠశాలన వర్గాలవారి విషయంలో ఇంకా కొనసాగుతున్నాయి. సామాజికంగా, ఆర్థికంగా వెనుకపాఠశాలన వర్గాల (ఎస్ఇడిజి) వారిని స్థూలంగా లింగ(జెండర్)పరమైన గుర్తింపులతో (ప్రత్యేకించి స్త్రీలు,లింగమార్పుగలవ్యక్తులు(ట్రాన్స్ జెండర్లు), సామాజిక గుర్తింపుతో (షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, ఓబీసీలు, అల్పసంఖ్యాక వర్గాలవాళ్లు); భౌగోళిక గుర్తింపులతో (గ్రామాలకు, చిన్నపట్టణాలకు, వెనుకబాటు జిల్లాలకు చెందిన విద్యార్థులు), వైకల్యాలు (నేర్చుకోవడంలోని వైకల్యాలతో సహా) వున్నవాళ్లు, సామాజిక ఆర్థిక పరిస్థితుల గుర్తింపుతో (వలస వెళ్లే వర్గాలు, అల్పాదాయ కుటుంబాలు, నిస్సహాయ పరిస్థితులలోని పిల్లలు, ట్రాఫికింగ్‌కి గురైన బాధిత పిల్లలు, అనాథలు, పట్టణ ప్రాంతాల పేదలు, బిక్షకులు) మొదలైన తరగతుల కింద వర్గీకరించవచ్చు. మొత్తంమీద 1వ తరగతి నుంచి 12వ తరగతి వరకు పాఠశాలల్లో నమోదు తగ్గిపోతూన్నప్పటికీ ఈ సామాజికంగా ఆర్థికంగా వెనుకపాఠశాలన వర్గాల (ఎస్ఇడిజి) పిల్లల అందులోనూ ఆడపిల్లల నమోదు తగ్గుదల చాలా తీవ్రంగా వుంది. ఇక ఉన్నత విద్యలో అయితే ఈ పరిస్థితి ఇంకా ఎక్కువ. దిగువన సబ్‌సెక్షన్లలో సామాజిక సాంస్కృతికపర గుర్తింపు కిందకు వచ్చే ఎస్ఇడిజిల స్థితిగతులను సంక్షిప్తంగా వివరించడం జరగింది.

6.2.1. యు-డిఐఎస్ఇ 2016-17 డాటా ప్రకారం ప్రాథమిక స్థాయిలో 19.6% విద్యార్థులు షెడ్యూల్డ్ కులాలకు చెందినవారు. అయితే, మాధ్యమిక స్థాయిలో ఈ శాతం మరింతగా 17.3% కి పడిపోయింది. నమోదులోని ఈ తగ్గుదల షెడ్యూల్డ్ తెగల విద్యార్థులలో మరింత తీవ్రంగా వుంది (10% నుంచి 6.8%), వికలాంగ (విభిన్న సామర్థ్యం గల) పిల్లల్లో (1.1% నుంచి 0.25%), అలాగే వీటన్నింటిలో బాలికల తగ్గుదల శాతం ఇంకా దారుణంగా వుంది. ఇక ఉన్నత విద్యలో చేరేవారి తగ్గుదల శాతం మరింత దారుణం.

6.2.2. నాణ్యమైన పాఠశాలలు అందుబాటులో లేకపోవడం, బీదరికం, సామాజిక కట్టుబాట్లు, భాష వంటి అనేక అంశాలు షెడ్యూల్డ్ కులాల పిల్లల నమోదు, కొనసాగే రేట్లపై హానికరమైన ప్రభావం చూపుతున్నాయి. షెడ్యూల్డ్ కులాల పిల్లలకు విద్య అందుబాటులో, భాగస్వామ్యంలో, అభ్యాస ఫలితాలలో వున్న అగాధాలను తొలగించడమనేది మన ప్రధాన లక్ష్యాలలో ఒకటిగా కొనసాగుతుంది. అలాగే చారిత్రకంగా, సామాజికంగా, విద్యాపరంగా వెనుకపాఠశాలన వారిగా గుర్తించబడ్డ ఇతర వెనుకపాఠశాలన తరగతుల (ఒబిసి)వారిపై కూడా ప్రత్యేకంగా దృష్టిని కేంద్రీకరించాల్సిన అవసరం వుంది.

6.2.3. వివిధ చారిత్రక, భౌగోళిక కోణాల వల్ల ఆదివాసీ వర్గాలకు, షెడ్యూల్డ్ తెగలకు చెందిన పిల్లలు కూడా అనేక రకాల అననుకూలతలను ఎదుర్కొంటున్నారు. ఆదివాసీ సంఘాల నుంచి వచ్చిన పిల్లలు తరచుగా పాఠశాల చదువును సాంస్కృతిక పరంగా, విద్యా పరంగా తమ జీవితాలకు పరాయిదిగా భావిస్తుంటారు. ప్రస్తుతం ఆదివాసీ పిల్లల ప్రగతి కోసం అనేక రకాల కార్యక్రమాలు అమలుపరచబడుతున్నాయి. వాటిని కొనసాగించడం జరుగుతుంది. ఆ కార్యక్రమాల ప్రయోజనాలను పొందేందుకు ప్రత్యేక యంత్రాంగాలను నెలకొల్పాల్సిన అవసరం ఎంతైనా వుంది.

6.2.4. పాఠశాల విద్యలో, ఉన్నత విద్యలో అల్పసంఖ్యాక వర్గాల వారికి కూడా సాపేక్షికంగా తక్కువ ప్రాతినిధ్యం వుంది. అన్ని అల్పసంఖ్యాక వర్గాలవారి పిల్లలకు కూడా ముఖ్యంగా విద్యపరంగా తక్కువ ప్రాతినిధ్యం వున్న ఆదివాసీ పిల్లలకు విద్యావకాశాలను పెంపొందించాల్సిన అవసరాన్ని ఈ విద్యావిధానం గుర్తించింది.

6.2.5. ఇతర పిల్లలకు నాణ్యమైన విద్యను పొందేందుకు ఎలాంటి అవకాశాలున్నాయో సరిగ్గా అలాంటి అవకాశాలను ప్రత్యేక అవసరాలున్న లేక దివ్యాంగ పిల్లలకు (సిడబ్ల్యుఎస్ఎన్) అందించే యంత్రాంగాలను కల్పించాల్సిన ఆవశ్యకతను ఈ విధానం కూడా గుర్తించింది.

6.2.6. పాఠశాల విద్యలో సామాజిక అగాధాలను తగ్గించడంపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించడం జరుగుతుంది. ఆ వివరాలు దిగువ సబ్ సెక్షన్లలో పొందుపరచబడ్డాయి.

6.3. ప్రారంభ బాల్య సంరక్షణ విద్య (ఇసిసిఇ), పునాదిపూర్వక అక్షరాస్యత, సంఖ్యా జ్ఞానం, విద్య అందుబాటు, నమోదు, హాజరు వంటి సంక్లిష్ట సమస్యల గురించి, సిఫారసుల గురించి 1-3 అధ్యాయాల్లో చర్చించబడింది. తక్కువ ప్రాతినిధ్యంవున్న, అననుకూల పరిస్థితులలోవున్న వర్గాలకు సంబంధించినవి, వారిని అర్థం చేసుకునేందుకు కీలకమైనవి ఇవి. అందువల్ల 1 నుంచి 3 అధ్యాయాల్లోని చర్యలు ఎస్ఇడిజిల కోసం కచ్చితమైన పద్ధతిలో లక్ష్యంగా పెట్టుకోవడం జరుగుతుంది.

6.4. దీనికితోడు, వివిధ విజయవంతమైన విధానాలు, పథకాలు- ఉదాహరణకి ఆయా పిల్లలకు ఇచ్చే స్కాలర్‌షిప్‌లు, పిల్లల్ని పాఠశాలలకు పంపేలా తల్లిదండ్రుల్ని ప్రోత్సహించేందుకు ఉద్దేశించిన నిబంధనలతో కూడిన నగదు బదిలీలు, రాకపోకల కోసం సైకిళ్లు అందించడం వంటివి కొన్ని ప్రాంతాలలో పాఠశాల వ్యవస్థలో పాల్గొనేలా ఎస్ఇడిజి ల సంఖ్యను గణనీయంగా పెంచాయి.

6.5. ప్రత్యేకించి ఏ సామాజికంగా, ఆర్థికంగా వెనుకపాఠశాలన వర్గాల (ఎస్ఇడిజి)కోసం ఎలాంటి చర్యలు బాగా ఉపయోగపడతాయి అన్న విషయాన్ని తెలుసుకునేందుకు తప్పనిసరిగా పరిశోధించాల్సిన అవసరం వుంది. ఉదాహరణకి పాఠశాలకి వెళ్లి వచ్చేందుకు సైకిళ్లను ఇవ్వడం, సైక్లింగ్, వాకింగ్ బృందాలను ఏర్పాటు చేయడం వంటి చర్యలు ప్రత్యేకించి పాఠశాలకి వెళ్లే ఆడపిల్లల సంఖ్యను గణనీయంగా పెంచేందుకు ఉపయోగపడతాయి. ఎందుకంటే ఆ చర్యలు భద్రతరీత్యా ఉత్తమమైనవి, తల్లిదండ్రులకు భరోసా ఇచ్చేవి కాబట్టి. ఒక ఉపాధ్యాయుడు ఒక విద్యార్థికి బోధించడం, ఒక విద్యార్థికి తోటి విద్యార్థి బోధించడం, బహిరంగ పాఠశాలలు (ఓపెన్ స్కూల్స్), తగిన మౌలిక సదుపాయాలు, తగిన సాంకేతిక పరికరాలు కల్పించడం వంటి చర్యలు ప్రత్యేకించి దివ్యాంగులైన పిలలకు ఎంతగానో దోహదం చేస్తాయి. ఆర్థికంగా వెనుకపాఠశాలన కుటుంబాల పిల్లలకు నాణ్యమైన ఇసిసిఇ ని అందించే పాఠశాలలు మంచి ఫలితాలనిస్తున్నాయి. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులతో సంప్రదింపులు జరుపుతూ కలసిపనిచేసే కౌన్సెలర్లు లేదా సుశిక్షితులైన సామాజిక కార్యకర్తలు ప్రత్యేకించి పట్టణాలలోని బీద బస్తీల పిల్లల హాజరు, విద్యా ఫలితాలను పెంచడంలో కీలక పాత్రను పోషిస్తారు.

6.6. కొన్ని భౌగోళిక ప్రాంతాలలో సామాజికంగా ఆర్థికంగా వెనుకపాఠశాల వర్గాల (ఎస్ఇడిజి) పరిమాణం చాలా ఎక్కువగా వున్నట్టు డాటా స్పష్టం చేస్తోంది. అలాగే విద్యాభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత వున్న భౌగోళిక ప్రాంతాలను కూడా గుర్తించడం జరిగింది. అందువల్ల విద్య పరంగా, ఆర్థిక పరంగా వెనుకపాఠశాలన ఎస్ఇడిజి ల జనాభా ఎక్కువగా వున్న ప్రాంతాలను ప్రత్యేక విద్యా మండలాలు (స్పెషల్ ఎడ్యుకేషన్ జోన్లు (ఎస్ఇజడ్) గా ప్రకటించాలి, వారి విద్యా స్థితిగతులను సమూలంగా మార్చేందుకు అదనపు కృషితో అన్ని పథకాలను, అన్ని విధానాలను అక్కడ అమలుచేయాలి.

6.7. తక్కువ ప్రాతినిధ్యం వున్న వర్గాలన్నింటిలోనూ మొత్తం ఎస్ఇడిజి లలో దాదాపు సగం మంది ఆడవాళ్లే అన్న విషయాన్ని తప్పనిసరిగా గుర్తుంచుకోవాలి. దురదృష్టవశాత్తు ఎస్ఇడిజిలు ఎదుర్కొంటున్న అన్యాయాలు, అసమానతలతో పోలిస్తే వారిలోని మహిళలు ఎదుర్కొంటున్నవి మరింత ఎక్కువ. సామాజిక పద్ధతులను తీర్చిదిద్దడంలో మహిళలు పోషిస్తున్న ప్రత్యేక, సంక్లిష్ట పాత్రను ఈ విద్యా విధానం గుర్తించింది. బాలికలకు నాణ్యమైన విద్యను అందించడం అనేది ఎస్ఇడిజిల విద్యా స్థితిగతులను మెరుగుపరచడానికి ఉత్తమమైన మార్గం. అది ప్రస్తుత తరానికే కాకుండా భావితరాలకు కూడా మేలుచేస్తుంది. అందువల్ల ఎస్ఇడిజి లనుంచి విద్యార్థులను చేర్చేందుకు రూపొందించిన పథకాలను, విధానాలను ప్రత్యేకించి వారిలోని బాలికలను లక్ష్యంగా చేసుకోవాలని ఈ విధానం సిఫారసు చేస్తుంది.

6.8. దీనికి తోడు భారత ప్రభుత్వం బాలికలందరికీ, అలాగే ట్రాన్స్ జెండర్లకి సమానమైన. నాణ్యమైన విద్యను అందిస్తూ దేశ సామర్థ్యాన్ని పెంచేందుకు ఒక 'జెండర్ ఇంక్లూషన్ ఫండ్' అనే నిధిని ఏర్పాటు చేస్తుంది. కేంద్ర ప్రభుత్వం ఇదివరకే స్పష్టంగా గుర్తించిన ప్రాధాన్యతల అమలుకు గాను ఈ నిధి రాష్ట్రాలకు అందుబాటులో వుంటుంది. ఆ ప్రాధాన్యతలు ఏమిటంటే ఆడపిల్లల, ట్రాన్స్ జెండర్ పిల్లల చదువుకు దోహదపడేలా (పారిశుద్ధ్యం, మరుగుదొడ్లు, సైకిళ్లు, నిబంధనల మేరకు నగదు బదిలీలు మొదలైనవాటి) కల్పనలో సహాయం. అలాగే ఆడపిల్లల, ట్రాన్స్ జెండర్ పిల్లల చదువుకు అడ్డంకులుగా వున్న స్థానిక సమస్యలను పరిష్కరించేందుకు సమాజ సహకారంతో పటిష్టమైన చర్యలు చేపట్టేందుకు కూడా ఈ నిధి తోడ్పడుతుంది. ఇతర సామాజికంగా ఆర్థికంగా వెనుకపాఠశాలనవారు (ఎస్ఇడిజి) ఎదుర్కొంటున్న ఇలాంటి సమస్యల పరిష్కారానికి ''ఇన్‌క్లూజన్ ఫండ్'' వంటి పథకాలను కూడా అభివృద్ధిపరచవచ్చు. మొత్తం మీద ఏ జెండర్ పిల్లలకైనా లేదా ఇతర సామాజికంగా, ఆర్థికంగా వెనుకపాఠశాలన వర్గానికైనా విద్య విషయంలో ఇంకా మిగిలివున్న వివక్షలు, అడ్డంకులు వేటినైనా సరే నిర్మూలించడమే ఈ విద్యా విధానం లక్ష్యం.

6.9. విద్యార్థులు సుదూర ప్రదేశాల నుంచి వెళ్లాల్సిన పరిస్థితిలో పాఠశాల ఆవరణలో ముఖ్యంగా సామాజికంగా ఆర్థికంగా వెనుకపాటశాలన నేపథ్యాల విద్యార్థులకోసం, అందరి రక్షణకు ప్రత్యేకించి బాలికల భద్రతకు తగిన ఏర్పాట్లతో జవహర్ నవోదయ విద్యాలయాల ప్రమాణాలకు దీటైన ఉచిత వసతిగృహాల సౌకర్యం కల్పించడం జరుగుతుంది. సామాజికంగా ఆర్థికంగా వెనుకపాటశాలన నేపథ్యాల బాలికలు నాణ్యమైన పాఠశాలల్లో (12వ తరగతి వరకు) చదువుకునేందుకు వీలుగా వారి సంఖ్యను పెంచేవిధంగా కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలను బలోపేతం చేయడం, విస్తరించడం జరుగుతుంది. ముఖ్యంగా ఆకాంక్షిత (ఆస్పిరేషనల్) జిల్లాల్లో, ప్రత్యేక విద్యా మండలా(స్పెషల్ ఎడ్యుకేషన్ జోన్స్(ఎస్ఇజడ్)ల్లో, ఇతర వెనుకపాటశాలన ప్రాంతాలలో అత్యంత నాణ్యమైన విద్యావకాశాలను పెంచేందుకు దేశవ్యాప్తంగా అదనపు జవహర్ నవోదయ విద్యాలయాలను, కేంద్రీయ విద్యాలయాలను నిర్మించడం జరుగుతుంది. దేశవ్యాప్తంగా, ప్రత్యేకించి వెనుకపాటశాలన ప్రాంతాలలోని కేంద్రీయ విద్యాలయాలకు, ఇతర ప్రాథమిక పాఠశాలలకు కనీసం ఒక సంవత్సరం ప్రారంభ బాల్య సంరక్షణ విద్యతో కూడిన ప్రి-స్కూల్ సెక్షన్లను జోడించడం జరుగుతుంది.

6.10 దివ్యాంగ పిల్లలు ప్రారంభ బాల్య సంరక్షణ విద్యలో (ఇసిసిఇలో) చేరేలా, అందులో సమంగా భాగస్వాములయ్యేలా చూడటం జరుగుతుంది, పాఠశాల వ్యవస్థ కూడా ఇందుకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుంది. దివ్యాంగ పిల్లలు పునాదిపూర్వక దశ నుంచి ఉన్నత విద్య వరకు క్రమబద్ధ పాఠశాల ప్రక్రియలో పూర్తిస్థాయిలో పాల్గొనేలా చూడడం జరుగుతుంది. దివ్యాంగ పిల్లల హక్కుల చట్టం- ది రైట్స్ ఆఫ్ పర్సన్స్ విత్ డిసబిలిటీస్ (ఆర్‌పిడబ్లుడి) ఆక్ట్ 2016 లోని ఇన్‌క్లూసివ్ విద్య నిర్వచనం ప్రకారం పాఠశాల వ్యవస్థ ఏ వైకల్యాలూలేని విద్యార్థులూ దివ్యాంగ పిల్లలూ కలసి చదువుకునేవిధంగా విభిన్న వైకల్యాలున్న పిల్లల అవసరాలకు అనుగుణమైన బోధనా పద్ధతులను, అభ్యాస అవసరాలను కలిగివుండాలి. ఆర్‌పిడబ్లుడి ఆక్ట్ 2016 లోని నిబంధనలతో ఈ విద్యావిధానం పూర్తిగా ఏకీభవిస్తూ పాఠశాల విద్య తాలూకు అన్ని అంశాలలో వాటిని ధృవీకరిస్తుంది. జాతీయ పాఠ్యప్రణాళికా రూపురేఖని రూపొందించేటప్పుడు ఎన్‌సిఇఆర్‌టి ఈ విషయంలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిఇపిడబ్ల్యుడి వంటి నైపుణ్య సంస్థలతో సంప్రదింపులు జరుపుతుంది.

6.11. ఇందుకుగాను దివ్యాంగ పిల్లల్ని సంఘటితపరిచేందుకు వైకల్యాన్ని అధిగమించేయడం (క్రాస్ డిసబిలిటీ)లో శిక్షణ పొందిన ప్రత్యేక ఉపాధ్యాయులను నియమించడం, అవసరమైన ప్రతిచోటా ప్రత్యేకించి తీవ్ర లేదా బహుశాస్త్ర వైకల్యాలున్న పిల్లలకోసం వనరుల కేంద్రాలను (రిసోర్స్ సెంటర్లను) నెలకొల్పేందుకుగాను పాఠశాలలకు/పాఠశాల సముదాయాలకు వనరులను సమకూర్చడం జరుగుతుంది. వికలాంగ వ్యక్తుల హక్కుల (ఆర్‌పిడబ్ల్యుడి) చట్టం ప్రకారం వైకల్యాలున్న పిల్లలందరికీ ఎలాంటి అసౌకర్యాలు లేని విద్య అందుబాటులో వుండే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. వివిధ వర్గాలకు చెందిన అంగవైకల్యాలున్న పిల్లలకు విభిన్నమైన అవసరాలుంటాయి. పాఠశాలలూ, పాఠశాల సముదాయాలూ అంగవైకల్యాలున్నపిల్లలందరికీ తరగతి గదిలో పూర్తిస్థాయి భాగస్వామ్యం వుండి అందరితో కలసిపోయేందుకు వీలుగా, వారి అవసరాలకు తగిన విధంగా వసతులు, సహాయక యంత్రాంగాలు కల్పించేందుకు కృషి చేస్తాయి. ముఖ్యంగా అంగవైకల్యాలున్నపిల్లలకు సహాయక వస్తువులు, తగిన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన పరికరాలు, అనువైన భాషలో బోధనా అభ్యాస సాధనాలు (ఉదాహరణకు పెద్ద అచ్చుతో, బ్రెయిలీ లిపిలో సౌకర్యవంతంగా ముద్రించిన పాఠ్యపుస్తకాలు) సమృద్ధిగా అందుబాటులోకి తెచ్చి ఆ పిల్లలు తరగతి గదిలో ఉపాధ్యాయులతో, సహచర విద్యార్థులతో మమేకమయ్యేందుకు ఎంతో తోడ్పడతాయి. ఇది కళలు, క్రీడలు, వృత్తి విద్యతో సహా అన్ని పాఠశాల కార్యక్రమాలకు వర్తిస్తుంది. ఎన్‌ఐఓఎస్ (నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూలింగ్) భారతీయ సంకేత భాష (ఇండియన్ సైన్ లాంగ్వేజ్)ను బోధించేందుకు, అలాగే ఆ భాషను ఉపయోగించి ఇతర ప్రాథమిక విషయాలను బోధించేందుకు అత్యంత నాణ్యమైన మాడ్యూల్‌ను తయారుచేస్తుంది. దివ్యాంగ పిల్లల రక్షణ, భద్రత పట్ల అత్యంత శ్రద్ధ తీసుకోవడం జరుగుతుంది.

6.12 వికలాంగుల హక్కులకు సంబంధించిన ఆర్‌పిడబ్ల్యుడి ఆక్ట్ 2016 ప్రకారం తీవ్ర వైకల్యాలున్న పిల్లలకు తమ అభీష్టం మేరకు రెగ్యులర్ లేదా ప్రత్యేక పాఠశాలలో చదువుకునే హక్కువుంది. ప్రత్యేక ఉపాధ్యాయుల సహకారంతో వనరుల కేంద్రాలు (రిసోర్స్ సెంటర్లు) తీవ్ర, వివిధ వైకల్యాలున్న పిల్లల పునరావాసపరమైన, విద్యాపరమైన అవసరాలను తీర్చేందుకు, అలాంటి వారి అవసరాలను బట్టి అత్యంత నాణ్యమైన ఇంటివద్దే విద్య (హోమ్ స్కూలింగ్)ను, నైపుణ్యాలను అందించేలా వారి తల్లిదండ్రులకు/సంరక్షకులకు సహాయం చేస్తుంది. తీవ్రమైన, పాఠశాలలకు వెళ్లలేనంత వైకల్యం వున్న పిల్లలకు ఇంటినుంచి చదువుకునే సౌకర్యాలు అందుబాటులో వుంటాయి. ఇలా ఇంటి నుంచి చదువుకునే పిల్లల్ని కూడా సాధారణ పాఠశాలలో చదువుకునే ఇతర పిల్లలతో సమానంగా పరిగణించడం జరుగుతుంది. అవకాశాల సమకల్పన, సమానత్వ సిద్ధాంతంను బట్టి ఇంటివద్ద నుంచి చదివే ఈ విధాన సామర్థ్యాన్ని, ప్రభావశీలతని తనిఖీ చేయడం జరుగుతుంది. ఇంటివద్దనుంచి చదివే ఈ విధానానికి మార్గదర్శకాలను, ప్రమాణాలను ఆర్‌పిడబ్ల్యుడిఆక్ట్ 2016 ప్రకారం చేసిన తనిఖీ (ఆడిట్) పై ఆధారపడి రూపొందిస్తారు. వైకల్యాలున్న పిల్లలందరికీ విద్యను అందించాల్సిన బాధ్యత రాష్ట్రానిదే అన్న విషయం స్పష్టమైంది కాబట్టి తల్లిదండ్రుల్ని, సంరక్షకుల్ని ప్రేరేపించేందుకు సాంకేతికతలపై ఆధారపడిన విధానాలను వినియోగిస్తారు. తల్లిదండ్రులు/సంరక్షకులు తమ పిల్లల విద్యావసరాలకు అత్యధిక ప్రాధాన్యత నిచ్చేందుకు వీలుగా పెద్ద ఎత్తున అభ్యాస సామాగ్రిని అందుబాటులోకి తెస్తారు.

6.13. చాలా తరగతి గదుల్లో నిర్దిష్టమైన అభ్యాస లోపాలున్న పిల్లలుంటారు. ఆర్‌పిడబ్ల్యుడి ఆక్ట్ 2016 ప్రకారం వారికి నిరంతర మద్దతు అవసరం. ఆ మద్దతు ఎంత చిన్న వయసులో లభిస్తే వారు అంత మంచిగా ఎదిగేందుకు అవకాశం వుంటుందని పరిశోధనల్లో తేలింది. అలాంటి అభ్యాస లోపాలున్న పిల్లల్ని త్వరగా గుర్తించేందుకు, వారి సమస్యలను పరిష్కరించేందుకు ఉపాధ్యాయులకు మద్దతునివ్వాలి. సముచిత సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం, పిల్లలు తమ సొంత ప్రదేశాల్లో పనిచేసుకునేందుకు అంగీకరించడం, ప్రతి పిల్లవాడి సామర్థ్యాలను పెంచే పాఠ్యప్రణాళికను రూపొందించడం, తగిన అంచనా, ధృవీకరణ కోసం ఒక జీవావరణ వ్యవస్థను సృష్టించడం మొదలైనవి ఈ నిర్దిష్టమైన పనుల కిందకు వస్తాయి. నేర్చుకోవడంలో వైకల్యాలున్న విద్యార్థులందరికీ పునాదిపూర్వక స్థాయి నుంచి (ఎంట్రెన్స్ పరీక్షలతో సహా) ఉన్నత విద్య వరకు- సమాన అందుబాటు, అవకాశాలు లభించేందుకు గాను జాతీయ అంచనా కేంద్రం (నేషనల్ అసెస్‌మెంట్ సెంటర్), పరఖ్ (పిఎఆర్ఎకెహెచ్)లతో సహా అంచనా (అసెస్‌మెంట్) సంస్థలు మార్గదర్శక సూత్రాలను రూపొందించి ఆ అంచనా నిర్వహణకు తగిన సాధనాలను సిఫారసు చేస్తాయి.

6.14. నిర్దిష్టమైన వైకల్యాలున్న (నేర్చుకోవడంలోని లోపాలతో సహా) పిల్లలకు ఎలా బోధించాలి అనే అంశం గురించిన అవగాహన, పరిజ్ఞానం, అన్ని ఉపాధ్యాయ విద్యా కార్యక్రమాల్లో అంతర్భాగంగా వుంటుంది. జెండర్ పరమైన అవగాహన, తక్కువ ప్రాతినిధ్యం వున్న వర్గాల గురించి, వారి తక్కువ ప్రాతినిధ్య సమస్యను నిర్మూలించే చర్యల గురించిన అవగాహన కూడా ఆ కార్యక్రమాల్లో అంతర్భాగంగా వుంటాయి.

6.15. ప్రత్యామ్నాయ తరహా పాఠశాలలను వాటి సంప్రదాయాలను లేదా బోధనా శాస్త్ర ప్రత్యామ్నాయ విధానాలను పరిరక్షించేందుకు ప్రోత్సహించడం జరుగుతుంది. అదేసమయంలో ఆ పాఠశాలల నుంచి వచ్చే విద్యార్థులకు ఉన్నత విద్యలో తక్కువ ప్రాతినిధ్యం వుండే పరిస్థితిని నివారించేందుకుగాను ఆ పాఠశాలలు జాతీయ పాఠశాల విద్య పాఠ్య ప్రణాళిక రూపురేఖ (నేషనల్ కరిక్యులమ్ ఫ్రేమ్ వర్క్ ఫర్ స్కూల్ ఎడ్యుకేషన్ -ఎన్‌సిఎఫ్ఎస్ఇ) నిర్దేశించే సబ్జెక్ట్ మరియు అభ్యాస విధానాలను అనుసరించేలా, తమ పాఠ్య ప్రణాళికలో వాటిని పొందుపరిచేలా ప్రోత్సహించడం జరుగుతుంది. ముఖ్యంగా ఆ పాఠశాలలు ఆకాంక్షించినట్టు సామాన్య శాస్త్రం, గణితశాస్త్రం, సాంఘిక శాస్త్రం, హిందీ, ఇంగ్లీష్, రాష్ట్ర భాషలు, ఇంకా సంబంధిత సబ్జెక్టులను తమ పాఠ్య ప్రణాళికతో జోడించేందుకు వీలుగా ఆర్థిక సహాయం అందించబడుతుంది. తత్ఫలితంగా ఈ పాఠశాలలో చదివే పిల్లలు 1 నుంచి 12వ తరగతి వరకు అభ్యాస ఫలితాలను

అందుకోగలుగుతారు. అంతేకాకుండా అలాంటి పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులను రాష్ట్ర, తదితర బోర్డు పరీక్షల్లో, ఎన్‌టిఏ (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) నిర్వహించే, మూల్యాంకనాలలో పాల్గొనేలా తద్వారా ఉన్నత విద్యా సంస్థల్లో చోటు సంపాదించుకునేలా ప్రోత్సహించడం జరుగుతుంది. సామాన్య శాస్త్రం, గణితశాస్త్రం, భాష, సాంఘిక శాస్త్రం బోధించే ఉపాధ్యాయుల సామర్థ్యాలను అభివృద్ధిపరిచేలా, నూతన బోధనాశాస్త్ర పద్ధతులను అలవర్చుకునేలా చేయడం, గ్రంథాలయాలు, ప్రయోగశాలలు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుంది.

6.16. సామాజికంగా, ఆర్థికంగా వెనుకపాటశాలన (ఎస్ఇడిజి)వర్గాల పరిధిలోనే పై విధానపరమైన అంశాల్లో షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల విద్యాభివృద్ధిలోని అసమానతలను తగ్గించడంపై ప్రత్యేకంగా శ్రద్ధవహించడం జరుగుతుంది. పాఠశాల విద్యలో వారి భాగస్వామ్యాన్ని పెంచే కృషిలో భాగంగా- సామాజికంగా, ఆర్థికంగా వెనుకపాఠశాలన (ఎస్ఇడిజి) వర్గాలన్నింటికి చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రత్యేకించి మాధ్యమిక విద్య దశలో వారు ఉన్నత విద్యలో ప్రవేశించగలిగేందుకు వీలుగా- నిర్దిష్ట ప్రాంతాల్లో ప్రత్యేక వసతి గృహాలు, బ్రిడ్జి అనుసంధాన తరగతులు (బ్రిడ్జి కోర్సులు); ఫీజుల మాఫీ, ఉపకార వేతనాల రూపంలో ఆర్థిక సహాయం వంటివి పెద్ద ఎత్తున అందించబడుతుంది.

6.17. ఆదివాసీలు అధికంగా వుండే ప్రాంతాలతో సహా అన్ని చోట్లా వున్న తమ మాధ్యమిక, మాధ్యమి కోన్నత పాఠశాలల్లో కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ అధ్వర్యంలో ఎన్‌సిసి విభాగాలను ప్రారంభించడాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహించవచ్చు. ఇది విద్యార్థులలోని సహజ ప్రతిభా సామర్థ్యాలను పెంపొందిస్తుంది, రక్షణ దళాలలో విజయవంతమైన ఉద్యోగ జీవిత ఆకాంక్ష నెరవేరడానికి దోహదం చేస్తుంది.

6.18. సామాజికంగా ఆర్థికంగా వెనుకపాఠశాలన (ఎస్ఇడిజి) సమూహాలకు చెందిన విద్యార్థులందరికీ వర్తించే అన్ని స్కాలర్‌షిప్‌లు, ఇతర అవకాశాలు, పథకాల గురించి విద్యార్థులందరికీ తెలిసేవిధంగా, అర్హతలనుబట్టి వారు ఏక గవాక్ష పద్ధతి(సింగిల్ విండో సిస్టమ్) ద్వారా సులువుగా దరఖాస్తు చేసుకోడానికి వీలుగా వాటిని సమన్వయపరిచి ఒక సంస్థ ద్వారా, వెబ్‌సైట్ ద్వారా ప్రకటించడం జరుగుతుంది.

6.19. పై అన్ని విధానాలు, చర్యలు మొత్తం సామాజికంగా ఆర్థికంగా వెనుకపాఠశాలన (ఎస్ఇడిజి) సమూహాలకు చెందిన వారికి సమన్యాయం, సమానత్వం సమకూర్చడంలో కచ్చితంగా ఉపయోగపడతాయి. కానీ అవి సరిపోవు. పాఠశాల సంస్కృతిలో కూడా మార్పు రావాల్సిన అవసరం వుంది. ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, నిర్వాహకులు, కౌన్సెలర్లు, విద్యార్థులు మొత్తం పాఠశాల విద్యా వ్యవస్థలో భాగస్వాములైన వారందరినీ విద్యార్థుల అవసరాలు, సమన్యాయం, సమానత్వం, గౌరవం, మర్యాద, వ్యక్తులందరి గోప్యత గురించి అవగాహనతో చైతన్యపరచడం జరుగుతుంది. అలాంటి విద్యా సంస్కృతి విద్యార్థులందరినీ సాధికారతకలిగిన వ్యక్తులుగా తీర్చిదిద్దడానికి ఉత్తమ మార్గంగా ఉపయోగపడుతుంది. ఆ విద్యార్థులు తమ సమాజాన్ని దుర్బలస్థితిలో వున్న పేదలపట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించేదిగా మార్చేందుకు దోహదపడతారు. సమన్యాయం, సమానత్వం ఉపాధ్యాయ విద్యలో అన్ని నాయకత్వాల శిక్షణ, పరిపాలన, పాఠశాలలోని ఇతర హోదాలు ఒక కీలకమైన అంశంగా వుంటుంది; సామాజికంగా ఆర్థికంగా వెనుకపాఠశాలన (ఎస్ఇడిజి) సమూహాల నుంచి అత్యంత ఉన్నతమైన నాణ్యత కలిగిన ఉపాధ్యాయులుగా, నాయకులుగా నియమించేందుకు వారు విద్యార్థులందరికీ అద్భుతమైన ఆదర్శ నమూనాలు గా వుండేందుకు వీలుగా చర్యలు తీసుకుంటారు.

6.20. ఉపాధ్యాయులు, సుశిక్షిత సామాజిక కార్యకర్తలు, కౌన్సెలర్ల ద్వారా అలాగే సమ్మిళిత పాఠశాల పాఠ్యప్రణాళిక తదనుగుణంగా తీసుకొచ్చే మార్పుల ద్వారా విద్యార్థులను చైతన్యవంతుల్ని చేయడం జరుగుతుంది. అందరినీ గౌరవించడం, సహానుభూతి, సహనం, మానవ విలువలు, జెండర్ (లింగ) సమానత్వం, అహింస, విశ్వపౌరసత్వం, సమన్యాయం, సమానత్వం మొదలైన మానవ విలువల గురించి పాఠశాల పాఠ్యప్రణాళికలో చేరుస్తారు. భిన్నత్వాన్ని

గౌరవించే నడవడిని పెంపొందించేందుకు, చైతన్యపరిచేందుకు గాను వివిధ సంస్కృతులు, మతాలు, భాషలు, జెండర్(లింగ)గుర్తింపులు మొదలైన వాటి గురించి మరింత సవివరమైన జ్ఞానం కూడా పాఠ్య ప్రణాళికలో చేర్చబడుతుంది.

## 7. పాఠశాల సముదాయాల ద్వారా సమర్థవంతమైన వనరులు, ప్రభావశీల పాలన

7.1. ప్రస్తుతం, సమగ్ర శిక్షా పథకంగా మారిన సర్వశిక్షా అభియాన్ (ఎస్ఎస్ఎ) కార్యక్రమం కింద దేశవ్యాప్తంగా ప్రతి నివాసప్రాంతంలో ప్రాథమిక పాఠశాలల స్థాపన, రాష్ట్రాలలో ఇతర ముఖ్యమైన ప్రయత్నాల వల్ల దాదాపు అందరికీ ప్రాథమిక పాఠశాలలు అందుబాటులోకి వచ్చాయి. అసంఖ్యాకమైన చిన్న చిన్న పాఠశాలల అభివృద్ధికి కూడా అది దోహదం చేసింది. యునిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేషన్ (యు-డిఐఎస్ఇ) 2016-17 డాటా (సమాచారం) ప్రకారం దాదాపు 28% భారతీయ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు, 14.8% భారతీయ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలు 30 మంది కంటే తక్కువ విద్యార్థులను కలిగివున్నాయి. ప్రాథమిక పాఠశాల వ్యవస్థలో (ప్రాథమిక, ప్రాథమికోన్నత అంటే 1 నుంచి 8వ తరగతి వరకు) సగటు విద్యార్థుల సంఖ్య ఒక్కో తరగతిలో 14 మంది చొప్పున, మరికొన్ని తరగతుల్లో అయితే 6 కంటే తక్కువ మంది చొప్పున వున్నారు. 2016-17 సంవత్సరంలో మొత్తం 1,08,017 ఏకోపాధ్యాయ పాఠశాలలుండేవి; వాటిలో అత్యధికం (85,743) 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు బోధించే ప్రాథమిక పాఠశాలలే.

7.2. ఈ పాఠశాలల పరిమాణాలు తక్కువి కావడం వల్ల అవి ఆర్థికంగా అంత అనుకూలంగా లేక, నిర్వహణాపరంగా సంక్లిష్టతలతో ఉపాధ్యాయుల కేటాయింపులు, భౌతిక వనరుల అందుబాటు పరంగా మంచి పాఠశాలల నిర్వహణ ఇబ్బందిగా మారింది. ఉపాధ్యాయులు తరచూ ఒకేసమయంలో పలు తరగతులకు బోధించాల్సిన, తమకు గత అనుభవంలేని పలు సబ్జెక్టులను బోధించాల్సిన పరిస్థితి వుంది. సంగీతం, కళలు, క్రీడలు వంటి వాటికి ఆస్కారమే లేకుండాపోయింది. ఈ పాఠశాలల్లో ప్రయోగశాల, క్రీడా సామాగ్రి, గ్రంథాలయ పుస్తకాలు అసలు అందుబాటులోనే వుండవు.

7.3. చిన్న పాఠశాలల ఏకాకితనం విద్య మీద, బోధన అభ్యాస ప్రక్రియల మీద ప్రతికూల ప్రభావం చూపుతుంది. సమాజాల్లో, బృందాల్లో ఉపాధ్యాయులు ఉత్సాహంగా పనిచేస్తారు, అలాగే విద్యార్థులు కూడా. చిన్న పాఠశాలలు పాలన, నిర్వహణ విషయాల్లో కూడా నిరంతర సవాలును ఎదుర్కొంటున్నాయి. భౌగోళికంగా చెల్లా చెదురుగా వుండటం, రాకపోకలకు ఇబ్బందికరమైన పరిస్థితులు, అన్ని పాఠశాలలకు సమానంగా చేరుకునేందుకు వీలు లేని స్థితిలో అనేక పాఠశాలలు వున్నాయి. సమగ్ర శిక్షా పథకం ఏకీకృతనిర్మాణానికి అనుగుణంగా లేదా పెరిగిన పాఠశాలల సంఖ్యకు దీటుగా పాలనా వ్యవస్థలు లేవు.

7.4. పాఠశాలల ఏకీకరణ అనేది ఒక ఐచ్ఛికంగా తరచూ చర్చించబడుతున్నప్పటికీ, దానిని పూర్తిగా న్యాయపరంగా, అదైనా పాఠశాలల అందుబాటుపై ఎలాంటి ప్రభావం లేదని ధృవీకరించబడ్డ తరువాతే నిర్వహించాలి. ఈ చర్యలు ఏకీకరణ ఫలితాలను పరిమితంగా ఇస్తాయి తప్ప మొత్తం వ్యవస్థాపరమైన సమస్యను గానీ, చిన్న పాఠశాలలు పెద్ద సంఖ్యలో వుండటం వల్ల ఎదురవుతున్న సవాళ్లను గానీ పరిష్కరించలేవు.

7.5. రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రభుత్వాలు ఈ సవాళ్లను 2025 నాటికి వినూత్నపద్ధతులను అనుసరించి, పాఠశాలలను సమూహాలుగా మార్చి లేదా వాటి సంఖ్యను సముచితంగా తగ్గించి పరిష్కరిస్తాయి. ఈ ప్రయత్నం వెనక వున్న లక్ష్యాలు ప్రతి పాఠశాల (ఎ) కళలు, సంగీతం విజ్ఞానం, క్రీడలు, భాషలు, వృత్తి విద్యలతో సహా అన్ని సబ్జెక్టులను బోధించే కౌన్సెలర్లను/సుశిక్షితులైన సామాజిక కార్యకర్తలను, ఉపాధ్యాయులను (షేర్ చేసుకుని

లేదా ఇతరత్రా) తగిన సంఖ్యలో కలిగివుండేలా చూడటం, (బి) ఒక గ్రంథాలయాన్ని, సైన్స్ లాబ్ తదితర వనరులని (పంచుకుని లేదా ఇతరత్రా) కలిగివుండాలి, (సి) ఉపాధ్యాయుల, విద్యార్థుల, పాఠశాలల ఏకాకితనాన్ని దూరం చేసి సామూహిక భావనను పెంపొందించుకునేందుకు ఉమ్మడి వృత్తిపర అభివృద్ధి కార్యక్రమాలు, బోధన అభ్యాస విషయాలను పంచుకోవడం, కళా, విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలను (ఉదా. పోటీలు, క్విజ్‌లు, చర్చలు) ఉత్సవాలు మొదలైన కార్యక్రమాలను ఉమ్మడిగా నిర్వహించడం చేయాలి, (డి) వికలాంగ పిల్లల విద్యకోసం పాఠశాలల మధ్య పరస్పర సహకారం, మద్దతు, (ఇ) పాఠశాల వ్యవస్థ పాలన మెరుగుకోసం ప్రతి పాఠశాల సమూహం పరిధిలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఇతర భాగస్వాములు స్థానికంగా సముచిత నిర్ణయాలు తీసుకునే అవకాశాన్ని కల్పించడం, పునాది పూర్వక దశ నుంచి మాధ్యమిక విద్య దశ వరకు వున్న పాఠశాలల సమూహాలను ఒక ఏకీకృత పాక్షిక స్వయం ప్రతిపత్తి గల విభాగంగా పరిగణించడం జరుగుతుంది.

7.6. పై ప్రతిపాదనకు ఒక ఆచరణయోగ్యమైన యంత్రాంగం పాఠశాల సముదాయం అనబడే ఒక గ్రూపింగ్ వ్యవస్థను నెలకొల్పడం; ఇందులో ఒక మాధ్యమిక పాఠశాలతో పాటు 5 నుంచి 10 కి.మీ.ల పరిధిలోని అంగన్‌వాడీలు, తక్కువ తరగతుల వరకు బోధించే ఇతర అన్ని పాఠశాలలు వుంటాయి. ఈ సూచనను మొట్టమొదట విద్యాకమిషన్ (1964-66) చేసింది. కానీ దానిని ఆచరణలోకి తీసుకురాకుండా వదిలేశారు. పాఠశాల సముదాయం/క్లస్టర్ అనే ఈ ఆలోచనను సాధ్యమైన ప్రతిచోటా అమలుపరిచేందుకు గాను ప్రస్తుత విద్యా విధానం గట్టిగా సమర్థిస్తోంది. పాఠశాల సముదాయం(క్లస్టర్) గొప్ప వనరుగా సమర్థవంతంగా వుంటుంది; సముదాయం లోని పాఠశాలలు ప్రభావశీలమైన పనితీరు, సమన్వయం, నాయకత్వం, పాలన, యాజమాన్యంలను కనబరుస్తాయి.

7.7. పాఠశాల సముదాయాలు/క్లస్టర్ల ఏర్పాటు, అవి వనరులను పంచుకోవడం వల్ల వరుసగా అనేక ఇతర ప్రయోజనాలు కూడా కలుగుతాయి. అవేమిటంటే- వికలాంగ పిల్లలకు మరింత మెరుగైన మద్దతు, వివిధ విషయాలపై ఆధారపడిన క్లబ్బులు, పాఠశాల సముదాయాల మధ్య విద్య, ఆటలు, కళలు, హస్తకళల కార్యక్రమాలు, కళలు, సంగీతం, భాష, వృత్తిపరమైన విషయాలు, వ్యాయామ విద్య, ఇంకా ఇతర సబ్జెక్టులను ఉపాధ్యాయుల షేరింగ్ ద్వారా తరగతి గదిలో ప్రవేశపెట్టేందుకు వీలవుతుంది. అదేవిధంగా ఇన్ఫర్‌మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ (ఐసిటి)ని ఉపయోగించి వర్చువల్ క్లాసులను నిర్వహించవచ్చు. సామాజిక కార్యకర్తలను, కౌన్సెలర్లను షేరింగ్ చేసుకోవడం వల్ల విద్యార్థులకు మంచి మద్దతు లభిస్తుంది, నమోదు, హాజరు, నిర్వహణ కూడా మెరుగవుతాయి. పాఠశాల సముదాయ నిర్వహణా కమిటీలు (పాఠశాల నిర్వహణా కమిటీల కంటే మెరుగ్గా) బలంగా వుండి పాలన, పర్యవేక్షణ, ఆవిష్కరణలు, చొరవతో కూడిన చర్యలు స్థానిక భాగస్వాముల ద్వారా పెరుగుతాయి. ఇలాంటి భారీ పాఠశాల సముదాయాల నిర్మాణం పాఠశాల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సహాయక సిబ్బంది, తల్లిదండ్రులు, స్థానిక పౌరులు అందరికీ మరింత స్ఫూర్తినిస్తుంది, పాఠశాల వ్యవస్థకు సాధికారతను, సమర్థవంతమైన వనరుల వినియోగాన్ని పెంచుతుంది.

7.8. పాఠశాల సముదాయాలు/క్లస్టర్ల వల్ల పాఠశాల పాలన (గవర్నెన్స్) కూడా చాలా సమర్థవంతంగా అవుతుంది. మొదట డైరెక్టొరేట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ (డిఎస్ఇ) పాఠశాల సముదాయం/క్లస్టర్‌కు అధికారాన్ని కేటాయిస్తుంది. అప్పుడది పాక్షిక స్వయం ప్రతిపత్తి గల విభాగంగా పనిచేస్తుంది. జిల్లా విద్యాధికారి (డిఇఒ), బ్లాక్ విద్యాధికారి (బిఇఒ) ప్రధానంగా ప్రతి పాఠశాల సముదాయం/క్లస్టర్‌తో ఒకే యూనిట్‌గా సంప్రదింపులు జరుపుతూ దాని పనితీరు మెరుగయ్యేందుకు దోహదపడతారు. పాఠశాల విద్య సంచాలక కార్యాలయం (డైరెక్టొరేట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ - డిఎస్ఇ) కెటాయించిన వివిధ పనులను పాఠశాల సముదాయం స్వయంగా నిర్వహిస్తుంది. అలాగే తన పరిధిలోని ఒక్కో పాఠశాలతో స్వయంగా వ్యవహరిస్తుంది, జాతీయ పాఠ్య ప్రణాళికా రూపురేఖ (ఎన్‌సిఎఫ్)- రాష్ట్ర పాఠ్య ప్రణాళికా

రూపురేఖ (ఎస్‌సిఎఫ్)ను అనుసరిస్తూనే సమగ్ర విద్యను అందించేందుకు, బోధనాశాస్త్రాలతో పాఠ్యప్రణాళిక మొదలైన వాటితో ప్రయోగాలు చేస్తూ సమగ్ర విద్యను అందించే వినూత్న ప్రయోగాలను చేసేందుకు గాను పాఠశాల విద్య సంచాలక కార్యాలయం ( డైరెక్టొరేట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ -డిఎస్ఇ) పాఠశాల సముదాయాని(క్లస్టర్)కి విస్తృత స్వయంప్రతిపత్తిని ఇస్తుంది. ఫలితంగా దీని పరిధిలోని పాఠశాలలు బలోపేతం అవుతాయి, ఎంతో స్వేచ్ఛను పొందగలుగుతాయి, పాఠశాల సముదాయం వినూత్నంగా, ప్రతిస్పందించే విధంగా రూపొందడానికి దోహదపడతాయి. పాఠశాల విద్య సంచాలక కార్యాలయం (డైరెక్టొరేట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ -డిఎస్ఇ) అవశ్యమైన సమగ్ర స్థాయి లక్ష్యాలపై దృష్టిని కేంద్రీకరించగలుగుతుంది. మొత్తం విద్యావ్యవస్థ సమర్థతను మెరుగుపరిచేందుకు అది దోహదపడుతుంది.

7.9. ఇలాంటి పాఠశాల సముదాయాలు (క్లస్టర్ల) ద్వారా దీర్ఘకాలికంగా, స్వల్పకాలికంగా రెండు రకాలుగా ఒక ప్రణాళిక ప్రకారం పనిచేసే సంస్కృతిని అభివృద్ధిపరచడం జరుగుతుంది. తమ పాఠశాల యాజమాన్య కమిటీల (ఎస్ఎంసి) ప్రమేయంతో పాఠశాలలు తమ పాఠశాల అభివృద్ధి (ఎస్‌డిపి) ప్రణాళికలను తామే అభివృద్ధిపరచుకుంటాయి. పాఠశాల సముదాయం (క్లస్టర్) అభివృద్ధి ప్రణాళిక (ఎస్‌సిడిపి)ల ఏర్పాటుకు ఆ ప్రణాళికలే ఆధారమవుతాయి. వృత్తివిద్యా సంస్థలవంటి పాఠశాల సముదాయంతో భాగస్వామ్యంగా వున్న అన్ని ఇతర సంస్థల ప్రణాళికల్లో కూడా ఎస్‌సిడిపి పాల్గొంటుంది; పాఠశాల సముదాయంలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాఠశాల సముదాయ యాజమాన్య కమిటీ (ఎస్‌సిఎంసి) ప్రమేయంతో ఆ ప్రణాళికను రూపొందిస్తారు. ఆ తరువాత దానిని బహిరంగంగా ప్రకటించడం జరుగుతుంది. ఈ ప్రణాళికల్లో మానవ వనరులు, అభ్యాస వనరులు, భౌతిక వనరులు, మౌలిక సదుపాయాలు, అభివృద్ధి చర్యలు, ఆర్థిక వనరులు, పాఠశాల సంస్కృతి చర్యలు, ఉపాధ్యాయ అభివృద్ధి ప్రణాళికలు, విద్యాపరమైన ఫలితాలు మొదలైనవి వుంటాయి. పాఠశాల సముదాయంలోని ఉపాధ్యాయులు, విద్యార్థులు సచేతనమైన అభ్యాస సంఘాలుగా అభివృద్ధి చెందేందుకు దోహదపడే చర్యల వివరాలుంటాయి. డైరెక్టొరేట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ (డిఎస్ఇ)తో సహా పాఠశాలలకు సంబంధించిన భాగస్వాములందరూ సంఘటితమయ్యేందుకు పాఠశాల అభివృద్ధి ప్రణాళిక (ఎస్‌డిపి), పాఠశాల సముదాయ అభివృద్ధి ప్రణాళిక (ఎస్‌సిడిపి)లను పాఠశాల పనితీరును, దిశను పర్యవేక్షించేందుకు ఉపయోగిస్తాయి, ఆ ప్రణాళికల అమలుకు సహాయం చేస్తాయి. పాఠశాల విద్య సంచాలక కార్యాలయం (డిఎస్ఇ) తనకింది సంబంధిత అధికారి ఉదా. బ్లాక్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ (బిఇఒ) ద్వారా ప్రతి పాఠశాల సముదాయ ఎస్‌సిడిపిని ధృవీకరిస్తుంది. ఆ తరువాత ఎస్‌డిపిల సాధనకు అవసరమైన వనరులను (ఆర్థిక, మానవ, భౌతిక మొదలైనవాటిని) స్వల్పకాలిక (1 సంవత్సరం), దీర్ఘకాలిక(3 నుంచి 5 సంవత్సరాలు) రెండింటినీ అందిస్తుంది. విద్యాపరమైన ఫలితాల సాధనకు కావలసిన ఇతర సంబంధిత సహాయాలనన్నింటినీ కూడా సమకూరుస్తుంది. పాఠశాల అభివృద్ధి ప్రణాళిక (ఎస్‌డిపి), పాఠశాల సముదాయ అభివృద్ధి ప్రణాళిక (ఎస్‌సిడిపి)ల ప్రగతి కోసం పాఠశాల విద్య సంచాలక కార్యాలయం (డిఎస్ఇ), స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎస్‌సిఇఆర్‌టి) నిర్దిష్టమైన నియమాలను (ఉదా. ఆర్థిక, సిబ్బంది, ప్రక్రియ పరమైనవి), ఫ్రేమ్‌వర్క్‌లని అన్ని పాఠశాలలతో పంచుకుంటాయి; అవి క్రమానుగతంగా సవరించడం జరగవచ్చు.

7.10. ప్రభుత్వ-ప్రైవేటు పాఠశాలలతో సహా పాఠశాలల మధ్య సహకారాన్ని, సానుకూల సమిష్టితత్వాన్ని మరింత పెంచేందుకు దేశవ్యాప్తంగా ఒక ప్రభుత్వ పాఠశాలను-ఒక ప్రైవేటు పాఠశాలను జతపరిచే విధానాన్ని అనుసరిస్తారు. దానిమూలంగా జంట పాఠశాలలు పరస్పరం కలుసుకుంటూ, సంప్రదింపులు జరుపుకుంటూ ఒకదాని నుంచి మరొకటి నేర్చుకుంటాయి, అవకాశం వుంటే వనరులను కూడా పంచుకుంటాయి. ప్రైవేటు పాఠశాలల్లోని ఉత్తమ పద్ధతులను దస్తావేజు(డాక్యుమెంట్)చేసి పంచుకోవడం, ప్రైవేటు పాఠశాలల్లో వాటిని సంస్థాగతీకరించడం, అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలు కూడా చేయడం జరుగుతుంది.

7.11. ప్రస్తుతం వున్న 'బాల భవన్' లను బలోపేతం చేసేలా లేదా కొత్త బాల భవన్‌లను నిర్మించేలా ప్రతి రాష్ట్రాన్నీ ప్రోత్సహించడం జరుగుతుంది. అన్ని వయసుల పిల్లలు వారానికి ఓసారి (ఉదా. వారాంతంలో) లేదా తరచుగా ప్రత్యేక 'డే టైమ్ బోర్డింగ్ స్కూల్' మాదిరిగా అక్కడికి వెళ్తూ కళలకు, ఉపాధికి, ఆటలకు సంబంధించిన కార్యకలాపాలలో పాల్గొంటారు. ఇలాంటి బాల భవన్‌లను వీలైతే పాఠశాల సముదాయాలలో/క్లస్టర్లలో అంతర్భాగంగా చేయాలి.

7.12. మొత్తం సమాజానికే పాఠశాల గర్వకారణంగా, ఉత్సవ వేదికలాగా వుండాలి. ఒక సంస్థగా పాఠశాల గౌరవ ప్రతిష్టలని పునరుద్ధరించాలి. పాఠశాల వ్యవస్థాపక దినం వంటి ముఖ్యమైన తేదీల్లో సమాజంతో కలసి ఉత్సవాలు నిర్వహించాలి. పూర్వ విద్యార్థుల జాబితాను ప్రదర్శించి వారిని గౌరవించాలి. అలాగే పాఠశాల మౌలిక వసతుల్లో నిరుపయోగంగా వున్నవాటిని సమాజం కోసం, సామాజిక, మేధో, సేవా కార్యక్రమాలను ప్రోత్సహించడం కోసం వినియోగించాలి. బోధన/తరగతులు లేని సమయంలో పాఠశాలను సామాజిక సమైక్యతను పెంపొందించేలా ఒక సామాజిక చేతనా కేంద్రంగా వినియోగించుకోవాలి.

## 8. పాఠశాల విద్యకు ప్రామాణికత నిర్ణయం, అధికారిక గుర్తింపు

8.1. పాఠశాల విద్య నియంత్రణా వ్యవస్థ లక్ష్యం తప్పనిసరిగా నిరంతర విద్యా ఫలితాల మెరుగుదల కావాలి; పాఠశాలల్ని ఆ వ్యవస్థ అతిగా అదుపు చేయకూడదు; లేదా ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయులను, విద్యార్థులను నిరుత్సాహ పరచకూడదు. మొత్తం మీద పాఠశాలల్ని, ఉపాధ్యాయులను నమ్మకంతో సాధికారుల్ని చేయడం తప్పనిసరి లక్ష్యం కావాలి; వారిని సామర్థ్యం చూపేందుకు శ్రమించేలా, తమ శక్తిమేర ఉత్తమంగా విధి నిర్వహణ చేసేలా చూడాలి; పరిపూర్ణమైన పారదర్శకతను పాటిస్తూ, అన్ని ఆర్థిక లావాదేవీలు, పద్ధతులు, విద్యా ఫలితాలను ప్రజలకు తెలియజేస్తూ వ్యవస్థ సంఘటితంగా వుండేలా చూడాలి.

8.2. ప్రస్తుత పాఠశాల విద్యా విధానపు అన్ని ప్రధాన పరిపాలనా విధులు, నియంత్రణ అంటే ప్రభుత్వ విద్యా సదుపాయం, విద్యా సంస్థల నియంత్రణ, విధాన నిర్ణయాలు అన్నీ ఒకే ఒక సంస్థ- పాఠశాల విద్యా శాఖ (డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్) లేదా దాని శాఖలు చూడటం జరుగుతోంది. ఇది ప్రయోజనాల సంఘర్షణకు, అతిగా అధికార కేంద్రీకరణకు దారితీస్తోంది; పాఠశాల వ్యవస్థ అసమర్థ నిర్వహణకు కూడా కారణమవుతోంది; నాణ్యమైన విద్యా సదుపాయాల కోసం చేయాల్సిన కృషిని తరచూ ఆటంక పరుస్తోంది; తన ఇతర పాత్రల మీద, ప్రత్యేకించి నియంత్రణ మీద దృష్టిని ఎక్కువగా కేంద్రీకరించడం వల్లనే అలా జరుగుతోంది; నిజానికి ఆ పనిని పాఠశాల విద్యా శాఖ (డిపార్ట్‌మెంట్స్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్స్) కూడా నిర్వహిస్తున్నాయి.

8.3. ప్రస్తుత నియంత్రణా వ్యవస్థ కూడా లాభార్జనే ధ్యేయంగా నడుస్తున్న అనేక ప్రైవేటు పాఠశాలల వాణిజ్యీకరణను, తల్లిదండ్రులపై అవి చేస్తున్న ఆర్థిక దోపిడీని అరికట్టలేకపోతోంది. పైగా అదే సమయంలో ఈ వ్యవస్థ ఆ పనికి పూర్తి విరుద్ధంగా ప్రజాసేవా భావంతో పనిచేసే కొన్ని ప్రైవేటు/మానవతావాద పాఠశాలలను తరచూ తనకు తెలియకుండానే నిరుత్సాహపరుస్తోంది. ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల లక్ష్యం నాణ్యమైన విద్యను అందించడమే అయినప్పటికీ- వాటి నియంత్రణా విధానాలలో చాలా తేడా వుంటుంది.

8.4. ప్రభుత్వ విద్యావిధానం శక్తివంతమైన ప్రజాస్వామ్య సమాజానికి పునాది వంటిది, అది పనిచేసే పద్ధతి దేశం కోసం అత్యున్నత స్థాయి విద్యా ఫలితాలను సాధించేలా ఉత్తేజభరితంగా వుండాలి. అదేసమయంలో ప్రైవేటు, దాతృత్వ పాఠశాలల్ని కూడా అవి విస్తృత, ప్రయోజనకర పాత్రను పోషించేందుకు ప్రోత్సహించాలి.

8.5. రాష్ట్ర విద్యా వ్యవస్థకు సంబంధించిన ఈ విద్యా విధానంలోని ముఖ్యమైన సూత్రాలు, సిఫారసులు, వ్యవస్థ పరిధిలోనే స్వతంత్ర బాధ్యతలు, వాటి నియంత్రణా విధానాలు కింది విధంగా వుంటాయి:

(ఎ) పాఠశాల విద్యలో అత్యున్నత రాష్ట్ర స్థాయి సంస్థ అయిన ప్రభుత్వ విద్యా వ్యవస్థ నిరంతర అభివృద్ధికి కావలసిన పర్యవేక్షణకు, విధానాల నిర్ణయానికి బాధ్యత వహిస్తుంది. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిమీద, ప్రయోజనాలలోని వైరుధ్యాల నిర్మూలన మీద దృష్టిని కేంద్రీకరించాల్సి వుంటుంది కాబట్టి ఇది పాఠశాలల నిర్వహణలో, పాఠశాలల నియంత్రణలో జోక్యం చేసుకోదు.

(బి) మొత్తం రాష్ట్ర ప్రభుత్వ పాఠశాల విధానం కోసం విద్యాపరమైన నిర్వహణలు, సర్వీసు నియమాలు అన్నీ డైరెక్టొరేట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ (డి.ఇ.ఒ., బి.ఇ.ఒ., మొదలైన కార్యాలయాలతో కలసి) చూస్తుంది. విద్యాపరమైన కార్యకలాపాలు, నిబంధనలకు సంబంధించిన విధానాల అమలులో ఇది స్వతంత్రంగా వ్యవహరిస్తుంది.

(సి) పాఠశాలకు పూర్వ (ప్రి స్కూల్) విద్యతో సహా అన్ని దశల విద్యకు ఒక సమర్ధవంతమైన నాణ్యతాపరమైన స్వీయ నియంత్రణా వ్యవస్థను నెలకొల్పడం జరుగుతుంది. ప్రైవేటు, ప్రభుత్వ, దాతృత్వ విద్యకు వర్తించే ఈ విధానం అవసరమైన నాణ్యతా ప్రమాణాలు వుండేలా చూస్తుంది. అన్ని పాఠశాలలు వివిధ కనీస వృత్తిపరమైన నాణ్యతాపరమైన ప్రమాణాలను పాటించేలా చేసేందుకు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు స్టేట్ స్కూల్ స్టాండర్డ్స్ అథారిటీ (ఎస్ఎస్ఎస్ఎ) అనే స్వతంత్ర సంస్థను రాష్ట్రవ్యాప్త పరిధిలో నెలకొల్పుతాయి. ఆ ఎస్ఎస్ఎస్ఎ ప్రాథమిక పారామీటర్స్ మీద ఆధారపడి (అంటే భద్రత, రక్షణ, ప్రాథమిక మౌలిక సదుపాయాలు, విషయాలు, తరగతులను బట్టి ఉపాధ్యాయుల సంఖ్య, ఆర్థిక సంభావ్యత, ఆరోగ్యవంతమైన పాలనా ప్రక్రియల వంటి) కనీస ప్రమాణాలను నెలకొల్పుతుంది, వాటిని అన్ని పాఠశాలలు అనుసరిస్తాయి. స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎస్సిఇఆర్టి) వివిధ భాగస్వాములను, ముఖ్యంగా ఉపాధ్యాయులను, పాఠశాలలను సంప్రదించి ఈ పారామీటర్స్ కోసం ఫ్రేమ్‌వర్క్ ని తయారుచేస్తుంది.

రాష్ట్ర పాఠశాల ప్రమాణాల సంస్థ (స్టేట్ స్కూల్ స్టాండర్డ్స్ అథారిటీ -ఎస్ఎస్ఎస్ఎ) పేర్కొన్న విధంగా ప్రాథమిక నియంత్రణా సమాచారాన్ని మొత్తం పారదర్శకంగా స్వయంగా బహిరంగంగా ప్రకటించాలి. ఏ సమాచారాన్ని ఏ మేరకు స్వయంగా వెల్లడించాలి, అది ఏ రూపంలో వెల్లడించాలి అనే అంశాన్ని ప్రపంచ వ్యాప్తంగా పాఠశాలల కోసం అనుసరించే ఉత్తమ పద్ధతులు, ప్రామాణిక విధానాలను అనుసరించి ఎస్ఎస్ఎస్ఎ నిర్ణయిస్తుంది. ఈ సమాచారాన్ని ఎస్ఎస్ఎస్ఎ నిర్వహించే పైన పేర్కొన్న వెబ్‌సైట్‌లోనూ, పాఠశాల వెబ్‌సైట్‌లోనూ పొందుపరిచి, ఎప్పటికప్పుడు అన్ని పాఠశాలలు ఆ సమాచారాన్ని నవీకరణ (అప్‌డేట్) చేస్తుండాలి. ఈవిధంగా పబ్లిక్ అధికార పరిధులలో (డొమైన్స్)లలో పొందుపరిచిన సమాచారం మీద భాగస్వాముల నుంచి లేదా ఇతరుల నుంచి ఏమైనా ఫిర్యాదులు, అభ్యర్థనలు వస్తే వాటిపై ఎస్ఎస్ఎస్ఎ తుది నిర్ణయం తీసుకుంటుంది. క్రమబద్ధ కాల వ్యవధి ప్రకారం విలువైన మార్పులు చేర్పుల కోసం నియమరహితంగా ఎంపిక చేసిన విద్యార్థుల నుంచి ఆన్‌లైన్‌లో ప్రతిస్పందనను తీసుకోవడం జరుగుతుంది. ప్రస్తుతం పాఠశాలలు ఎదుర్కొంటున్న నియంత్రణా ఆదేశాల భారాన్ని ఇది గణనీయంగా తగ్గిస్తుంది.

(డి) రాష్ట్రంలో విద్యా (విద్యా) ప్రమాణాలు, పాఠ్యప్రణాళికతో సహా విద్యా విషయాలను ఎన్సిఇఆర్టి తోడ్పాటు, సన్నిహిత సంప్రదింపులతో ఎస్సిఇఆర్టి నిర్ణయిస్తుంది, తద్వారా ఒక సంస్థగా అది పునరుజ్జీవనం పొందుతుంది. భాగస్వాములందరితో విస్తృతంగా సంప్రదింపులు జరిపి ఎన్సిఇఆర్టి పాఠశాల నాణ్యత, అంచనా, అక్రిడిటేషన్ ఫ్రేమ్‌వర్క్ ని (ఎస్క్యూఎఎఎఫ్) అభివృద్ధిపరుస్తుంది. క్లస్టర్ రిసోర్స్ సెంటర్ (సిఆర్సి)లు, బ్లాక్ రిసోర్స్ సెంటర్ (బిఆర్సి)లు, జిల్లా విద్య శిక్షణా సంస్థ (డిఐఇటి)ల పునరుజ్జీవనం కోసం

వాటిని శక్తివంతంగా, సమర్థవంతంగా చేయడం కోసం ఎస్‌సిఇఆర్‌టి ఒక 'ఛేంజ్ మేనేజ్‌మెంట్ ప్రాసెస్'ను చేపడుతుంది. అంతవరకు పాఠశాలను వదిలివెళ్లే దశలో వున్న విద్యార్థుల సామర్థ్యాలను ధృవీకరించే పనిని ప్రతి రాష్ట్రంలోని మూల్యాంకన/పరీక్షల సంస్థలు (బోర్డ్ ఆఫ్ అసెస్‌మెంట్/ఎగ్జామినేషన్) నిర్వహిస్తాయి.

8.6 పాఠశాలలు, సంస్థలు, ఉపాధ్యాయులు, అధికారులు, సమాజాలు, తదితర భాగస్వాములకు సమృద్ధిగా వనరులను సమకూర్చే, సాధికారతను కల్పించే సంస్కృతి, నిర్మాణాలు, వ్యవస్థలు కూడా సహ జవాబుదారీతనాన్ని పెంచుతాయి. ప్రతి భాగస్వామీ, విద్యావ్యవస్థలో పాల్గొనే ప్రతి వ్యక్తీ తమ పాత్రను అత్యంత సమగ్రతతో, పూర్తి నిబద్ధతతో, ఆదర్శప్రాయమైన పనితీరుతో నిర్వహిస్తూ అందుకు జవాబుదారీతనంతో వుండాలి. ఈ వ్యవస్థలోని ప్రతి ఒక్క పాత్రనూ నిర్దిష్టమైన నిర్వహణను ఆశిస్తూ రూపుదిద్దడం, ఆ ఆకాంక్షను, నిర్వహణను నిశితంగా బేరీజు వేయడం జరుగుతుంటుంది. ఈ మూల్యాంకన విధానం జిల్లా విద్య శిక్షణా సంస్థ (డిఐఇటి) జవాబుదారీతనాన్ని నిర్ధారిస్తూనే వస్తుగతంగా, అభివృద్ధి దృక్కోణంతో వుంటుంది. పూర్తిస్థాయి నిర్వహణను గమనించి నిర్ధారించేందుకు గాను అనేకరకాల ప్రతిస్పందన వనరులు ఇందులో వుంటాయి. కేవలం విద్యార్థుల మార్కులతో దీనిని అనుసంధానించడం జరుగదు. విద్యార్థుల విద్యా ఫలితాల మీద వుండే అనేక రకాల ప్రభావాలను, విద్యతో సంబంధంలేని బయటి ప్రభావాలను కూడా ఈ మూల్యాంకనం అంచనావేస్తుంది. ముఖ్యంగా పాఠశాల స్థాయిలో సామూహిక పని అనేది చాలా అవసరమని సైతం గుర్తిస్తుంది. ఇలాంటి నిర్వహణాపరమైన అంచనాల మీదనే ప్రతి ఒక్కరి పదోన్నతి, గుర్తింపు, జవాబుదారీతనం ఆధారపడి వుంటుంది. తమ పరిధిలో ఈ అభివృద్ధి, నిర్వహణ, జవాబుదారీతనం విధానం అత్యంత సమగ్రతతో క్రమబద్ధంగా నిర్వహించబడేలా చూడటం కార్యనిర్వాహకులందరి బాధ్యత.

8.7. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల (కేంద్ర ప్రభుత్వ నిర్వహణలో/ఎయిడ్‌తో/నియంత్రణతో నడిచే పాఠశాలలు తప్ప) ప్రామాణికతలను అదే ప్రమాణాలతో, బెంచ్‌మార్క్ లతో ప్రక్రియల ఆధారంగా ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ బహిరంగ ప్రకటనలను, పారదర్శకతను విశ్లేషించి మూల్యాంకనం చేయడం, తద్వారా ప్రజా సేవాదృక్పథం కలిగిన ప్రైవేటు పాఠశాలలను ప్రోత్సహించడం, వాటిని ఏవిధంగానూ ఆటంకపరచకపోవడం జరుగుతుంది. నాణ్యమైన విద్య కోసం ప్రైవేటు, దాతృత్వ ప్రయత్నాలను ప్రోత్సహించడం తద్వారా ప్రజా శ్రేయస్సు స్వభావం గల విద్యను ధృవీకరించడం తల్లిదండ్రులను, సమాజాలను ఏకపక్ష ఫీజుల పెంపుదల నుంచి కాపాడటం జరుగుతుంది. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలన్నింటి వివరాలను పాఠశాల వెబ్‌సైట్లలో, ఎస్‌ఎస్‌ఎస్‌ఎ వెబ్‌సైట్‌లో ప్రకటిస్తారు. అందులో తరగతి గదుల సంఖ్య, విద్యార్థుల ఉపాధ్యాయుల సంఖ్య, బోధించే సబ్జెక్టులు, ఫీజులు ఏవైనా వున్నాయా అన్న వివరాలు, ఎన్‌ఎఎస్, ఎస్‌ఎఎస్ వంటి ప్రామాణిక పరీక్షల్లో మొత్తం విద్యార్థుల ఫలితాల తీరు వంటి (కనీస) సమాచారం వుంటుంది. కేంద్ర ప్రభుత్వ నియంత్రణ/యాజమాన్యం/ఎయిడ్ వున్న పాఠశాలలకు సంబంధించి సెంట్రల్ బోర్డ్ ఆఫ్ మాధ్యమిక ఎడ్యుకేషన్ (సిబిఎస్ఇ) మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ (ఎంహెచ్ఆర్‌డి)ను సంప్రదించి ఒక రూపురేఖని (ఫ్రేమ్‌వర్క్ ని) తయారుచేస్తుంది. అన్ని విద్యా సంస్థలు లాభాపేక్షలేని సంస్థలుగా, ఒకే రకమైన ప్రమాణాలు కలిగిన సంస్థలుగా పరిగణించబడతాయి. మిగులు నిధులవంటివి ఏమైనా వుంటే వాటిని తిరిగి విద్యారంగం లోనే వెచ్చించడం జరుగుతుంది.

8.8. గత దశాబ్ది కాలంలోని అభ్యాస ఫలితాలు, అనుభవాల ఆధారంగా మెరుగుదల చర్యలకోసం ప్రామాణిక సెటింగ్/రెగ్యులేటరీ ఫ్రేమ్‌వర్క్, పాఠశాల నియంత్రణకు వీలు కలిగించే విధానాలను, అధికారిక గుర్తింపు (అక్రిడిటేషన్)ను, పాలనను సమీక్షించడం జరుగుతుంది. ఈ సమీక్ష లక్ష్యం విద్యార్థులందరూ- ప్రత్యేకించి అణగారిన, వెనుకపాఠశాలన తరగతుల విద్యార్థులు ప్రారంభ బాల్య సంరక్షణ విద్య మొదలుకుని (3 సంవత్సరాల వయసు నుంచి) ఉన్నత మాధ్యమిక విద్య (అంటే 12వ తరగతి) వరకు అత్యంత నాణ్యమైన, సమానమైన విద్యను

సార్వత్రికంగా, ఉచితంగా, తప్పనిసరిగా పొందేలా చూడటం. నివిష్టాలపై నొక్కిచెప్పడం, వాటి లక్షణాలు/యాంత్రిక స్వభావం- భౌతికపరమైనవి, మౌలిక సదుపాయాలు మొదలైన వాటిని వాస్తవిక పరిస్థితులకు, అవసరాలకు అనుగుణంగా మరింత స్పందించే విధంగా మార్చడం జరుగుతుంది, ఉదా. స్థలాలు, గది పరిమాణాలు, పట్టణ ప్రాంతాలలో క్రీడా స్థలాలు మొదలైనవి. ఈ ఆదేశాలను సర్దుబాటు/సరళీకరణ చేస్తూ స్థానిక అవసరాలు, పరిస్థితుల ఆధారంగా ప్రతి పాఠశాల స్వయంగా నిర్ణయం తీసుకునే వెసులుబాటు కల్పించబడుతుంది. అయితే అవి భద్రత, రక్షణ, ఆహ్లాదకరమైన, ఉత్పాదకశీలమైన అభ్యాసానికి అనుకూలంగా వుండాలి. విద్యా ఫలితాలకు, ఆర్థిక, విద్య నిర్వహణాపరమైన అంశాల సమాచారాన్ని పారదర్శకంగా ప్రకటించడానికి తగిన ప్రాధాన్యత ఇవ్వడం, పాఠశాలల అంచనాల్లో వాటిని తగువిధంగా చేర్చడం జరుగుతుంది. పిల్లలందరికీ ఉచిత, సమాన, నాణ్యమైన ప్రాథమిక విద్యను, మాధ్యమిక విద్యను అందించే స్థిరమైన లక్ష్యాన్ని సాధించే దిశలో భారతదేశం మరింత ముందడుగు వేసేందుకు ఇది దోహదం చేస్తుంది.

8.9. ప్రభుత్వ పాఠశాల విద్యా వ్యవస్థ లక్ష్యం అత్యంత నాణ్యమైన విద్యను అందించడం, తద్వారా అన్ని వర్గాలకు చెందిన తల్లిదండ్రులకు తమ పిల్లల చదువుకు ఈ వ్యవస్థ అన్నింటికంటే ఆకర్షణీయమైన ఎంపికగా మారడం.

8.10. నియమిత కాలానికి మొత్తం విద్యా వ్యవస్థ ఆరోగ్య స్థితిని పరీక్షించేందుకు గాను నమూనా ఆధారిత విద్యార్థుల అభ్యాస స్థాయిల నేషనల్ అచివ్‌మెంట్ సర్వే (ఎన్ఎఎస్)ను ప్రతిపాదిత నూతన నేషనల్ అసెస్‌మెంట్ సెంటర్, పరఖ్ (పిఎఆర్ఎకెహెచ్)లు అసెస్‌మెంట్ పద్ధతులలో, డాటా విశ్లేషణలో సహాయపడే ఎన్‌సిఇఆర్‌టి, వంటి ప్రభుత్వ సంస్థల సహకారంతో నిర్వహించడం జరుగుతుంది. ఈ మూల్యాంకనం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులందరి విషయంలో జరుగుతుంది. రాష్ట్రాలను కూడా స్టేట్ అసెస్‌మెంట్ సర్వే (ఎస్ఎఎస్) ద్వారా తమ స్వంత జనాభా లెక్కలను నిర్వహించుకునేలా ప్రోత్సహించడం జరుగుతుంది. ఫలితాలను కేవలం అభివృద్ధి ప్రయోజనాలకు మాత్రమే, అలాగే తమ సమగ్ర విద్యార్థుల ఫలితాలను ప్రజలకు తెలియజేసేందుకు, పాఠశాల నిరంతర అభివృద్ధికి మాత్రమే వినియోగించాలి. ప్రతిపాదిత నేషనల్ అసెస్‌మెంట్ సెంటర్ (ఎన్ఎఎస్) ఏర్పడేంతవరకు ఈ ఎన్ఎఎస్‌ను పరఖ్ (పిఎఆర్ఎకెహెచ్), ఎన్‌సిఇఆర్‌టిలు నిర్వహించవచ్చు.

8.11 చివరగా ఈ మొత్తం ప్రక్రియలో పాఠశాలల్లో చేరిన పిల్లలు, కౌమార వయస్కులు ఈ వ్యవస్థ తమకోసమే రూపకల్పన చేయబడిందన్న విషయాన్ని మరిచిపోకుండా చూడాలి. ముఖ్యంగా బాలికల విషయంలో భద్రత పట్ల, హక్కుల పట్ల, కౌమార వయస్కులు ఎదుర్కొనే వివిధ సంక్లిష్టమైన సమస్యల పట్ల అంటే ఉదాహరణకు మాదక ద్రవ్యాల సేవనం, రకరకాల వివక్షలు, వేధింపులు, హింస మొదలైనవాటి పట్ల అత్యంత జాగ్రత్త వహించాలి. పిల్లల, కౌమారవయస్కుల హక్కుల ఉల్లంఘనలు ఏమైనా జరిగినప్పుడు స్పష్టమైన, సురక్షితమైన, సమర్థవంతమైన యంత్రాంగాల ద్వారా నివేదించే, చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. అలాంటి సమర్థవంత, సకాలంలో స్పందించే యంత్రాంగాలను అభివృద్ధిపరచి పిల్లలందరికీ తెలియజేయడానికి అత్యంత ప్రాధాన్యతనివ్వాలి.

# IIవ భాగం : ఉన్నత విద్య

## 9. నాణ్యమైన విశ్వవిద్యాలయాలు, కళాశాలలు: భారతీయ ఉన్నత విద్యా వ్యవస్థకు ఒక కొత్త ముందుచూపు, దృక్పథం

9.1. మానవ శ్రేయస్సుకు, సమాజ శ్రేయస్సుకు అలాగే భారతదేశం తన రాజ్యాంగంలో పొందుపరచుకున్నట్టు ఒక ప్రజాస్వామిక, న్యాయ, సామాజిక చైతన్యం, సంస్కృతి, మానవీయత వున్న దేశంగా స్వాతంత్ర్యం, సమానత్వం, సౌభ్రాతృత్వం, సమన్యాయం అందరికీ అందిస్తూ అభివృద్ధి చెందడంలో ఉన్నత విద్య అత్యంత కీలకమైన పాత్రను

పోషిస్తుంది. ఉన్నత విద్య స్థిరమైన జీవనోపాధికి, దేశ ఆర్థికాభివృద్ధికి గణనీయంగా దోహదపడుతుంది. భారతదేశం ఒక జ్ఞాన ఆర్థిక వ్యవస్థగా, సమాజంగా మారుతున్నకొద్దీ ఉన్నత విద్యను అభిలషించే యువజనుల సంఖ్య పెరుగుతూపోతుంది.

9.1.1 21వ శతాబ్దపు అవసరాలరీత్యా నాణ్యమైన ఉన్నత విద్య తప్పనిసరిగా మంచి ఆలోచనాత్మక, సమగ్ర, సృజనాత్మక వ్యక్తులను అభివృద్ధిపరచడం మీద దృష్టిని కేంద్రీకరించాలి. ఒక వ్యక్తి తనకు ఇష్టమైన ఒకటి లేదా అంతకంటే ఎక్కువ ప్రత్యేక విషయాలను లోతుగా అధ్యయనం చేసేందుకు వీలు కల్పించాలి. అలాగే వ్యక్తిత్వాన్ని, నైతిక, రాజ్యాంగపర విలువలను, మేధోపరమైన ఆసక్తిని, శాస్త్రీయ స్ఫూర్తిని, సృజనాత్మకతని, సేవానిరతిని, 21వ శతాబ్దపు సామర్థ్యాలని పెంపొందించాలి. ఆ సామర్థ్యాలలో సామాన్య శాస్త్రాలు, సామాజిక శాస్త్రాలు, కళలు, మానవీయ శాస్త్రాలు, భాషలు, అలాగే వృత్తపరమైన, సాంకేతికపరమైన, వృత్తిపర (వొకేషనల్) సబ్జెక్టులు కూడా వుంటాయి. నాణ్యమైన ఉన్నతవిద్య తప్పనిసరిగా వ్యక్తిగత ప్రగతికి, జ్ఞానానికి, నిర్మాణాత్మక ప్రజా సహభాగస్వామ్యానికి, సమాజ ఉత్పాదకతను పెంచడానికి దోహదపడాలి; అది విద్యార్థులకు అర్థవంతమైన, సంతృప్తికరమైన జీవితాలని, కార్యశీలతని, ఆర్థిక స్వాతంత్ర్యాన్ని అందించాలి.

9.1.2. వ్యక్తులు సమగ్రాభివృద్ధి చెందేందుకు గుర్తించపాఠశాలన కొన్ని నైపుణ్యాలను, విలువలను కలిగివుండటం అవసరం, వాటిని చదువుకునే ప్రతి దశలోనూ అంటే పాఠశాలకుపూర్వ (ప్రి-స్కూల్) స్థాయి స్థాయి విద్య మొదలుకుని ఉన్నత విద్యవరకు ప్రవేశపెట్టడం జరుగుతుంది.

9.1.3. సామాజిక స్థాయిలో ఉన్నత విద్య దేశాన్ని జ్ఞానపూరిత, సామాజిక చైతన్యంగల, మేధోవంత, నైపుణ్యాలతో, విలువలతో కూడినదిగా తద్వారా తన సమస్యలకు తానే అద్భుత పరిష్కారాలను కనుగొని అమలుచేసే విధంగా రూపుదిద్దాలి. వీటిని పాఠశాలకుపూర్వ (ప్రి-స్కూల్) అభ్యాస దశ నుంచి ఉన్నత విద్య వరకు ప్రవేశపెట్టడం జరుగుతుంది. ఉన్నత విద్య ఉద్దేశం వ్యక్తిగత ఉపాధి అవకాశాలను విస్తృతంగా పెంచడం కంటే మరింత విశాలమైనది. ఉన్నత విద్య మరింత శక్తివంతమైన, సామాజికంగా చురుకైన సహకరించే సమాజాలకు, సంతోషదాయక, సమైక్యతకు, సంస్కృతికి, ఉత్పాదకతకు, వినూత్నతకు, ప్రగతిశీలతకు, సుసంపన్నమైన దేశానికి ప్రాతినిధ్యం వహిస్తుంది.

9.2 **ప్రస్తుతం భారతదేశంలో ఉన్నత విద్యా వ్యవస్థ ఎదుర్కొంటున్న సమస్యలు ఇలా వున్నాయి**:

(ఎ) తీవ్రస్థాయిలో చెల్లాచెదురైన ఉన్నత విద్యా పర్యావరణ వ్యవస్థ.

(బి) ప్రామాణిక నైపుణ్యాలను, అభ్యాస ఫలితాలను పెంచడం మీద తక్కువ దృష్టి.

(సి) అభ్యాస విషయాల కఠిన విభజన, చాలాముందే స్పెషలైజేషన్‌లతో, సంకుచిత అధ్యయన క్షేత్రాలలోకి విద్యార్థులను ప్రవేశింపజేయడం.

(డి) ముఖ్యంగా సామాజికంగా, ఆర్థికంగా వెనుకపాఠశాలన ప్రాంతాలలో విద్య చాలా పరిమితంగా అందుబాటులో వుండటం.

(ఇ) చాలా తక్కువ ఉపాధ్యాయ, సంస్థాగత స్వయంప్రతిపత్తి.

(ఎఫ్) ప్రతిభ ఆధారిత ఉపాధి నిర్వహణ (కెరీర్ మేనేజ్‌మెంట్)కు, ఉపాధ్యాయులూ విద్యాసంస్థ నేతలూ అభివృద్ధి చెందేందుకు అరకొరగా వున్న యంత్రాంగాలు.

(జి) చాలా విశ్వవిద్యాలయాల్లో, కళాశాలల్లో పరిశోధనకు తక్కువ ప్రాధాన్యత. ఆయా విభాగాలలో సహచరులు సమీక్షించే పరిశోధనలకు నిధుల కొరత.

(హెచ్) ఉన్నత విద్యా సంస్థల్లో సరిగాలేని పాలన, నాయకత్వం.

(ఐ) అసమర్థమైన నియంత్రణా వ్యవస్థ.

(జె) అనుబంధ విశ్వవిద్యాలయాల సంఖ్య ఎక్కువగా వుండటం వల్ల అండర్ గ్రాడ్యుయేట్ విద్యలో తగ్గిన ప్రమాణాలు.

9.3. ఈ సవాళ్లనన్నింటినీ అధిగమించేలా ఉన్నత విద్యా వ్యవస్థను సంపూర్ణంగా సవరించి, పునరుత్తేజితం చేసి తద్వారా అత్యంత నాణ్యమైన ఉన్నత విద్యను సమానంగా, సమ్మిళితంగా అందించేలా చేయాలని ఈ విద్యావిధానం ఆకాంక్షిస్తోంది. దీని విధానపరమైన దృక్పథం (దృక్పథం) ప్రస్తుత వ్యవస్థలో ఈ దిగువ పేర్కొన్న కీలక మార్పులు చేయాలని నిర్దేశిస్తోంది:

(ఎ) భారీ సంఖ్యలో మల్టీడిసిప్లినరీ (బహుశాస్త్ర విషయాల) విశ్వవిద్యాలయాలు, కళాశాలలు కలిగిన ఉన్నత విద్యా వ్యవస్థ దిశలో ముందుకు సాగడం, వాటిలో కనీసం ఒక్కటైనా ప్రతి జిల్లాలో లేదా జిల్లాకు సమీపంలో వుండాలి; అలాగే స్థానిక భాషలో/భారతీయ భాషలో బోధించే కార్యక్రమాలను నిర్వహించే ఉన్నత విద్యా సంస్థలు దేశవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో కలిగివుండాలి.

(బి) మరింత బహుశాస్త్ర విషయ (మల్టీడిసిప్లినరీ) అండర్‌గ్రాడ్యుయేట్ విద్య వైపు మళ్లాలి.

(సి) అధ్యాపకులకు, సంస్థకు స్వయంప్రతిపత్తిని కల్పించాలి.

(డి) పాఠ్య ప్రణాళికను, బోధనా శాస్త్రాన్ని, మూల్యాంకనాన్ని, విద్యార్థుల అనుభవాలను పెంచే విద్యార్థి మద్దతును పునర్నిర్మించడం.

(ఇ) ప్రతిభ ఆధారిత నియమాకాలు, బోధన పరిశోధన సేవ ఆధార కెరీర్ ఎదుగుదల ద్వారా ఉపాధ్యాయుల, సంస్థాగత నాయకత్వ స్థానాలను తిరిగి సంఘటితపరచడం.

(ఎఫ్) ఉత్తమ సహచరులు సమీక్షించే అత్యుత్తమ పరిశోధనలకు, విశ్వవిద్యాలయాల్లో, కళాశాలల్లో జరిగే నిశిత పరిశోధనలకు నిధులు సమకూర్చేందుకు ఒక 'నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ (ఎన్ఆర్ఎఫ్)ను నెలకొల్పడం.

(జి) విద్యయిక (విద్యా), పరిపాలనపర స్వయంప్రతిపత్తి వున్న, అత్యున్నత యోగ్యతలున్న స్వతంత్ర బోర్డుల ద్వారా ఉన్నత విద్యా సంస్థల (హెచ్ఇఐ) పాలన.

(హెచ్) ఏకైక నియంత్రణా సంస్థ ద్వారా ఉన్నత విద్యను 'సులువైన, అదే సమయంలో దృఢమైన' రీతిలో నియంత్రించడం.

(ఐ) వివిధ చర్యల ద్వారా అందుబాటు, సమానత, సమ్మిళితత్వంలలో విస్తృత అందుబాటు; అలాగే విశిష్టమైన ప్రభుత్వ విద్యకు గొప్ప అవకాశాలు; అణగారిన, వెనుకపాఠశాలన వర్గాల పిల్లలకు ప్రైవేటు/దాతృత్వ విశ్వవిద్యాలయాల ద్వారా ఉపకారవేతనాలు; ఆన్‌లైన్ విద్య, సార్వత్రిక దూర విద్య (ఒడిఎల్); అన్ని రకాల మౌలిక సదుపాయాలు, అభ్యాస సామాగ్రి అందుబాటు, వికలాంగ పిల్లలకు అందుబాటు.

## 10. సంస్థాగత పునర్నిర్మాణం, ఏకీకరణ

10.1. ఉన్నత విద్య విషయంలో ఈ విధాన ప్రదాన లక్ష్యం పెద్ద విద్యా సంస్థలను భారీ బహుశాస్త్ర విషయ విశ్వవిద్యాలయాలుగా, కళాశాలలుగా, ఉన్నత విద్యా సంస్థల సముదాయాలుగా, జ్ఞాన కేంద్రాలుగా (నాలెడ్జ్ హబ్‌లుగా) ఒక్కో దానిలో 3000 అంతకంటే ఎక్కువ మంది విద్యార్థులు వుండేట్టు చేసి ప్రస్తుత ఉన్నత విద్య

చెల్లాచెదరు స్థితిని తొలగించడం. ఇది శక్తివంతమైన విద్యావేత్తల, సహచర విద్యార్థుల సమూహాల ఏర్పాటుకు, హానికరమైన అగాధాలను నిర్మూలించడానికి దోహదపడుతుంది. కళాత్మక, సృజనాత్మక, విశ్లేషణాత్మక విషయాలతో పాటు క్రీడలు; విభిన్న విషయ పరిశోధన (క్రాస్‌డిసిప్లిన్ రీసెర్చ్)లతో వివిధ విషయాల్లో చురుకైన పరిశోధక సమూహాల ఏర్పాటుకు వీలు కల్పిస్తుంది; ఉన్నత విద్య అంతటా వస్తుపర, మానవపర, వనరుల సామర్థ్యాన్ని పెంచుతుంది.

10.2. ఉన్నత విద్య నిర్మాణానికి సంబంధించిన భారీ బహుశాస్త్ర విషయ విశ్వవిద్యాలయాల స్థాపన ఉన్నత విద్యా సంస్థల ఏర్పాటు దిశలో ముందుకు సాగాలనేది ఈ విద్యావిధానపు అత్యంత కీలకమైన విధానం. ప్రాచీన భారత విశ్వవిద్యాలయాలు తక్షశిల, నలంద, వల్లభి, విక్రమశిల వంటివాటిలో దేశవిదేశాలకు చెందిన విద్యార్థులు అద్భుతమైన బహుశాస్త్ర విషయాల వాతావరణాల మధ్య విద్యను అభ్యసించేవారు; భారీ మల్టీ డిసిప్లినరీ పరిశోధన, బోధనా విశ్వవిద్యాలయాలు ఘనమైన విజయాల సాధనకు అవి సంకేతంగా నిలిచాయి. భారతదేశం సత్వరమే ఈ గొప్ప సంప్రదాయాన్ని సర్వతోముఖ ప్రతిభావంతులైన, వినూత్న వ్యక్తులను సృష్టించేందుకు తిరిగి వెనక్కి తీసుకురావలసిన అవసరం వుంది; ఈ సంప్రదాయం ఇప్పటికే ఇతర దేశాలను విద్యాపరంగా, ఆర్థికపరంగా పరివర్తన చెందేట్టు చేస్తోంది.

10.3. ఉన్నత విద్యకు సంబంధిచిన దృక్పథంకు ముఖ్యంగా అసలు ఉన్నత విద్యా సంస్థ (హెచ్‌ఇఐ) అంటే ఒక విశ్వవిద్యాలయం, లేదా ఒక కళాశాల అంటే ఏమిటనే విషయంలో ఒక కొత్త భావనాత్మక దృక్పథం, అవగాహన తప్పనిసరిగా కావాలి. విశ్వవిద్యాలయం అంటే అండర్ గ్రాడ్యుయేట్, గ్రాడ్యుయేట్ కోర్సులను అత్యంత నాణ్యమైన బోధన, పరిశోధన, సమాజ భాగస్వామ్యంలతో ఉన్నత అభ్యాసాన్ని అందించే ఒక బహుశాస్త్ర విషయ విద్యాసంస్థ. అందువల్ల విశ్వవిద్యాలయ నిర్వచనంలో బోధన-పరిశోధనపై సమదృష్టిని కేంద్రీకరించే సంస్థలు అంటే పరిశోధన ప్రధానమైన విశ్వవిద్యాలయాలు; అలాగే బోధన ప్రధానమైన విశ్వవిద్యాలయాలు అవి బోధనపై ఎక్కువ దృష్టిపెట్టినా పరిశోధనలు కూడా గణనీయంగా జరుపుతాయి. ఈలోగా ఒక స్వయంప్రతిపత్తి గల డిగ్రీ గ్రాంటింగ్ కాలేజ్ (ఎసి) అండర్ గ్రాడ్యుయేట్ డిగ్రీలను ప్రదానం చేసే ఒక పెద్ద బహుశాస్త్ర విషయ విద్యా సంస్థకు రిఫర్ చేస్తుంది; అది ప్రాథమికంగా అండర్ గ్రాడ్యుయేట్ బోధనపై దృష్టి పెడుతుంది దానిని అందుకు పరిమితం చేయకూడదు, చేసయాల్సిన అవసరం కూడా లేదు, ఇది సాధారణంగా సగటు విశ్వవిద్యాలయం కంటే చిన్నదిగా వుంటుంది.

10.4. శ్రేణీకరించిన అధికారిక గుర్తింపు (గ్రేడెడ్ అక్రిడిటేషన్) తాలూకు ఒక పారదర్శక వ్యవస్థ ద్వారా కళాశాలలకు గ్రేడెడ్ (శ్రేణీకరించిన) స్వయంప్రతిపత్తిని మంజూరు చేసేందుకు ఒక దశలవారీ యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుంది. ప్రతి స్థాయి అక్రిడిటేషన్ కొరకు కావలసిన కనీస అర్హతలను క్రమేణా సాధించేందుకు కళాశాలలను ప్రోత్సహించడం, సూచనలూ, మద్దతూ ఇవ్వడం, ప్రోత్సాహకాలు అందించడం జరుగుతుంది. కొంత కాలం తర్వాత ప్రతి కళాశాల ఒక స్వయం ప్రతిపత్తిగల డిగ్రీ ప్రదానం చేసే కళాశాలగా లేదా ఒక విశ్వవిద్యాలయానికి అనుబంధ కళాశాలగా ఎదగాలనేది ఉద్దేశం; రెండవది జరిగితే ఆ కళాశాల ఆ విశ్వవిద్యాలయంలో పూర్తిగా అంతర్భాగం అవుతుంది. తగిన అధికారిక గుర్తింపులతో స్వయం ప్రతిపత్తి గల డిగ్రీ ప్రదానం చేసే కళాశాలలు కావాలనుకుంటే పరిశోధన ప్రధానమైన లేదా బోధన ప్రధానమైన విశ్వవిద్యాలయాలుగా మారిపోవచ్చు.

10.5. ఇక్కడ స్పష్టంగా పేర్కొనాల్సిన ఒక అంశం ఏమిటంటే ఈ మూడు రకాల సంస్థల వర్గీకరణ ఏ కఠినమైన, వేరువేరు శ్రేణుల్లో జరగకుండా నిరంతరం ఒకటిగానే కొనసాగుతాయి. ఉన్నత విద్యా సంస్థలు (హెచ్‌ఇఐ) తమ ప్రణాళికలు, చర్యలు, సామర్థ్యాలను బట్టి క్రమంగా ఒక కేటగిరీ నుంచి ఇంకో కేటగిరీకి మారే స్వయంప్రతిపత్తిని, స్వేచ్ఛని కలిగివుంటాయి. అధికారిక గుర్తింపు విధానం ఈ కేటగిరీకి చెందిన సంస్థలను గుర్తించేందుకు అత్యంత

కీలకమైన గీటురాయి ఏమిటంటే వాటి లక్ష్యాల మీదా, పనిమీదా దృష్టిని కేంద్రీకరించడం. ఈ ఉన్నత విద్యా శ్రేణిలోని వివిధ, సంబంధిత నిబంధనలని సముచితంగా అభివృద్ధిపరచి ఉపయోగించుకుంటుంది, అయితే అన్ని ఉన్నత విద్యా సంస్థలకు సంబంధించిన ఆకాంక్షలు మాత్రం ఒకే రకంగా వుంటాయి.

10.6. బోధన, పరిశోధనలకు అదనంగా ఉన్నత విద్యా సంస్థలపై (హెచ్ఇఐ) ఇతర కీలక బాధ్యతలు కూడా వుంటాయి; వాటిని అవి సముచిత వనరులు, ప్రోత్సాహకాలు, నిర్మాణాల ద్వారా నిర్వహిస్తాయి. ఆ బాధ్యతల్లో ఇతర ఉన్నత విద్యా సంస్థలకు మద్దతునివ్వడం, వాటి అభివృద్ధికి, సమాజపర సేవకు, వివిధ క్షేత్రీయ ఆచరణలకు, ఉన్నత విద్యా వ్యవస్థకోసం, ఉపాధ్యాయుల ప్రగతికి, పాఠశాల విద్యకు మద్దతునివ్వడం.

10.7. 2040 నాటికి అన్ని ఉన్నత విద్యా సంస్థలు (హెచ్ఇఐ) బహుశాస్త్ర విషయ విద్యా, శిక్షణా సంస్థలుగా రూపొందాలనే లక్ష్యాన్ని పెట్టుకోవాలి. పెద్ద సంఖ్యలో- సాధ్యమైనంతవరకూ వేల సంఖ్యలో విద్యార్థుల నమోదు పెరిగేలా, మౌలిక సదుపాయాలను, వనరులను వీలైనంత ఎక్కువస్థాయిలో వినియోగించుకునేలా శక్తివంతమైన బహుశాస్త్ర విషయ కమ్యూనిటీలు సృష్టించబడేలా చూడాలి. ఈ ప్రక్రియకు సమయం పడుతుంది కాబట్టి అన్ని ఉన్నత విద్యా సంస్థలు మొదట 2030 నాటికి బహుశాస్త్ర విషయ విద్యా సంస్థలుగా మారి ఆతరువాత ఆశించిన స్థాయిలో విద్యార్థుల సంఖ్యను క్రమేణా పెంచేందుకు ప్రయత్నించాలి.

10.8. అందుబాటు, సమానత్వం, సమ్మిళితత్వం పూర్తి స్థాయిలో వుండేలా ఎక్కువ ఉన్నత విద్యా సంస్థలను మారుమూల ప్రాంతాలలో నెలకొల్పి, అభివృద్ధిపరచాలి. 2030 నాటికి కనీసం ఒక్క మల్టీడిసిప్లినరీ ఉన్నత విద్యా సంస్థ అయినా ప్రతి జిల్లాలో లేదా జిల్లాకు సమీపంలో వుండాలి. అత్యంత నాణ్యత కలిగిన ఉన్నత విద్యా సంస్థలను ప్రభుత్వ, ప్రైవేటు రెండు రంగాలలో స్థానిక/భారతీయ భాష లేదా రెండు భాషల బోధనా మాధ్యమంతో అభివృద్ధిపరిచేందుకు కృషి చేయాలి. 2035 నాటికి వృత్తి విద్యతో కలిపి ఉన్నత విద్యలో స్థూల నమోదు నిష్పత్తి 2018లోని 26.35% నుంచి 50%కు పెరిగేలా చూడాలి. ఈ లక్ష్యాలను సాధించేందుకు గాను కొత్త విద్యా సంస్థలను నెలకొల్పుతూనే ప్రస్తుతం వున్న విద్యా సంస్థలను కూడా క్రోడీకరిస్తూ, తగువిధంగా విస్తరిస్తూ మెరుగుపరచాలి.

10.9. ప్రతిష్టాత్మక ప్రభుత్వ విద్యా సంస్థలను పెద్ద ఎత్తున అభివృద్ధిపరచడానికి గట్టిగా ప్రయత్నించినట్టయితే ఇటు ప్రభుత్వ అటు ప్రైవేటు విద్యా సంస్థలు రెండూ ఎదుగుతాయి. ప్రభుత్వ ఉన్నత విద్యా సంస్థలకు ప్రజా నిధులను సమృద్ధిగా సమకూర్చడం కోసం ఒక న్యాయమైన, పారదర్శకమైన విధానం వుంటుంది. ఆ విధానం అన్ని ప్రభుత్వ సంస్థలు పారదర్శకత ఆధారంగా అధికార గుర్తింపు విధానపు అధికార గుర్తింపు నియమాల పరిధిలోనే ముందుగా ప్రకటించిన ప్రాధాన్యత ప్రకారం విస్తరించేందుకు, అభివృద్ధిచెందేందుకు సమాన అవకాశం వుంటుంది. ఈ విద్యా విధానంలో పేర్కొన్నట్టు అత్యంత నాణ్యమైన విద్యను అందించే ఉన్నత విద్యా సంస్థలకు (హెచ్ఇఐ) తమ సామర్థ్యాన్ని మరింత పెంపొందించుకునేందుకు ప్రోత్సాహకాలను ఇవ్వడం జరుగుతుంది.

10.10. విద్యా సంస్థలకు సార్వత్రిక దూరవిద్య (ఒడిఎల్), ఆన్‌లైన్ కార్యక్రమాలను నిర్వహించే అవకాశం వుంటుంది. అయితే అందుకు వాటికి అక్రిడిటేషన్ వుండాలి; అప్పుడే తమ సేవలను పెంచుకునేందుకు, అందుబాటును విస్తరించుకునేందుకు, విద్యార్థుల నమోదు నిష్పత్తిని (జిఇఆర్) అభివృద్ధిపరచుకునేందుకు స్థిరమైన అభివృద్ధి లక్ష్యం (ఎస్‌డిజి4) అవకాశాలను శాశ్వతంగా కల్పించేందుకు వీలవుతుంది. అన్ని సార్వత్రిక దూరవిద్యా కార్యక్రమాలు (ఒడిఎల్), డిప్లొమా లేదా డిగ్రీకి సంబంధించిన వాటి విభాగాలు- ఉన్నత విద్యా సంస్థలు (హెచ్ఇఐ)తమ క్యాంపస్‌లలో నిర్వహించే అత్యంత నాణ్యమైన కార్యక్రమాలతో సమానమైన ప్రమాణాలను, నాణ్యతను కలిగి వుండాలి. సార్వత్రిక దూరవిద్యా కార్యక్రమాల (ఒడిఎల్) అధికార గుర్తింపు వున్న అగ్రశ్రేణి సంస్థలకు అత్యంత నాణ్యమైన ఆన్‌లైన్ కోర్సులను అభివృద్ధిపరిచేందుకు మద్దతునివ్వడం జరుగుతుంది. అలాంటి నాణ్యమైన ఆన్‌లైన్ కోర్సులను ఉన్నత విద్యా సంస్థల పాఠ్యప్రణాళికలో తగిన విధంగా ప్రవేశపెట్టడం, వాటికి ప్రాధాన్యతనివ్వడం జరుగుతుంది.

10.11. ఒకే విషయాన్ని బోధించే (సింగిల్ స్ట్రీమ్) ఉన్నత విద్యా సంస్థలను (హెచ్ఇఐ) క్రమేణా శక్తివంతమైన బహుశాస్త్ర విషయ విద్యా సంస్థలుగా లేదా శక్తివంతమైన బహుశాస్త్ర విషయ విద్యా సముదాయాలలో అంతర్భాగంగా మార్చడం జరుగుతుంది; తద్వారా క్షేత్రాల మధ్య అత్యంత నాణ్యమైన బహుశాస్త్ర విషయ, క్రాస్ డిసిప్లినరీ బోధన, పరిశోధన ప్రోత్సహించబడుతుంది. ముఖ్యంగా సింగిల్ స్ట్రీమ్ ఉన్నత విద్యా సంస్థలు (హెచ్ఇఐ) విభిన్న రంగాలకు చెందిన విభాగాలను జతపరిచి తద్వారా తాము ప్రస్తుతం అందిస్తున్న సింగిల్ స్ట్రీమ్‌ను బలోపేతం చేసుకుంటాయి. తగిన అక్రిడిటేషన్లను పొందిన తరువాత అన్ని బహుశాస్త్ర విషయ విద్యా సంస్థలు ఈ పటిష్టమైన సంస్కృతిని పెంపొందించేందుకు క్రమంగా పూర్తి స్థాయి స్వయం ప్రతిపత్తి, విద్యయిక (విద్యా ), పరిపాలనాపరమైన (అడ్మినిస్ట్రేటివ్) సంస్థలుగా రూపుదిద్దుకుంటాయి. ప్రభుత్వ విద్యా సంస్థల స్వయం ప్రతిపత్తికి విస్తృత ప్రభుత్వ ఆర్థిక మద్దతుతో, నిలకడతో తోడ్పడం జరుగుతుంది. అత్యంత నాణ్యమైన సమానమైన విద్య పట్ల ప్రజా స్ఫూర్తి నిబద్ధత వున్న ప్రైవేటు విద్యా సంస్థలను ప్రోత్సహించడం జరుగుతుంది.

10.12 ఈ విద్యా విధానంలో ప్రవచించిన నూతన నియంత్రణా వ్యవస్థ కొత్త మార్పుల కోసం ఈ సమగ్ర సాధికారత, స్వయంప్రతిపత్తి సంస్కృతిని పెంపొందిస్తూ క్రమంగా ఒక శ్రేణీకరించిన స్వయంప్రతిపత్తి వ్యవస్థ (గ్రేడెడ్ అటానమీ సిస్టమ్) ద్వారా పదిహేను సంవత్సరాల కాల వ్యవధిలో అనుబంధ కళాశాలల విధానాన్ని ఒక సవాలు పద్ధతిలో తొలగించడం జరుగుతుంది. ప్రస్తుతం వున్న ప్రతి అఫిలియేటింగ్ విశ్వవిద్యాలయం తన అనుబంధ కళాశాలలకు మార్గదర్శకత్వానికి బాధ్యత వహిస్తుంది, తద్వారా ఆ కళాశాలలు తమ సామర్థ్యాలను పెంపొందించుకునేందుకు, విద్యా, పాఠ్యప్రణాళిక విషయంలో; బోధన అంచనాల్లో; పాలనా సంస్కరణల్లో; ఆర్థిక పరిపుష్టి సాధనలో; పరిపాలనాపరమైన సామర్థ్యంలో కనీస ప్రమాణాలను పెంచుకోగలుగుతాయి. ప్రస్తుతం ఒక విశ్వవిద్యాలయానికి అనుబంధంగా వున్న అన్ని కళాశాలలు నిర్ణీత అధికారిక గుర్తింపు కు కావలసిన ప్రమాణాలను కాలక్రమేణా సంతరించుకుని, స్వయంప్రతిపత్తిగల డిగ్రీలను ప్రదానం చేసే కళాశాలలుగా రూపుదిద్దుకోగలుగుతాయి. సమగ్ర జాతీయ స్థాయి కృషి, తగిన పర్యవేక్షణ, ప్రభుత్వ మద్దతు ద్వారానే దీనిని సాధించడం జరుగుతుంది.

10.13. మొత్తం ఉన్నత విద్యా రంగం, ప్రొఫెషనల్, వృత్తి విద్యతో సహా ఒక సంఘటితఉన్నత విద్యా వ్యవస్థగా రూపొందాలనే లక్ష్యాన్ని పెట్టుకోవాలి. ఈ విద్యా విధానం, దీని పద్ధతి ప్రస్తుత అన్ని రకాల స్ట్రీముల ఉన్నత విద్యా సంస్థలకు సమానంగా వర్తిస్తుంది. అవన్నీ క్రమంగా ఒకే సమగ్రమైన ఉన్నత విద్యా పర్యావరణ వ్యవస్థగా ఏకమవుతాయి.

10.14 ప్రపంచవ్యాప్తంగా విశ్వవిద్యాలయం అంటే అండర్ గ్రాడ్యుయేట్, గ్రాడ్యుయేట్, పిహెచ్‌డి కార్యక్రమాలను అందించే, అత్యంత నాణ్యమైన బోధన, పరిశోధన కలిగిన అగ్రశ్రేణి బహుశాస్త్ర విషయ ఉన్నత అభ్యాస సంస్థ అనే అర్థం వుంది. ప్రస్తుతం మన దేశంలో ఉన్నత విద్యా సంస్థ (హెచ్ఇఐ)కి సంబంధించిన పేర్లను అంటే 'డీమ్డ్ టు బి యూనివర్సిటీ', 'అఫిలియేటింగ్ యూనివర్సిటీ', 'అఫిలియేటింగ్ టెక్నికల్ యూనివర్సిటీ', 'యూనిటరీ యూనివర్సిటీ' వంటి పదజాలాన్ని పూర్తిగా తొలగించి నిబంధనల మేరకు అన్ని అర్హతలు వున్నాయని ధృవీకరించి కేవలం 'యూనివర్సిటీ' అన్న ఒకే ఒక పదంతో వ్యవహరిస్తారు.

## 11. మరింత సమగ్రమైన, బహుశాస్త్ర విషయ (మల్టీడిసిప్లినరీ) విద్యవైపు

11.1. భారతదేశంలో సమగ్ర, బహుశాస్త్ర విషయ అభ్యాసానికి సంబంధించిన సుదీర్ఘ సంప్రదాయం వుంది; తక్షశిల, నలంద వంటి విశ్వవిద్యాలయాలు మొదలుకుని ఎంతో విస్తృత ప్రాచుర్యంపొందిన సాహిత్యాల వరకూ విభిన్న రంగాలలోని విషయాలను అవి కలగలిపాయి. బాణభట్టుడి కాదంబరి వంటి ప్రాచీన భారత సాహిత్య రచనల్లో 64 కళల

గురించిన అవగాహననను ఉత్తమ జ్ఞానంగా అభివర్ణించబడింది. గానం, చిత్రలేఖనం వంటి ఆ 64 కళలు కేవలం సబ్జెక్టులు మాత్రమే కావు, రసాయన శాస్త్రం, గణిత శాస్త్రం వంటి శాస్త్రీయ రంగాలు; వడ్రంగం, దుస్తుల తయారీ వంటి 'వృత్తి రంగాలు; మెడిసిన్, ఇంజనీరింగ్ వంటి వృత్తిపర రంగాలు; అలాగే కమ్యూనికేషన్, డిస్కషన్, డిబేట్ వంటి 'సాఫ్ట్ స్కిల్స్' కూడా ఇందులో వున్నాయి. గణిత శాస్త్రం, విజ్ఞాన శాస్త్రం, వొకేషనల్ సబ్జెక్టులు, ప్రొఫెషనల్ సబ్జెక్టులు, సాఫ్ట్ స్కిల్స్ వంటి సృజనాత్మక మానవ కృషికి సంబంధించిన అన్నింటినీ 'ఆర్ట్స్' (కళలు)గా పరిగణించాలనే భావన మూలాలు ప్రత్యేకించి భారతదేశానికి చెందినవి. ఈ 'అనేక కళల గూర్చిన జ్ఞానం' అనే భావన లేదా ఈ ఆధునిక కాలంలో ఉదార కళలు (లిబరల్ ఆర్ట్స్)గా తరచూ పరిగణించబడుతున్నవి (అంటే కళల గురించిన ఒక ఉదారవాద భావన) దానిని తప్పనిసరిగా భారతీయ విద్యలోకి వెనక్కి తీసుకురావలసిన అవసరం వుంది, ఎందుకంటే 21వ శతాబ్దికి సరిగ్గా ఇలాంటి విద్యే కావాలి.

11.2. మానవీయ శాస్త్రాలను, కళలను – విజ్ఞాన శాస్త్రాలు, సాంకేతిక శాస్త్రాలు, ఇంజనీరింగ్, గణిత శాస్త్రాలతో (ఎస్‌టిఇఎమ్) సంఘటితం చేసిన అండర్ గ్రాడ్యుయేట్ విద్యలోని విద్యాపర విధానాల అంచనాలు ఎప్పుడూ సానుకూల ఫలితాలనే కనబరిచాయి; ఆ ఫలితాలలో సాధారణ నిమగ్నత, నేర్చుకోవడంలో ఆనందంతో పాటుగా పెరిగిన సృజనాత్మకత, పరిశోధన, విమర్శనాత్మక దృక్పథం, ఉన్నతమైన ఆలోచనా సామర్థ్యాలు, సమస్యలను పరిష్కరించే నైపుణ్యాలు, టీమ్ వర్క్ (ఒక జట్టుగా కలసి చేసేపని), కమ్యూనికేషన్ స్కిల్స్ (సమాచార నైపుణ్యాలు), మరింత లోతైన అభ్యాసం, ఆయా రంగాల పాఠ్యప్రణాళికలో ప్రావీణ్యత, సామాజిక నైతిక చైతన్యంలో మెరుగుదల వంటివి వున్నాయి. సమగ్రమైన, బహుశాస్త్ర విషయ విద్యా విధానం వల్ల పరిశోధనలో కూడా అభివృద్ధి చోటుచేసుకుంది.

11.3. ఒక సమగ్ర, బహుశాస్త్ర విషయ విద్య మానవులలోని అన్ని రకాల సామర్థ్యాలను అంటే మేధోపర, సామాజిక, భౌతిక, భావోద్వేగ, నైతిక సామర్థ్యాలను ఒక సంఘటిత పద్ధతిలో అభివృద్ధిపరుస్తుంది. అది వివిధ రంగాలకు చెందిన కళలు, మానవీయ శాస్త్రాలు, భాషలు, సామాన్య శాస్త్రాలు, సామాజిక శాస్త్రాలు, వృత్తిపర, సాంకేతిక, వొకేషనల్ విభాగాల 21వ శతాబ్దపు సంక్లిష్ట సామర్థ్యాలతో వ్యక్తుల సర్వతోముఖాభివృద్ధికి దోహదం చేస్తుంది. అలాంటి సమగ్ర విద్య దీర్ఘకాలంలో వృత్తిపరమైన, సాంకేతికపరమైన, వొకేషనల్‌పరమైన విభాగాలతో పాటు అన్ని అండర్ గ్రాడ్యుయేట్ కార్యక్రమాలకు దృక్పథంగా వుంటుంది.

11.4. ఒక సమగ్ర, బహుశాస్త్ర విషయ విద్య, ఏదైతే భారతదేశంలో ప్రాచీనకాలంలోనే ఎంతో అందంగా వివరించబడిందో ఆ విద్య నిజానికి ఇవాళ మన దేశాన్ని 21వ శతాబ్దిలోకి, నాలుగవ పారిశ్రామిక విప్లవంలోకి నడిపేందుకు చాలా అవసరం. ఐఐటి వంటి ఇంజనీరింగ్ విద్యా సంస్థలు కూడా ఆర్ట్స్, మానవీయ శాస్త్రాల సబ్జెక్టులతో మరింత సమగ్రంగా బహుశాస్త్ర విషయ విద్యవైపు మళ్లుతాయని ఆర్ట్స్, మానవీయ శాస్త్రాల విద్యార్థులు మరింతగా సైన్సును నేర్చుకోవడం లక్ష్యంగా పెట్టుకుంటారు, అందరూ కలసి మరిన్ని వృత్తి విద్యా విషయాలను, సాఫ్ట్ స్కిల్స్‌ను ప్రవేశట్టేందుకు కృషి చేస్తారు.

11.5. ఊహాత్మకతతో కూడిన, సరళమైన పాఠ్యప్రణాళికా వ్యవస్థలు విద్యకు అనేక ప్రవేశించే (ఎంట్రీ), వెళ్లిపోయే (ఎగ్జిట్) మార్గాలను కల్పిస్తాయి, తద్వారా ప్రస్తుతం వున్న కఠినమైన సరిహద్దులు తొలగిపోయి జీవితపర్యంతం ఎప్పుడైనా చదువుకునేందుకు వీలైన నూతన అవకాశాలు ఏర్పడతాయి. భారీ బహుశాస్త్ర విషయ విశ్వవిద్యాలయాల్లో గ్రాడ్యుయేట్ స్థాయిలో, మాస్టర్స్ మరియు డాక్టొరల్ విద్యను, విస్తృత పరిశోధనపై ఆధారపడిన స్పెషలైజేషన్‌ను అందిస్తూనే విద్యా, ప్రభుత్వ, పారిశ్రమలు మొదలైనవాటిలో కూడా అనేకరకాల పనులకు అవకాశాలను కల్పిస్తుంది.

11.6. భారీ బహుశాస్త్ర విషయ విశ్వవిద్యాలయాలు అత్యంత నాణ్యమైన, సమగ్రమైన బహుశాస్త్ర విషయ విద్యవైపు వెళ్లేందుకు వీలును కల్పిస్తాయి. ఒక సబ్జెక్టులో లేదా ఎక్కువ సబ్జెక్టుల్లో సునిశిత స్పెషలైజేషన్‌కు తోడుగా విద్యార్థులకు పాఠ్యప్రణాళికలో సరళతను, నూతనత్వాన్ని, కోర్సుల ఎంపికకు అవకాశాలను కల్పించడం జరుగుతుంది. ఉపాధ్యాయుల సంఖ్యలో పెరుగుదల, పాఠ్యప్రణాళిక రూపకల్పనలో వ్యవస్థాపర స్వయంప్రతిపత్తి ద్వారా దీనిని ప్రోత్సాహించడం జరుగుతుంది. సమాచారం, సంవాదం, చర్చ, పరిశోధనల మీద అలాగే మిశ్రమ విషయ (క్రాస్ డిసిప్లినరీ), అంతర విషయ (ఇంటర్ డిసిప్లినరీ) ఆలోచనమీదా బోధనాశాస్త్రం మరింత అధికంగా దృష్టిని కేంద్రీకరిస్తుంది.

11.7. అన్ని ఉన్నత విద్యా సంస్థల్లో (హెచ్ఇఐ) భాషలు, సాహిత్యం, సంగీతం, తత్వశాస్త్రం, భారత విద్య, కళలు, సమాజశాస్త్రం, ఆర్థిక శాస్త్రం, క్రీడలు, అనువాదం, వ్యాఖ్యానం తదితర బహుశాస్త్ర విషయ విద్యా సంస్థలకు అవసరమైన సబ్జెక్టులలో విభాగాలను నెలకొల్పి భారతీయ విద్యకు, విద్యా వాతావరణానికి ప్రేరణనిచ్చి బలోపేతం చేయడం జరుగుతుంది. ఒకవేళ ఉన్నత విద్యా సంస్థల్లో తరగతిలో బోధించేందుకు వీలుకాక అన్ని బాచ్‌లర్ డిగ్రీ కార్యక్రమాలను ఆయా విభాగాల ద్వారా లేదా సార్వత్రిక దూర విద్య (ఒడిఎల్) ద్వారా బోధించినట్టయితే వాటికి క్రెడిట్స్ లను ఇవ్వడం జరుగుతుంది.

11.8. ఒక సమగ్రమైన, బహుశాస్త్ర విషయ విద్యను సాధించే క్రమంలో అన్ని ఉన్నత విద్యా సంస్థలు (హెచ్ఇఐ) సరళమైన, వినూత్నమైన పాఠ్య ప్రణాళికలో కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్, సేవ, పర్యావరణ విద్య, విలువ ఆధారిత విద్య వంటి వాటిలో యోగ్యతలపై ఆధారపడిన (క్రెడిట్ బేస్డ్) కోర్సులు, ప్రాజెక్టులు ప్రవేశపెడతాయి. పర్యావరణ విద్యలో వాతావరణ మార్పు, కాలుష్యం, వ్యర్థాల యాజమాన్యం, పారిశుధ్యం, జీవ వైవిధ్య పరిరక్షణ, జీవావరణ వనరుల యాజమాన్యం, జీవవైవిధ్యం, అడవుల వన్యప్రాణుల పరిరక్షణ, నిలకడతో కూడిన ప్రగతి, జీవనం వంటి అంశాలను చేర్చడం జరుగుతుంది. విలువ ఆధారిత విద్య (వాల్యూ బేస్డ్ ఎడ్యుకేషన్)లో మానవీయ, నైతిక, రాజ్యాంగపర, విశ్వ మానవ విలువలు, సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింస, శాస్త్రీయ స్పృహ, పౌరసత్వ విలువలు, జీవన నైపుణ్యాలు వంటివి వుంటాయి; సేవ పాఠాలు, సమాజ సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం లను సమగ్ర విద్యలో అంతర్భాగంగా పరిగణించడం జరుగుతుంది. ప్రపంచమంతా రోజురోజుకూ దగ్గరవుతున్నందువల్ల ఎదురయ్యే సమకాలిక ప్రపంచ సవాళ్లకు ప్రతిస్పందనగా విద్యార్థులు ప్రపంచ సమస్యలను అర్థంచేసుకునేందుకు, చైతన్యవంతులయ్యేందుకు, అలాగే మరింత శాంతయుత, సహనశీల, సమ్మిళిత, భద్రమైన, నిలకడతో కూడిన సామాజాల నిర్మాణంలో చురైకైన భాగస్వాములుగా అయ్యేందుకు ప్రపంచ పౌరసత్వ విద్య- గ్లోబల్ సిటిజన్‌షిప్ ఎడ్యుకేషన్ (జిసిఇడి)ని అందించడం జరుగుతుంది. చివరగా, సమగ్ర విద్యలో భాగంగా అన్ని ఉన్నత విద్యా సంస్థల్లోని విద్యార్థులకు స్థానిక పరిశ్రమల్లో, వాణిజ్యాల్లో, కళలు, హస్తకళలు మొదలైన వాటిలో ఇంటర్న్ షిప్ (ఉద్యోగులకు శిక్షణ) అవకాశాలను, అలాగే వారి విద్యా సంస్థలో, ఇతర ఉన్నత విద్యా సంస్థల్లో/పరిశోధనా సంస్థల్లో ఉపాధ్యాయులతో, పరిశోధకులతో కలసి పరిశోధనలు చేసే ఇంటర్న్ షిప్ అవకాశాలను కల్పించడం జరుగుతుంది. దానివల్ల విద్యార్థులు తాము అభ్యసించిన విషయాలను ఆచరణాత్మకంగా మరింత కూలంకశంగా నేర్చుకుని తమ అవగాహననూ, ఉద్యోగ అవకాశాలనూ పెంచుకోగలుగుతారు.

11.9. డిగ్రీ కార్యక్రమాల్లో ఈ మేరకు నిర్మాణపరంగా, అవధుల పరంగా మార్పులు, సర్దుబాట్లు చేయడం జరుగుతుంది. అండర్ గ్రాడ్యుయేట్ డిగ్రీ 3 లేదా 4 సంవత్సరాల కాలవ్యవధితో వుంటుంది; అందులో అనేక నిష్క్రమణ (ఎగ్జిట్) అవకాశాలు వుంటాయి అంటే ఉదాహరణకి ఒక విభాగంలో లేదా క్షేత్రంలో వృత్తి సంబంధ (వొకేషనల్), ఉన్నత శ్రేణి వృత్తి పర (ప్రొఫెషనల్) విభాగాలతో సహా ఒక సంవత్సరం విద్యను పూర్తి చేస్తే, అలాగే 2 సంవత్సరాల డిప్లొమా పూర్తి చేస్తే సర్టిఫికెట్ ఇస్తారు. అలాగే 3 సంవత్సరాల కార్యక్రమాన్ని పూర్తి చేస్తే బాచ్‌లర్స్ డిగ్రీ లభిస్తుంది. అయితే తమ

అభీష్టం మేరకు 4 సంవత్సరాల పూర్తి బహుశాస్త్ర విషయక బాచ్‌లర్స్ కార్యక్రమాన్ని పూర్తిచేయడం మంచి ఐచ్ఛికం (ఆప్షన్) అవుతుంది. ఎందుకంటే అప్పుడా విద్యార్థులు సమగ్ర, బహు విషయక ఉన్నత విద్య తాలూకు సంపూర్ణ ఫలితాలను, అవకాశాలను పొందగలుగుతారు. వివిధ గుర్తింపు పొందిన ఉన్నత విద్యా సంస్థలు (హెచ్‌ఇఐలు) విద్యాపరంగా సాధించిన యోగ్యత (విద్యా క్రెడిట్స్) లను డిజిటల్‌గా నిల్వచేసేందుకు ఒక విద్యా బ్యాంక్ ఆఫ్ క్రెడిట్ (ఎబిసి)ని నెలకొల్పడం జరుగుతుంది. తద్వారా ఒక ఉన్నత విద్యా సంస్థ (హెచ్‌ఇఐ) ఆ సంపాదించిన క్రెడిట్‌ల ఆధారంగా డిగ్రీలను ప్రదానం చేస్తుంది. 4 సంవత్సరాల కార్యక్రమాన్ని కూడా ఆ విద్యార్థి గనక హెచ్‌ఇఐ నిర్దేశించిన ప్రధాన అంశాలలో సమగ్ర పరిశోధనా ప్రాజెక్టును పూర్తి చేస్తే పరిశోధనతో కూడిన డిగ్రీని పొందవచ్చు.

11.10. ఉన్నత విద్యా సంస్థ విభిన్న రూపాల్లో మాస్టర్స్ డిగ్రీ కార్యక్రమాలను అందించే వెసులుబాటు కలిగి వుంటాయి: (ఎ) 3 సంవత్సరాల బాచ్‌లర్ డిగ్రీ కార్యక్రమాన్ని పూర్తి చేసిన వాళ్లకు రెండు సంవత్సరాల మాస్టర్స్ డిగ్రీ కార్యక్రమం వుంటుంది. అందులో రెండో సంవత్సరం పూర్తిగా పరిశోధనకే అంకితమవుతుంది, (బి) పరిశోధనతో కూడిన 4 సంవత్సరాల బాచ్‌లర్స్ డిగ్రీ కార్యక్రమాలు పూర్తి చేసిన విద్యార్థులకు 1 సంవత్సరపు మాస్టర్స్ డిగ్రీ కార్యక్రమం వుంటుంది, (సి) 5 సంవత్సరాల సమగ్ర బాచ్‌లర్స్/మాస్టర్స్ డిగ్రీ కార్యక్రమం కూడా వుండవచ్చు. పిహెచ్‌డి చేయాలంటే రీసెర్చ్ తో కూడిన మాస్టర్స్ డిగ్రీ లేదా 4 సంవత్సరాల బాచ్‌లర్స్ డిగ్రీ వుండాలి. కాగా ఎంఫిల్ కార్యక్రమాన్ని నిలిపివేయడం జరుగుతుంది.

11.11. సమగ్ర బహుశాస్త్ర విషయ (మల్టీ డిసిప్లినరీ) విద్య కోసం ఐఐటి, ఐఐఎం లకు దీటైన 'మేరు' (మల్టీడిసిప్లినరీ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ యూనివర్సిటీ) అనే పేరుతో మోడల్ పబ్లిక్ యూనివర్సిటీలను నెలకొల్పడం జరుగుతుంది. అవి నాణ్యమైన విద్యలో అత్యున్నత ప్రపంచ ప్రమాణాల సాధనను లక్ష్యంగా చేసుకుంటాయి. దేశవ్యాప్తంగా బహుశాస్త్ర విషయ విద్యకు అత్యున్నత ప్రమాణాలను నిర్దేశించేందుకు కూడా అవి తోడ్పడతాయి.

11.12. ఉన్నత విద్యా సంస్థలు (హెచ్‌ఇఐలు) పరిశోధన, నవ్య అవిష్కరణ (ఇన్నొవేషన్) లమీద దృష్టిని కేంద్రీకరిస్తాయి. అందుకు స్టార్టప్ ఇంకుబేషన్ కేంద్రాలను, టెక్నాలజీ అభివృద్ధి కేంద్రాలను, పరిశోధనకు సంబంధించిన ప్రముఖ క్షేత్రాలలో కేంద్రాలను, విస్తృత పారిశ్రామిక-విద్యా అనుసంధానాలను, మానవ విజ్ఞాన శాస్త్రాల, సామాజిక శాస్త్రాల పరిశోధనతో సహా అంతర్ శాస్త్ర విషయ పరిశోధనని (ఇంటర్ డిసిప్లినరీ రీసెర్చ్)ని నెలకొల్పుతాయి. అంటువ్యాధులు, మహమ్మారుల నేపథ్యంలో ఈ ఉన్నత విద్యా సంస్థలు అంటువ్యాధులు, ఎపిడమాలజీ, వైరాలజీ, డయాగ్నొస్టిక్స్, ఇన్‌స్ట్రుమెంటేషన్, వాక్సినాలజీ తదితర సంబంధిత క్షేత్రాలలో పరిశోధనల నిర్వహణకు పూనుకోవడం కీలకమవుతుంది. విద్యార్థి లోకంలో పరిశోధనను, పోటీతత్వాన్ని పెంపొందించేందుకు ఉన్నత విద్యా సంస్థలు (హెచ్‌ఇఐ) నిర్దిష్టమైన 'హాండ్ హోల్డింగ్ మెకానిజమ్స్'ను అభివృద్ధిపరుస్తాయి. ఉన్నత విద్యా సంస్థల్లో ఇలాంటి శక్తివంతమైన పరిశోధనని, వినూత్న సంస్కృతిని అలాగే పరిశోధన శాలలు (రీసెర్చ్ లాబ్)లని, ఇతర పరిశోధన సంస్థలను (రీసెర్చ్ ఆర్గనైజేషన్)లని ప్రోత్సహించేందుకు, మద్దతునిచ్చేందుకు జాతీయ పరిశోధనా సమితి (నేషనల్ రీసెర్చ్ ఫౌండేషగన్ -ఎన్ఆర్ఎఫ్) ప్రయత్నిస్తుంది.

## 12. ఉత్తమ అభ్యాస వాతావరణాలు, విద్యార్థులకు మద్దతు

12.1. సమర్థవంతంగా నేర్చుకునేందుకు తగిన పాఠ్యప్రణాళిక, ఆకర్షణీయమైన బోధనావిధానం, నిరంతర నిర్మాణాత్మక మూల్యాంకనం, విద్యార్థుల పూర్తి మద్దతుతో కూడిన విశాల దృక్కోణం అవసరం అవుతుంది. పాఠ్యప్రణాళిక తప్పనిసరిగా ఆసక్తికరంగా, సంబంధించినదిగా, నిర్దిష్ట అభ్యాస ఫలితాలను నెరవేర్చేదిగా, తాజా జ్ఞాన అవసరాలకు దీటైనదిగా ఎప్పటికప్పుడు నవీనీకరిస్తూ వుండాలి. పాఠ్యప్రణాళికలోని అంశాలను విద్యార్థులకు విజయవంతంగా చేర్చాలంటే అత్యంత నాణ్యమైన బోధనా విధానం అవసరమవుతుంది. బోధనా పద్ధతులు

విద్యార్థుల అభ్యాస అనుభవాలను నిర్దేశిస్తాయి కాబట్టి అవి నేరుగా అభ్యాస ఫలితాలను ప్రభావితం చేస్తాయి. మూల్యాంకన పద్ధతులు తప్పనిసరిగా శాస్త్రీయంగా వుండాలి; నిరంతరం నేర్చుకోవడాన్ని అభివృద్ధిపరిచే విధంగా రూపొందించపాఠశాల, జ్ఞాన అనువర్తనాన్ని పరీక్షించేవిధంగా వుండాలి. చివరిది అయినా అప్రధానమైనది కాని అంశం ఏమిటంటే ఫిట్‌నెస్, మంచి ఆరోగ్యం, మానసిక సామాజికపరమైన ఆరోగ్యం, ఆరోగ్యకరమైన నైతిక దృక్పథంలను విద్యార్థుల్లో పెంపొందించడం కూడా అత్యంత నాణ్యమైన అభ్యాసంలో కీలకపాత్రను పోషిస్తుంది.

ఈవిధంగా పాఠ్యప్రణాళిక, బోధనాశాస్త్రం, నిరంతర మూల్యాంకనం, విద్యార్థి మద్దతు అనేవి నాణ్యమైన అభ్యాసానికి మూలస్తంభాలు. సరైన వనరులు, మౌలిక సదుపాయాలు అంటే నాణ్యమైన గ్రంథాలయాలు, తరగతి గదులు, ప్రయోగశాలలు, టెక్నాలజీ, క్రీడా వినోద సదుపాయాలు, విద్యార్థుల చర్చా స్థలాలు, భోజనశాలల వంటివి కల్పించడంతోపాటు మంచి అభ్యాస వాతావరణాలు, విద్యార్థులందరి విజయానికి దారితీసేలా ఆసక్తిదాయకంగా, మద్దతుగా వుండేందుకు అనేక చర్యలు అవసరమవుతాయి.

12.2. మొదటిది, సృజనాత్మకతను పెంపొందించేందుకుగాను పాఠ్యప్రణాళిక, బోధనాశాస్త్రం, మూల్యాంకనం సంబంధిత విషయాల్లో నూతనత్వాన్ని ఆవిష్కరించేందుకు సంస్థలకు, అధ్యాపక వర్గానికి స్వయం ప్రతిపత్తి వుండాలి; ఉన్నత విద్య విద్యార్హతల విశాల పరిధిలో విద్యా సంస్థల్లో, కార్యక్రమాల్లో సార్వత్రిక దూరవిద్యా కార్యక్రమాల్లో (ఒడిఎల్), ఆన్‌లైన్, సంప్రయాయిక 'ఇన్-క్లాస్' పద్ధతుల్లో స్థిరత్వానికోసం ఇది అవసరమవుతుంది. తదనుగుణంగా, పాఠ్యప్రణాళిక, బోధనా శాస్త్రంలను విద్యా సంస్థలు రూపొందిస్తాయి, ప్రేరణాత్మక అధ్యాపక వర్గం విద్యార్థులందరిలో ఉత్తేజాన్ని, ఆకర్షణీయమైన అభ్యాస అనుభవాలని కలిగిస్తారు. ప్రతి కార్యక్రమ లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతర నిర్మాణాత్మక మూల్యాంకనాన్ని ఉపయోగిస్తారు. తుది సర్టిఫికేషన్‌కు దారితీసే వాటితోసహా అన్ని మూల్యాంకన పద్ధతులను ఉన్నత విద్యా సంస్థ (హెచ్ఇఐ) నిర్ణయిస్తుంది. వినూత్నతను, సరళత్వాన్ని పాదుకొల్పేందుకు 'ది ఛాయిస్ బేస్ట్ క్రెడిట్ సిస్టమ్' (సిబిసిఎస్)ను సవరించడం జరుగుతుంది. ఉన్నత విద్యా సంస్థలు (హెచ్ఇఐ) ఒక ప్రమాణ ఆధారిత గ్రేడింగ్ విధానంను అనుసరిస్తాయి, అది ప్రతి కార్యక్రమం తాలూకు అభ్యాస ఫలితాలను మరింత పోల్చతగినవిగా చేస్తుంది. ఉన్నత విద్యా సంస్థలు హైస్టేక్స్ ఎగ్జామినేషన్‌కు దూరంగా మరింత నిరంతర సమగ్ర మూల్యాంకనం వైపు వెళ్తాయి.

12.3. రెండవది, ప్రతి విద్యా సంస్థ పాఠ్యప్రణాళిక మెరుగుదల మొదలుకుని తరగతి గది వ్యవహారాల నాణ్యత వరకు తన విద్యా ప్రణాళికల నన్నింటినీ తన విస్తృత సంస్థాగత అభివృద్ధి ప్రణాళిక (ఇన్‌స్టిట్యూషనల్ డెవలప్‌మెంట్ ప్లాన్-ఐడిపి)తో జోడిస్తుంది. ప్రతి విద్యా సంస్థ విద్యార్థుల సమగ్రాభివృద్ధికి కట్టుపాఠశాల వుంటుంది, విభిన్న విద్యార్థి సహచరుల కోసం బలమైన అంతర్గత వ్యవస్థల ఏర్పాటు కోసం విద్యాపరమైన, సమాజపరమైన విషయాలు రెండింటిలోనూ, తరగతిగది లోపలా బయటా సంప్రదాయిక విద్యాయిక పరస్పరచర్యల్లోనూ బలమైన అంతర్గత వ్యవస్థలను సృష్టిస్తుంది. ఉదాహరణకి అన్ని ఉన్నత విద్యా సంస్థలు (హెచ్ఇఐ) టాపిక్ సెంటర్డ్ క్లబ్బులకు, విద్యార్థులు అవసరాన్ని బట్టి ఉపాధ్యాయుల, ఇతర నిపుణుల సహకారంతో విజ్ఞానశాస్త్రం, గణితం, కవిత్వం, భాష, సాహిత్యం, డిబేట్ సంగీతం, క్రీడలు మొదలైన వాటిలో నిర్వహించే సభలూ సమావేశాలకు నిధులను సమకూర్చే యంత్రాంగాలను, అవకాశాలను కలిగివుంటాయి. కాలక్రమేణా అలాంటి కార్యకలాపాలు తగిన ఉపాధ్యాయ నైపుణ్యం, క్యాంపస్ విద్యార్థుల డిమాండ్ పెరిగిన తరువాత పాఠ్యప్రణాళికలో చేర్చబడతాయి. విద్యార్థులకు కేవలం బోధకులుగానే కాకుండా మార్గదర్శకులుగా, గైడ్లుగా వుండేందుకు గాను ఉపాధ్యావర్గానికి సామర్థ్యాన్ని, శిక్షణను కల్పించడం జరుగుతుంది.

12.4. మూడవది, సామాజికంగా, ఆర్థికంగా వెనుకపాటశాలన వర్గాలనుంచి వచ్చిన విద్యార్థులు విజయవంతంగా ఉన్నత విద్యలోకి పరివర్తన చెంది, ముందుకు సాగేందుకు ప్రోత్సాహం, మద్దతు అవసరమవుతాయి. అందువల్ల విశ్వవిద్యాలయాలు, కళాశాలలు ఈ పనిని స్ఫూర్తివంతంగా నిర్వహించేందుకు అత్యంత నాణ్యమైన సహాయక కేంద్రాలను నెలకొల్పి వాటికి సమృద్ధిగా నిధులు సమకూర్చాలి. అలాగే విద్యార్థుల శారీరక, మానసిక, భావోద్వేగపరమైన ఆరోగ్యం కోసం అందరికీ ప్రొఫెషనల్ విద్యా, కెరీర్ కౌన్సెలింగ్ కూడా అందుబాటులో వుంటుంది.

12.5. నాలుగవది, నాణ్యమైన ఉన్నత విద్య విస్తృత అందుబాటు కోసం సార్వత్రిక దూర విద్య (ఒడిఎల్), ఆన్‌లైన్ విద్య, మార్గాన్ని సుగమం చేస్తాయి. సార్వత్రిక దూర విద్య తన సామర్థ్యాన్ని పూర్తిగా పెంచుకునేందుకు గాను ప్రణాళికాబద్ధంగా సాక్ష్యాధార ప్రయత్నాల ద్వారా నాణ్యతకు సంబంధించిన నిర్ణీత ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ విస్తరించేందుకు కృషిచేయడం జరుగుతుంది. సార్వత్రిక దూర విద్యా కార్యక్రమాలు తరగతిగదిలో నిర్వహించే కార్యక్రమాల ఉన్నత ప్రమాణాలకు దీటుగా వుండేలా కృషి చేయడం జరుగుతుంది. సార్వత్రిక దూర విద్య అధికార గుర్తింపు క్రమబద్ధ అభివృద్ధి, నియంత్రణ, గుర్తింపు కోసం నియామకాలు, ప్రమాణాలు, మార్గదర్శక సూత్రాలు రూపొందించబడతాయి. అన్ని విద్యా సంస్థలు అనుసరించి అభివృద్ధిపరిచేలా సిఫారసు చేసేందుకు అనువైన సార్వత్రిక దూర విద్య నాణ్యత, రూపురేఖ తయారుచేయబడతాయి.

12.6. చివరగా తరగతి గదిలోని, (ఇన్‌క్లాస్), ఆన్‌లైన్, సార్వత్రిక దూర విద్య (ఓడిఎల్) పద్ధతులతో సహా అన్ని కార్యక్రమాలు, కోర్సులు, పాఠ్యప్రణాళిక, బోధనాశాస్త్రం, అలాగే విద్యార్థి మద్దతు అన్నీ కూడా ప్రపంచ నాణ్యతా ప్రమాణాలను సాధించడం లక్ష్యంగా పెట్టుకుంటాయి.

## అంతర్జాతీయీకరణ

12.7. పైన పేర్కొన్న వివిధ చర్యలు భారతదేశంలో చదువుకునే అంతర్జాతీయ విద్యార్థుల సంఖ్య పెరగడానికి కూడా దోహదం చేస్తాయి; అలాగే విదేశీ విద్యాలయాల్లో పరిశోధనను కొనసాగించాలని అభిలషించే భారతీయ విద్యార్థులకు సందర్శనకు, అధ్యయనానికి, క్రెడిట్స్ (యోగ్యత) లనుబదిలీచేసుకునేందుకు కూడా పై చర్యలు ఎంతగానో తోడ్పడతాయి. భారతీయ విద్య (ఇండోలజీ), భారతీయ భాషలు, ఆయుష్ వైద్యవిధానాలు, యోగ, కళలు, సంగీతం, చరిత్ర, సంస్కృతి, ఆధునిక భారతదేశం, విజ్ఞాన శాస్త్రాల వంటి సబ్జెక్టుల్లోని కోర్సులు, కార్యక్రమాలలో, విజ్ఞానశాస్త్రాలలో అంతర్జాతీయంగా పొంతనగల పాఠ్యాంశాలు, సామాజిక శాస్త్రాలు, ఇంకా సామాజిక కలయికకు అర్థవంతమైన అవకాశాలు, నాణ్యమైన వసతి సౌకర్యాలు, ఆన్ క్యాంపస్ మద్దతు వంటివి ఈ ప్రపంచ నాణ్యతా ప్రమాణాల సాధనకు, అంతర్జాతీయ విద్యార్థులను పెద్ద సంఖ్యలో ఆకట్టుకునేందుకు, స్వదేశంలో అంతర్జాతీయీకరణ లక్ష్యాన్ని సాధించేందుకు దోహదపడతాయి.

12.8. అతి తక్కువ వ్యయానికే అత్యంత విలువైన విద్యను అందిస్తూ, విశ్వ గురు అన్న పాత్రని పునరుద్ధరించి భారతదేశం ఒక ప్రపంచ అధ్యయన కేంద్రంగా ఎదిగేందుకు కృషిచేయడం జరుగుతుంది. ప్రతి ఉన్నత విద్యా సంస్థలో విదేశాలనుంచి వచ్చే విద్యార్థులకు స్వాగతం పలకడం, వారికి మద్దతునివ్వడం వంటి పనుల సమన్వయానికి గాను విద్యార్థులకు వసతిని కల్పించే అంతర్జాతీయ విద్యార్థి కార్యాలయాలను నెలకొల్పబడతాయి. అంత్యంత నాణ్యమైన విదేశీ విద్యా సంస్థలతో పరిశోధన/బోధన సహకారాలు, అధ్యాపక/విద్యార్థి మార్పిడులు సులభతరం చేయబడతాయి. అందుకు సంబంధించి విదేశాలతో ఉభయ శ్రేయోదాయక పరస్పర అవగాహనా ఒప్పందాలను (ఎంఒయు లను) కుదుర్చుకోవడం జరుగుతుంది. అత్యున్నత ప్రమాణాలతో నిర్వహించబడుతున్న భారతీయ విశ్వవిద్యాలయాలు తమ కాంపస్‌లను విదేశాలలో నెలకొల్పడాన్ని ప్రోత్సహించడం, అదేవిధంగా ప్రపంచంలో అగ్రశ్రేణి 100 విదేశీ విశ్వవిద్యాలయాలో ఎంపిచేయబడ్డవి తమ కాంపస్‌లను భారతదేశంలో స్థాపించేందుకు అనుమతినివ్వడం

జరుగుతుంది. అందుకు వీలుకల్పించే శాసనపరమైన చట్టాలను రూపొందించడం, ఆ విశ్వవిద్యాలయాలకు భారతదేశంలోని ఇతర స్వయంప్రతిపత్తిగల విశ్వవిద్యాలయాలతో సమంగా క్రమబద్ధీకరణ, పాలన వంటి చట్టపరమైన నియమనిబంధనలను వర్తింపజేయడం జరుగుతుంది. అంతేకాకుండా భారత విశ్వవిద్యాలయాలకూ ప్రపంచ విశ్వవిద్యాలయాలకూ మధ్య సంయుక్త పరిశోధనలనూ, విద్యార్థుల పరస్పర మార్పిడినీ పెంపొందించేందుకు ప్రత్యేకంగా కృషిచేయడం జరుగుతుంది. విదేశీ విశ్వవిద్యాలయాలలో సంపాదించుకున్న క్రెడిట్లు అనుమతించడం, మన ఉన్నత విద్యా సంస్థల అవసరాలకు తగినట్టు సముచితమైనవిగా వున్నచోట వాటిని డిగ్రీ ప్రదానానికి పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుంది.

## విద్యార్థుల కార్యాచరణ, భాగస్వామ్యం

12.9. విద్యా వ్యవస్థలో విద్యార్థులే ప్రధాన భాగస్వాములు. అత్యంత నాణ్యమైన బోధన, అభ్యాస ప్రక్రియలకు సచేతనమైన కాంపస్ జీవితం అవసరం. ఈ దిశలో విద్యార్థులకు క్రీడలు, సంస్కృతి/కళల క్లబ్బులు; ఎకో క్లబ్బులు, కార్యాచరణ క్లబ్బులు, సమాజ సేవా ప్రాజెక్టులు వంటివాటిలో పాల్గొనేందుకు విస్తృతమైన అవకాశాలను కల్పిస్తారు. ప్రతి విద్యా సంస్థలో మానసిక ఒత్తిడినీ, భావోద్వేగాలనూ ఎదుర్కొనేందుకు వీలుగా కౌన్సెలింగ్ వ్యవస్థను నెలకొల్పుతారు. అంతేకాకుండా, గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చే పిల్లల అవసరాలకు అనుగుణంగా హాస్టల్ సౌకర్యాలను పెంచడంతో సహా ఇతర క్రమబద్ధమైన ఏర్పాట్లను చేస్తారు. అన్ని విద్యా సంస్థలు తమ విద్యా సంస్థల్లో నాణ్యమైన వైద్య సౌకర్యాలను కల్పించేందుకు కృషిచేస్తాయి.

## విద్యార్థులకు ఆర్థిక సహాయం

12.10. విద్యార్థులకు వివిధ చర్యల ద్వారా ఆర్థిక సహాయాన్ని అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుంది. ఎస్‌సి, ఎస్‌టి, ఓబీసీ, ఇతర సామాజికంగా ఆర్థికంగా వెనుకపాఠశాలన వర్గాలకు చెందిన విద్యార్థుల ప్రతిభకు ప్రోత్సాహకాలు అందించేందుకు కృషిచేయడం జరుగుతుంది. ఉపకార వేతనాలను పొందే విద్యార్థుల ప్రగతిని తెలుసుకునేందుకు, వారికి మద్దతునిచ్చేందుకు, ప్రోత్సహించేందుకు 'ది నేషనల్ స్కాలర్‌షిప్ పోర్టల్'ను విస్తరించడం జరుగుతుంది. ప్రైవేటు ఉన్నత విద్యా సంస్థలు కూడా తమ విద్యార్థులకు భారీ ఎత్తున ఉచిత ఉపకారవేతనాలు ఇచ్చేలా ప్రోత్సహించడం జరుగుతుంది.

## 13. ప్రేరణాత్మక, శక్తివంత, సమర్థవంతమైన ఉపాధ్యాయ వర్గం

13.1. ఉన్నత విద్యా సంస్థల విజయంలో నాణ్యమైన, ఉత్సాహభరితమైన అధ్యాపక బృందం (ఫాకల్టీ) చాలా కీలక పాత్రను పోషిస్తుంది. ఉన్నత విద్యా లక్ష్యాల సాధనలో అధ్యాపకవర్గం నిర్వహించే సంక్లిష్టమైన పాత్రను గుర్తించి, గత అనేక సంవత్సరాలలో నియామకాల క్రమబద్ధీకరణ, ఉద్యోగ ప్రగతి, ఉద్యోగ నియామకాల సమయంలో వివిధ వర్గాల వారికి సమ ప్రాతినిధ్యం వుండేలా చూడటం వంటి విషయాల్లో అనేక చర్యలు తీసుకోవడం జరిగింది. ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఉపాధ్యాయ వర్గానికి పరిహార స్థాయిలు కూడా గణనీయంగా పెంచబడ్డాయి. ఉపాధ్యాయ వర్గానికి వృత్తిపర అభివృద్ధి అవకాశాలను పెంపొందించేందుకు కూడా వివిధ చర్యలు తీసుకోబడ్డాయి. అయితే, విద్యా ప్రొఫెషనల్ హోదా పెంపుదలకు పలు చర్యలు తీసుకున్నప్పటికీ ఉన్నత విద్యా సంస్థల్లో బోధన, పరిశోధన, సేవ విషయాల్లో ఫలితాలు మాత్రం ఆశించినదానికంటే చాలా తక్కువగా వున్నాయి. అధ్యాపక వర్గ ప్రేరణా స్థాయిలు ఇంత తక్కువగా వుండటం వెనక గల వివిధ కారణాలను తప్పనిసరిగా విశ్లేషించి ప్రతి అధ్యాపకుడూ/అధ్యాపకురాలూ తన విద్యార్థులను, సంస్థను, వృత్తిని సంతోషంగా, ఆసక్తిగా, ఉత్సాహంగా ముందుకు తీసుకెళ్లేలా ప్రేరణ కల్పించాలి. ఇందుకు గాను ఉన్నత విద్యా సంస్థల్లో అత్యుత్తమ, ప్రేరణాత్మక, సమర్థవంతమైన అధ్యాపక వర్గం కోసం ఈ విద్యా విధానం దిగువ చర్యలను సిఫారసు చేస్తోంది:

13.2. కీలకమైన ప్రాథమిక చర్యగా అన్ని ఉన్నత విద్యా సంస్థల్లో ప్రాథమిక సౌకర్యాలను, పరిశుభ్రమైన తాగు నీరు, పరిశుద్ధమైన మరుగుదొడ్లు, బ్లాక్ బోర్డులు, కార్యాలయాలు, బోధనా సామాగ్రి, గ్రంథాలయాలు, ప్రయోగశాలలు, ఆహ్లాదకరమైన తరగతి గదులూ, క్యాంపస్ వంటి వాటన్నింటినీ కల్పించడం జరుగుతుంది. ప్రతి తరగతి గది మంచి అభ్యాస అనుభవాలకు వీలుకల్పించే తాజా సాంకేతిక పరిజ్ఞానంతో కూడి వుండాలి.

13.3. బోధనా విధులు కూడా మితిమీరకూడదు, విద్యార్థి-ఉపాధ్యాయ నిష్పత్తి మరీ ఎక్కువగా వుండకూడదు, అప్పుడే బోధన ఆహ్లాదభరిత మవుతుంది. విద్యార్థులతో చర్చించేందుకు, పరిశోధనల నిర్వహణకు, ఇతర విశ్వవిద్యాలయ కార్యక్రమలకు తగినంత సమయం లభిస్తుంది. ఉపాధ్యాయ నియామకం ఒక్కో విద్యా సంస్థకు విడిగా జరుగుతుంది, సాధారణంగా ఒక సంస్థనుంచి మరో సంస్థకు బదిలీలకు వీలుండదు, దానివల్ల వారిలో ఆ సంస్థకు చెందినవారిమన్న భావన, అనుబంధం, తమ సంస్థపట్ల, సమాజం పట్ల నిబద్ధత పెరుగుతాయి.

13.4 అధ్యాపక వర్గానికి ఆమోదిత రూపురేఖ పరిధిలో పాఠ్యపుస్తకాలు, అధ్యయన సామాగ్రి, అసైన్‌మెంట్లు, మూల్యాంకనంలను ఎంపిక చేయడంతో సహా తమ స్వంత పాఠ్యప్రణాళిక, బోధనా విధానాలను నిర్ణయించుకునే స్వేచ్ఛ ఇవ్వబడుతుంది. తాము ఉత్తమమైనవి అని భావించిన వినూత్న బోధన, పరిశోధన, సేవా పద్ధతులను అనుసరించే అధికారాన్ని వారికి ఇవ్వడమనేది మంచి ప్రేరణను, ఉత్తేజాన్ని కలిగించి, వారు మరింత వాస్తవిక, విశిష్ట, సృజనాత్మక రీతిలో పనిచేయడానికి ఎంతగానో దోహదం చేస్తుంది.

13.5 తగిన పురస్కారాలు, పదోన్నతులు, గుర్తింపులు, సంస్థాగత నాయకత్వ స్థానంలోకి తీసుకోవడం వంటి చర్యల ద్వారా ప్రతిభకు మరింత ప్రోత్సాహకాలను అందించడం జరుగుతుంది.

13.6 సమర్థవంతంగా నడిపే అధికారంతో కూడిన స్వయం ప్రతిపత్తి గల విద్యా సంస్థల దృక్పథంని దృష్టిలో పెట్టుకుని అధ్యాపకవర్గ నియామకం కోసం ఉన్నత విద్యా సంస్థలు స్పష్టంగా నిర్వచించిన, స్వతంత్ర, పారదర్శక ప్రక్రియలను, ప్రమాణాలను కలిగివుండాలి. ప్రస్తుత నియామక పద్ధతిని కొనసాగిస్తూనే సమర్థతను మరింత ధృవీకరించే నిమిత్తం ఒక 'టెన్యూర్ ట్రాక్' అంటే తగిన ప్రొబేషన్ కాల పరిమితిని కలిగివుండాలి. అత్యంత ప్రభావశీలమైన పరిశోధనను, సేవను గుర్తించేందుకు గాను ఒక 'ఫాస్ట్ ట్రాక్' (త్వరిత గతి విధానం) లో పదోన్నతుల విధానం వుండాలి. సరైన నిర్వహణ, మూల్యాంకనం కోసం ఒక బహుశాస్త్ర పారామీటర్లతో కూడిన విధానం వుండాలి. 'టెన్యూర్' (పదవీకాలం) ప్రయోజనాలకోసం అంటే ప్రొబేషన్ కాలపరిమితి తర్వాత శాశ్వత నియామకం, పదోన్నతి, వేతన పెరుగుదలలు, గుర్తింపులు మొదలైనవి సహాధ్యాయుల, విద్యార్థుల సమీక్షలు, బోధనలో, బోధనాశాస్త్రంలో వినూత్న పద్ధతులు, నాణ్యత, పరిశోధన ప్రభావం, వృత్తిపర అభివృద్ధి కార్యకలాపాలు, విద్యా సంస్థకూ సమాజానికీ ఇతరత్రా చేసిన సేవలు వంటి వాటితో సహా ప్రతి ఉన్నత విద్యా సంస్థ అభివృద్ధిపరచి, తన సంస్థాగత అభివృద్ధి ప్రణాళిక (ఐడిపి)లో స్పష్టంగా పేర్కొంటుంది.

13.7. సమర్థతను, వినూత్నతను పెంపొందించే విశిష్ట, ఉత్సాహవంత సంస్థాగత నాయకులు వుండటం అనేది ఈనాటి అవసరం. ఒక సంస్థ దాని అధ్యాపక వర్గ విజయసాధనకు విశిష్టమైన, సమర్థవంతమైన సంస్థాగత నాయకత్వం ఎంతో ముఖ్యపాత్రను పోషిస్తుంది. అత్యున్నత విద్యా, సర్వీస్ క్రెడెన్షియల్స్‌ను కలిగివుండి, అలాగే నాయకత్వ ప్రతిభ, యాజమాన్య నైపుణ్యాలు వున్న సమర్థవంతమైన అధ్యాపక వర్గాన్ని సత్వరమే గుర్తించడం, వారికి నాయకత్వ స్థానాల నిచ్చెన పద్ధతిలో శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. నాయకత్వ స్థానాలు ఎప్పుడూ ఖాళీగా వుండకూడదు, అందుకని విద్యా సంస్థలు నిరాటంకంగా నడవాలంటే ఆ నాయకత్వ స్థానాల మార్పులు జరిగే సమయంలో కొంత అతివ్యాప్త కాల వ్యవధిని కలిగివుండే నియమం వుండాలి. సంస్థాగత నాయకులు ఒక

సమర్థవంతమైన సంస్కృతిని సృష్టించడం లక్ష్యంగా పెట్టుకోవాలి; ఆ సంస్కృతి అధ్యాపకవర్గానికి, ఉన్నత విద్యా సంస్థల నాయకులకు విశిష్ట, వినూత్న బోధన, పరిశోధన, సంస్థాగత, సామాజిక సేవాకార్యక్రమాలకు ప్రేరణను, ప్రోత్సాహకాలను అందిస్తుంది.

## 14. ఉన్నత విద్యలో నిష్పాక్షికత, సమ్మిళితత్వం

14.1. నాణ్యమైన ఉన్నత విద్యలో ప్రవేశం వల్ల అనేకరకాల ప్రయోజనాలు అందుబాటులోకి వస్తాయి, అది వెనుకబాటు స్థితిగతులతో నిమిత్తం లేకుండా ఇటు వ్యక్తులకూ అటు సమాజాల ప్రగతికి దోహదం చేస్తుంది. ఈ కారణంగానే అత్యంత నాణ్యమైన ఉన్నత విద్యావకాశాలను ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి తీసుకురావడమనేది అత్యంత ప్రాధాన్యతాంశాలలో ఒకటిగా మారింది. సామాజికంగా ఆర్థికంగా వెనుకపాఠశాలన వర్గాల (ఎస్ఇడిజి)కు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ నాణ్యమైన విద్య విద్యార్థులందరికీ అందుబాటులోకి తీసుకురావాలని ఈ విద్యావిధానం భావిస్తోంది.

14.2 సామాజికంగా ఆర్థికంగా వెనుకపాఠశాలన వర్గాలను విద్యా వ్యవస్థకు దూరంగావుంచడం వెనక వున్న చరశక్తు(డైనమిక్స్)లను, అలాగే అనేక కారణాలు పాఠశాలల విషయంలోనూ, ఉన్నత విద్యా రంగం విషయంలోనూ ఒకేరకంగా వున్నాయి. అందువల్ల పాఠశాల విద్య, ఉన్నత విద్య విషయాల్లో సమాన, సమ్మిళిత విధానాలను అనుసరించాలి. అంతేకాకుండా శాశ్వత సంస్కరణ కోసం ఈ రెండు దశల మధ్య తప్పనిసరిగా కొనసాగింపు వుండాలి. ఉన్నత విద్యలో సమాన, సమ్మిళిత లక్ష్యాలను సాధించేందుకు కావలసిన విధానపరమైన చర్యలను విధిగా పాఠశాల విద్య లక్ష్యాలతో కలిపి అనుసరించాలి.

14.3. ఇలా దూరంగావుంచడం వెనుక అనేక కోణాలు వున్నాయి, ముఖ్యంగా ఉన్నత విద్య విషయంలో మరింత తీవ్రంగా వున్నాయి. వీటిని ప్రత్యేకంగా పరిష్కరించాలి, ఉన్నత విద్య అవకాశాల గురించిన అవగాహన, ఆర్థిక అవకాశం, ఉన్నత విద్య చదువుకు అయ్యే ఖర్చు, ఆర్థిక అడ్డంకులు, ప్రవేశ (అడ్మిషన్) ప్రక్రియలు, భౌగోళికపరమైన భాషాపరమైన అగాధాలు, ఎన్నో ఉన్నత విద్య కార్యక్రమాల్లో ఉద్యోగ అవకాశాలు కనిష్టంగా వుండటం, విద్యార్థి మద్దతు యంత్రాంగాల కొరత వంటి గుర్తించిన అవగాహనా లేమిని ఈ విధానం పరిష్కరించాలి.

14.4. ఈ ప్రయోజనం కోసం అన్ని ప్రభుత్వాలు, అన్ని ఉన్నత విద్యా సంస్థలు తీసుకోవాల్సిన అదనపు చర్యలు ఈ విధంగా వున్నాయి:

14.4.1 ప్రభుత్వాలు చేపట్టాల్సిన చర్యలు

(ఎ) సామాజికంగా ఆర్థికంగా వెనుకపాఠశాలన వర్గాల (ఎస్ఇడిజి) విద్యకు తగిన ప్రభుత్వ నిధులు టాయించడం.

(బి) సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన పాఠశాలల వర్గాల కోసం స్పష్టంగా గ్రాస్ నమోదు రేషియో (స్థూల నమోదు నిష్పత్తి- జి.ఇ.ఆర్.) లక్ష్యాలను నిర్ణయించాలి.

(సి) ఉన్నత విద్యా సంస్థల ప్రవేశాలలో స్త్రీ పురుష సమానత్వంను (జెండర్ బాలన్స్) పెంచాలి.

(డి) సామాజికంగా ఆర్థికంగా వెనుకపాఠశాలన వర్గాల వారు అధికంగా వుండే ఆకాంక్షిత జిల్లాల్లో, స్పెషల్ ఎడ్యుకేషన్ జోన్లలో అత్యంత నాణ్యమైన ఉన్నత విద్యా సంస్థలను నెలకొల్పడం ద్వారా వాటి అందుబాటును పెంచాలి.

(ఇ) స్థానిక/భారతీయ భాషలో లేదా ఉభయ భాషలలో బోధించే అత్యంత నాణ్యమైన ఉన్నత విద్యా సంస్థలను అభివృద్ధి పరచాలి, మద్దతునివ్వాలి.

(ఎఫ్) ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత విద్యా సంస్థలు రెండింటిలోనూ సామాజికంగా ఆర్థికంగా వెనుకపాటశాలన వర్గాలకు ఎక్కువ ఆర్థిక సహాయాన్ని, స్కాలర్ షిప్‌లను అందించాలి.

(జి) సామాజికంగా ఆర్థికంగా వెనుకపాటశాలన వర్గాలకు ఉన్నత విద్యావకాశాల గురించి, స్కాలర్‌షిప్‌ల గురించి విస్తృత ప్రచార కార్యక్రమాలను నిర్వహించాలి.

(హెచ్) మంచి భాగస్వామ్యం కోసం, అభ్యాస ఫలితాలకోసం ఉత్తమ టెక్నాలజీ పరికరాలను అభివృద్ధిపరచాలి, మద్దతు నివ్వాలి.

14.4.2 అన్ని ఉన్నత విద్యా సంస్థలు తీసుకోవాల్సిన చర్యలు

(ఎ) ఉన్నత విద్యను అభ్యసించేందుకు అయ్యే ఖర్చులు, ఫీజుల మూలంగా జరిగే హానిని తగ్గించాలి.

(బి) సామాజికంగా ఆర్థికంగా వెనుకపాటశాలన వర్గాల (ఎస్ఇడిజి) విద్యార్థులకు మరింత ఆర్థిక సహాయం, ఉపకార వేతనాలు అందించడం.

(సి) ఉన్నత విద్య అవకాశాలు, ఉపకార వేతనాల గురించిన ప్రచారం.

(డి) ప్రవేశ (అడ్మిషన్) ప్రక్రియలను సమ్మిళితం చేయడం.

(ఇ) పాఠ్యప్రణాళికను మరింత సమ్మిళితం చేయడం.

(ఎఫ్) ఉన్నత విద్యా కార్యక్రమాల ఉద్యోగావకాశాలను పెంపొందించడం.

(జి) స్థానిక/భారతీయ భాషల్లో, లేదా రెండు భాషల్లో బోధించే నాణ్యమైన ఉన్నత విద్యా సంస్థలను పెంచడం.
(హెచ్) అన్ని భవనాలూ, సౌకర్యాలూ వీల్ చైర్ కదలికకు వీలుగా, వికలాంగులకు స్నేహపూర్వకమైనవిగా వుండేలా చూడడం.

(ఐ) విద్యాపరంగా వెనుకపాటశాలన నేపథ్యాల నుంచి వచ్చే విద్యార్థుల కోసం బ్రిడ్జి కోర్సుల అభివృద్ధి.

(జె) అలాంటి విద్యార్థులకోసం తగిన కౌన్సెలింగ్, మార్గదర్శక కార్యక్రమాల నిర్వహణ ద్వారా సామాజిక, భావోద్వేగపరమైన, విద్యా (విద్య)పరమైన మద్దతు, మార్గదర్శకత్వాన్ని అందించడం.

(కె) పాఠ్యప్రణాళికతో సహా ఉన్నత విద్యా సంస్థలోని అన్ని అంశాలలో ఉపాధ్యాయ వర్గానికి, కౌన్సెలర్లకి, విద్యార్థులకి జెండర్ (స్త్రీ/పురుష) గుర్తింపు సమస్యపై నిశితమైన అవగాహన కల్పించడం.

(ఎల్) వివక్ష, వేధింపుల నిరోధక నియమ నిబంధనలను ఖచ్చితంగా అమలుచేయడం.

(ఎం) సామాజికంగా, ఆర్థికంగా వెనుకపాటశాలన వర్గాల (ఎస్ఇడిజి) భాగస్వామ్యాన్ని పెంచేందుకు నిర్దిష్ట సూచనలతో సంస్థాగత ప్రగతి ప్రణాళికలను అభివృద్ధిపరచడం, వాటిలో పైన పేర్కొన్న అంశాలన్నీ వుండాలి కానీ వాటికే పరిమితం కాకూడదు.

## 15. ఉపాధ్యాయ విద్య

15.1.రాబోయే తరాన్ని తీర్చిదిద్దే పాఠశాల ఉపాధ్యాయవర్గాన్ని సృష్టించడంలో ఉపాధ్యాయ విద్య కీలక పాత్ర వహిస్తుంది. ఉపాధ్యాయుల తయారీ అనేది ఒక ప్రక్రియ, దానికి బహు శాస్త్ర విషయ దృక్కోణం, జ్ఞానం, మనోవైఖరుల నిర్మాణం, విలువలు, మంచి మార్గదర్శకుల సారధ్యంలో ఆచరణ ప్రగతి అవసరమవుతాయి. ఉపాధ్యాయులకు భారతీయ విలువలు, భాషలు, జ్ఞానం, నైతికత, ఆదివాసీల సంప్రదాయాలతో సహా మొత్తం సంప్రదాయాల పట్ల మంచి అవగాహన వుండాలి; అంతేకాకుండా విద్య, బోధనాశాస్త్ర రంగాలలో తాజా పరిణామాలు కూడా బాగా తెలిసివుండాలి.

15.2. సుప్రీంకోర్టు నియమించిన జస్టిస్ జె.ఎస్.వర్మ కమిషన్ (2012) అభిప్రాయం ప్రకారం 10,000కు పైగా వున్న కేవలం ఉపాధ్యాయ విద్యను బోధించే సంస్థల్లో (టిఇఐ) చాలా సంస్థలు ఉపాధ్యాయ విద్యను చిత్తశుద్ధితో అందించే ప్రయత్నం చేయడం లేదు. కానీ అవి ఒక ధరకు డిగ్రీలను మాత్రం అమ్ముకుంటున్నాయి. ఈ వ్యవస్థలోని అక్రమాలను నిర్మూలించేందుకుగానీ, నాణ్యతాపర ప్రాథమిక ప్రమాణాలను పాటించేలా చేసేందుకు గానీ ఒక క్రమబద్ధమైన ప్రయత్నాలేమీ జరగలేదు. పైగా, నిజానికి ఈ రంగంలో ప్రావీణ్యత, వినూత్నత పెరగకుండా అణచివేసే ప్రతికూల ప్రభావాన్ని కలిగిస్తున్నాయి. కాబట్టి, ఈ రంగంలో, దీని క్రమబద్ధీకరణ విధానంలో ప్రమాణాలను పెంపొందించేందుకు, సమగ్రతను, విశ్వసనీయతను, సమర్థతను వృద్ధిపరిచేందుకు ఉపాధ్యాయ విద్యా వ్యవస్థలో అత్యున్నత నాణ్యతను సాధించేందుకు తక్షణమే రాడికల్ కార్యాచరణ ద్వారా పునర్వ్యవస్థీకరించాల్సిన అవసరం వుంది.

15.3. ఉపాధ్యాయ వృత్తి ప్రతిష్టను పునరుద్ధరించేందుకు అవసరమైన సమగ్రత, విశ్వసనీయత స్థాయిలను మెరుగు పరిచేందుకు గాను నాసిరకం, పనికిమాలిన, ప్రాథమిక విద్యా ప్రమాణాలు కూడా లేని ఉపాధ్యాయ విద్యా సంస్థలకు తమ లోటుపాట్లను సవరించుకునేందుకు ఒక సంవత్సరం గడువునిచ్చి కఠినమైన చర్యలు తీసుకునేందుకు వీలుగా రెగ్యులేటరీ వ్యవస్థకు అధికారాలు ఇవ్వాలి. 2030నాటికి విద్యాపరంగా పటిష్టంగా, బహు విషయక, సమగ్ర ఉపాధ్యాయ కార్యక్రమాలు మాత్రమే ఉనికిలో వుండాలి.

15.4. ఉపాధ్యాయ విద్యకు బహు విషయక ఇన్‌పుట్స్, అత్యంత నాణ్యతతో కూడిన విద్యా వస్తువు, బోధనాశాస్త్రం కావాలి. అందువల్ల అన్ని ఉపాధ్యాయ విద్యా కార్యక్రమాలను తప్పనిసరిగా ఏకీకృత బహుశాస్త్ర విషయక విద్యా సంస్థల్లోనే నిర్వహించాలి. ఇందుకుగాను అన్ని బహుశాస్త్ర విషయక విశ్వవిద్యాలయాలు, కళాశాలలు వివిధ విషయాల్లో సునిశిత పరిశోధనలు సాగించే విద్యా విభాగాలను నెలకొల్పి మానసిక శాస్త్రం, తత్వశాస్త్రం, సామాజిక శాస్త్రం, న్యూరోసైన్సెస్, భారతీయ భాషలు, కళలు, సంగీతం, చరిత్ర, సాహిత్యం, వ్యాయామ విద్య, సామాన్యశాస్త్రం, గణితశాస్త్రం వంటి ఇతర విభాగాలతోపాటు బిఇడి కార్యక్రమాలను కూడా నిర్వహించాలి. అంతేకాకుండా కేవలం ఉపాధ్యాయ విద్యను బోధించే సంస్థలన్నీ (టిఇఐ) 2030 నాటికి బహుశాస్త్ర విషయక విద్యా సంస్థలుగా మారిపోవాలి. ఎందుకంటే అవి ఇకనుంచీ 4 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ ఉపాధ్యాయ తయారీ కార్యక్రమాలను నిర్వహించాల్సి వుంటుంది.

15.5. 2030 నాటికి బహుశాస్త్ర విషయక ఉన్నత విద్యా సంస్థలు (హెచ్ఇఐ) అందించే 4 సంవత్సరాల బిఇడి డిగ్రీనే పాఠశాల ఉపాధ్యాయ ఉద్యోగానికి కనీస విద్యార్హతగా వుంటుంది. 4 సంవత్సరాల ఏకీకృత బిఇడి రెండు ప్రధాన రకాల సమగ్ర బాచ్‌లర్ డిగ్రీగా విద్యలోనూ - భాష, చరిత్ర, సంగీతం, గణితం, కంప్యూటర్ సైన్స్, రసాయన శాస్త్రం, ఆర్థిక శాస్త్రం, కళలు, వ్యాయామ విద్య మొదలైనవాటిలో ఏదో ఒక ప్రత్యేక విషయం లోనూ వుంటుంది. సునిశిత బోధనాశాస్త్ర బోధనకు అతీతంగా ఉపాధ్యాయ విద్య సామాజికశాస్త్రం, చరిత్ర, సామాన్య శాస్త్రం, మానసిక శాస్త్రం, ప్రారంభ బాల్య సంరక్షణ విద్య, పునాదిపూర్వక అక్షరాస్యత, సంఖ్యా పరిజ్ఞానం, భారతదేశం గురించిన జ్ఞానం, భారతీయ విలువలు, నైతికత, కళలు, సంప్రదాయాలు, ఇంకా అనేక విషయాలను కలిగివుంటుంది. 4 సంవత్సరాల ఏకీకృత బిఇడిని బోధించే ఉన్నత విద్యా సంస్థ ఒక ప్రత్యేక విషయంతో బాచ్‌లర్ డిగ్రీని కలిగివున్న విద్యార్థులకోసం 2 సంవత్సరాల బిఇడి కోర్సుని కూడా నిర్వహిస్తుంది. అలాగే ఒక ప్రత్యేక విషయంతో 4 సంవత్సరాల బాచ్‌లర్ డిగ్రీని కలిగివున్న విద్యార్థులకోసం 1 సంవత్సరపు బిఇడి కోర్సును నిర్వహిస్తుంది. ఈ 4, 2, 1 సంవత్సరం బిఇడి కోర్సులకు అగ్రశ్రేణి అభ్యర్థులను ఆకర్షించేందుకు గాను ప్రతిభావంతులైన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను ప్రవేశపెట్టడం జరుగుతుంది.

15.6. ఉపాధ్యాయ విద్యా కార్యక్రమాలను అందించే ఉన్నత విద్యా సంస్థలు విద్యలో, సంబంధించిన విషయాల్లో, ప్రత్యేక విషయాల్లో మంచి నిపుణులు అనేకమందిని కలిగివుండేట్టు చూసుకుంటాయి. ప్రతి ఉన్నత విద్యా సంస్థకూ

ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలతో సన్నిహిత నెట్‌వర్క్ వుండాలి, అక్కడ సమర్ధ ఉపాధ్యాయులు సమాజ సేవ, వయోజన వృత్తి విద్య వంటి ఇతర కార్యక్రమాల్లో పాల్గొంటూనే విద్యార్థులకు బోధన కొనసాగిస్తారు.

15.7. ఉపాధ్యాయ విద్యకు ఒకేరకమైన ప్రమాణాలను వర్తింపజేసేందుకు గాను ప్రి-సర్వీస్ టీచర్ ప్రిపరేషన్ (సిద్ధపాటు) కార్యక్రమాల్లో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించే సముచిత విషయం, అభిరుచి (సబ్జెక్ట్, ఆప్టిట్యూడ్) పరీక్షల ద్వారా అడ్మిషన్లు ఇవ్వడం జరుగుతుంది. మన దేశపు భాషాపరమైన, సాంస్కృతికపరమైన వైవిధ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఇది ప్రామాణీకరించ బడుతుంది.

15.8. విద్యా శాఖలో ఉపాధ్యాయవర్గ వ్యక్తిత్వపు చిత్రణ విధిగా భిన్నత్వాన్ని లక్ష్యంగా పెట్టుకోవాలి, అయితే బోధన/క్షేత్ర/పరిశోధన అనుభవానికి తప్పనిసరిగా అధిక విలువ ఇవ్వడం జరుగుతుంది. మానసిక శాస్త్రం, పిల్లల అభివృద్ధి, భాషాశాస్త్రాలు, సమాజిక శాస్త్రం, తత్వశాస్త్రం, ఆర్థిక శాస్త్రం, రాజనీతి శాస్త్రం అలాగే సైన్స్ విద్య, గణిత విద్య, సామాజికశాస్త్ర విద్య, భాషావిద్య కార్యక్రమాల వంటి పాఠశాల విద్యతో ప్రత్యక్ష సంబంధం వున్న సామాజిక శాస్త్రాలలో శిక్షణ పొందిన ఉపాధ్యాయ వర్గాన్ని ఆకర్షించి వారు ఉపాధ్యాయ విద్యా సంస్థల్లో కొనసాగేలా చేసి ఉపాధ్యాయుల బహుశాస్త్ర విషయ శిక్షణా విద్యను బలోపేతపరచి వారి సమగ్ర ప్రగతికి దోహదపడటం జరుగుతుంది.

15.9. తాజాగా పిహెచ్‌డి చేయాలనుకునే అభ్యర్థులు తమ డాక్టొరల్ కాలంలో డిసిప్లిన్‌తో నిమిత్తం లేకుండా తాము ఎంచుకున్న పిహెచ్‌డి సబ్జెక్టుకు సంబంధించిన బోధన/విద్య/బోధనాశాస్త్రం/రచనలో క్రెడిట్ బేస్డ్ కోర్సులను తీసుకోవాల్సి వుంటుంది. చాలామంది రీసెర్చ్ స్కాలర్లు భవిష్యత్తులో ఉపాధ్యాయులుగా లేదా ప్రజా ప్రతినిధులుగా/కమ్యూనికేటర్లుగా అవుతారు కాబట్టి వారికి బోధనాశాస్త్ర పద్ధతులు, పాఠ్యప్రణాళికా రచన, విశ్వసనీయమైన మూల్యాంకన విధానాలు, కమ్యూనికేషన్ మొదలైన అంశాల్లో ప్రత్యక్ష అనుభవాన్ని కల్పించడం జరుగుతుంది. పిహెచ్‌డి విద్యార్థులు కొన్ని కనీస గంటల సమయం వెచ్చించి బోధన సహాయకత్వం (టీచింగ్ అసిస్టెంట్‌షిప్), ఇతర పద్ధతుల ద్వారా వాస్తవ బోధనా అనుభవాన్ని సంపాదించుకోవాల్సి వుంటుంది. ఇందుకోసం దేశవ్యాప్తంగా విశ్వవిద్యాలయాల్లో పిహెచ్‌డి కార్యక్రమాలను పునర్వ్యవస్థీకరించడం జరుగుతుంది.

15.10. కళాశాలల, విశ్వవిద్యాలయాల ఉపాధ్యాయులకు ఇన్‌సర్వీస్ నిరంతర వృత్తిపర అభివృద్ధి అనేది ప్రస్తుత సంస్థాగత ఏర్పాట్ల ద్వారా, అమలులో వున్న విధానాల ద్వారా కొనసాగుతుంది. నాణ్యమైన విద్యకు, సుసంపన్నమైన బోధనా అభ్యాస ప్రక్రియల అవసరాన్ని తట్టుకునేందుకు, బలోపేతం చేసేందుకు, క్రమేణా మరింత విస్తరించేందుకు ఇది తప్పనిసరి. ఉపాధ్యాయుల ఆన్‌లైన్ శిక్షణకు ఎస్‌డబ్ల్యుఎవైఎఎం/డిఐకెఎస్‌హెచ్‌ఎ వంటి టెక్నాలజీ వేదికలను ప్రోత్సహించడం జరుగుతుంది. వాటివల్ల తక్కువ కాల వ్యవధిలో ప్రామాణిక శిక్షణా కార్యక్రమాలను అనేకమంది ఉపాధ్యాయులకు అందించేందుకు వీలవుతుంది.

15.11. భారతీయ భాషల్లో బోధించగల సామర్థ్యం వున్నవారితో, విశ్వవిద్యాలయాల/కళాశాలల ఉపాధ్యాయులకు స్వల్ప కాలిక/దీర్ఘ కాలిక మార్గదర్శక/వృత్తిపర మద్దతుతో బోధించేందుకు సంసిద్ధంగా వున్న వారితో సహా ప్రతిభాసంపన్నులైన, పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయ వర్గంతో ఒక జాతీయ ఉపదేశకత్వ సమితి ('నేషనల్ మిషన్ ఫర్ మెంటరింగ్') నెలకొల్పబడుతుంది.

## 16. వృత్తి విద్య నూతన భావన

16.1. 12వ పంచవర్ష ప్రణాళిక (2012-2017) భారతదేశ శ్రామికవర్గంలో 19-24 సంవత్సరాల వయసున్న వారిలో అతి తక్కువ శాతం (5% కంటే తక్కువ) వృత్తి విద్యలో శిక్షణ పొందినట్టు అంచనా వేసింది. అదే ఇతర దేశాల్లో ఇది

అమెరికాలో 52%గా, జర్మనీలో 75%గా దక్షిణ కొరియాలో అత్యధికంగా 96%గా వుంది. భారతదేశంలో ఎంత త్వరితగతిన వృత్తివిద్యను విస్తరించాల్సిన ఆవశ్యకత వుందో ఈ అంకెలే స్పష్టం చేస్తున్నాయి.

16.2. వృత్తి విద్యను ఇంత తక్కువ మంది నేర్చుకోవడం వెనకవున్న ప్రధాన కారణాల్లో ఒకటి గతంలో వృత్తి విద్యను 11-12 తరగతులపైన, 8 వతరగతి ఆ తరువాత పాఠశాల మానేసిన పిల్లలపైన మాత్రమే ఎక్కువగా దృష్టిని కేంద్రీకరించడం. అలాగే, వృత్తి విద్య సబ్జెక్టులతో 11, 12 తరగతులు పూర్తిచేసిన విద్యార్థులకు వాటిలో ఉన్నత విద్యను కొనసాగించే అవకాశాలు లేకపోవడమనేది మరో కారణం. వృత్తి విద్యార్థులకు సాధారణ ఉన్నత విద్య అడ్మిషన్లలో స్థానం కల్పించేలా డిజైన్ చేసి వుండకపోవడం వల్ల ప్రధాన స్రవంతి విద్యకు లేదా విద్యయిక విద్యకు వారిని దూరంగా నిస్సహాయంగా వదిలిపేయడం వల్ల కూడా వృత్తి విద్యార్థులను స్తబ్దుగా వుండేట్టు చేసింది. ఇటీవల 2013లో జాతీయ నైపుణ్యాల యోగ్యతల రూపురేఖ (నేషనల్ స్కిల్స్ క్వాలిఫికేషన్స్ ఫ్రేమ్‌వర్క్ - ఎన్ఎస్‌క్యూఎఫ్) ప్రకటన ద్వారా మాత్రమే ఈ సమస్యకు పరిష్కారాన్ని కనుగొనే ప్రయత్నం చేయడం జరిగింది.

16.3. వృత్తి విద్య ప్రధాన స్రవంతి విద్యకంటే తక్కువ స్థాయిది, ప్రధాన స్రవంతి విద్యను చదవలేనివాళ్లే దీనిని అభ్యసిస్తారు అన్న భావన వుంది. ఇదొక ఆందోళనకరమైన అంశం. భవిష్యత్తులో వృత్తివిద్యను ఏవిధంగా అందిస్తారో సమగ్ర పునరావలోకనం ద్వారా దీనిని పరిష్కరించాల్సి వుంటుంది.

16.4. వృత్తి విద్యతో ముడిపడివున్న సామాజిక హోదా హెచ్చుతగ్గులను అధిగమించడాన్ని ఈ విధానం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకు వృత్తి విద్యను ప్రధాన స్రవంతి విద్యతో దశలవారీ పద్ధతిలో ఏకీకృతం చేయాల్సి వుంటుంది. మొదటగా బాల్యంలోనే మాధ్యమిక, మాధ్యమిక పాఠశాల స్థాయిలో నాణ్యమైన వృత్తి విద్యను సరళమైన పద్ధతిలో ఉన్నత విద్యతో ఏకీకృతం చేయాలి. దీనివల్ల ప్రతి విద్యార్థి కనీసం ఒక వృత్తినైనా నేర్చుకోగలుగుతాడు, అలాగే అతనికి మరిన్ని వృత్తులు పరిచయం అవుతాయి. ఇది శ్రమగౌరవ (డిగ్నిటీ ఆఫ్ లేబర్) ప్రాధాన్యతను, వివిధ వృత్తుల/భారతీయ కళల, హస్తకళల ప్రాముఖ్యతను వివరిస్తుంది.

16.5. 2025 నాటికి పాఠశాల, ఉన్నత విద్యా వ్యవస్థ ద్వారా కనీసం 50% మంది విద్యార్థులు వృత్తి విద్య గురించిన అవగాహనను కలగివుండాలి. అందుకుగాను టార్గెట్లతో, కాలపరిమితితో స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించబడుతుంది. దీనిని స్థిరమైన అభివృద్ధి లక్ష్యం (సస్టెయినబుల్ డెవలప్‌మెంట్ గోల్) 4.4 తో అనుసంధానిస్తారు. భారతదేశ జనాభా పూర్తి స్వరూపాన్ని అర్థం చేసుకునేందుకు ఇది తోడ్పడుతుంది. మొత్తం నమోదు నిష్పత్తి (జిఇఆర్) టార్గెట్లని నిర్ణయిస్తున్నప్పుడు వృత్తి విద్యలోని విద్యార్థుల సంఖ్యను పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుంది. వృత్తి సామర్థ్యాల అభివృద్ధి విద్యా (విద్యా ) తదితర సామర్థ్యాల అభివృద్ధితో సమంగా ముందుకు సాగుతుంది. వచ్చే దశాబ్ది నాటికి వృత్తి విద్యను దశలవారీగా అన్ని మాధ్యమిక పాఠశాలల్లోని విద్యతో సంఘటితం చేయడం జరుగుతుంది. ఈ దిశలో మాధ్యమిక పాఠశాలలు కూడా ఐటిఐలతో, పాలిటెక్నిక్‌లతో, స్థానిక పరిశ్రమలు మొదలైనవాటితో కలసి నడుస్తాయి. పాఠశాలల్లో ఒక హబ్‌లో నైపుణ్య ప్రయోగ శాలలు (స్కిల్ లాబ్స్) కూడా స్థాపించబడతాయి. ఆ సౌకర్యాన్ని ఇతర పాఠశాలలు ఉపయోగించుకునేందుకు అనుమతించబడుతుంది. ఉన్నత విద్యా సంస్థలు స్వయంగా గానీ, పరిశ్రమల, ప్రభుత్వ సంస్థల భాగస్వామ్యంతో గానీ వృత్తి విద్యను అందిస్తాయి. 2013లో ప్రవేశపెట్టిన బిఒసి (బాచ్‌లర్ ఆఫ్ వొకేషనల్ ఎడ్యుకేషన్) డిగ్రీలు ఇకముందు కూడా కొనసాగుతాయి. అయితే అన్నిరకాల 4 సంవత్సరాల బహుశాస్త్ర విషయ విద్య శిక్షణా బాచ్‌లర్స్ కార్యక్రమాలతో సహా ఇతర బాచ్‌లర్స్ డిగ్రీ కార్యక్రమాల్లో నమోదు చేసుకున్న విద్యార్థులకు వృత్తి కోర్సులు అందుబాటులో వుంటాయి. సాఫ్ట్ స్కిల్స్ తో పాటు అనేక ఇతర స్కిల్స్‌లో స్వల్పకాలిక సర్టిఫికేట్ కోర్సులను నిర్వహించేందుకు ఉన్నత విద్యా సంస్థలను అనుమతించడం జరుగుతుంది. భారత దేశంలో అభివృద్ధిపరచబడ్డ ముఖ్యమైన వృత్తి విద్యా జ్ఞానం 'లోక్

విద్య'ను వృత్తి విద్యా కోర్సులతో సంఘటితపరచి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుంది. సార్వత్రిక దూర విద్య (ఒడిఎల్) పద్ధతిలో వృత్తి విద్యా కోర్సులను అందించే అవకాశాలను అన్వేషిస్తారు.

16.6. రానున్న దశాబ్దంలో వృత్తి విద్యను అన్ని పాఠశాలల్లో, అన్ని ఉన్నత విద్యా సంస్థల్లో దశలవారీగా ఏకీకృతం చేయడం జరుగుతుంది. వృత్తి విద్యలో ప్రత్యేక దృష్టిపెట్టాల్సిన విషయాలను నైపుణ్య లోపాల విశ్లేషణ మీద, స్థానిక అవకాశాల సమీక్ష మీద ఆధారపడి ఎంపిక చేయమడతాయి. ఈ ప్రయత్నాన్ని పర్యవేక్షించేందుకు మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ (ఎంహెచ్ఆర్‌డి) వృత్తి విద్యలో నిపుణులైన వారితో, వివిధ మంత్రిత్వ శాఖల ప్రతినిధులతో, పరిశ్రమల సహకారంతో ఒక 'నేషనల్ కమిటీ ఫర్ ది ఇంటిగ్రేషన్ ఆఫ్ వొకేషనల్ ఎడ్యుకేషన్ (ఎన్‌సిఐవీఇ)'ని ఏర్పాటు చేస్తుంది.

16.7. మొదటగా ఈ ప్రక్రియను ప్రారంభించే విద్యా సంస్థలు తప్పనిసరిగా పనిచేసే నమూనాలను, పద్ధతులను కనుగొనాలి, ఆ తర్వాత నేషనల్ కమిటీ ఫర్ ది ఇంటిగ్రేషన్ ఆఫ్ వొకేషనల్ ఎడ్యుకేషన్ (ఎన్‌సిఐవీఇ) ఏర్పాటు చేసిన యంత్రాంగాల ద్వారా ఇతర విద్యా సంస్థలతో పంచుకోవాలి. తద్వారా వృత్తి విద్య అందుబాటు పరిధిని విస్తరించేందుకు దోహదపడాలి. వృత్తి విద్య తాలూకు విభిన్న నమూనాలు, అప్రెంటిస్‌షిప్‌లు ఉన్నత విద్యా సంస్థల ద్వారా కూడా ప్రయోగాలు జరగాలి. ఉన్నత విద్యా సంస్థల్లో ఇంక్యుబేషన్ కేంద్రాలను పరిశ్రమల భాగస్వామ్యంతో నెలకొల్పబడతాయి.

16.8. నేషనల్ స్కిల్స్ క్వాలిఫికేషన్స్ ఫ్రేమ్‌వర్క్ - ఎన్ఎస్‌క్యూఎఫ్ వృత్తి, ఉపాధికి సంబంధించిన ప్రతి అంశాన్ని మరింత వివరంగా రూపొందిస్తుంది. అంతేకాకుండా భారతీయ ప్రమాణాలను అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఒ) నిర్వహించే అంతర్జాతీయ ప్రామాణిక వృత్తుల వర్గీకరణతో జోడించడం జరుగుతుంది. ఈ రూపురేఖను ముందస్తు అభ్యాసం (ప్రయర్ లెర్నింగ్) గుర్తింపునకు ఆధారాన్ని సమకూరుస్తుంది. దీనిద్వారా ప్రధాన స్రవంతి డ్రాపౌట్స్ (మధ్యలో చదువు మానేసిన పిల్లలకు) వారి వాస్తవిక అనుభవాన్ని పరిగణనలోకి తీసుకుని ఈ రూపురేఖలో తగిన స్థాయి ప్రకారం తిరిగి చేర్చుకోవడం జరుగుతుంది, అలాగే సాధారణ విద్య, వృత్తి విద్య మధ్య మారడానికి అవకాశాన్ని కూడా కల్పిస్తుంది.

## 17. నూతన జాతీయ పరిశోధనా ఫౌండేషన్ ద్వారా అన్ని క్షేత్రాలలో నాణ్యమైన విద్యా పరిశోధనకు ప్రేరణ

17.1 అభివృద్ధి చెందుతున్న, నిలదొక్కుకుంటున్న ఒక పెద్ద, శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థలో జ్ఞానాన్నిపెంపొందించడం, పరిశోధన చాలా కీలకపాత్రను పోషిస్తాయి. ఇంకా ఉన్నత శిఖరాలను అందుకునేందుకు దేశాన్ని అవి నిరంతరం ప్రభావితం చేస్తుంటాయి. నిజానికి కొన్ని సుసంపన్న నాగరికతలు (భారతదేశం, మెసపొటేమియా, ఈజిప్ట్, గ్రీస్ వంటివి) మొదలుకుని ఆధునిక కాలానికి చెందిన (అమెరికా, జర్మనీ, ఇజ్రాయెల్, దక్షిణ కొరియా, జపాన్ మొదలైన) వాటి వరకు అన్నీ దృఢమైన జ్ఞానసమాజాలే; అవి విజ్ఞాన శాస్త్ర రంగంలో, అలాగే కళలు, భాష, సాంస్కృతిక రంగాల్లో అద్భుతమైన, మౌలికమైన నూతన జ్ఞానాన్ని సృష్టించడం ద్వారా మేధోపరమైన, భౌతికపరమైన సంపదను కూడబెట్టుకున్నాయి. తద్వారా తమ సొంత నాగరికతలనే కాకుండా ప్రపంచమంతటా వున్న అనేక నాగరికతలను కూడా అభివృద్ధిచేశాయి.

17.2. వర్తమాన ప్రపంచంలో శరవేగంగా మార్పులు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో పరిశోధనకు ఒక బలమైన పర్యావరణ వ్యవస్థ అవసరం గతంలో కంటే ఎక్కువగా వుంది. ఉదాహరణకి వాతావరణ మార్పు, జనాభా డైనమిక్స్, యాజమాన్యం, బయోటెక్నాలజీ, విస్తరిస్తున్న డిజిటల్ మార్కెట్ ప్లేస్, పెరుగుతున్న మెషిన్ లెర్నింగ్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ వంటివి. ఈ అసమాన విషయాల్లో భారతదేశం నాయకత్వ స్థానంలో వుండాలంటే తన అద్భుతమైన

ప్రతిభా సామర్థ్యాలను పునరుద్ధరించుకుని, రానున్న సంవత్సరాలలో, దశాబ్దాలలో తన పరిశోధనా శక్తియుక్తులను, వివిధ విషయాలలో తన ఉత్పాదకతలను గణనీయంగా పెంచుకోవాల్సిన ఆవశ్యకత వుంది. ఇవాళ ఒక దేశ ఆర్థిక, మేధోపర, సామాజిక, పర్యావరణ, సాంకేతిక ఆరోగ్యపరమైన అభివృద్ధిలో గతంలో కంటే ఎక్కువగా పరిశోధనకు ప్రాధాన్యత పెరిగింది.

17.3. పరిశోధనకు ఇంత ప్రాముఖ్యత వున్నప్పటికీ భారతదేశంలో పరిశోధన, నూతన ఆవిష్కరణల మీద పెడుతున్న పెట్టుపాఠశాల తన స్థూల దేశీయోత్పత్తిలో (జిడిపిలో) కేవలం 0.69 శాతమే. ఇది అమెరికాలో 2.8 శాతంగా, ఇజ్రాయెల్‌లో 4.3 శాతంగా, దక్షిణ కొరియాలో 4.2 శాతంగా వుంది.

17.4. ఇవాళ భారతదేశం పరిష్కరించుకోవాల్సిన సమస్యలు- తన ప్రజలందరికీ పరిశుద్ధమైన తాగు నీరు, పారిశుధ్యం, నాణ్యమైన విద్య, ఆరోగ్య సౌకర్యాలు, మెరుగైన రవాణా సౌకర్యాలు, నాణ్యమైన గాలి, విద్యుత్తు, మౌలిక సదుపాయాలు అందించడం; ఇందుకు గాను అగ్రశ్రేణి సైన్స్ అండ్ టెక్నాలజీపరమైన విధానాలను, పరిష్కార మార్గాలను అమలు చేయాల్సిన అవసరంతో పాటు సామాజిక శాస్త్రాలని, మానవీయ శాస్త్రాలు ని, భారతదేశ వివిధ సామాజిక సాంస్కృతిక పర్యావరణ స్థితిగతులను అర్థంచేసుకోవాల్సిన అవసరం వుంది. ఈ సవాళ్లను ఎదుర్కొని పరిష్కరించాలంటే భారతదేశంలోని అనేక క్షేత్రాలలో తప్పనిసరిగా అత్యంత నాణ్యమైన అంతర్ శాస్త్రవిషయ (ఇంటర్ డిసిప్లినరీ) పరిశోధనలు జరగాల్సిన అవసరం వుంది; వాటిని సులభంగా దిగుమతి చేసుకోలేము. ఒక దేశానికి తన సొంత పరిశోధనలను తను చేసుకోగల సత్తా వున్నప్పుడే తత్సంబంధ పరిశోధనను విదేశాల నుంచి మరింత సులువుగా దిగుమతి చేసుకోడానికి, అనుసరించడానికి వీలవుతుంది.

17.5 అంతేకాకుండా, సామాజిక సమస్యల పరిష్కారాల్లో వాటి విలువకు తోడుగా, ఏదేశపు గుర్తింపు, ప్రగతి, ఆధ్యాత్మిక/మేధోపర సంతృప్తి, సృజనాత్మకత అయినా సరే దాని చరిత్ర, కళలు, భాష, సంస్కృతి ద్వారా లభిస్తుంది. అందువల్ల విజ్ఞాన శాస్త్రాలలో, సామాజిక శాస్త్రాలలో ఆవిష్కరణలతోపాటు ఆర్ట్ (కళలు), మానవీయ శాస్త్రాలు (మానవీయ శాస్త్రాలు) లలో కూడా పరిశోధనలు జరగడం ఒక దేశ అభివృద్ధికి, జ్ఞాన స్వభావానికి చాలా ముఖ్యం.

17.6 భారతీయ విద్యా సంస్థల్లో ముఖ్యంగా ఉన్నత విద్యలో పరిశోధన, ఆవిష్కరణలు చాలా కీలక మైనవి. చరిత్ర అంతటా ప్రపంచంలోని ఉత్తమ విశ్వవిద్యాలయాల అనుభవాలు ఏం చెబుతున్నాయంటే ఉన్నత విద్యా స్థాయిలో ఉత్తమ బోధన, అభ్యాస ప్రక్రియలు- బలమైన పరిశోధనా సంస్కృతి, జ్ఞానం, సృజనాత్మకత వున్న వాతావరణంలోనే ఇవి సాధ్యమవుతాయి. అయితే ప్రపంచంలో ఉత్తమ పరిశోధనలు బహుశాస్త్ర విషయ విశ్వవిద్యాలయాల్లో చోటుచేసుకున్నాయి.

17.7 భారతదేశానికి సామాజిక శాస్త్రం, గణిత శాస్త్రం మొదలుకుని కళలు, సాహిత్యం వరకు, ధ్వనిశాస్త్రం భాషల వరకు, వైద్యం, వ్యవసాయం వరకు, అనేక విషయాల్లో పరిశోధనకు, జ్ఞానసృష్టికి సంబంధించిన సుదీర్ఘ చారిత్రక సంప్రదాయం వుంది. ప్రపంచంలో మూడు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా, సుసంపన్నమైన జ్ఞాన భూమిగా వున్న భారతదేశం 21వ శతాబ్దిలో పరిశోధన, ఆవిష్కరణ రంగాలలో అగ్రగామిగా వుండాలంటే ఆ సంప్రదాయాన్ని మరింత బలోపేతం చేసుకోవాల్సిన అవసరం వుంది.

17.8 అందువల్ల భారతదేశంలోని పరిశోధన నాణ్యతను, పరిమాణాన్ని మార్చేందుకు ఒక సమగ్రమైన పద్ధతిని అనుసరించాలని ఈ విధానం ఆశిస్తోంది. ఇందులో శాస్త్రీయ పద్ధతికి, తార్కిక ఆలోచనకు ప్రాధాన్యతనిస్తూ పాఠశాల విద్యలో మరింత ఆటలు - కనుక్కోవడం ఆధారిత (ప్లే అండ్ డిస్కవరీ బేస్డ్) అభ్యాస శైలి వుండేలా నిర్దిష్టమైన మార్పులు కూడా వుంటాయి. విద్యార్థుల ఆసక్తులను, ప్రతిభలను గుర్తించేందుకు పాఠశాలల్లో కెరీర్ కౌన్సెలింగ్;

విశ్వవిద్యాలయాల్లో పరిశోధనను పెంపొందించడం, అన్ని ఉన్నత విద్యా సంస్థల మల్టీడిసిప్లినరీ (బహుశాస్త్ర విషయ) స్వభావం, సమగ్రవిద్యపై ప్రత్యేక దృష్టి, అండర్ గ్రాడ్యుయేట్ పాఠ్య ప్రణాళికలో పరిశోధన, ఉద్యోగుల శిక్షణ(ఇంటర్న్ షిప్)లను చేర్చడం, పరిశోధనకు తగిన శక్తినిచ్చే ఉపాధ్యాయవర్గ ఉద్యోగ యాజమాన్య విధానాలు, పాలన, పరిశోధన, ఆవిష్కరణ వాతావరణాన్ని ప్రోత్సహించే నియంత్రణ మార్పులు వుంటాయి. భారతదేశంలో పరిశోధనా మైండ్‌సెట్‌ని (ఆలోచనా విధానాన్ని) పెంపొందించేందుకు ఈ అంశాలన్నీ కీలకమైనవి.

17.9. ఈ విభిన్న అంశాలపై ఒక సమన్విత పద్ధతిలో నిర్మాణం సాగించేందుకు తద్వారా దేశంలో పరిశోధన నిజమైన ఎదుగుదలను, నాణ్యతను సాధించేందుకు గాను ఈ విధానం 'నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ (ఎన్ఆర్ఎఫ్)'ను ఏర్పాటు చేయాలని భావిస్తోంది. ఎన్ఆర్ఎఫ్ లక్ష్యం మన విశ్వవిద్యాలయాల్లో పరిశోధనా సంస్కృతి వర్ధిల్లేట్టు చేయడం. ఎన్ఆర్ఎఫ్ ప్రత్యేకించి విశ్వసనీయమైన ప్రతిభ ఆధారిత (మెరిట్ బేస్డ్) అదేసమయంలో సమానమైన సహచరుల ఆధారిత (ఈక్విటబుల్ పీర్ బేస్డ్) పరిశోధనా నిధిని రూపొందిస్తుంది; విశిష్ట పరిశోధనలకు తగిన గుర్తింపును, ప్రోత్సాహకాలను అందించడం ద్వారా దేశంలో పరిశోధనా సంస్కృతి అభివృద్ధికి సహాయం చేస్తుంది; ప్రస్తుతం పరిశోధనా సామర్థ్యం పరిమితంగా వున్న రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో, ప్రభుత్వ విద్యాసంస్థల్లో పరిశోధనకు శ్రీకారం చుట్టి, పెంచి పోషించేందుకు పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటుంది. అన్ని డిసిప్లిన్‌లలో ఎన్ఆర్ఎఫ్ పరిశోధనకు కాంపిటిటివ్‌గా నిధులను అందిస్తుంది. విజయవంతమైన పరిశోధన గుర్తించబడుతుంది, ప్రభుత్వ సంస్థలతో, పరిశ్రమలతో, ప్రైవేటు/దాతృత్వ సంస్థలతో సన్నిహిత అవగాహన ద్వారా వీటిని అమలుచేయడం జరుగుతుంది.

17.10. ప్రస్తుతం పరిశోధనలకు కొంతమేరకు నిధులను సమకూరుస్తున్న సంస్థలు- డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (డిఎస్‌టి), డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఆటమిక్ ఎనర్జీ (డిఎఇ), డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ (డిబిటి), ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ (ఐసిఎఆర్), ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసిఎంఆర్), ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ హిస్టారికల్ రీసెర్చ్ (ఐసిహెచ్ఆర్), యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) అలాగే వివిధ ప్రైవేటు, దాతృత్వ సంస్థలు ఎప్పటిలాగే తమ ప్రాధాన్యతలు, అవసరాలను బట్టి స్వతంత్రంగా పరిశోధనలకు నిధులను సమకూర్చవచ్చు. అయితే, నిధులిచ్చే ఇతర సంస్థలతో ఎన్ఆర్ఎఫ్ జాగ్రత్తగా సమన్వయం చేస్తుంది; సైన్స్, ఇంజనీరింగ్ తదితర అకాడమీలతో సమిష్టి ప్రయోజనకరమైన, నకలు (డుప్లికేషన్)కు వీలులేని రీతిలో కలసిపనిచేస్తుంది. ఎన్ఆర్ఎఫ్ ప్రభుత్వం ఏర్పాటు చేసే ఒక 'రొటేటింగ్ బోర్డ్ ఆఫ్ గవర్నర్ల ద్వారా స్వతంత్ర పద్ధతిలో పనిచేస్తుంది. ఆ బోర్డులో ఆయా క్షేత్రాలలో నిష్ణాతులైన పరిశోధకులు, ఆవిష్కర్తలు వుంటారు.

17.11. ఎన్ఆర్ఎఫ్ ప్రాథమిక కార్యకలాపాలు ఇలా వుంటాయి:

(ఎ) అన్ని రకాల విభిన్నమైన విషయాలలో పోటీతత్వంతో, సహచరులు సమీక్షించిన గ్రాంట్ ప్రతిపాదనలకు నిధులు సమకూర్చడం.

(బి) విద్యా సంస్థల్లో ముఖ్యంగా ప్రస్తుతం పరిశోధన ప్రారంభ దశలో వున్న విశ్వవిద్యాలయాల్లో, కళాశాలల్లో మార్గదర్శకత్వం వహిస్తూ పరిశోధనను మొదలుపెట్టడం, పెంపొందించడం, సౌకర్యాలు కల్పించడం.

(సి) పరిశోధకులకూ, సంబంధిత ప్రభుత్వ శాఖలకూ, పరిశ్రమకూ మధ్య ఒక అనుసంధానకర్తగా వ్యవహరించడం, తద్వారా పరిశోధన విద్యావేత్తలకు, విధాన రూపకర్తలకు తాజా పరిశోధనా పరిణామాల గురించి ఎప్పటికప్పుడు వివరించడం. పాలసీలో మరియు/లేదా అమలులో గణనీయమైన పురోగతికి వీలు కల్పించడం.

(డి) విశిష్ట పరిశోధనను, ప్రగతిని గుర్తించడం.

## 18. ఉన్నత విద్య క్రమబద్ధీకరణ వ్యవస్థను మార్చడం

18.1. ఉన్నత విద్య నియంత్రణ దశాబ్దాలుగా చాలా మొరటుగా వుంటూ వస్తోంది; ఎంతో ఎక్కువ ప్రయత్నాలను చేసినా చాలా తక్కువగా క్రమబద్ధీకరించడం జరిగింది. యాంత్రికమైన, నిరుత్సాహపూరితమైన స్వభావం వల్ల క్రమబద్ధీకరణ వ్యవస్థ (రెగ్యులేటరీ సిస్టమ్) అత్యంత ప్రాథమిక సమస్యలలో కూరుకుపోయివుంది. ఉదాహరణకు కొద్ది విభాగాల దగ్గర ఎక్కువ అధికారాలు కేంద్రీకృతం కావడం. ఆ విభాగాల మధ్య పరస్పర వైరుధ్యాల కారణంగా జవాబుదారీతనం  కొరవడింది. ఉన్నత విద్యా రంగాన్ని పునరుత్తేజపరిచేందుకు, అభివృద్ధిపరిచేందుకు గాను క్రమబద్ధీకరణ వ్యవస్థను పూర్తిగా మరమ్మత్తు చేయాల్సిన అవసరం వుంది.

18.2. పైన పేర్కొన్న సమస్యలను పరిష్కరించేందుకు గాను ఉన్నత విద్య క్రమబద్ధీకరణ వ్యవస్థకు సంబంధించిన అధికారిక గుర్తింపు (అక్రెడిటిటేషన్), నిధులు, విద్యయిక  ప్రమాణాల నిర్ధారణ వంటి విభిన్న పనులను ప్రత్యేక, స్వతంత్ర, సాధికార విభాగాలు చేయాలి. ఈ వ్యవస్థలో 'చెక్స్ అండ్ బాలెన్సెస్' (తనిఖీలు, నిలువలు) ఏర్పాటు చేసేందుకు, సంఘర్షణలను తగ్గించేందుకు, అధికార కేంద్రీకరణ తొలగించేందుకు ఇది అవసరమని భావించబడుతోంది. ఈ నాలుగు అత్యవసర పనులను నిర్వహిస్తున్న నాలుగు సంస్థాగత నిర్మాణాలు వాటిని స్వతంత్రంగానే అయినా అదే సమయంలో ఉమ్మడి లక్ష్యాలతో కలసి నిర్వహించాలి. ఈ నాలుగు నిర్మాణాలను భారత ఉన్నత విద్యా కమిషన్ (హెచ్ఇసిఐ) అనే గొడుగు కింద స్వతంత్రంగా పనిచేసేలా ఏర్పాటు చేయడం జరుగుతుంది.

18.3. భారత ఉన్నత విద్యా కమిషన్ (హెచ్ఇసిఐ)లో మొదటి విభాగం నేషనల్ హయ్యర్ ఎడ్యుకేషన్ రెగ్యులేటరీ కౌన్సిల్ (ఎన్‌హెచ్ఇఆర్‌సి). ఇది వైద్య, న్యాయ విద్యను మినహాయించి, ఉపాధ్యాయ విద్యతో సహా ఉన్నత విద్యా రంగానికి  ఒక సింగిల్ పాయింట్ రెగ్యులేటర్‌లా పనిచేస్తుంది. తద్వారా ప్రస్తుతం వున్న బహుశాస్త్ర రెగ్యులేటరీ సంస్థల వల్ల ఏర్పడుతున్న నకలు(డుప్లికేషన్)ను అస్తవ్యస్తతను నివారిస్తుంది. ఈ సింగిల్ పాయింట్ రెగ్యులేషన్ అమలుకుగాను ప్రసుతం వున్న చట్టాలను వివిధ రెగ్యులేటరీ బాడీలను పునర్వ్యవస్థీకరించాల్సిన, రద్దుచేయాల్సిన అవసరం వుంటుంది. నేషనల్ హయ్యర్ ఎడ్యుకేషన్ రెగ్యులేటరీ కౌన్సిల్ (ఎన్‌హెచ్ఇఆర్‌సి) 'లైట్ బట్ టైట్' పద్ధతిలో సౌకర్యవంతమైన రీతిలో క్రబద్ధీకరించేందుకు అంటే కొన్ని ముఖ్యమైన విషయాలను ప్రత్యేకించి ఆర్థిక నిజాయితీ, సుపరిపాలన, ఆన్‌లైన్-ఆఫ్‌లైన్‌లలో పూర్తిగా అన్ని ఆస్తులను స్వచ్ఛందంగా వెల్లడించడం, తనిఖీలు (ఆడిట్లు), పద్ధతులు, మౌలిక సదుపాయాలు, సిబ్బంది, కోర్సులు, విద్య ఫలితాలు మొదలైన వాటిని చాలా సమర్థవంతంగా క్రమబద్ధీకరించడం జరుగుతుంది. ఈ అన్ని విద్యా సంస్థలు ఎన్‌హెచ్ఇఆర్‌సి నిర్వహించే పబ్లిక్ వెబ్‌సైట్లలో, సంస్థల వెబ్‌సైట్లలో అందుబాటులో వుంచబడతాయి. దీనిపై వాటాదారుల నుంచి, ఇతరుల నుంచి ఏవైనా ఫిర్యాదులు, అభ్యర్థనలు వస్తే ఎన్‌హెచ్ఇఆర్‌సి తుది నిర్ణయం తీసుకుంటుంది. నిర్ణీత కాలవ్యవధితో, ప్రతి ఉన్నత విద్యా సంస్థలో రాండమ్‌గా ఎంపిక చేసిన విద్యార్థుల నుంచి, వికలాంగ విద్యార్థులతో సహా ఫీడ్ బాక్‌ను ఆన్‌లైన్‌లో తీసుకోవడం జరుగుతుంది.

18.4. ఇలాంటి రెగ్యులేషన్‌ను అమలులోకి తెచ్చే ప్రాథమిక యంత్రాంగాన్ని గుర్తించడం జరుగుతుంది. భారత ఉన్నత విద్యా కమిషన్ (హెచ్ఇసిఐ)లో రెండవ విభాగం ది నేషనల్ అక్రిడిటేషన్ కౌన్సిల్ (ఎన్ఎసి) గా వ్యవహరించబడే అధికారిక గుర్తింపు వ్యవస్థ (మెటా-అక్రెడిటింగ్ బాడీ) దీనినే నేషనల్ అక్రెడిటేషన్ కౌన్సిల్ (ఎన్ఎసి) అంటారు. సంస్థల గుర్తింపు అనేది ముఖ్యంగా ప్రాథమిక నియమాలపై, బహిరంగ స్వీయ వెల్లడి (సెల్ఫ్ డిస్‌క్లోజర్), సుపరిపాలన, ఫలితాలు మొదలైన వాటిమీద ఆధారపడి వుంటుంది. దీనిని ఎన్ఎసి ఆధ్వర్యం, పర్యవేక్షణ కింద గుర్తింపునిచ్చే సంస్థల ఒక స్వతంత్ర సమూహం నిర్వహిస్తుంది. సాధికారికంగా ఈ బాధ్యతను నిర్వహించేందుకు సముచిత సంఖ్యలో ఎన్ఎసి వివిధ సంస్థలకు గుర్తింపు నిస్తుంది. ఈవిధంగా స్వల్పకాలంలోనే శ్రేణిపరమైన అధికారిక గుర్తింపు (గ్రేడెడ్

అక్రెడిటేషన్)ను ఇచ్చే పటిష్టమైన వ్యవస్థ రూపొందుతుంది. అది అన్ని ఉన్నత విద్యా సంస్థలు నాణ్యత, స్వయం పాలన, స్వయంప్రతిపత్తి విషయాల్లో సాధించాల్సిన నిర్దిష్ట బెంచ్‌మార్క్ లను (గీటు రాళ్ళను) నిర్ణయిస్తుంది. అప్పుడు అన్ని ఉన్నత విద్యా సంస్థలు తమ ఇన్‌స్టిట్యూషన్ డెవలప్‌మెంట్ ప్లాన్స్ (ఐడిపి) (సంస్థాగత అభివృద్ధి ప్రణాళికలు)ద్వారా గుర్తింపులను, ఉన్నత స్థాయిని రానున్న 15 సంవత్సరాలలో సాధించి స్వతంత్రంగా డిగ్రీ ప్రదానం చేసే సంస్థలుగా/క్లస్టర్లుగా మారడాన్ని లక్ష్యంగా చేసుకుంటాయి. దీర్ఘకాలంలో ఈ అధికారిక గుర్తింపు అనేది ప్రపంచ వ్యాప్తంగా అనుసరిస్తున్నట్టు 'బైనరీ ప్రాక్టీస్' (ద్విభాగ అభ్యాసం)గా అవుతుంది.

18.5. భారత ఉన్నత విద్యా కమిషన్ (హెచ్ఇసిఐ)లో మూడవ విభాగం హయ్యర్ ఎడ్యుకేషన్ గ్రాంట్స్ కౌన్సిల్ (హెచ్ఇజిసి). ఇది ఉన్నత విద్యా సంస్థలకు పారదర్శక ప్రమాణాల ఆధారంగా, ఆ సంస్థలు రూపొందించుకున్న ఇన్‌స్టిట్యూషనల్ డెవలప్‌మెంట్ ప్లాన్స్ (ఐడిపి)లు, వాటి సాధనలో అవి సాధించిన ప్రగతి ఆధారంగా నిధులను సమకూర్చడం వంటి పనులు నిర్వహిస్తుంది. ఉన్నత విద్యా సంస్థల్లో కొత్తగా దృష్టి పెట్టాల్సిన వాటిని ప్రారంభించేందుకు ఆయా విద్యా విషయాలలో, క్షేత్రాలో నాణ్యతా కార్యక్రమాన్ని విస్తరించేందుకు ఉపకారవేతనాలు, అభివృద్ధి నిధులు అందజేసే బాధ్యతను ఈ హెచ్ఇజిసి కి అప్పగించడం జరుగుతుంది.

18.6. భారత ఉన్నత విద్యా కమిషన్ (హెచ్ఇసిఐ)లో నాలుగవ విభాగం జనరల్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ (జిఇసి). ఇది ఉన్నత విద్యా కార్యక్రమాల అపేక్షిత అభ్యాస ఫలితాలను నిర్దేశిస్తుంది, వాటిని 'గ్రాడ్యుయేట్ ట్రిబ్యూట్స్' అని కూడా అంటారు. ఈ జిఇసి వృత్తి విద్యను, ఉన్నత విద్యను సమీకృతం చేసేపనిని సులభతరం చేసేందుకు ఒక నేషనల్ హయ్యర్ ఎడ్యుకేషన్ క్వాలిఫికేషన్ ఫ్రేమ్‌వర్క్ (ఎన్‌హెచ్ఇక్యుఎఫ్)ను రూపొందిస్తుంది. ఇది వృత్తి విద్యను ఉన్నత విద్యలో చేర్చే పనిని సులభతరం చేసేందుకు నేషనల్ స్కిల్స్ క్వాలిఫికేషన్ ఫ్రేమ్‌వర్క్ (ఎన్ఎస్‌క్యుఎఫ్)తో కలసి పనిచేస్తుంది. డిగ్రీ /డిప్లొమా/సర్టిఫికేట్‌కు కావలసిన ఉన్నత విద్యార్హతలను, ఆ అభ్యాస ఫలితాల ప్రకారం ఎన్‌హెచ్ఇక్యుఎఫ్ వివరిస్తుంది. అంతేకాకుండా జిఇసి క్రెడిట్ ట్రాన్స్ ఫర్, ఈక్వివలెన్స్ వంటి సమస్యల కోసం సులభతరమైన నిబంధనలను ఎన్‌హెచ్ఇక్యుఎఫ్ ద్వారా రూపొందిస్తుంది. 21వ శతాబ్దపు నైపుణ్యాలతో పరిపూర్ణ విద్యార్థులను తయారు చేసే లక్ష్యంతో తమ విద్యా కార్యక్రమాల సమయంలో విద్యార్థులు తప్పనిసరిగా సమకూర్చుకోవాల్సిన నిర్దిష్ట నైపుణ్యాలను జిఇసి విధిగా గుర్తిస్తుంది.

18.7. ఇండియన్ కౌన్సిల్ ఫర్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఐసిఎఆర్), వెటరినరీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (విసిఐ), నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ (ఎన్‌సిటిఇ), కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ (సిఒఎ), నేషనల్ కౌన్సిల్ ఫర్ వొకేషనల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రెనింగ్ (ఎన్‌సివిఇటి) మొదలైన ప్రొఫెషనల్ కౌన్సిళ్లను ప్రొఫెషనల్ స్టాండర్డ్ సెట్టింగ్ బాడీస్ (పిఎస్ఎస్‌బి)గా వ్యవహరిస్తారు. ఉన్నత విద్యా వ్యవస్థలో అవి కీలక పాత్రను పోషిస్తాయి; వాటిని జనరల్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ (జిఇసి) లో సభ్యులుగా ఆహ్వానించడం జరుగుతుంది.ఈ సంస్థలు పిఎస్ఎస్‌బిలుగా పునర్వ్యవస్థీకరించబడ్డ తర్వాత జనరల్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ సభ్యులుగా పాఠ్యప్రణాళికను రూపొందించడం, విద్యయిక ప్రమాణాలను నిర్ణయించడం, బోధన-పరిశోధనల మధ్య సమన్వయం చేయడం, పరిశోధన మరియు వాటి డొమైన్/డిసిప్లిన్‌లు పొడిగించడం వంటి పనులను కొనసాగిస్తాయి. సాధారణ విద్య సలహా మండలి (జనరల్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ ) సభ్యులుగా అవి పాఠ్యప్రణాళికా రూపురేఖ నిర్ధారణకు సహాయపడతాయి. జిఇసి పరిధిలోనే ఉన్నత విద్యా సంస్థలు తమ సొంత పాఠ్యప్రణాళికను రూపొందించుకోవచ్చు. ఈవిధంగా పిఎస్ఎస్‌బిలకు క్రమబద్ధీకరణ పాత్ర ఏమీ లేకపోయినా నిర్దిష్ట అభ్యాస క్షేత్రాలలో, ఆచరణలో ప్రమాణాలను లేదా ఆశించే అంశాలను కూడా నిర్ణయించగలుగుతాయి. అన్ని ఉన్నత విద్యా సంస్థలు ఇతర అంశాలతో పాటు ఈ ప్రమాణాలకు తమ విద్యా కార్యక్రమాలలో ఎలా పతిస్పందించాలో నిర్ణయిస్తాయి. అవసరమైతే ఈ ప్రమాణాలను నిర్ధారించే సంస్థల లేదా పిఎస్ఎస్‌బిల సహాయాన్ని కూడా పొందగలుగుతాయి.

18.8. ఇలాంటి నిర్మాణ వ్యవస్థ విభిన్న పాత్రల మధ్య ప్రయోజనాలపరమైన సంఘర్షణలను నిర్మూలిస్తూ క్రియాత్మక విభజన (ఫంక్షనల్ సెపరేషన్) సూత్రాన్ని నిర్ధారిస్తుంది. అలాగే కొన్ని కీలకమైన అత్యవసర విషయాలకు తగిన ప్రాధాన్యతనిస్తూ ఉన్నత విద్యా సంస్థలకు సాధికారత కల్పించడం మీద కూడా దృష్టిపెడుతుంది. ఉన్నత విద్యా సంస్థలకు బాధ్యత, జవాబుదారీతనం విధిగా వుంటాయి.

18.9. ఇలాంటి మార్పు రావాలంటే ప్రస్తుత వ్యవస్థలు, సంస్థలు తమను తాము పునర్వ్యవస్థీకరించుకోవాల్సిన, వివిధ పరిణామక్రమాలతో ముందుకు వెళ్లాల్సిన అవసరం వుంది. పనులను విభజించడం అంటే భారత ఉన్నత విద్యా మిషన్ (హెచ్‌సిఇఐ)లోని ప్రతి విభాగం ఒక ఒంటరిగా నిర్వహించే పాత్రను చేపట్టాలి, అది సంబంధించినదిగా, అర్థవంతమైనదిగా, కొత్త రెగ్యులేటరీ వ్యవస్థలో ముఖ్యమైనదిగా వుండాలి.

18.10. నియంత్రణ కోసం అన్ని స్వతంత్ర విభాగాల పనితీరు నియంత్రణకు సంబంధించి (ఎన్‌హెచ్‌ఇఆర్‌సి), అధికారిక గుర్తింపు (అక్రిడిటేషన్)కు (ఎన్‌ఎసి), నిధు (ఫండింగ్) లకు (హెచ్‌ఇజిసి), విద్యయిక ప్రమాణాల నిర్ధారణకు (అకడమిక్ స్టాండర్డ్ సెట్టింగ్) కు (జిఇసి), వీటిపై స్వయంప్రతిపత్తి గొడుగులా స్వయంగా భారత ఉన్నత విద్యా కమిషన్ (హెచ్‌ఇసిఐ) పారదర్శక బహిరంగ వెల్లడిపై ఆధారపడి, పనిలో పారదర్శకత, సామర్థ్యం కోసం, మానవ ఇంటర్‌ఫేస్‌ని తగ్గించడంకోసం టెక్నాలజీని విస్తృతంగా వినియోగిస్తాయి. దీని వెనక వున్న ఉద్దేశం ఒక గుర్తించడానికి వీలు లేని పారదర్శక నియంత్రణా విధానం ద్వారా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించగలగడం. ఉన్నత విద్యా సంస్థలు ప్రాథమిక కనీస నిబంధనలకు, ప్రమాణాలకు కట్టుపాఠశాల వుండేట్టు చేసేందుకు చట్టబద్ధ సమాచారాన్ని తప్పుగా ప్రకటించినప్పుడు జరిమానాలతో సహా కఠినమైన చర్యలు కచ్చితంగా తీసుకోవడం జరుగుతుంది. హెచ్‌ఇసిఐ స్వయంగా తన నాలుగు విభాగాల మధ్య తలెత్తే వివాదాలను పరిష్కరిస్తుంది. హెచ్‌ఇసిఐ లోని ప్రతి విభాగం స్వతంత్రంగా వ్యవహరించే విభాగమే. అందులో సమగ్రత, నిబద్ధత, ప్రజా సేవలో వ్యక్తమైన గత విజయాల పట్టిక (ట్రాక్‌రికార్డ్) కలిగివున్న, ఆయా విషయాల్లో అత్యంత నిపుణులైన వ్యక్తులుంటారు. స్వయంగా హెచ్‌ఇసిఐ కూడా ఒక స్వతంత్ర బాడీ. అందులో ఉన్నత విద్యలో అత్యంత నిష్ణాతులైన వాళ్లుంటారు. ఉన్నత విద్యా కమిషన్ (హెచ్‌సిఐ) పరిధిలో తీర్పులతో సహా తన విధులను సజావుగా నిర్వహించేందుకు తగిన యంత్రాంగాలను ఏర్పాటు చేయడం జరుగుతుంది.

18.11. ఈ నియంత్రణా వ్యవస్థ ద్వారా నూతన నాణ్యమైన ఉన్నత విద్యా సంస్థలను స్థాపించడం ఎంతో సులభమవుతుంది. అంతేకాకుండా అవి గొప్ప సమర్థతను కలిగివుండేలా, దీర్ఘకాలం నిలదొక్కుకునేలా, ప్రజాసేవా స్ఫూర్తితో పనిచేసేలా, తగిన ఆర్థిక మద్దతుతో నెలకొల్పబడతాయి. అసాధారణరీతిలో గొప్పగా పనిచేసే ఉన్నత విద్యా సంస్థలు తమ సంస్థల విస్తరణకు, తద్వారా పెద్ద సంఖ్యలో విద్యార్థులను, ఉపాధ్యాయ వర్గాన్ని, అలాగే వివిధ డిసిప్లిన్లను, కార్యక్రమాలను కలిగి వుండేందుకు గాను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వాటికి సహాయం చేస్తాయి.

## విద్య వాణిజ్యీకరణను నిర్మూలించడం

18.12. తనిఖీలు, చర్యలతో కూడిన బహుశాస్త్ర యంత్రాంగాల ఏర్పాటు ఉన్నత విద్యా వాణిజ్యీకరణను ఎదుర్కొని అడ్డుకట్టవేస్తుంది. ఈ నియంత్రణా వ్యవస్థకు ఇదే అత్యంత ప్రాధాన్యతాంశంగా వుంటుంది. అన్ని విద్యా సంస్థలు వున్నది లాభం కోసం కాదు అన్న గుర్తింపు కోసం ఒకరకమైన తనిఖీ (ఆడిట్), బహిరంగ వెల్లడి తాలూకు ప్రమాణాలను పాటిస్తాయి. మిగులు వంటివి ఏమైనా వుంటే వాటిని తిరిగి విద్యారంగంలోనే వెచ్చించడం జరుగుతుంది. ఆర్థిక లావాదేవీలనన్నింటినీ పారదర్శకంగా బహిరంగంగా ప్రకటించడం, అలాగే సాధారణ ప్రజలనుంచి వచ్చే ఫిర్యాదులు, సూచనలను స్వీకరించేందుకు యంత్రాంగాలను కలిగివుండటం జరుగుతుంది. ఎన్‌ఎసి ద్వారా అభివృద్ధిపరచబడ్డ అక్రెడిటేషన్ విధానం ఈ వ్యవస్థలకు ఒక సానుకూల తనిఖీని ఏర్పాటు చేస్తుంది; అలాగే ఎన్‌హెచ్‌ఇఆర్‌సి తన నియంత్రణా లక్ష్యంలో దీనినొక కీలక అంశంగా పరిగణనలోకి తీసుకుటుంటుంది.

18.13. ఈ నియంత్రణా వ్యవస్థలో ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత విద్యా సంస్థలన్నీ సమానంగా పరిగణించబడతాయి. విద్యారంగంలో ప్రైవేటు, దాతృత్వ ప్రయత్నాలను ఈ నియంత్రణా వ్యవస్థ ప్రోత్సహిస్తుంది. ప్రైవేటు ఉన్నత విద్యా సంస్థల ఏర్పాటుకు సంబంధించిన అన్ని శాసన చట్టాలకు ఒకేరకమైన జాతీయ మార్గదర్శకాలు వుంటాయి. ఈ సాధారణ కనీస మార్గదర్శకాలు అలాటి చట్టాలు ప్రైవేటు ఉన్నత విద్యా సంస్థల ఏర్పాటుకు వీలు కల్పిస్తాయి. తద్వారా ప్రైవేటు, ప్రభుత్వ ఉన్నత విద్యా సంస్థలన్నింటికీ ఒకేరకమైన ప్రమాణాలను వర్తింపజేస్తాయి. ఈ సాధారణ మార్గదర్శకాలు సుపరిపాలన, ఆర్థిక స్థిరత, భద్రత, విద్యాపర ఫలితాలు, బహిరంగ వెల్లడిలో పారదర్శకత వంటి అంశాలనన్నింటినీ కలుపుకుని వుంటాయి.

18.14 దాతృత్వ, ప్రజాసేవా దృక్పథం వున్న ప్రైవేటు ఉన్నత విద్యా సంస్థలను ప్రగతిశీలపద్ధతిలో ఫీజులను నిర్ధారించే శాసనం ద్వారా ప్రోత్సహించడం జరుగుతుంది. వివిధ రకాల విద్యా సంస్థలకు వాటి అక్రెడిటేషన్ ఆధారంగా గరిష్ట పరిమితలో ఫీజులను నిర్ధారించేందుకు పారదర్శక యంత్రాంగాలు ఏర్పాటుచేయబడతాయి, తత్ఫలితంగా ఆయా సంస్థల మీద ప్రతికూల ప్రభావాలు పడకుండా అవుతుంది. దీనివల్ల నియంత్రణా యంత్రాంగంలో నిర్ధారించిన నియమ నిబంధనల పరిధిలోనే అయినా ప్రైవేటు ఉన్నత విద్యా సంస్థలకు తమ కార్యక్రమాల ఫీజులను తామే స్వతంత్రంగా నిర్ణయించుకునే అధికారం లభిస్తుంది. ప్రైవేటు ఉన్నత విద్యా సంస్థలు తమ విద్యార్థులకు గణనీయ సంఖ్యలో ఉచిత చదువులు, ఉపకారవేతనాలు  ఇచ్చేవిధంగా ప్రోత్సహించడం జరుగుతుంది. ప్రైవేటు ఉన్నత విద్యా సంస్థల నిర్ణయాలు, ఫీజులు, ఛార్జీలు పారదర్శకంగా పూర్తిగా బహిరంగంగా ప్రకటించబడతాయి. ఏ విద్యార్థి నమోదు సమయంలోనైనా సరే పై ఫీజుల్లో/ఛార్జీల్లో ఎలాంటి పెరుగుదల వుండదు. ఫీజును నిర్ణయించే యంత్రాంగం ఉన్నత విద్యా సంస్థలు తమ సామాజిక బాధ్యతను నెరవేరుస్తున్న క్రమంలో సముచితంగా ఖర్చుల రికవరీని అనుమతించాల్సి వుంటుంది.

## 19. ఉన్నత విద్యా సంస్థలకోసం సమర్థవంతమైన పాలన, నాయకత్వం

19.1. సమర్థవంతమైన పాలన, నాయకత్వం ద్వారానే ఉన్నత విద్యా సంస్థల్లో అద్భుతమైన సంస్కృతి, కొత్త ఆలోచన (ఇన్నోవేషన్) సాధ్యమవుతుంది. భారతదేశంతో సహా దేశదేశాల్లో ప్రపంచ స్థాయి విద్యా సంస్థల్లో కనిపించే సర్వసాధారణ లక్షణం- శక్తివంతమైన స్వయంపాలన, ప్రతిభ ఆధారంగా సంస్థాగత నాయకుల నియామకాలు.

19.2 . తగిన శ్రేణిపరమైన అధికారిక గుర్తింపు, శ్రేష్ఠమైన స్వయంప్రతిపత్తి వ్యవస్థ ద్వారా 15 సంవత్సరాల కాలంలో దశలవారీగా భారతదేశంలోని అన్ని ఉన్నత విద్యా సంస్థలు నూతన ఆలోచనలను, సామర్థ్యాలను సమకూర్చుకునే స్వతంత్ర స్వయంపాలిత సంస్థలుగా మారాలని లక్ష్యంగా పెట్టుకుంటాయి. అన్ని ఉన్నత విద్యా సంస్థలు అత్యంత శ్రేష్ఠమైన నాయకత్వాన్ని కలిగివుండేందుకు, అద్భుతమైన సంస్థాగత సంస్కృతిని పెంపొందించేందుకు చర్యలు తీసుకుంటాయి. శ్రేణిపరమైన అధికారిక గుర్తింపు పొందిన తరువాత అలాంటి చర్యలు తీసుకునేందుకు సంస్థ ఒక బోర్డ్ ఆఫ్ గవర్నర్లను (బిఓజి) ఏర్పాటు చేస్తుంది. అందులో అత్యున్నత యోగ్యతలు, సమర్థత, అంకితభావం వున్న, రుజువైన సామర్థ్యాలు కలిగిన, సంస్థ పట్ల అచంచల నిబద్ధతాభావమున్న వ్యక్తులుంటారు. ఒక సంస్థ బిఓజీకి ఎలాంటి బయటి జోక్యాలు లేకుండా ఆ సంస్థను స్వేచ్ఛగా నడిపే, సంస్థ సర్వోన్నత అధికారితో పాటు అన్ని పోస్టుల నియామకాలను చేసే, పాలనకు సంబంధించిన అన్ని నిర్ణయాలు తీసుకునే అధికారం వుంటుంది. అంతకు ముందరి ఇతర చట్టాలలో విరుద్ధ అంశాలు వుంటే వాటిని మార్చి బీఓజీ ఏర్పాటుకు, నియామకం, పనితీరు విధానాలు, నియమ నిబంధనలు, బీఓజీ నిర్వహించే పాత్రలు, బాధ్యతలను చేర్చడం జరుగుతుంది. బోర్డు కొత్త సభ్యులను బోర్డు ద్వారా నియమించబడ్డ నిపుణుల కమిటీ గుర్తిస్తుంది. కొత్త సభ్యుల ఎన్నికను స్వయంగా బోర్డే నిర్వహిస్తుంది. సభ్యులను ఎన్నిక చేసేటప్పుడు ఈక్విటీ అంశాలను పరిగణనలోకి తీసుకుంటుంది. ఈ ప్రక్రియ సమయంలో అన్ని

ఉన్నత విద్యా సంస్థలకు ప్రోత్సాహకాలు, మద్దతు, మార్గదర్శకత్వంను అందించి 2035 నాటికి స్వయంప్రతిపత్తి కలిగిన సంస్థలుగా మారి అలాంటి సాధికారిక బీఓజీని కలిగివుండాలని ఆశించబడుతోంది.

19.3 . సంబంధిత రికార్డులనన్నింటినీ పారదర్శకంగా స్వయంగా వెల్లడించడం ద్వారా బీఓజీ తన వాటాదార్లకు బాధ్యతగా, జవాబుదారీగా వుంటుంది. నేషనల్ ఎడ్యుకేషన్ రెగ్యులేటరీ కౌన్సిల్ (ఎన్‌హెచ్‌ఇఆర్‌సి) ద్వారా హెచ్‌ఇసిఐ ఇచ్చిన చట్టబద్ధ రెగ్యులేటరీ మార్గదర్శకాలకు అనుగుణంగా వుండటం దాని బాధ్యత.

19.4 . సంక్లిష్ట పరిస్థితులను ఎదుర్కోగల సామర్థ్యాతోపాటు ఉన్నత విద్యా విద్యార్హతలు, పరిపాలనాపరమైన, నాయకత్వపరమైన శక్తి సామర్థ్యాలు వున్న వ్యక్తులనే అన్ని నాయకత్వ స్థానాల్లో, సంస్థ ఆధిపత్య స్థానాల్లో నియమించడం జరుగుతుంది. ఉన్నత విద్యా సంస్థల్లో నాయకత్వ స్థానాల్లో వున్నవారు రాజ్యాంగ విలువలపట్ల అచంచలమైన అనుబంధాన్ని, సంస్థ గురించిన పరిపూర్ణ అవగాహనని కలిగివుండాలి. అలాగే గాఢమైన సామాజిక నిబద్ధత, కలసికట్టుగా పనిచేయడంలో విశ్వాసం, బహు త్వం, విభిన్న వ్యక్తులతో కలసి పనిచేసే సామర్థ్యం, సానుకూల దృక్పథం వుండాలి. వీరి ఎంపికను బీఓజీయే కఠిన, నిష్పక్షపాత, ప్రతిభ, సమర్థత ఆధార ప్రక్రియద్వారా చేస్తుంది. ఇందుకు బీఓజీ ఒక ప్రావీణ్యతగల నిపుణుల సంఘం (ఇఇసి)ని నియమిస్తుంది. తగిన సంస్కృతి నెలకొనడంలో అభివృద్ధిచేయడంలో పదవీకాలంలో స్థిరత్వం అనేది కీలకపాత్రను పోషిస్తుంది, కాగా అదేసమయంలో నాయకత్వ వారసత్వాన్ని చాలా జాగ్రత్తగా ప్లాన్ చేయాల్సి వుంటుంది; ఎందుకంటే నాయకత్వ మార్పు వల్ల ఒక సంస్థలోని మంచి ప్రక్రియలు ఆగిపోకుండా చూడాలి; అందుకని నాయకత్వ స్థానాల్లో మార్పులను ఓవర్‌లాపింగ్ (అతివ్యాప్తి) పద్ధతిలో చేయడం, ఆ స్థానాలు ఎప్పుడూ ఖాళీగా వుండకుండా, సంస్థ కార్యకలాపాలన్నీ నిరంతరం సజావుగా సాగుతూ వుండేలా చూడటం జరుగుతుంది.

19.5. నిధులను సమృద్ధిగా సమకూరుస్తూ, శాసనపరమైన సహకారం, దశలవారీగా స్వయంప్రతిపత్తి అందిస్తున్న నేపథ్యంలో అన్ని ఉన్నత విద్యా సంస్థలు అందుకు ప్రతిగా సంస్థాగత ప్రావీణ్యం విషయంలో నిబద్ధతను, తమ స్థానిక సమాజంతో సయోధ్యను, ఆర్థిక లావాదేవీల్లో అత్యున్నత ప్రమాణాలను, జవాబుదారీ తనాన్ని కనబరచాలి. ప్రతి సంస్థ ఒక వ్యూహాత్మక సంస్థాగత అభివృద్ధి ప్రణాళికను (ఐడిపిని) రూపొందించుకోవాలి; దాని ఆధారంగా సంస్థలు తమ కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్తాయి, తమ సొంత ప్రగతిని అంచనా వేయగలుగుతాయి, ఆ లక్ష్యాలను అందుకోగలుగుతాయి. చివరికి అదే మరింత ప్రజానిధికి ప్రాతిపదిక అవుతుంది. సంస్థాగత అభివృద్ధి ప్రణాళికను (ఐడిపిని) బోర్డు సభ్యులు, సంస్థ ప్రముఖులు, ఉపాధ్యాయవర్గం, విద్యార్థులు, సిబ్బంది కలసికట్టుగా తయారుచేస్తారు.

# IIIవ భాగం : దృష్టి పెట్టాల్సిన ఇతర ముఖ్యాంశాలు

## 20. వృత్తిపరమైన విద్య

20.1. వృత్తి నిపుణులను తయారుచేసే విద్యలో నైతిక అంశాలు, ప్రజా ప్రయోజన ప్రాముఖ్యత, ఒక విషయంలో పరిజ్ఞానం తప్పనిసరిగా వుండాలి; అలాగే ఆ విషయ అభ్యాస విద్య కూడా తప్పనిసరి. విమర్శనాత్మక, అంతర్‌విషయ ఆలోచన మొదలైనవి విధిగా- సమాలోచనం, చర్చ, పరిశోధన, నూతన కల్పన కేంద్రీయంగా కలగలసి వుండాలి. దీనిని సాధించాలంటే వృత్తిపరమైన విద్య (ప్రొఫెషనల్ ఎడ్యుకేషన్) ఇతర విద్యకు దూరంగా ఒంటరిగా ప్రత్యేకంగా వుండకూడదు.

20.2 అందువల్లనే వృత్తిపర విద్య సమగ్రమైన ఉన్నత విద్యా వ్యవస్థలో అంతర్భాగం అయింది. స్టాండ్ అలోన్ (కేవలం ఒకే విషయానికి పరిమితమైన) వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, న్యాయ విశ్వవిద్యాలయాలు, ఆరోగ్య విజ్ఞాన

విశ్వవిద్యాలయాలు బహుశాస్త్ర విషయక విద్యా సంస్థలుగా మారి సమగ్రమైన బహుశాస్త్ర విషయక విద్యను అందించడం లక్ష్యంగా పెట్టుకోవాలి. వృత్తిపర విద్యను లేదా సాధారణ విద్యను అందించే విద్యా సంస్థలన్నీ కూడా 2030 నాటికి ఒక సమగ్రమైన పద్ధతిలో ఈ రెండు రకాల విద్యలనూ ఎలాంటి తేడాలు లేకుండా అందించే విద్యా సంస్థలుగా/క్లస్టర్లుగా రూపొందడాన్ని లక్ష్యంగా పెట్టుకోవాలి.

20.3. అనుబంధ విషయాలతో (అలైడ్ డిసిప్లిన్స్ తో) కూడిన వ్యవసాయ విద్యను పునరుద్ధరించడం జరుగుతుంది. దేశంలోని మొత్తం విశ్వవిద్యాలయాలలో వ్యవసాయ విశ్వవిద్యాలయాలు సుమారుగా 9 శాతంగా వున్నప్పటికీ మొత్తం ఉన్నత విద్య నమోదు లో వ్యవసాయ, అనుబంధ విజ్ఞానాలలో చేరుతున్న విద్యార్థుల సంఖ్య ఒక్క శాతం కంటే తక్కువగా వుంది. మంచి నైపుణ్యాలున్న పట్టభద్రులు, సాంకేతిక నిపుణులు, వినూత్న పరిశోధనలు, అలాగే సాంకేతిక పరిజ్ఞానాలతో, పద్ధతులతో అనుసంధానించపాఠశాలన మార్కెట్ ఆధారిత విస్తరణల ద్వారా వ్యవసాయ ఉత్పాదకతను నాణ్యతను రెండింటినీ మెరుగుపరచాల్సిన అవసరం వుంది. సాధారణ విద్యతో వృత్తి నిపుణుల తయారీని విస్తృతంగా పెంచడం జరుగుతుంది. వ్యవసాయ విద్య రూపకల్పనను  సమగ్రమైన వృత్తి నిపుణులను అభివృద్ధిపరిచేందుకు అనువుగా మార్చబడుతుంది. ఆ వృత్తి నిపుణులకు స్థానిక పరిజ్ఞానాన్ని, సాంప్రదాయిక పరిజ్ఞానాన్ని, సరికొత్తగా వచ్చే సాంకేతిక పరిజ్ఞానాలని అర్థం చేసుకునే శక్తితోపాటు; క్షీణిస్తున్న భూ ఉత్పాదకత, వాతావరణ మార్పు, పెరుగుతున్న మన జనాభాకి సరిపడా ఆహారం మొదలైన విషయాల గురించిన అవగాహన కూడా వుంటుంది. వ్యవసాయ విద్యను అందించే సంస్థలు తప్పనిసరిగా స్థానిక సమాజానికి ప్రత్యక్ష ప్రయోజనాన్ని కలిగించాలి; ఇందుకు ఒక విధానం ఏమిటంటే టెక్నాలజీ ఇంకుబేషన్ను, వ్యాప్తిని, పెంపొందించేందుకు, కొనసాగించేందుకు వీలైన పద్ధతులను ప్రోత్సహించేందుకు అగ్రికల్చరల్ టెక్నాలజీ పార్కులను ఏర్పాటు చేయడం.

20.4. న్యాయ విద్య సమాజానికి న్యాయం అందించేందుకు, విస్తృత అందుబాటుకు ఉత్తమ పద్ధతులను అనుసరిస్తూ, నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆహ్వానిస్తూ ప్రపంచ స్థాయిలో పోటీ పడాల్సిన అవసరం వుంది. అదేసమయంలో, సామాజిక, ఆర్థిక, రాజకీయ, రాజ్యాంగ పరమైన న్యాయ విలువలతో కూడి, ప్రజాస్వామ్య విధానం, న్యాయశాస్త్ర నియమం, మానవ హక్కుల ద్వారా జాతీయ పునర్నిర్మాణం దిశలో సాగాలి. న్యాయ విద్య పాఠ్య ప్రణాళికలో ఒక సాక్ష్యాధార పద్ధతిలో, న్యాయ ఆలోచనా చరిత్ర, న్యాయ సూత్రాలు, న్యాయ శాస్త్ర విజ్ఞానం, ఇతర సంబంధిత విషయాలను సముచితంగా, సమృద్ధిగా చేర్చడంతో పాటు అది సామాజిక సాంస్కృతిక సందర్భాలను తప్పనిసరిగా ప్రతిబింబించేలా వుండాలి. న్యాయ విద్యను అందించే రాష్ట్ర విద్యా సంస్థలు భావి న్యాయవాదుల కోసం, న్యాయమూర్తుల కోసం న్యాయ విద్యలో ద్విభాషా సూత్రాన్ని పాటించాలి అంటే ఆంగ్లంలోనూ, ఆ సంస్థ ఏ రాష్ట్రంలో వుందో ఆ రాష్ట్ర భాషలోనూ బోధన జరగాలి.

20.5. ఆరోగ్య సంరక్షణా విద్యను పునర్వ్యవస్థీకరించాల్సిన అవసరం వుంది; తద్వారా పట్టభద్రులు నిర్వహించాల్సిన పాత్ర అవసరాలకు తగిన విధంగా కాలవ్యవధిని, నిర్మాణాన్ని, విద్యా కార్యక్రమాల డిజైన్ని తీర్చిదిద్దాలి. ప్రాథమిక సంరక్షణలో, మాధ్యమిక ఆసుపత్రులలో పనిచేసేందుకు ప్రాథమికంగా అవసరమైన నిర్దిష్ట పారామీటర్లలో, క్రమబద్ధమైన కాల వ్యవధులతో విద్యార్థులను మూల్యాంకనం చేయాలి. ఆరోగ్య సంరక్షణ విషయంలో ప్రజలు బహుశాస్త్ర పద్ధతులను అనుసరిస్తుంటారన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకుని అలోపతిక్ వైద్య విద్యను అభ్యసించే విద్యార్థులందరికీ తప్పనిసరిగా ఆయుర్వేదం, యోగ, నాచురోపతి, యునాని, సిద్ధ, హోమియోపతి విధానాల గురించిన ప్రాథమిక పరిజ్ఞానాన్ని అందించాలి; అలాగే ఆ విధానాల విద్యార్థులకు కూడా ఈ అన్ని వైద్య విధానాల గురించిన ప్రాథమిక పరిజ్ఞానాన్ని అందించాలి. అన్ని రకాల ఆరోగ్య సంరక్షణా విద్యల్లో నివారణాత్మక ఆరోగ్య సంరక్షణ, కమ్యూనిటీ మెడిసిన్ ప్రాధాన్యతల గురించి సవివరంగా బోధించాలి.

20.6. సాంకేతిక విద్యలో ఇంజనీరింగ్, టెక్నాలజీ, మేనేజ్‌మెంట్, ఆర్కిటెక్చర్, టౌన్ ప్లానింగ్, ఫార్మసీ, హోటల్ మేనేజ్‌మెంట్, క్యాటరింగ్ టెక్నాలజీ వంటి వాటిలో డిగ్రీ, డిప్లొమా కోర్సులు వుంటాయి; అవి భారత దేశ సమగ్రాభివృద్ధికి ఎంతో కీలకంగా దోహదపడతాయి. ఈ రంగాలలో మంచి యోగ్యతలున్న వ్యక్తులకు చాలా డిమాండ్ వుండటం మాత్రమే కాదు, వీటిలో నూతన ఆవిష్కరణలకూ పరిశోధనలకూ పరిశ్రమకూ ఉన్నత విద్యా సంస్థలకూ మధ్య పరస్పర అనుసంధాన చర్యల ఆవశ్యకత కూడా చాలా వుంటుంది. అంతేకాకుండా మానవ ప్రయత్నాలపై సాంకేతిక పరిజ్ఞానం ప్రభావం వల్ల సాంకేతిక విద్యకు ఇతర డిసిప్లిన్ల విద్యకు మధ్యవున్న అగాధాలు తొలగిపోతాయని ఆశించబడుతోంది. అందువల్ల సాంకేతిక విద్యను కూడా మల్టీ డిసిప్లినరీ విద్యా సంస్థల్లో, కార్యక్రమాల్లో అందించాలని లక్ష్యంగా పెట్టుకోవాలి. అలాగే ఇతర డిసిప్లిన్లతో దీనిని జోడించే అవకాశాలపై దృష్టిని కేంద్రీకరించాలి. యువతకు ఉపాధి అవకాశాలను పెంపొందించే అండర్ గ్రాడ్యుయేట్ విద్యలో ఆరోగ్యం, పర్యావరణం, సుస్థిర జీవనంలలో కీలకమైన ప్రయోగాలు చేయడంతోపాటుగా అత్యంత ఆధునిక అంశాలైన ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (కృత్రిమ మేధస్సు - ఎఐ), 3-డి మెషినింగ్, బిగ్ డాటా అనాలిసిస్, మెషిన్ లెర్నింగ్ వంటి విషయాల్లో, అలాగే జినోమిక్ స్టడీస్, బయో టెక్నాలజీ, నానో టెక్నాలజీ, న్యూరోసైన్స్ లలో వృత్తి నిపుణులను తయారు చేయడంలో కూడా భారతదేశం అగ్రగామిగా వుండాలి.

## 21. వయోజన విద్య, జీవన పర్యంతం నేర్చుకోవడం

21.1. పునాదిపూర్వక అక్షరాస్యతను, విద్య అవకాశాలను తద్వారా జీవనోపాధిని పొందడం అనే అంశాన్ని తప్పనిసరిగా ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు అనే కోణంలో చూడాల్సి వుంటుంది. అక్షరాస్యత, ప్రాథమిక విద్య అందరికీ వ్యక్తిగత, పౌరపర, ఆర్థికపర నూతన ప్రపంచాలను ఆవిష్కరిస్తాయి; జీవన పర్యంత అభ్యాస అవకాశాలను తద్వారా వ్యక్తిగతంగా, వృత్తిపరంగా అభివృద్ధిచెందేందుకు అవకాశాలను కల్పిస్తాయి. అక్షరాస్యత, ప్రాథమిక విద్య అత్యంత విస్తృతంగా బలోపేతం చేసే సాధనాలు; అవి సమాజ స్థాయిలో, దేశ స్థాయిలో అన్ని ఇతర అభివృద్ధి కార్యక్రమాలలో విజయాలను ద్విగుణీకృతం చేస్తాయి. ప్రపంచ వ్యాప్తంగా దేశదేశాల డాటాను విశ్లేషించినప్పుడు అక్షరాస్యతా రేట్లకు పర్‌కాపిటా (తలసరి) జీడీపీకి (గ్రాస్ డొమెస్టిక్ ప్రొడక్ట్/స్థూల దేశీయోత్పత్తికి) అవినాభావ సంబంధం వున్నట్టు స్పష్టమయింది.

21.2. సమాజంలో నిరక్షరాస్యుడైన వ్యక్తి- ప్రాథమిక ఆర్థిక లావాదేవీలు చేయలేకపోవడం, కొన్న వస్తువులు వాటి ధరకు అనుగుణంగా నాణ్యతా ప్రమాణాలు కలిగివున్నాయా లేదా అని పరిశీలించలేకపోడం; ఉద్యోగాలకు, రుణాలకు, సేవలు మొదలైన వాటికి ధరఖాస్తు ఫారాలను నింపలేకపోవడం; ప్రభుత్వ సర్క్యులర్లను, పత్రికలలో వచ్చే విషయాలను అర్థం చేసుకోలేకపోవడం; కమ్యూనికేషన్ కోసం సంప్రదాయిక ఎలక్ట్రానిక్ మెయిల్‌ను వినియోగించలేకపోవడం; వ్యాపారం చేయలేకపోవడం; జీవితాన్ని మెరుగుపరిచే ఇంటర్నెట్, సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడలేకపోవడం; వీధుల్లోనూ, ఔషధాల మీదా వుండే భద్రతా సూచనలను గ్రహించలేకపోవడం; పిల్లలకు వారి చదువులో సహాయపడలేకపోవడం; ఒక భారతీయ పౌరుడిగా తనకున్న ప్రాథమిక హక్కులూ బాధ్యతలూ ఏమిటో తెలుసుకోలేకపోవడం; సాహిత్య రచనలను ఆస్వాదించలేకపోవడం; ఉపాధి అవకాశాలను వెతుక్కోలేకపోవడం; ఇంకా అక్షరాస్యత తప్పనిసరి అయిన అత్యంత ఉత్పాదక రంగాల్లో ఉపాధిని పొందలేకపోడం వంటి అసౌకర్యాలతో పాటుగా అనేక ఇతర ఇబ్బందులను కూడా ఎదుర్కోవలసి వస్తుంది. ఇక్కడ పొందుపరచిన సామర్థ్యాలను వయోజన విద్యకు సంబంధించిన వినూత్న ప్రయత్నాల ద్వారా సంపాదించుకోవచ్చు.

21.3. భారతదేశంలోనూ, ప్రపంచ వ్యాప్తంగానూ విస్తృతంగా చేసిన క్షేత్ర అధ్యయనాల వల్ల, విశ్లేషణల వల్ల స్పష్టమయిందేమిటంటే- రాజకీయ సంకల్పం, నిర్వహణాపరమైన నిర్మాణం, సరైన ప్రణాళిక, సమృద్ధిగా ఆర్థిక

మద్దతు, చదువునేర్పేవాళ్ల, కార్యకర్తల సామర్థ్యాలను పెంపొందించడం మొదలైన వాటితో పాటు స్వచ్ఛంద కార్యకర్తల సేవాభావం, సమాజ భాగస్వామ్యం, సమాజాన్ని చైతన్యపరిచే చర్యలు ఈ కార్యక్రమ విజయంలో కీలకపాత్ర వహిస్తాయి. అలాంటి అక్షరాస్యతా కార్యక్రమాల వల్ల వయోజనులలో అక్షరాస్యత పెరగడం మాత్రమే కాకుండా సమాజంలోని పిల్లలందరికీ విద్య అనే డిమాండు కూడా పెరుగుతుంది; అలాగే గొప్ప సానుకూల సామాజిక మార్పునకు అది దోహదపడుతుంది. 1988లో జాతీయ సాక్షరతా మిషన్‌ను ప్రారంభించినప్పుడు ఎక్కువగా స్వచ్ఛంద కార్యకర్తల, ప్రజల మద్దతు మీదనే ఆధారపడటం జరిగింది; అది 1991-2011 సంవత్సరాల మధ్యకాలంలో జాతీయ అక్షరాస్యతను గణనీయంగా పెంచింది; స్త్రీల అక్షరాస్యతలో కూడా మంచి ఫలితాలు వచ్చాయి. అలాగే ఆనాటి సామాజిక సమస్యల మీద విస్తృత చర్చలకు, ఆలోచనలకు అది దారితీసింది.

21.4. వయోజన విద్యకోసం పటిష్టమైన, వినూత్నమైన ప్రభుత్వ కార్యక్రమాలకు, ముఖ్యంగా సమాజ భాగస్వామ్యానికి వీలుకల్పిస్తూ, సులభతర ప్రయోజనకర టెక్నాలజీని జోడిస్తూ సాధ్యమైనంత త్వరగా అన్నింటిలోనూ అత్యంత ప్రాధాన్యతాంశమైన 100 శాతం అక్షరాస్యతను సాధించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

21.5. మొదటిది, ఎన్‌సిఇఆర్‌టికి చెందిన ఒక నూతన, మంచి మద్దతును కలిగివున్న వయోజన విద్యకే అంకితమైన విభాగం విలక్షణమైన వయోజన విద్య పాఠ్యప్రణాళికను రూపొందిస్తుంది. ఇది అక్షరాస్యత, సంఖ్యాజ్ఞానం, ప్రాథమిక విద్య, వృత్తి నైపుణ్యాలు మొదలైనవాటితో అత్యంత శ్రేష్ఠమైన పాఠ్యప్రణాళికలను రూపొందించడంలో మంచి ప్రావీణ్యం వున్న ఎన్‌సిఇఆర్‌టి అనుభవంపై ఆధారపడి దీనిని ఒక సమన్విత చర్యగా అభివృద్ధిపరుస్తుంది. వయోజన విద్యకు సంబంధించిన ఈ పాఠ్యప్రణాళికలో కనీసం ఐదురకాల కార్యక్రమాలుంటాయి; వాటిలో ప్రతిదానిని స్పష్టంగా నిర్వచించడం జరుగుతుంది. (ఎ) పునాదిపూర్వక అక్షరాస్యత, సంఖ్యా జ్ఞానం; (బి) విశిష్ట జీవన నైపుణ్యాలు (ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత, వ్యాపార అక్షరాస్యత, ఆరోగ్య సంరక్షణా చైతన్యం, పిల్లల సంరక్షణ విద్య, కుటుంబ సంక్షేమంలతో సహా); (సి) వృత్తిపరమైన విద్య (స్థానికంగా ఉపాధిని పొందే లక్ష్యంతో) (డి) ప్రాథమిక విద్య సిద్ధపాటు, మధ్య, మాధ్యమిక దశల (ప్రిపరేటరీ, మిడిల్, మాధ్యమిక స్టేజ్) లసమానతతో; (ఇ) విద్యను కొనసాగించడం (కళలు, విజ్ఞాన శాస్త్రాలు, సాంకేతిక పరిజ్ఞానం, సంస్కృతి, క్రీడలు, వినోదం అలాగే ఇతర ఆసక్తికరమైన విషయాలు లేదా విశిష్ట జీవన నైపుణ్యాల వంటి మరింత అభివృద్ధిపరచినవాటిలో స్థానిక విద్యార్థులను వినియోగించడంతో సహా సమగ్రమైన విద్యా కోర్సులు). చాలా సందర్భాలలో వయోజనులకు పిల్లల కోసం రూపొందించబడ్డ వాటికంటే భిన్నమైన బోధన-అభ్యాస పద్ధతులే కావలసి వుంటాయనే విషయాన్ని ఈ రూపురేఖ దృష్టిలో పెట్టుకుంటుంది.

21.6. రెండవది, ఆసక్తి వున్న అందరు వయోజనలకు వయోజన విద్య, జీవిత పర్యంత అభ్యాసం అందుబాటులో వుండేవిధంగా తగిన మౌలిక సదుపాయాలను కల్పించడం జరుగుతుంది. ఈ దిశలో ఒక ముఖ్యమైన చర్య ఏమిటంటే పనిగంటల అనంతరం, అలాగే వారాంతాల్లో పాఠశాలలను, పాఠశాల సముదాయాలను, ప్రభుత్వ గ్రంథాలయాలను వయోజన విద్యా కోర్సుల నిర్వహణకు వినియోగించుకోవడం, వీలైనప్పుడు వాటిలో ఇతర సామాజిక కార్యక్రమాల వంటివి నిర్వహించేందుకు వీలుగా వాటిలో ఇన్‌ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ (ఐసిటి) (సమాచార, సాంకేతిక పరిజ్ఞాన) పరికరాలను ఏర్పాటు చేయడం. పాఠశాల విద్య, ఉన్నత విద్య, వయోజన విద్య, వృత్తివిద్య కార్యక్రమాలకు మౌలిక సదుపాయాలను పంచుకోవడం; భౌతిక, మానవ వనరులను రెండింటినీ సమర్థవంతంగా వినియోగించుకోవడం, ఈ ఐదురకాల విద్య తదితర కార్యక్రమాలను సమన్వయం చేయడం జరుగుతుంది. అందువల్ల ఉన్నత విద్యా సంస్థలు, వృత్తివిద్య శిక్షణా కేంద్రాలు మొదలైన వాటితో ఈ వయోజన విద్యా కేంద్రాలను (ఏఇసి లను) కూడా జోడించవచ్చు.

21.7 . మూడవది, వయోజన విద్య పాఠ్యప్రణాళిక రూపురేఖలో వివరించిన ఐదు రకాల వయోజన విద్యలను అభ్యసించే వ్యక్తులకు బోధకులు, విద్యావేత్తలు ఈ పాఠ్యప్రణాళికా రూపురేఖను అందించాల్సి వుంటుంది. వారికి జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయి వనరుల సహాయక సంస్థలు వయోజనవిద్యా కేంద్రాలలో అభ్యాస కార్యక్రమాలను నిర్వహించేలా, స్వచ్ఛంద సేవకులతో సమన్వయ పరిచేలా వారికి శిక్షణనివ్వడం జరుగుతుంది. యోగ్యతలున్న సమాజ సభ్యులకు, తమ స్థానిక సమాజాలతో కలసి పనిచేయాలనే లక్ష్యం వున్న ఉన్నత విద్యా సంస్థలనుంచి వచ్చిన వారితో సహా స్వల్పకాలిక శిక్షణా కోర్సులు తీసుకునేందుకు, స్వచ్ఛంద సేవకులుగా, వయోజనవిద్య బోధకులుగా లేదా ఒకరికి మరొకరు బోధించే స్వచ్ఛంద సేవకులుగా పనిచేయడాన్ని ప్రోత్సహించడం, దేశానికి వారు అందించే విశిష్ట సేవలను గుర్తించడం జరుగుతుంది. అక్షరాస్యత, వయోజన విద్య ప్రయత్నాలను పెంపొందించేందుకు రాష్ట్రాలు కూడా స్వచ్ఛంద సంస్థలతో ఇతర సామాజిక సంస్థలతో కలసి పనిచేస్తాయి.

21.8. నాలుగవది, వయోజన విద్యలో సమాజ సభ్యులు పాల్గొనేందుకు అవసరమైన చర్యలన్నింటినీ తీసుకుంటారు. సామాజిక కార్యకర్తలు/కౌన్సెలర్లు తమ సమాజాల్లో పర్యటిస్తున్నప్పుడు పాఠశాలలో చేరని లేదా పాఠశాలమానేసిన పిల్లలను గుర్తించి, వారు తిరిగి చదువును కొనసాగించేలా అభ్యర్థిస్తారు; తాము పర్యటిస్తున్నప్పుడు వయోజన విద్యా కేంద్రాలలో అభ్యాసకులుగా లేదా ఉపాధ్యాయులుగా వుండాలనే ఆసక్తి వున్న తల్లిదండ్రుల, కౌమారవయస్కుల, ఇతరుల వివరాలను సేకరిస్తారు. ఆతరువాత వారిని సామాజిక కార్యకర్తలు/కౌన్సెలర్లు స్థానిక వయోజన విద్యా కేంద్రాలతో అనుసంధానిస్తారు. వయోజనవిద్య అవకాశాల గురించి ప్రకటనలు, సభల ద్వారా, స్వచ్ఛంద సంస్థల ఇతర సంస్థల కార్యక్రమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేస్తారు.

21.9. ఐదవది, మన సమాజాలలోని విద్యా సంస్థల పరిధిలో చదివే అలవాటును పెంపొందించేందుకు పుస్తకాల లభ్యత, అందుబాటును మెరుగుపరచాల్సిన అవసరం వుంది. అన్ని సమాజాలు, విద్యా సంస్థలు అంటే పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, ప్రజా గ్రంథాలయాలు వికలాంగులతో సహా విద్యార్థులందరి అవసరాలకు, ఆసక్తులకు అనుగుణంగా పుస్తకాలను సరఫరా చేసేవిధంగా వాటిని బలోపేతం చేస్తారు, ఆధునీకరిస్తారు. దేశవ్యాప్తంగా సామాజికంగా ఆర్థికంగా వెనుకపాఠశాలన ప్రాంతాలతో సహా, అలాగే గ్రామీణ మారుమూల ప్రాంతాలలో నివసిస్తున్న వారితో సహా అందరికీ పుస్తకాలు సానుకూలంగా అందుబాటులో వుండేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటాయి. పుస్తకాల నాణ్యతను మెరుగుపరచి అన్ని భారతీయ భాషల్లో ఆకర్షణీయంగా ముద్రించేందుకు ప్రభుత్వ, ప్రైవేటు వ్యవస్థలు, సంస్థలు తగిన వ్యూహాలను రూపొందించి అమలుచేస్తాయి. గ్రంథాలయాల పుస్తకాలు ఆన్‌లైన్‌లో లభించే విధానాన్ని పెంపొందించేందుకు, డిజిటల్ లైబ్రరీలను మరింతగా విస్తరించేందుకు చర్యలు తీసుకుంటారు. సమాజాలలో, విద్యా సంస్థల్లో సచేతన గ్రంథాలయాల నిర్వహణకోసం తగినంతమంది గ్రంథాలయ సిబ్బంది అందుబాటులో వుండటం అనివార్యం; అలాగే వారికి నిరంతర వృత్తిపర అభివృద్ధికి (సిపిడికి) సరైన ఉద్యోగ అవకాశాలను రూపొందించడం కూడా తప్పనిసరి. ప్రస్తుతం వున్న గ్రంథాలయాలను బలోపేతం చేయడంతోపాటు గ్రామీణ గ్రంథాలయాలను నెలకొల్పడం, వెనుకబడ్డ ప్రాంతాలలో చదువుకునేందుకు గదులను ఏర్పాటు చేయడం, భారతీయ భాషల్లో గ్రంథాలయ పుస్తకాలను విస్తృతంగా అందుబాటులో వుంచడం, పిల్లల గ్రంథాలయాలను, సంచార గ్రంథాలయాలను ప్రారంభించడం; దేశవ్యాప్తంగా అన్ని సబ్జెక్టుల్లో సామాజిక పుస్తక సంఘాలను నెలలకొల్పడం, విద్యా సంస్థలకూ గ్రంథాలయాలకూ మధ్య విస్తృతమైన అనుబంధాలను పెంపొందించం వంటి చర్యలను కూడా చేపడతారు.

21.10. చివరగా, పై కార్యక్రమాలన్నింటినీ నిర్వహించేందుకు, బలోపేతం చేసేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తారు. ఆప్‌లు, ఆన్‌లైన్ కోర్సులు/మాడ్యూల్స్, ఉపగ్రహ ఆధారిత టీవీ ఛానెళ్లు, ఆన్‌లైన్ పుస్తకాలు,

సమాచార సాంకేతిక పరిజ్ఞానం (ఐసిటి)తో కూడిన గ్రంథాలయాలు, వయోజన విద్యా కేంద్రాలు మొదలైన నాణ్యమైన, సాంకేతిక పరిజ్ఞానంపై ఆధారపడిన పద్ధతులను, వయోజన విద్యా కేంద్రాలను ప్రభుత్వ, దాతృత్వ సంస్థల ద్వారా అలాగే క్రౌడ్‌సోర్సింగ్ (అనేకమంది ద్వారా సేకరించే సమాచారం), పోటీలు ద్వారా అభివృద్ధిపరచడం జరుగుతుంది. చాలా సందర్భాలలో నాణ్యమైన వయోజన విద్యను ఆన్‌లైన్‌లో లేదా మిశ్రమపద్ధతిలో నిర్వహించవచ్చు.

## 22. భారతీయ భాషలను, కళలను, సంస్కృతిని పెంపొందించడం

22.1. భారతదేశం ఒక మహత్తర సంస్కృతీ భాండాగారం. కళలు, సాహిత్యం, ఆచారాలు, సంప్రదాయాలు, భాషా వ్యక్తీకరణలు, కళాఖండాలు, వారసత్వ సంపదల వంటి అనేక రూపాల్లో ఇది వేలాది సంవత్సరాలుగా రూపుదిద్దుకుంది. ప్రపంచ వ్యాప్తంగా కోట్లాదిమంది ప్రజలు ఇందులో పాల్గొంటున్నారు, ఆనందిస్తున్నారు. ఈ సంస్కృతీ సంపద నుంచి ప్రతిరోజూ ప్రయోజనం పొందుతున్నారు. పర్యాటకం కోసం భారతదేశాన్ని సందర్శించడంలో భాగంగా భారతీయ ఆతిథ్యాన్ని చవిచూస్తున్నారు, భారతీయ హస్తకళా రూపాలని, చేనేత వస్త్రాలని కొంటున్నారు. భారతదేశ శాస్త్రీయ సాహిత్యాన్ని చదువుతున్నారు; యోగాను అభ్యసిస్తున్నారు; భారతీయ తత్వశాస్త్రంతో స్ఫూర్తిని పొందుతున్నారు. విశిష్టమైన భారతీయ పర్వదినాలను పాటిస్తున్నారు. వైవిధ్య భరితమైన భారతీయ సంగీతాన్ని, కళలని అభినందిస్తున్నారు; భారతీయ చలనచిత్రాలని వీక్షిస్తున్నారు. ఈ సాంస్కృతిక, సహజ సంపదలే నిజమైన భారతదేశాన్ని నిర్మించాయి, అవే భారతదేశ పర్యాటక నినాదం అద్భుత భారతా(ఇన్‌క్రెడిబుల్ ఇండియా)నికి మూలం. భారతీయ సాంస్కృతిక సంపదని పరిరక్షించుకోవడం, అభివృద్ధి పరచుకోవడం దేశ సౌభాగ్యానికి తప్పనిసరైన ప్రాధాన్యతాంశాలు. దేశ ఆర్థిక సుసంపన్నతతోపాటు గుర్తింపునకు అదే కీలకమైనది.

22.2. భారతీయ కళలను, సంస్కృతిని పెంపొందించుకోవడమనేది దేశానికి మాత్రమే కాదు వ్యక్తిగతంగా కూడా ఎంతో ప్రయోజనకరం. పిల్లల్లో అభివృద్ధిపరచాల్సిన ముఖ్య సామర్థ్యాలలో సాంస్కృతిక చైతన్యం, వ్యక్తీకరణ కూడా వుంటాయి. ఎందుకంటే ఇవి వారికి ఒక గుర్తింపు భావనను, మాది అన్న స్పృహను అలాగే ఇతర సంస్కృతుల పట్ల, గుర్తింపుల పట్ల ఒక అభినందనను పాదుకొల్పుతాయి. తమ సొంత సాంస్కృతిక చరిత్ర, కళలు, భాషలు, సంప్రదాయాల గురించిన పరిజ్ఞానం, బలమైన అవగాహనను పెంపొందించడం ద్వారానే పిల్లల్లో ఒక సానుకూల సాంస్కృతిక గుర్తింపును, ఆత్మగౌరవాన్ని అంకురింపజేస్తాయి. అందువల్లనే సాంస్కృతిక చైతన్యం, వ్యక్తీకరణ అనేవి ఇటు వ్యక్తిగత, అటు సమాజపర సంక్షేమానికి కీలకంగా దోహదపడతాయి.

22.3. సంస్కృతిని అట్టేపెట్టు చేయడంలో కళలు ఒక ప్రధాన మాధ్యమంగా తోడ్పడతాయి, సాంస్కృతిక గుర్తింపును, అవగాహనను, సమాజాభివృద్ధిని బలోపేతం చేయడంతో పాటు వ్యక్తుల మేధో వికాసాన్ని, సృజనాత్మక సామర్థ్యాలని, వ్యక్తిగత సంతోషాన్ని కూడా పెంచుతాయి. అన్ని రకాల భారతీయ కళలను ప్రారంభ బాల్య సంరక్షణ విద్య మొదలుకుని విద్యలోని అన్ని స్థాయిల్లో విద్యార్థులకు అన్ని రకాల భారతీయ కళలను నేర్పాలన్న భావనకు ముఖ్య కారణం అవి వ్యక్తులకు సంతోషాన్ని, శ్రేయస్సును, మేధోపర అభివృద్ధిని, సాంస్కృతిక గుర్తింపును అందిస్తాయనే.

22.4. భాషకు కళలతో, సంస్కృతితో అవినాభావ సంబంధం వుంటుంది. విభిన్న భాషలు ప్రపంచాన్ని విభిన్నంగా చూస్తాయి. అందువల్ల ఒక భాష నిర్మాణం దానిని మాట్లాడే స్థానిక వ్యక్తుల అనుభవ అవగాహనను నిర్ధారిస్తుంది. ముఖ్యంగా ఒక సంస్కృతికి చెందిన వ్యక్తులు ఇతరులతో మాట్లాడే తీరును భాషలు ప్రభావితం చేస్తాయి. అది కుటుంబ సభ్యులు, అధికారులు, సహచరులు, అపరిచితులు ఎవరితోనైనా కావచ్చు ఆ సంభాషణ తీరును భాష ప్రభావితం చేస్తుంది. ఒక భాష మాట్లాడే వారి సంభాషణల్లో స్వరం, అనుభవ అవగాహన, ప్రాచుర్యత ఒక సంస్కృతిని ప్రతిబింబిస్తాయి. అందువల్ల మన భాషల్లో సంస్కృతి సమ్మిళితమై వుంటుంది. సాహిత్యం నాటకాలు, సంగీతం

చలనచిత్రాలు మొదలైన వాటి రూపంలో కళలు భాషలేకుండా పూర్తిగా ప్రశంసాపాత్రం కావు. సంస్కృతిని పరిరక్షించుకోవాలంటే, పెంపొందించుకోవాలంటే అనివార్యంగా ఆ సంస్కృతి తాలూకు భాషలను కూడా తప్పకుండా పరిరక్షించుకోవాలి, అభివృద్ధిపరచుకోవాలి.

22.5. దురదృష్టవశాత్తు, భారతీయ భాషలు సరైన శ్రద్ధకు, సంరక్షణకు నోచుకోవడంలేదు. కేవలం గత 50 సంవత్సరాల కాలంలోనే 220కి పైగా భాషలను దేశం కోల్పోయింది. మరో 197 భాషలు ప్రమాదంలో వున్నాయని యునెస్కో ప్రకటించింది. ముఖ్యంగా లిపిలేని వివిధ భాషలు అంతరించిపోయే ప్రమాదం అంచున వున్నాయి. అలాంటి భాషను మాట్లాడే ఆదివాసీ వృద్ధులు చనిపోయినప్పుడు చాలా సందర్భాల్లో వారు మాట్లాడే భాష కూడా వారితోనే కాలగర్భంలో కలసిపోతోంది. ఎంతో గొప్ప భాషలని/వాటి సాంస్కృతిక వ్యక్తీకరణలని కాపాడేందుకు లేదా రికార్డు చేసేందుకు సరైన చర్యలు, ప్రయత్నాలు జరగడంలేదు.

22.6. అంతేకాదు, ప్రమాదం అంచున వున్న భారతీయ భాషలు అని ప్రకటించబడని భాషలు, భారత రాజ్యాంగం 8వ షెడ్యూల్‌లో పొందుపరచపాఠశాల వున్న 22 భాషలు కూడా అనేక రకాల తీవ్ర సమస్యలను ఎదుర్కొంటున్నాయి. భారతీయ భాషల బోధన, అభ్యాసం అనేవి పాఠశాల, ఉన్నత విద్యకు సంబంధించిన ప్రతి స్థాయిలోనూ సంఘటితపరచాల్సిన అవసరం వుంది. భాషలు ప్రాసంగికతతో శక్తివంతంగా వుండాలంటే అత్యంత నాణ్యమైన అభ్యాస ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతూ వుండాలి. ఆ భాషల్లో ముద్రణలు, పాఠ్యపుస్తకాలు, అభ్యాస పుస్తకాలు, వీడియోలు, నాటకాలు, పద్యాలు, నవలలు, పత్రికలు మొదలైన వాటితో సహా వెలువడుతూ వుండాలి. భాషలు నిరంతరం అధికారికంగా నవీనీకరించబడుతూ, తమ పదజాలాన్ని, నిఘంటువులను విస్తృతంగా వ్యాప్తి చెందిస్తూ వుండాలి. అప్పుడే అనేక వర్తమాన విషయాలను, భావనలను ఆ భాషల్లో సమర్థవంతంగా చర్చించడానికి వీలవుతుంది. అలాంటి అభ్యాస సామాగ్రిని, ముద్రణా సామాగ్రిని, ప్రపంచ భాషలనుంచి ముఖ్యమైన అనువాదాలని వెలువరించడం, ఎప్పటికప్పుడు పదజాలాన్ని నవీనీకరిస్తూండడం, ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలలో ఇంగ్లీషు, ఫ్రెంచ్, జర్మన్, హిబ్రూ, కొరియన్, జపనీస్ వంటి భాషల విషయంలోలాగే చర్యలు తీసుకుంటుండాలి. అయితే భారతదేశంలో భాషలను శక్తివంతంగా, సమగ్రతతో వుండేలా చేసేందుకు దోహదపడేలా అభ్యాస ముద్రణా సామాగ్రి, నిఘంటువులను వెలువరించడం అనేది నత్తనడకన సాగుతోంది.

22.7. దీనికి తోడు, వివిధ చర్యలు తీసుకున్నప్పటికీ భారతదేశంలో నిపుణులైన భాషా ఉపాధ్యాయుల కొరత చాలా తీవ్రంగా వుంది. భాషా బోధనను కూడా బాగా అభివృద్ధిపరచాలి, అది మరింత అనుభవపూర్వకంగా వుండాలి; కేవలం సాహిత్య, పదజాల, వ్యక్తీకరణ పరమైన విషయాలే కాకుండా ఆ భాషల్లో సంభాషించగలిగేలా, పరస్పరం వ్యవహరించగలిగేలా అభివృద్ధిపరచాలి. సంభాషణకు, బోధనకు, అభ్యాసానికి మన భాషలను తప్పనిసరిగా విస్తృతంగా వినియోగించాలి.

22.8 . భాషలను, కళలను, సంస్కృతిని పాఠశాల విద్యార్థులలో పాదుకొల్పేందుకు తీసుకోవలసిన అనేక చర్యల గురించి 4వ అధ్యాయంలో చర్చించడం జరిగింది. పాఠశాల అన్ని స్థాయిల విద్య సంగీతం, కళలు, హస్తకళల మీద కూడా దృష్టిపెట్టాలి. బహుభాషావాదాన్ని పెంపొందించేందుకు త్రిభాషా సూత్రాన్ని బాల్యంలోనే ప్రవేశపెట్టాలి. వీలైన ప్రతిచోటా ఇంటి/స్థానిక భాషలో విద్యాబోధన జరగాలి; మరింత అనుభవపూర్వకమైన భాషా అభ్యాసం జరగాలి; స్థానిక ప్రత్యేకతలున్న వివిధ విషయాల్లో నిపుణులైన శిక్షకులుగా పనిచేసేందుకు ఉన్నత స్థాయి స్థానిక కళాకారులను, రచయితలను, హస్తకళాకారులను, ఇతర నిపుణులను పాఠశాలల్లోకి తీసుకోవాలి. సంప్రదాయిక భారతీయ జ్ఞానాన్ని, ఆదివాసీ, తదితర స్థానిక జ్ఞానాలతో సహా పాఠ్య ప్రణాళిక అంతటా సమర్థవంతంగా చేర్చాలి; మానవీయ శాస్త్రాలు, విజ్ఞాన శాస్త్రాలు, కళలు, హస్తకళలు, క్రీడలను సముచితమైన ప్రతి చోటా చేర్చాలి; ప్రత్యేకించి మాధ్యమిక

పాఠశాలల్లో, ఉన్నత విద్యలో పాఠ్యప్రణాళిక చాలా సరళతతో కూడుకుని వుండాలి; అప్పుడే విద్యార్థులు కోర్సుల సంతులనానికి అనుగుణంగా తమకు ఇష్టమైన వాటిని ఎంచుకుని స్వీయ, సృజనాత్మక, కళాత్మక, సాంస్కృతిక, విద్యా మార్గాల్లో ముందుకు వెళ్లగలుగుతారు.

22.9. కీలకమైన ఆతరువాతి ప్రయత్నాలను మొదలుపెట్టేందుకుగాను ముందుగా ఉన్నత విద్య, ఆపై స్థాయిల విద్యలో అనేక చర్యలను సామరస్యంగా తీసుకోవడం జరుగుతుంది. మొదటిది పైన పేర్కొన్న రకం కోర్సులను అభివృద్ధిపరచి బోధించేందుకు ఉపాధ్యాయుల, ఉపాధ్యాయ వర్గ బృందాన్ని తయారుచేయాల్సి వుంటుంది. భారతీయ భాషల్లో తులనాత్మక సాహిత్యం, సృజనాత్మక రచనలు, కళలు, సంగీతం, తత్వశాస్త్రం మొదలైన వాటిలో దేశవ్యాప్తంగా పటిష్టమైన విభాగాలను, కార్యక్రమాలను నెలకొల్పి, అభివృద్ధిపరచడం జరుగుతుంది. ఈ విషయాలలో డిగ్రీలను, నాలుగు సంవత్సరాల బిఇడి ద్వి(డ్యుయెల్) డిగ్రీలను అభివృద్ధిపరుస్తారు. ఆ విభాగాలు, కార్యక్రమాలు ముఖ్యంగా కళలు, సంగీతం, తత్వశాస్త్రం, రచనలలో ఉపాధ్యాయులతో పాటుగా అత్యంత నిపుణులైన ఉపాధ్యాయ వర్గాన్ని పెంపొందించేందుకు దోహదం చేస్తాయి. దేశవ్యాప్తంగా ఈ విధానాన్ని అమలుపరిచేందుకు అలాంటివారి అవసరం ఎంతో వుంది. నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ (ఎన్ఆర్ఎఫ్) ఈ అన్ని క్షేత్రాలలో నాణ్యమైన పరిశోధనకు నిధులు సమకూరుస్తుంది. స్థానిక సంగీతం, కళలు, భాషలు, హస్తకళలను పెంపొందించేందుకు గాను స్థానిక విశిష్ట కళాకారులను, హస్తకళాకారులను అతిథి ఉపాధ్యాయవర్గంగా తీసుకోవడం, విద్యార్థులు స్థానిక సంస్కృతిని, స్థానిక పరిజ్ఞానాన్నిగ్రహించేట్టు చేయడం జరుగుతుంది. ప్రతి ఉన్నత విద్యా సంస్థ, ప్రతి పాఠశాల లేదా ప్రతి పాఠశాల సముదాయం స్థానికంగా నివాసముండే కళాకారులను ఉపాధ్యాయులుగా తీసుకోవడాన్ని లక్ష్యంగా చేసుకుని తద్వారా విద్యార్థులకు కళ, సృజనాత్మకతను, ఆ ప్రాంత /దేశ సుసంపన్నమైన పరంపరను తెలిసేలా చేయాలి.

22.10. విద్య అందుబాటు, పాఠశాలల్లో చేరేవారి సంఖ్య (జిఇఆర్) పెరిగేందుకు ఎక్కువ ఉన్నత విద్యా సంస్థలు, వాటిలోని అధిక కార్యక్రమాలు బోధనా మాధ్యమంగా మాతృభాషని/స్థానిక భాషని వినియోగించాలి, అలాగే అన్ని భారతీయ భాషల పరిపుష్టిని, వినియోగాన్ని, చేతనని పెంపొందించాలి. ప్రైవేటు ఉన్నత విద్యా సంస్థలు కూడా భారతీయ భాషలను బోధనా మాధ్యమంగా వినియోగించడాన్ని, ద్విభాషా కార్యక్రమాలను నిర్వహించడాన్ని ప్రోత్సహించాలి, అందుకు ప్రోత్సాహకాలను అందించాలి. రెండు భాషల్లో అందించే నాలుగు సంవత్సరాల బిఇడి ద్వి(డ్యుయెల్) డిగ్రీ కార్యక్రమాలు కూడా దేశవ్యాప్తంగా పాఠశాలల్లో శిక్షణలో వున్న సైన్సు, గణిత ఉపాధ్యాయులు సైన్సును రెండు భాషల్లో బోధించేందుకు సాయపడతాయి.

22.11. ఉన్నత విద్యా వ్యవస్థ పరిధిలో అనువాదం, వ్యాఖ్యానం, కళలు, మ్యూజియం నిర్వహణ, పురావస్తు శాస్త్రం, కళాత్మక సంభాషణ, గ్రాఫిక్ డిజైన్, వెబ్ డిజైన్‌లలో అత్యంత నాణ్యమైన కార్యక్రమాలను, డిగ్రీలను కూడా రూపొందించడం జరుగుతుంది. కళలను, సంస్కృతిని పరిరక్షించుకునేందుకు, పెంపొందించుకునేందుకు, వివిధ భారతీయ భాషల్లో అత్యంత నాణ్యమైన సామాగ్రిని అభివృద్ధిపరిచేందుకు, కళాఖండాల పరిరక్షణకు, మ్యూజియంలనూ వారసత్వ సంపదనూ లేదా పర్యాటక ప్రదేశాలనూ నిర్వహించేందుకు అత్యంత ఉన్నత యోగ్యతలున్న వ్యక్తులను తయారు చేయడం తద్వారా పర్యాటక పరిశ్రమను బలోపేతం చేయడం కూడా జరుగుతుంది.

22.12. భారతదేశ విలువైన వైవిధ్యతల గురించిన పరిజ్ఞానాన్ని విద్యార్థులు ప్రత్యక్షంగా గ్రహించాల్సిన ఆవశ్యకతను ఈ విధానం గుర్తించింది. అంటే విద్యార్థులు దేశంలోని వివిధ ప్రాంతాలలో పర్యటించడం వంటి సాధారణ కార్యక్రమాల ద్వారా పర్యాటకరంగానికి స్ఫూర్తినివ్వడంతోపాటు భారతదేశ విభిన్న ప్రాంతాల వైవిధ్యతలూ సంస్కృతీ సంప్రదాయాలు గ్రహించగలుగుతారు. ఈ దిశలో 'ఏక్ భారత్ శ్రేష్ఠ్ భారత్' కింద దేశంలోని 100 పర్యాటక

గమ్యస్థానాలను గుర్తించడం జరుగుతుంది; ఆ ప్రదేశాల చరిత్ర, శాస్త్రీయ సేవలు, సంప్రదాయాలు, దేశీయ సాహిత్యం, జ్ఞానంలను అధ్యయనం చేసేందుకు, ఆ ప్రాంతం గురించిన తమ అవగాహనను పెంచుకునేందుకుగాను విద్యార్థులను ఆయా విద్యా సంస్థలు పంపిస్తాయి.

22.13. ఉన్నత విద్యలో కళలు, భాషలు, మానవ విజ్ఞాన శాస్త్రాలలో అలాంటి కార్యక్రమాలను, డిగ్రీలను ఏర్పాటు చేయడం వల్ల, అత్యంత నాణ్యమైన ఉద్యోగావకాశాలు కూడా ఆ విద్యార్హతలున్న వారికి పెరుగుతాయి. ఇప్పటికే వందలాది అకాడమీలు, మ్యూజియంలు, ఆర్ట్ గ్యాలరీలు, వారసత్వ ప్రదేశాలు సమర్థవంతమైన నిర్వహణకు అర్హులైన వ్యక్తుల కోసం ఎంతగానో ఎదురుచూస్తున్నాయి. సరైన విద్యార్హతలున్న అభ్యర్థులతో ఆ ఖాళీలను పూరించినప్పుడు వర్చువల్ మ్యూజియంలు/ఇ-మ్యూజియంలు, గ్యాలరీలు, వారసత్వ ప్రదేశాలతో సహా మరిన్ని కళా ఖండాలను సేకరించడం, సంరక్షించడం ద్వారా అవి మన వారసత్వాన్ని, అలాగే భారతదేశ పర్యాటక పరిశ్రమని కాపాడేందుకు దోహదం చేస్తాయి.

22.14. వివిధ భారతీయ భాషల్లో, విదేశీ భాషల్లో అత్యంత నాణ్యమైన అభ్యాస సామాగ్రిని, ఇతర ముఖ్యమైన లిఖిత, మౌఖిక సామాగ్రిని రూపొందించేందుకు గాను భారతదేశం అత్యవసరంగా తన అనువాద, వ్యాఖ్యన కార్యక్రమాలను విస్తరిస్తుంది. ఇందుకు గాను ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ట్రాన్స్ లేషన్  అండ్ ఇంటర్‌ప్రిటేషన్ (ఐఐటిఐ) అనే సంస్థను నెలకొల్పుతుంది. ఆ సంస్థ దేశానికి విశిష్టమైన సేవలు అందిస్తుంది, అలాగే అనేకమంది బహుభాషావేత్తలకు, విషయ నిపుణులకు, అనువాదంలో వ్యాఖ్యానంలో ప్రావీణ్యమున్న వారికి ఉపాధిని కల్పించడంతో పాటు భారతీయ భాషల అభ్యున్నతికి దోహదపడుతుంది. ఐఐటిఐ తన అనువాద, వ్యాఖ్యాన కార్యక్రమాలకోసం విస్తృతంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటుంది. కాలంతో పాటు సహజంగానే ఐఐటిఐ కూడా అభివృద్ధిచెందుతుంది. అర్హులైన అభ్యర్థులు పెరిగినా కొద్దీ ఇతర పరిశోధనా శాఖలతో సమన్వయానికి వీలుగా ఐఐటిఐని ఉన్నత విద్యా సంస్థలోతో సహా అనేక చోట్ల నెలకొల్పడం జరుగుతుంది.

22.15. సంస్కృత భాష చేసిన గణనీయమైన సేవలు, వివిధ ప్రక్రియలలో, విషయాలలో వెలువరించిన సాహిత్యం, సంస్కృత భాష సాంస్కృతిక ప్రత్యేకత, శాస్త్రీయ స్వభావం మొదలైన వాటి రీత్యా దానిని కేవలం ఏకధార (సింగిల్ స్ట్రీమ్) సంస్కృత పాఠశాలలకు పరిమితం చేయకుండా ప్రధాన స్రవంతి విద్యలో, త్రిభాషా సూత్రంలో ఒకటిగా పాఠశాలల్లోకి, ఉన్నత విద్యలోకి తీసుకురావాల్సిన అవసరం వుంది. సంస్కృతిని ఒంటరిగా నేర్పడం కాకుండా ఆసక్తిదాయక వినూత్న పద్ధతుల్లో ఇతర సమకాలీన సబ్జెక్టులతో అంటే గణితం, ఖగోళశాస్త్రం, తత్వశాస్త్రం, భాషాశాస్త్రం నాటకాలు, యోగా మొదలైన వాటితో జోడించి నేర్పించాలి. ఈ విద్యావిధానంలోని మిగతా అంశాలకు అనుగుణంగా సంస్కృత విశ్వవిద్యాలయాలు కూడా మల్టీ బహుశాస్త్ర విషయ విశ్వవిద్యాలయాలుగా మారిపోవాలి. నూతన మల్టీడిసిప్లినరీ విద్యలో అంతటా సంస్కృత విభాగాలు బోధనతోపాటు సంస్కృతంపై సంస్కృత జ్ఞానవ్యవస్థలపై విశిష్టమైన బహు విషయక పరిశోధనలను ప్రారంభించి వాటిని బలోపేతం చేయాలి. ఒక విద్యార్థి ఎంచుకున్నప్పుడు సంస్కృతం సమగ్ర బహుశాస్త్ర విషయ విద్యా శిక్షణా ఉన్నత విద్యలో సహజమైన అంతర్భాగం కావాలి. విద్యలో, సంస్కృతంలో 4 సంవత్సరాల సమీకృత బహుశాస్త్ర విషయ విద్యా శిక్షణా బిఇడి డిగ్రీని ప్రవేశపెట్టడం వల్ల సంస్కృత ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున ఉద్యమ స్ఫూర్తితో వృత్తినైపుణ్యం సాధిస్తారు.

22.16.  అదేవిధంగా భారతదేశం శాస్త్రీయ భాషలను, సాహిత్యాన్ని అధ్యయనం చేసే తన అన్ని విద్యా సంస్థలను, విశ్వవిద్యాలయాలను విస్తరించి, ఇంతవరకు తగిన ఆదరణకు నోచుకోకుండా వందలు, వేల సంఖ్యలో లిఖిత రూపంలో వున్న రచనలను సేకరించి, పరిరక్షించి, అనువదించి, అధ్యయనం చేసేందుకు దృఢ సంకల్పంతో కృషి చేస్తుంది. దేశవ్యాప్తంగా వున్న అన్ని సంస్కృత, భారతీయ భాషల సంస్థలను, విభాగాలను బలోపేతం చేయడం

జరుగుతుంది. అసంఖ్యాకంగా వున్న లిఖిత ప్రతులను, ఇతర విషయాలతో వాటికున్న పరస్పర సంబంధాలను అధ్యయనం చేసేందుకు నూతన విద్యార్థి సమూహాలకు పెద్ద ఎత్తున శిక్షణ ఇవ్వబడుతుంది. శాస్త్రీయ భాషా సంస్థలు తమ అస్తిత్వాన్ని కాపాడుకుంటూనే విశ్వవిద్యాలయాలలో కలసిపోవాలనే లక్ష్యాన్ని పెట్టుకుంటాయి. దానివల్ల ఉపాధ్యాయవర్గం, విద్యార్థులు సైతం పటిష్టమైన, విస్తృతమైన మల్టీడిసిప్లినరీ కార్యక్రమాల్లో అంతర్భాగంగా శిక్షణ పొందవచ్చు. భాషలకు అంకితమైన విశ్వవిద్యాలయాలు కూడా మల్టీడిసిప్లినరీ విద్యా సంస్థలుగా మారిపోతాయి. తద్వారా అవికూడా విద్యలో, ఒక భాషలో ద్వి(డ్యుయెల్)బిఇడి డిగ్రీలను అందించడం, అసాధారణమైన భాషా ఉపాధ్యాయులను అభివృద్ధిపరచడం చేయగలుగుతాయి. అంతేకాకుండా, భాషల కోసం ఒక కొత్త సంస్థను నెలకొల్పాలనే ప్రతిపాదన కూడా వుంది. పాళి, పర్షియన్, ప్రాకృతం భాషలకు ఒక విశ్వవిద్యాలయం పరిధిలో జాతీయ సంస్థను (సంస్థలను) నెలకొల్పడం జరుగుతుంది. భారతీయ కళలు, కళా చరిత్ర, ఇండోలజీ అభ్యసించే సంస్థల, విశ్వవిద్యాలయాల విషయంలో కూడా ఇలాంటి చర్యలే తీసుకుంటారు. ఈ అన్ని అంశాలలో జరిగే విశిష్ట పరిశోధనలకు నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ (ఎన్ఆర్ఎఫ్) మద్దతును అందిస్తుంది.

22.17. శాస్త్రీయ భాషలు, ఆదివాసీ భాషలు, ప్రమాదం అంచున వున్న ఇతర భాషలతో సహా భారతీయ భాషలనన్నింటినీ పరిరక్షించుకునేందుకు, అభివృద్ధిపరచుకునేందుకు నూతనోత్సాహంతో చర్యలు తీసుకోబడతాయి. విస్తృతమైన ప్రజల భాగస్వామ్యం, టెక్నాలజీ (సాంకేతజ్ఞత), క్రౌడ్‌సోర్సింగ్ (అనేకమంది ద్వారా సేకరించే సమాచారం), ఈ ప్రయత్నాలన్నింటిలోనూ కీలకమైన పాత్రను పోషిస్తాయి.

22.18. తాజా బావనల కోసం సులువుగా వుండే, అదేసమయంలో కచ్చితంగా వుండే పదజాలాన్ని కనుక్కునేందుకు, క్రమపద్ధతిలో తాజా నిఘంటువులను వెలువరించేందుకు ప్రపంచ వ్యాప్తంగా అనేక ఇతర భాషలలో విజయవంతంగా అనుసరిస్తున్న పద్ధతిలో భారత రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్‌లో పేర్కొన్న భాషలకు కొంతమంది విద్యావేత్తలు, స్థానిక వక్తలతో కూడిన అకాడమీలను నెలకొల్పడం జరుగుతుంది. ఈ నిఘంటువుల రూపకల్పనలో వీలైన ప్రతిచోటా కామన్ పదాలను ఉపయోగించేందుకు వీలుగా అకాడమీలు పరస్పరం సంప్రదింపులు జరుపుతాయి, ఆయా సందర్భాలలో ప్రజల నుంచి మంచి సూచనలను కూడా తీసుకుంటాయి. ఈ నిఘంటువులను విద్యలో, పత్రికా రచనలో, రచనల్లో, ఉపన్యాసాల తయారీలో, ఇంకా అనేక విషయాల్లో వినియోగించుకునేందుకు వీటికి విస్తృత ప్రాచుర్యం కల్పిస్తారు. అలాగే వీటిని ఆన్‌లైన్‌లో అందుబాటులో వుండేట్టు చూస్తారు, పుస్తకరూపంలో కూడా వెలువరిస్తారు. ఎనిమిదవ షెడ్యూల్‌లో పేర్కొన్న భాషలకోసం కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాను సంప్రదించి లేదా సమన్వయంతో ఈ అకాడమీలను ఏర్పాటు చేస్తుంది. ఎక్కువ మంది మాట్లాడే ఇతర భారతీయ భాషల విషయంలో కూడా కేంద్ర ప్రభుత్వం మరియు/లేదా రాష్ట్ర ప్రభుత్వాలు ఇలాంటి అకాడమీలను నెలకొల్పుతాయి.

22.19. భారతదేశంలోని అన్ని భాషలను, వాటితో అనుబంధం వున్న కళలను, సంస్కృతిని వెబ్ ఆధారిత వేదిక/పోర్టల్/వికీ ద్వారా డాక్యుమెంట్ చేసి భద్రపరచడం జరుగుతుంది. ప్రమాదం అంచున వున్న భాషలను, ఇతర భారతీయ భాషలనన్నింటినీ వాటి తాలూకు మహత్తర స్థానిక కళలను, సంస్కృతిని భద్రపరచడమే దీని వెనక వున్న ఉద్దేశం. ఆ వేదికలో వీడియోలు, నిఘంటువులు, రికార్డింగులు, ఇంకా ఆ భాషలో ప్రజల (ప్రత్యేకించి వృద్ధుల) సంభాషణలు, కథలు, కవితా పఠనాలు, నాటక ప్రదర్శనలు, జానపద గేయాలు, నృత్యాలు మొదలైనవి అనేకం వుంటాయి. ఆ ప్రయత్నాలకు తమ వంతు చేయూతనిచ్చేందుకు సంబంధిత విషయాలను ఆ వేదిక/పోర్టల్స్/వికీస్‌లో చేర్చేందుకు దేశమంతటినుంచి ప్రజలను ఆహ్వానించడం జరుగుతుంది. ఆ వేదికలను సుసంపన్నం చేసేందుకు విశ్వవిద్యాలయాలు, వాటి పరిశోధక బృందాలు పరస్పరం కలసి పనిచేస్తాయి. దేశవ్యాప్తంగా వున్న సమాజాలతో సంప్రదింపులు జరుపుతాయి. ఈ భద్రతా ప్రయత్నాలకు, చరిత్ర, పురావస్తుశాస్త్రం, భాషలు మొదలైన అనుబంధ పరిశోధనా ప్రాజెక్టులకు నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ (ఎన్ఆర్ఎఫ్) నిధులను సమకూరుస్తుంది.

22.20. స్థానిక నిపుణుల వద్ద మరియు/లేదా ఉన్నత విద్యా వ్యవస్థ పరిధిలో భారతీయ భాషలను, కళలను, సంస్కృతిని అభ్యసించే అన్ని వయసుల ప్రజలకు ఉపకారవేతనాలు ఏర్పాటుచేయటం జరుగుతుంది. భారతీయ భాషల పురోభివృద్ధి అనేది ప్రజలు వాటిని క్రమబద్ధంగా ఉపయోగించినప్పుడే, వాటిని బోధనకు, అభ్యాసానికి ఉపయోగించినప్పుడే సాధ్యపడుతుంది. భారతీయ భాషలకు చెందిన వివిధ తరగతులలో విశిష్ట పద్యానికి, గద్యానికి బహుమతులవంటి ప్రోత్సాహకాలు ఇవ్వబడతాయి. అన్ని భారతీయ భాషల్లో శక్తివంతమైన కవిత్వం, నవలలు, కాల్పనికేతర పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు, పత్రికా రచనలు, ఇతర రచనలు వెలువడేందుకు అవి దోహదం చేస్తాయి. ఉద్యోగావకాశాలకు అవసరమైన అర్హతలలో ఒకటిగా భారతీయ భాషల ప్రాముఖ్యతను కూడా చేర్చడం జరుగుతుంది.

## 23. సాంకేతిక పరిజ్ఞాన వినియోగం, అనుసంధానం

23.1. సమాచార, ప్రసార మాధ్యమ సాంకేతజ్ఞత (కమ్యూనికేషన్ టెక్నాలజీ)లో, అంతరిక్షం వంటి అత్యాదునిక క్షేత్రాలలో భారతదేశం ప్రపంచంలోని అగ్రగామి దేశాల్లో ఒకటిగా వుంది. మొత్తం దేశాన్ని డిజిటల్‌పరంగా సాధికార సమాజంగా, ఆర్థిక జ్ఞానవ్యవస్థగా మార్చడానికి డిజిటల్ ఇండియా ప్రచారం తోడ్పడింది. ఈ మార్పులో విద్య ఒక సంక్లిష్టమైన పాత్రను పోషిస్తే, స్వయంగా సాంకేతిక పరిజ్ఞానం విద్య ప్రయోజనాలను పెంపొందించడంలో, ఫలితాలలో చాలా ముఖ్య భూమికను పోషిస్తుంది. ఈవిధంగా సాంకేతిక పరిజ్ఞానానికీ విద్యకూ మధ్య అన్ని స్థాయిలలో ఉభయ దిశల్లో ఉపయోగపడుతుంది.

23.2 సాంకేతిక సామర్థ్యం వున్న ఉపాధ్యాయుల, విద్యార్థి ఎంటర్‌ప్రెన్యూర్లతో సహా ఇతర ఎంటర్‌ప్రెన్యూర్ల సృజనాత్మకతతో అత్యంత వేగవంతంగమైన సాంకేతిక అభివృద్ధికి వున్న సంబంధం రీత్యా విద్యపై సాంకేతిక పరిజ్ఞానం అనేకరకాలుగా ప్రభావితం చేస్తుందని స్పష్టమవుతుంది; అయితే ప్రస్తుత సమయంలో వాటిలో కొన్నింటిని మాత్రమే ముందుగా తెలుసుకునేందుకు వీలవుతుంది. నూతన టెక్నాలజీతో కూడిన ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (కృత్రిమ మేధస్సు), మెషిన్ లెర్నింగ్, బ్లాక్ చైన్స్, స్మార్ట్ బోర్డ్స్, లెక్కలు చేయగల చేతి పరికరాలు, విద్యార్థుల ప్రగతిని పరీక్షించే కంప్యూటర్ పరీక్షా విధానాలు, ఇతర రకాల విద్యాపరమైన సాఫ్ట్‌వేర్‌లు, హార్డ్‌వేర్‌లు తరగతి గదిలో విద్యార్థులు ఏం నేర్చుకుంటున్నారనే విషయాన్ని మాత్రమే మార్చడం కాక, ఎలా నేర్చుకుంటున్నారు అనే దానిని కూడా మారుస్తాయి. అందువల్ల ఈ విషయాలలో సాంకేతికపరమైన, విద్యాపరమైన రంగాలు రెండింటిలోనూ విస్తృతంగా పరిశోధనలు జరగాల్సిన అవసరం వుంది.

23.3. విద్యకు సంబంధించిన విభిన్న అంశాలను మెరుగుపరిచేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడాన్ని సంఘటితపరచడాన్ని సమర్థించడం, అనుసరించడం జరుగుతుంది; అయితే వాటిని ఆచరణలో పెట్టేముందు ఆయా సందర్భాలను అనుసరించి ఈ ప్రయత్నాలనన్నింటినీ విస్తృతంగా, పారదర్శకంగా విశ్లేషించాల్సి వుంటుంది. పాఠశాలకు, ఉన్నత విద్యకు రెండింటికీ అభ్యాసం, మూల్యాంకనం, ప్రణాళిక, పరిపాలన మొదలైనవాటిని వృద్ధి చేసేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడంపై ఆలోచనలను పంచుకునే వేదికను ఏర్పాటు చేసేందుకుగాను నేషనల్ ఎడ్యుకేషనల్ టెక్నాలజీ ఫోరమ్ (ఎన్‌ఇటిఎఫ్)ను నెలకొల్పడం జరుగుతుంది. ఎన్‌ఇటిఎఫ్ లక్ష్యం విద్యా సంస్థలకు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు, ఇతర వాటాదార్లకు నాయకత్వాన్ని అందించి సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రవేశపెట్టడం, విస్తరించడం, వినియోగించడంలో నిర్ణయాలు తీసుకోడానికి వీలుకల్పించడం; అలాగే వాటికి తాజా పరిజ్ఞానాన్ని, పరిశోధనని, ఉత్తమ పద్ధతులను సంప్రదించే, పంచుకునే అవకాశాన్ని కూడా ఇది కల్పిస్తుంది. ఎన్‌ఇటిఎఫ్ కర్తవ్యాలు ఇలా వుంటాయి:

(ఎ) కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంస్థలకు సాంకేతిక పరిజ్ఞానంపై ఆధారపడిన విషయాలపై స్వతంత్ర సాక్ష్యాధార ప్రాతిపదికగల సూచనలు చేయడం.

(బి) విద్యాపరమైన సాంకేతిక పరిజ్ఞానంలో మేధోపర, సంస్థాగత సామర్థ్యాలను నిర్మించడం.

(సి) ఈ డొమైన్‌లో వ్యూహాత్మక కీలక క్షేత్రాలను గుర్తించడం.

(డి) పరిశోధనకు, వినూత్న ఆలోచనలకు నూతన మార్గాలను అన్వేషించడం.

23.4 శరవేగంగా మారుతున్న విద్యా సాంకేతికపరిజ్ఞాన రంగంలో సదా ప్రాసంగికతతో వుండేందుకు నేషనల్ ఎడ్యుకేషనల్ టెక్నాలజీ ఫోరమ్ (ఎన్ఇటిఎఫ్) విద్యా సాంకేతిక పరిజ్ఞానంతో నూతన కల్పనలు చేసేవారితో, ప్రాక్టీషనర్స్‌తో సహా అనేక వనరుల నుంచి క్రమబద్ధంగా సాధికార డాటాను సేకరిస్తుంది. అలాగే ఆ డాటాను విశ్లేషించేందుకు విభిన్న పరిశోధకులను వినియోగిస్తుంది. జ్ఞానానికి, ఆచరణకు సంబంధించిన శక్తివంతమైన సంస్థ అభివృద్ధికి తోడ్పడుతూ నేషనల్ ఎడ్యుకేషనల్ టెక్నాలజీ ఫోరమ్ జాతీయ, అంతర్జాతీయ సాంకేతిక పరిశోధకులనుంచి, ఎంటర్‌ప్రెన్యూర్లనుంచి, ప్రాక్టీషనర్లనుంచి ఉత్పాదకాలను అభ్యర్థించేందుకు అనేక ప్రాంతీయ, జాతీయ స్థాయి సదస్సులను, కార్యశాల(వర్క్‌షాప్)లను నిర్వహిస్తుంది.

23.5. ఈ సాంకేతికపరమైన ప్రయత్నాల ముఖ్యోద్దేశం బోధన, అభ్యాస, మూల్యాంకన ప్రక్రియలను మెరుగుపరిచేందుకు, ఉపాధ్యాయుల తయారీ, వృత్తిపర అభివృద్ధి, విద్య అందుబాటును పెంచడం, విద్యా ప్రణాళికను క్రమబద్ధీకరించడం, యాజమాన్యం, పరిపాలన అలాగే అడ్మిషన్లు, హాజరు, మూల్యాంకనం మొదలైన ప్రక్రియలకు మద్దతునివ్వడం.

23.6. పైన పేర్కొన్న అన్ని ప్రయోజనాలకోసం, ఒక విలక్షణమైన ఎడ్యుకేషనల్ సాఫ్ట్‌వేర్‌ని అభివృద్ధిపరచి అన్ని స్థాయిల విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుంది. ఆ సాఫ్ట్ వేర్‌ని అన్ని ప్రధాన భారతీయ భాషల్లో రూపొందించి దివ్యాంగ విద్యార్థులతో సహా మారుమూల ప్రాంతాలలోని విద్యార్థులకు కూడా అందుబాటులోకి తీసుకొస్తారు. బోధన, అభ్యాస, ఇ-కంటెంట్‌లను అన్ని రాష్ట్రాలు అన్ని ప్రాంతీయ భాషల్లో అభివృద్ధిపరచడమనేది కొనసాగుతుంది. ఆ ప్లాట్‌ఫామ్‌ని ఇ-కంటెంట్ ద్వారా ఉపాధ్యాయుల వృత్తిపరమైన పురోభివృద్ధికి కూడా వినియోగించుకోవచ్చు. దిక్ష (డిఐకెఎస్‌హెచ్ఎ)ను ఇతర ఎడ్యుకేషనల్ టెక్నాలజీ కార్యక్రమాలను అభివృద్ధిపరిచేందుకు, విస్తరించేందుకు సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషనల్ టెక్నాలజీ (సిఐఇటి)ని బలోపేతం చేయడం జరుగుతుంది. ఉపాధ్యాయులు ఇ-కంటెంట్స్‌ని బోధన, అభ్యాస పద్ధతులలో తగిన విధంగా ప్రవేశపెట్టేందుకు వీలుగా వారికి అవసరమైన సాధనాలను అందుబాటులోకి తెస్తారు. దిక్ష (డిఐకెఎస్‌హెచ్ఎ), స్వయం (ఎస్‌డబ్ల్యుఎవైఎఎం) సాంకేతికతపై ఆధారిత విద్యా వేదికలను పాఠశాల, ఉన్నత విద్యలతో సంఘటితం చేస్తారు, ఉపయోగించేవారిద్వారా శ్రేణులను, సమీక్షలను చేరుస్తారు. దానివల్ల విషయ వికాసకుల(కంటెంట్ డెవలపర్స్)కు, దీనిని వినియోగించేవారికి స్నేహపూర్వకంగా, నాణ్యమైన విషయంతో(కంటెంట్) వుండేలా తీర్చిదిద్దడం సాధ్యమవుతుంది.

23.7. విద్యా వ్యవస్థను అనివార్యంగా మార్పునకు గురిచేస్తున్న పరివర్తనాత్మక సాంకేతికపరిజ్ఞానం పెరగడం పట్ల ప్రత్యేక శ్రద్ధచూపాల్సిన అవసరం వుంది. 1986/1992 జాతీయ విద్యా విధానాలను రూపొందిస్తున్నప్పుడు ఇంటర్నెట్ తీసుకురాబోయే పరివర్తనాత్మక ప్రభావాన్ని ముందే ఊహించడం సాధ్యపడలేదు. ప్రస్తుత మన విద్యా వ్యవస్థకు ఈ వేగవంత, పరివర్తనాత్మక మార్పులను ఎదుర్కొనే సామర్థ్యం లేకపోవడం వల్ల తీవ్రమైన పోటీ ప్రపంచంలో వ్యక్తిపరంగానూ, జాతీయస్థాయిపరంగానూ చాలా నష్టం వాటిల్లుతోంది. ఉదాహరణకి ఇప్పటికే కంప్యూటర్లు వాస్తవిక, విధానపర జ్ఞానం విషయంలో మానవులను అధిగమించి ముందుకు వెళ్లగా, మన విద్య అన్ని స్థాయిల్లో వారి అగ్రశ్రేణి సామర్థ్యాలను అభివృద్ధిపరిచే ఉద్దేశంతో విద్యార్థులపై తీవ్రమైన ఒత్తిడిని పెంచుతోంది.

23.8. కృత్రిమ మేధస్సు (ఎఐ), 3-డి/7-డి/వర్చువల్ రియాలిటీ ఒక తిరుగులేని పరివర్తనాత్మక సాంకేతిక పరిజ్ఞానం ఆవిర్భావించిన సమయంలో ఈ విద్యా విధానం రూపుదిద్దుకున్నది. కృత్రిమ మేధస్సు ఆధారిత ప్రిడిక్షన్ ఖర్చు తగ్గిపోవడం, కృత్రిమ మేధస్సు (ఎఐ) మాచ్ అవడం లేదా నిశితంగా పనిచేయడం వల్ల డాక్టర్ల వంటి వృత్తినిపుణులైన వారికి కూడా కొన్ని ప్రిడిక్టివ్ టాస్క్‌ల (అంచనావేసే పనుల) విషయంలో ఎంతో విలువైన సహాయకారిగా తయారైంది. పనిప్రదేశంలో కృత్రిమ మేధస్సు (ఎఐ) పరివర్తనాత్మక శక్తి ఎలాంటిదో సుస్పష్టం, విద్యా వ్యవస్థ దాని విషయంలో సత్వరమే స్పందించాల్సిన అవసరం వుంది. నేషనల్ ఎడ్యుకేషనల్ టెక్నాలజీ ఫోరం (ఎన్ఇటిఎఫ్) శాశ్వత కర్తవ్యాలలో ఒకటి. కొత్తగా వస్తున్న ఈ సాంకేతిక పరిజ్ఞానాలను, వాటి పరివర్తనాత్మక రూపురేఖని బట్టి వర్గీకరించి, విశ్లేషణలను ఎప్పటికప్పుడు మానవ వనరుల మంత్రిత్వ శాఖకు (ఎంహెచ్ఆర్డి) నివేదించాల్సి వుంటుంది.ఆ సమాచారాన్ని/సూచనలను అనుసరించి ఏ సాంకేతిక పరిజ్ఞానాల ఆవిర్భావం విద్యా వ్యవస్థ సత్వర స్పందనను డిమాండ్ చేస్తుందో ఎంహెచ్ఆర్డి అధికారికంగా గుర్తిస్తుంది.

23.9. ఒక కొత్త పరివర్తనాత్మక సాంకేతిక పరిజ్ఞానాన్ని (డిస్‌రప్టివ్ టెక్నాలజీని) ఎంహెచ్ఆర్డి అధికారికంగా గుర్తించిన తరువాత ఆ సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రవేశపెట్టేందుకు లేదా విస్తరించేందుకు నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ (ఎన్ఆర్ఎఫ్) చర్యలు తీసుకుంటుంది. కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్(ఎఐ)) నేపథ్యంలో ఎన్ఆర్ఎఫ్ మూడు కోణాల విధానాన్ని అనుసరిస్తుంది: (ఎ) కీలకమైన కృత్రిమ మేధస్సు పరిశోధనను ముందుకు తీసుకెళ్లడం (బి) అనువర్తన ఆధారిత పరిశోధన(అప్లికేషన్ బేస్డ్ రీసెర్చ్)ని అభివృద్ధిపరచడం, అమలుపరచడం (సి) కృత్రిమ మేధస్సును ఉపయోగించి ఆరోగ్య పరిరక్షణ, వ్యవసాయం, వాతావరణ మార్పు వంటి రంగాలలో ప్రపంచ వ్యాప్త సవాళ్లను ఎదుర్కొనే కృషిలో భాగంగా అంతర్జాతీయ పరిశోధనను ముందుకుతీసుకెళ్లడం.

23.10. ఉన్నత విద్యా సంస్థలు పరివర్తనాత్మక సాంకేతిక పరిజ్ఞానాలపై పరిశోధనలు నిర్వహించే కీలకమైన పాత్రను పోషించడం మాత్రమే కాకుండా అందులో నిర్దేశాత్మక సామగ్రి తాలూకు ప్రారంభ వెర్షన్లను కూడా రూపొందిస్తాయి. అలాగే ఈ అత్యాధునిక రంగాలలో ఆన్‌లైన్ కోర్సులతో పాటుగా సాధారణ కోర్సులను ప్రవేశపెడతాయి; నిపుణ విద్య వంటి నిర్దిష్ట క్షేత్రాలలో వాటి ప్రభావాన్ని మూల్యాంకనం చేస్తాయి. ఈ సాంకేతిక పరిజ్ఞానం పరిపూర్ణంగా ఎదిగిన తరువాత ఉన్నత విద్యా సంస్థలు వేలాది మంది విద్యార్థులతో ఈ బోధనలు, నైపుణ్యాల ప్రయత్నాలను మదింపు చేసి ఆదర్శవంతమైన స్థితికి చేరుకుంటాయి, అలాగే ఉపాధికి సంసిద్ధంచేసే శిక్షణను కూడా లక్ష్యంగా చేసుకుంటాయి. ఈ పరివర్తనాత్మక (డిస్‌రప్టివ్) సాంకేతిక పరిజ్ఞానాలు వచ్చి కొన్ని ఉద్యోగాల అవసరం లేకుండా చేస్తాయి, అందువల్ల ఉద్యోగాల కల్పనకు, వాటిని కొనసాగించ డానికి స్కిల్లింగ్ అండ్ డిస్కిల్లింగ్ వంటి సమర్థవంతమైన విధానాలు రెండింటికీ ఎంతో ప్రాముఖ్యత వుంటుంది. నాణ్యతను పరిరక్షించడంలో అవి కీలకపాత్రను పోషిస్తాయి. అలాంటి శిక్షణను ఇచ్చేందుకు సంస్థాగత, సంస్థేతర భాగస్వాములను ఆమోదించేందుకు గాను విద్యాసంస్థలకు స్వయంప్రతిపత్తి వుంటుంది. ఆ శిక్షణను నైపుణ్యాలతో, ఉన్నత విద్యా ఫ్రేమ్‌వర్క్‌లతో సంఘటితం చేయడం జరుగుతుంది.

23.11. విశ్వవిద్యాలయాలు మెషిన్ లెర్నింగ్ వంటి కీలకమైన రంగాలలో, 'ఎఐ+ఎక్స్' వంటి బహుశాస్త్ర విషయ క్షేత్రాలలో, ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయం, న్యాయశాస్త్రం వంటి వృత్తిపర రంగాలలో పిహెచ్‌డి డిగ్రీలు అందించడాన్ని లక్ష్యంగా పెట్టుకుంటాయి. స్వయం (ఎస్‌డబ్ల్యుఎవైఎఎం) వంటి వేదికల ద్వారా ఈ రంగాలలో పలు కోర్సులను అభివృద్ధిపరచడం, విస్తరించడం కూడా చేయవచ్చు. ఈ ఆన్‌లైన్ కోర్సులను అండర్ గ్రాడ్యుయేట్, వృత్తివిద్యా కార్యక్రమాలలో, సంప్రదాయ పద్ధతులలో బోధించవచ్చు. ఉన్నత విద్యా సంస్థలు కృత్రిమ మేధస్సు (ఎఐ)కి మద్దతునిచ్చేందుకు డాటా అన్నొటేషన్ (సమాచార విశ్లేషణ), ఇమేజ్ క్లాసిఫికేషన్ (చిత్తర్వుల వర్గీకరణ), స్పీచ్

ట్రాన్స్‌క్రిప్షన్ (ఉపన్యాసాలను అక్షరబద్ధం చేయడం) వంటి తక్కువ ప్రావీణ్యత అవసరమైన పనుల లక్ష్యా(టాస్క్)న్ని అందించవచ్చు. పాఠశాల విద్యార్థులకు భాషలను బోధించే ప్రయత్నాలను విభిన్న భారతీయ భాషల సహజ భాషా ప్రక్రియలను అభివృద్ధిపరిచే ప్రయత్నాలతో జోడించవచ్చు.

23.12. పరివర్తనాత్మక సాంకేతిక పరిజ్ఞానాలు ఆవిర్భవించిన నేపథ్యంలో వాటి తీవ్రమైన పరివర్తనా ప్రభావాల గురించి సాధారణ ప్రజానీకంలో అవగాహనను పెంపొందించడం ద్వారా పాఠశాలలు విద్యను కొనసాగించేందుకు సహాయపడటం, అందుకు సంబంధించిన ఇతర విషయాలను కూడా పరిష్కరించడం జరుగుతుంది. పాఠశాలలో వర్తమాన వ్యవహారాలను, నైతిక సమస్యలను చర్చిస్తున్నప్పుడు నేషనల్ ఎడ్యుకేషనల్ టెక్నాలజీ ఫోరం (ఎన్ఇటిఎఫ్), మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ (ఎంహెచ్ఆర్డి) గుర్తించిన పరివర్తనాత్మక సాంకేతిక పరిజ్ఞానాలపై కూడా చర్చించడం జరుగుతుంది.

23.13. కృత్రిమ మేధస్సు సాంకేతిక పరిజ్ఞానాలకు డాటా అత్యంత కీలకమైనది. డాటా నిర్వహణ, డాటా భద్రత వంటి వాటితో సంబంధమున్న గోప్యతా(ప్రైవసీ)చట్టాలు, ప్రమాణాలు వంటి సమస్యల పట్ల అవగాహన చాలా ముఖ్యం. కృత్రిమ మేధస్సుపై ఆధారపడిన సాంకేతిక పరిజ్ఞానాలను అభివృద్ధిరపచడం చుట్టూ, వాటి విస్తరణ చుట్టూ వున్న నైతిక సమస్యలపై దృష్టిపెట్టల్సిన అవసరం కూడా వుంటుంది. అవగాహనను పెంపొందించే ఈ చర్యలలో విద్య చాలా కీలకపాత్రను పోషిస్తుంది. ఇతర పరివర్తనాత్మక సాంకేతిక పరిజ్ఞానాలు మానవ ప్రస్తుత జీవన విధానాన్ని మార్చివేస్తాయని భావించబడుతోంది. అందువల్ల మనం విద్యార్థులకు విద్యను అందిస్తున్న విధానంలో, పరిశుభ్రమైన, పునరుద్ధరించేందుకు వీలైన శక్తి, నీటి పరిరక్షణ, స్థిరమైన వ్యవసాయం, పర్యావరణ సంరక్షణ, ఇతర హరిత కార్యక్రమాలు కూడా చేర్చాలి; వీటన్నింటికీ కూడా విద్యలో ప్రాథమిక ప్రాధాన్యతనివ్వాలి.

## 24. ఆన్‌లైన్, డిజిటల్ విద్య: సాంకేతిక పరిజ్ఞానాన్ని సమరీతిలో వినియోగిం చేలా చూడటం

24.1. నూతన పరిస్థితులకు, వాస్తవికతలకు కొత్త చర్యలు అవసరమవుతాయి. ఇటీవలి అంటువ్యాధుల, మహమ్మారుల విజృంభణ రీత్యా ఎప్పుడు, ఎక్కడ సంప్రదాయిక ప్రత్యక్ష పద్ధతి విద్య సాధ్యం కాకపోయినా మనం ప్రత్యామ్నాయ పద్ధతిలో నాణ్యమైన విద్యను అందించేందుకు సంసిద్ధంగా వుండాలి. ఈ సందర్భంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం ప్రాధాన్యతను, దాని ప్రయోజనాలను జాతీయ విద్యా విధానం 2020 గుర్తించింది. అదేసమయంలో అందులోని తీవ్రమైన సమస్యలను, ప్రమాదాలను కూడా దృష్టిలోపెట్టుకుంది. దానివల్ల సంభవించే నష్టాలను తగ్గిస్తూ ఆన్‌లైన్/డిజిటల్ విద్య వల్ల ఏవిధంగా మంచి ఫలితాలను పొందవచ్చో చాలా జాగ్రత్తగా రూపొందించి, సముచితంగా సమీక్షించాలని ఈ విధానం నిర్దేశిస్తోంది. ఈలోగా ప్రస్తుతమున్న డిజిటల్ వేదికలను, ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ (ఐసిటి) ఆధారిత విద్యా కార్యక్రమాలను అందరికీ నాణ్యమైన విద్యను అందించడంలో ప్రస్తుత, భవిష్యత్ సవాళ్ళను ఎదుర్కొనేందుకు వీలుగా తప్పనిసరిగా విస్తరించాల్సిన అవసరం వుంది.

24.2. అయితే, డిజిటల్ ఇండియా ప్రచారం, అందరికీ అందుబాటులో కంప్యూటర్ పరికరాలు లభించేలా చేయడం వంటి ప్రయత్నాల ద్వారా డిజిటల్ సమస్యలను పరిష్కరించకపోతే ఆన్‌లైన్/డిజిటల్(అంకాత్మక)విద్య ఫలితాలను పొందడం సాధ్యంకాదు. ఆన్‌లైన్ విద్యకు సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించడం ద్వారా ముఖ్యంగా సమానత్వ సమస్యలను పరిష్కరించవచ్చు.

24.3. ఉపాధ్యాయులను సమర్థవంతులైన శిక్షకులుగా అభివృద్ధిపరిచేందుకు వారికి సముచిత శిక్షణ అవసరం. సంప్రదాయిక తరగతి గదిలో మంచి ఉపాధ్యాయుడిగా వున్న వ్యక్తి ఆన్‌లైన్ తరగతి గదిలో కూడా మంచి ఉపాధ్యాయుడిగా వుంటాడని భావించేందుకు వీలులేదు. బోధనా శాస్త్రంలో, ఆన్‌లైన్ మూల్యాంకనాలలో కూడా

విభిన్న విధానాలు, మార్పులు అవసరమవుతాయి. ఆన్‌లైన్ పరీక్షలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నప్పుడు అనేక సవాళ్లు ఎదురవుతాయి. ఆన్‌లైన్ నేపథ్యంలో అడిగే ప్రశ్నల రకాలకు పలు పరిమితులు వుండటం, నెట్‌వర్క్ నిర్వహణ, విద్యుత్ అంతరాయాలు, నీతి బాహ్య పద్ధతులను అరికట్టడం వంటి ఎన్నో సమస్యలు వుంటాయి. ప్రదర్శనాత్మక కళలు (పెర్ఫార్మింగ్ ఆర్ట్స్), సైన్స్ (విజ్ఞాన శాస్త్రం), ప్రయోగాలు వంటి కొన్ని రకాల కోర్సులకు/సబ్జెక్టులకు ఆన్‌లైన్/డిజిటల్ విద్యలో పరిమితులు వుంటాయి; వినూత్న చర్యల ద్వారా వాటిని సాధ్యమైనంతమేరకు అధిగమించాలి. అంతేకాకుండా ఆన్‌లైన్ విద్యను అనుభవపూర్వక విద్యగా, కార్యక్రమాల ఆధారిత అభ్యాసంగా మార్చకపోతే అది సమాజం మీద పరిమిత దృష్టిని కేంద్రీకరించే స్క్రీన్ బేస్డ్ (తెర ఆధారిత) విద్యగా, సైకోమీటర్ (యాంత్రిక మానసిక)కోణాల అభ్యాసంగా మారిపోతుంది.

24.4 పాఠశాల మొదలుకుని ఉన్నత విద్య వరకు అన్ని స్థాయిల్లో బోధన, అభ్యాసాల్లో సాంకేతిక పరిజ్ఞానం పెరిగిపోతుండటం, డిజిటల్ సాంకేతిక పరిజ్ఞానాల ఆవిర్భావం నేపథ్యంలో ఈ విద్యా విధానం దిగువ చర్యలను చేపట్టాలని సిఫారసు చేస్తోంది:

(ఎ) **ఆన్‌లైన్ విద్య కోసం మార్గదర్శక (పైలెట్)అధ్యయనాలు:** ఆన్‌లైన్ విద్య వల్ల కలిగే నష్టాలను తగ్గించేందుకు విద్యార్థులు, ఆన్‌లైన్ పరికరాలకు వ్యసనపూరితంగా అలవాటు పడటం, ఎక్కువగా కోరుకునే ఇ-కంటెంట్ ఫార్మెట్ల (ఎలక్ట్రానిక్/డిజిటల్ వస్తు రూపం) వంటి సమస్యలను నివారించడాన్ని దృష్టిలో పెట్టుకుని ఆన్‌లైన్ విద్యతో సాధారణ విద్యను సంఘటితపరచడం వల్ల కలిగే ప్రయోజనాలను విశ్లేషించేందుకు సమాంతరంగా ఎన్ఇటిఎఫ్, సిఐఇటి, ఎన్ఐఓఎస్, ఐఐటిలు, ఎన్ఐటిల వంటి సముచిత సంస్థల ద్వారా వరుసగా పైలెట్ అధ్యయనాలు నిర్వహించబడతాయి. వాటి ఫలితాలను ప్రజలకు బహిరంగపరచడం, వాటిని నిరంతరాభివృద్ధికి వినియోగించుకోవడం జరుగుతుంది.

(బి) **డిజిటల్ మౌలిక సదుపాయాలు:** భారతదేశ స్థాయిని, వైవిధ్యతను, సంక్లిష్టతను పరిష్కరించేందుకు విద్యారంగంలో బహిరంగ, పరస్పర, పరిణామం చెందగల, ప్రజా డిజిటల్ మౌలిక సదుపాయాలను సృష్టించాల్సిన అవసరముంది. వాటిని అనేక ప్లాట్‌ఫాంలలో, పాయింట్ సొల్యూషన్లలో వినియోగించవచ్చు. అత్యంత వేగంగా మార్పు చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానం వల్ల ఈ సాంకేతిక పరిజ్ఞాన ఆధారిత పరిష్కారాలు పనికిరాకుండాపోవడం జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

(సి) **ఆన్‌లైన్ బోధనా వేదిక, పరికరాలు:** విద్యార్థుల పురోగతిని పర్యవేక్షించేందుకు గాను ఉపాధ్యాయులకు స్వయం (ఎస్‌డబ్ల్యుఎవైఎఎం), దిక్ష (డిఐకెఎస్‌హెచ్ఎ) వంటి సముచిత వేదికలు నిర్మాణాత్మక, వాడకందార్లకు స్నేహపూర్వకంగా వుండే, అమూల్యమైన సహాయక పరికరాలను అందిస్తాయి. ప్రస్తుత మహమ్మారి వల్ల స్పష్టమైనట్టు ఆన్‌లైన్ తరగతుల నిర్వహణకు టూ వే వీడియో, టూ వే ఆడియో ఇంటర్‌ఫేస్ వంటి పరికరాలు ఒక వాస్తవిక ఆవశ్యకత.

(డి) **కంటెంట్‌ని సృష్టించడం, డిజిటల్ భాండాగారం, వ్యాప్తి:** కోర్సువర్క్, గేమ్స్ & సిమ్యులేషన్స్ ని నేర్చుకోవడం, ఆగ్‌మెంటెడ్ రియాలిటీ, వర్చువల్ రియాలిటీలతో సహా విషయా(కంటెంట్)నికి సంబంధించిన ఒక అంక్యాత్మక (డిజిటల్) భాండాగారాన్ని అభివృద్ధిపరచడం జరుగుతుంది. అందులో దాని సామర్థ్యాన్ని, నాణ్యతని వినియోగదార్లు స్వయంగా శ్రేణీకరించడం ద్వారా అంచనావేసే స్పష్టమైన ప్రజా వ్యవస్థ కూడా వుంటుంది. వినోద భరిత అభ్యాసం కోసం విద్యార్థులకు సముచిత ఆప్‌లు, భారతీయ కళలను, సంస్కృతిని వినోదాత్మకంగా చెప్పే వాటిని వివిధ భాషలలో, స్పష్టమైన నిర్వహణా నిర్దేశాలతో సృష్టించడం అలాగే ఇ-కంటెంట్ యంత్రాంగాన్ని అందించడం జరుగుతుంది.

(ఇ) **డిజిటల్ సమస్యలకు పరిష్కారం:** దేశ జనాభాలో గణనీయమైన సంఖ్యలో జనాలకు డిజిటల్ సౌకర్యం అందుబాటు చాలా పరిమితంగా వుందన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకుని టెలిదృక్పథం, రేడియో, సామాజిక రేడియో వంటి ప్రస్తుత మాస్ మీడియాని ఈ కార్యక్రమాల ప్రసారానికి విస్తృతంగా ఉపయోగించుకోవడం జరుగుతుంది. విద్యార్థుల అవసరాలను తీర్చేందుకు ఇలాంటి విద్యా కార్యక్రమాలు 24/7 (రోజుకు 24 గంటలు, వారానికి 7 రోజులు) అందుబాటులో వుంటాయి. ఇవి అన్ని భారతీయ భాషలలోనూ లభించే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారు. ఉపాధ్యాయులకు, విద్యార్థులకు సాధ్యమైనంత వరకు ఈ డిజిటల్ కంటెంట్ వారి బోధనా మాధ్యమంలోనే వుండేట్టు చూస్తారు.

(ఎఫ్) **వర్చువల్ లాబ్‌లు:** దిక్ష (డిఐకెఎస్‌హెచ్‌ఎ), స్వయం (ఎస్‌డబ్లుఎవైఎఎం), స్వయంప్రభ (ఎస్‌డబ్లుఎవైఎఎంపిఆర్‌ఎబిహెచ్‌ఎ) వంటి ప్రస్తుత ఇ-లెర్నింగ్ వేదికలు సమమైన, నాణ్యమైన,, ప్రయోగాత్మక, ప్రత్యక్ష పద్ధతిన అభ్యాస అనుభవాలను అందుబాటులో వుండేలా వర్చువల్ లాబ్స్ ని సృష్టించేలా చర్యలు తీసుకుంటాయి. సామాజికంగా, ఆర్థికంగా వెనుకపాఠశాలన వర్గానికి (ఎస్‌ఇడిజి) చెందిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ముందుగాప్రీలోడెడ్ కంటెంట్‌తో కూడిన టాబ్లెట్స్ వంటి పరికరాలు తగువిధంగా అందుబాటులో వుండేలా చూడటం, వాటిని అభివృద్ధి పరచడంలను పరిగణనలోకి తీసుకుంటారు.

(జి) **ఉపాధ్యాయులకు శిక్షణ, ప్రోత్సాహకాలు:** ఆన్‌లైన్ వేదికలను, పరికరాలను ఉపయోగించుకుని తమను తాము ఉన్నత శ్రేణి ఆన్‌లైన్ కంటెంట్ రూపకర్తలుగా ఎలా మలచుకోవాలి అనే విషయమై ఉపాధ్యాయులు అభ్యాసక కేంద్రీయ బోధనా శాస్త్రంలో కఠినమైన శిక్షణను పొందాల్సి వుంటుంది. విషయం(కంటెంట్)లోనూ, పరస్పర సంబంధాలలోనూ విద్యార్థులు చురుకుగా పాల్గొనేట్టు చేయడంలో ఉపాధ్యాయుల పాత్రకు ప్రత్యేక ప్రాధాన్యత వుంటుంది.

(హెచ్) **ఆన్‌లైన్ మూల్యాంకనం, పరీక్షలు:** ప్రతిపాదిత నేషనల్ అసెస్‌మెంట్ సెంటర్ లేదా పరఖ్ (పిఎఆర్‌ఎకెహెచ్), పాఠశాల బోర్డులు, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఎ), తదితర గుర్తించిన సంస్థలు మూల్యాంకన రూపురేఖలను వాటి చుట్టూ వున్న సామర్థ్యాలు, ఆర్థిక పెట్టుబడులు,నిర్వహణ విశ్లేషణలు,ప్రామాణికమూల్యాంకనాలు, విశ్లేషణల మూల్యాంకనాలు వంటి వాటిని రూపొందించి అమలుపరుస్తాయి. 21వ శతాబ్దపు నైపుణ్యాలపై దృష్టిపెట్టిన విద్యాపరమైన సాంకేతిక పద్ధతులను ఉపయోగించి కొత్త మూల్యాంకన కోర్సులను కనుగొనేందుకు అధ్యయనాలు చేపడతాయి.

(ఐ) **అభ్యాసానికి సంబంధించిన మిశ్రమ నమూనాలు:** డిజిటల్ అభ్యాసాన్ని, విద్యను పెంపొందిస్తూనే ముఖాముఖి వ్యక్తిపర అభ్యాస ప్రాముఖ్యతను పూర్తిగా గుర్తించడం జరుగుతుంది. ఆవిధంగా విభిన్న సమర్థవంతమైన మిశ్రమ అభ్యాస నమూనాలను వివిధ సబ్జెక్టుల విషయంలో తగిన ప్రతిరూపాలను గుర్తిస్తారు.

(జె) **ప్రమాణాల నిర్ణయం:** ఆన్‌లైన్/డిజిటల్ విద్యపై పరిశోధన సాగుతున్నప్పుడు నేషనల్ ఎడ్యుకేషనల్ టెక్నాలజీ ఫోరమ్ (ఎన్‌ఇటిఎఫ్) ఇతర సముచిత సంస్థలు ఆన్‌లైన్ బోధనకు, అభ్యాసానికి గాను కంటెంట్, టెక్నాలజీ, బోధనాశాస్త్రాలలో ప్రమాణాలను నిర్ణయిస్తాయి. ఈ ప్రమాణాలకు రాష్ట్రాలు, బోర్డులు, పాఠశాలలు, పాఠశాల సముదాయాలు, ఉన్నత విద్యా సంస్థలు తదితర సంస్థలు మార్గదర్శకాలను రూపొందిస్తాయి.

## 24.5. ప్రపంచ స్థాయి డిజిటల్ మౌలిక సదుపాయాలు, విద్యాపర డిజిటల్ కంటెంట్ అండ్ కెపాసిటీకి అంకితమైన సంస్థను ఏర్పాటు చేయడం:

విద్యలో సాంకేతిక పరిజ్ఞానమనేది ఒక ప్రయాణమే తప్ప గమ్యస్థానం కాదు. విధాన లక్ష్యాలను అమలుచేసేందుకు వివిధ పర్యావరణపరమైన అంశాలను నియంత్రించేందుకు ఎంతో సామర్థ్యం అవసరం. డిజిటల్ మౌలిక సదుపాయాల రూపకల్పన, డిజిటల్ కంటెంట్(అంక్యాత్మక విషయం), సామర్థ్య నిర్మాణం (కెపాసిటీ బిల్డింగ్) పర్యవేక్షణకు అంకితమైన ఒక విభాగం మంత్రిత్వశాఖలో పాఠశాల, ఉన్నత విద్య రెండింటి ఇ-ఎడ్యుకేషన్ అవసరాలను చూసేందుకు ఏర్పాటుచేయడం జరుగుతుంది. సాంకేతిక పరిజ్ఞానం చాలా వేగవంతంగా మార్పులు చెందుతోంది; కేవలం భారతదేశ పరిమాణం, భిన్నత్వం, సమానత్వం సవాళ్లను పరిష్కరించేందుకు మాత్రమే కాకుండా అత్యంత వేగంగా మారుతున్న సాంకేతజ్ఞత(టెక్నాలజీ)ని దృష్టిలో పెట్టుకుని, పరిష్కారాలను కనుగొనే శక్తివంతమైన పర్యావరణ వ్యవస్థను ప్రోత్సహించాల్సిన అవసరముంది. ఒక్కో సంవత్సరం గడిచే కొద్దీ టెక్నాలజీలో సగం జీవితం పరిసమాప్తమవుతోంది. అందువల్ల ఈ వ్యవస్థలో పరిపాలన, విద్య, విద్యాపరమైన సాంకేతిక పరిజ్ఞానం, డిజిటల్ బోధనాశాస్త్రం, ఇ-గవర్నెన్స్ మొదలైన రంగాలలోంచి తీసుకున్న నిపుణులు వుంటారు.

# IVవ భాగం: ఆచరణ

## 25. సెంట్రల్ అడ్వైసరీ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ను బలోపేతం చేయడం

25.1. ఈ విధానం విజయవంతంగా అమలుచేయబడాలంటే జాతీయ, రాష్ట్రీయ, సంస్థాగత, వ్యక్తిగత అన్ని స్థాయిల్లో సంబంధించిన ప్రతిఒక్కరూ సంఘటితంగా కృషి చేయాలి; అందుకు ఒక దీర్ఘకాలిక ప్రణాళిక కావాలి; నైపుణ్యత అనేది నిరంతరంగా అందించబడుతూ వుండాలి. ఈ సందర్భంగా సెంట్రల్ అడ్వైజరీ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ (సిఎబిఇ)ని బలోపేతం చేయాలని, సాధికారికం చేయాలని ఈ విధానం సిఫారసు చేస్తోంది. ఆ బోర్డు విద్యాపరమైన, సంస్కృతీపరమైన అభివృద్ధికి సంబంధించిన విషయాలపై పరిశీలనలను జరిపే, విస్తృతంగా సంప్రదించబడే వేదిక (ఫోరమ్) గానే కాకుండా అంతకంటే విస్తృతమైన అంశాలపై కృషి చేస్తుంది. పునర్నిర్మించిన తరువాత ఈ బోర్డు (సిఎబిఇ) దేశంలో నిరంతర ప్రాతిపదికన- మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ (ఎంహెచ్ఆర్డి)తో, రాష్ట్రాలలోని సంబంధిత సర్వోన్నత వ్యవస్థ (అపెక్స్ బాడీ) లతో, వాటి సన్నిహిత సహకారంతో విద్యకు సంబంధించిన దృక్పథాన్ని అభివృద్ధిపరచడం, తీర్చిదిద్దడం, మదింపుచేయడం, సవరించడం వంటి పనులకు బాధ్యతవహిస్తుంది. ఈ విధానం విజయవంతమైన అమలుకు దోహదపడేలా సంస్థాగత రూపురేఖ లను సృష్టించేందుకు, నిరంతర సమీక్షకు కూడా కృషిచేస్తుంది.

25.2. విద్య మీద, అభ్యాసం మీద తిరిగి దృష్టిని కేంద్రీకరించేందుకు మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ (ఎంహెచ్ఆర్డి)ని విద్యా మంత్రిత్వ శాఖ - మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ (ఎంఒఇ)గా మార్చడం సముచితంగా వుంటుంది.

## 26. ఆర్థిక పెట్టుబడి (ఫైనాన్సింగ్) : అందుబాటులో అందరికీ నాణ్యమైన విద్య

26.1. విద్యాపరమైన పెట్టుబడిని గణనీయంగా పెంచాలని ఈ విధానం నిశ్చయించింది. ఎందుకంటే సమాజ భవిష్యత్తు కోసం మన యువజనులకు అత్యంత నాణ్యమైన విద్యను అందించడం మీద పెట్టే పెట్టుపాఠశాలని మించింది మరొకటి లేదు. దురదృష్టవశాత్తు 1968 విద్యా విధానంలో ప్రవచించిన స్థూల దేశీయోత్పత్తి (జిడిపి)లో 6% మేర విద్యపై వెచ్చించాలన్న సిఫారసును, అది 1986లో, 1992లో మళ్లీ మళ్లీ ప్రస్తావించబడ్డప్పటికీ కనీసం దాని దరిదాపుల

మేరకైనా పెట్టుపాఠశాలని పెచ్చించలేదు. భారతదేశంలో ప్రస్తుతం విద్యపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి పెచ్చిస్తున్న డబ్బు జిడిపిలో దాదాపు 4.43%. (2017-18 బడ్జెట్ ఖర్చుల విశ్లేషణ). అలాగే విద్యపై మొత్తం ప్రభుత్వం చేస్తున్న ఖర్చు దాదాపు 10%గా వుంది. (2017-18 ఆర్థిక సర్వే). అనేక అభివృద్ధిచెందిన, అభివృద్ధిచెందుతున్న దేశాలతో పోలిస్తే ఇది చాలా తక్కువ.

26.2. విద్య లక్ష్యాన్ని సమర్థవంతంగా అందుకోవాలంటే, మన దేశానికీ, ఆర్థిక వ్యవస్థకూ ఆ మేరకు విస్తృత ప్రయోజనాలు చేకూరాలంటే కేంద్ర ప్రభుత్వమూ అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలూ విద్యపై గణనీయంగా పెట్టుపాఠశాలని పెచ్చించాలని ఈ విధానం కచ్చితంగా ఆమోదిస్తుంది, సమర్థిస్తుంది. సాధ్యమైనంత త్వరగా విద్యపై పెచ్చించే ప్రభుత్వ ధనం స్థూల జాతీయోత్పత్తి (జిడిపి)లో 6% మేరకు చేరుకునేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలు కలసికట్టుగా కృషిచేయాలి. భారతదేశ భవిష్యత్తుకు, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, మేధోపర, సాంకేతిక, అభివృద్ధికి, ఎదుగుదలకు నిజంగా అవసరమైన అత్యంత నాణ్యమైన ప్రభుత్వ విద్యా వ్యవస్థ అనే లక్ష్యాన్ని సాధించేందుకు ఇది అనివార్యమని భావించబడుతోంది.

26.3. ముఖ్యంగా అందరికీ అందుబాటు, అభ్యాస వనరులు, పోషకాహార మద్దతు, విద్యార్థుల భద్రత, వారి సంక్షేమం, తగిన సంఖ్యలో ఉపాధ్యాయులు, సిబ్బంది వుండేట్టు చూడటం, ఉపాధ్యాయుల అభివృద్ధి, సామాజికంగా ఆర్థికంగా వెనుకపాఠశాలన వర్గాలకు సమానంగా అత్యంత నాణ్యమైన విద్య లభించేలా చూసేందుకు అవసరమైన అన్ని రకాల ప్రయత్నాల వంటి విద్యకు సంబంధించిన వివిధ సంక్లిష్టమైన అంశాలకు ఆర్థిక మద్దతు అందించడం జరుగుతుంది.

26.4. ప్రధానంగా మౌలిక సదుపాయాలకు, వనరులకు సంబంధించి ఒక్కసారి పెచ్చించే ఖర్చులకు తోడుగా విద్యా వ్యవస్థ నిర్వహణకు దీర్ఘకాలికంగా ఆర్థిక మద్దతు అవసరమయ్యే ముఖ్యమైన అంశాలను ఈ విధానం ఇలా గుర్తించింది: (ఎ) నాణ్యమైన ప్రారంభ బాల్య సంరక్షణ విద్య సార్వజనిక అందుబాటు (బి) పునాదిపూర్వక (ఫౌండేషనల్) అక్షరాస్యత, సంఖ్యాపరిజ్ఞాన కల్పన (సి) పాఠశాల సముదాయాలకు/క్లస్టర్లకు తగిన వనరులను సమృద్ధిగా అందించడం (డి) ఆహారం, పోషకాహారం అందించడం (అల్పాహారం, మధ్యాహ్న భోజనం) (ఇ) ఉపాధ్యాయ విద్య, ఉపాధ్యాయుల నిరంతర వృత్తిపర అభివృద్ధిపై పెచ్చించడం (ఎఫ్) సామర్థ్య పెంపుదలకు కళాశాలల, విశ్వవిద్యాలయాల పునర్వ్యవస్థీకరణ (జి) పరిశోధనల నిర్వహణ (హెచ్) సాంకేతిక పరిజ్ఞానాన్ని, ఆన్‌లైన్ విద్యను విస్తృతంగా వినియోగించడం.

26.5. భారతదేశంలో విద్యపై పెచ్చిస్తున్న కనిష్ట స్థాయి నిధులనైనా తరచుగా జిల్లా/సంస్థ స్థాయిలో సకాలంలో ఖర్చుచేయకపోవడం వల్ల ఆ నిధులకుద్దేశించిన లక్ష్యాల సాధనలో ఆటంకాలు ఎదురవుతున్నాయి. అందువల్ల అందుబాటులో వున్న బడ్జెట్‌ను తగిన విధానపరమైన మార్పులతో సమర్థవంతంగా వినియోగించుకోవాల్సిన అవసరముంది. ఆర్థిక పాలన, యాజమాన్యం, నిధుల జారీ తగిన విధంగా, సులువుగా, సమయానుసారం వుండేట్టు, అవి సజావుగా వినియోగించబడేట్టు చూడటంపై దృష్టిని సారించాల్సిన అవసరముంది. పెచ్చించని నిధులు విపరీతంగా పేరుకుపోవడానికి వీలులేకుండా పంపిణీ విధానాన్ని, పరిపాలనా ప్రక్రియలను తగిన విధంగా సవరించి క్రమబద్ధీకరించాలి. ప్రభుత్వ వనరులను సమర్థవంతంగా వినియోగించుకున్నందుకు, నిధులు నిలిచిపోవడాన్ని నివారించేందుకు అమలు సంస్థలకు జనరల్ ఫైనాన్షియల్ రూల్ (జిఎఫ్ఆర్), పబ్లిక్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (పిఎఫ్ఎంఎస్) నిబంధనలు, సకాల (జస్ట్ ఇన్ టైమ్) విడుదలలు అనుసరించడం జరుగుతుంది. రాష్ట్రాలు/ఉన్నత విద్యా సంస్థలకోసం పనితీరుపై ఆధారపడిన నిధుల యంత్రాంగం రూపొందించబడుతుంది. అదేవిధంగా సామాజికంగా ఆర్థికంగా వెనుకపాఠశాలన వర్గాల (ఎస్ఇడిజి) ఉద్దేశించిన నిధుల విడుదల, వాడకం సజావుగా జరిగేందుకు కూడా ఒక సమర్థవంతమైన యంత్రాంగం రూపొందించబడుతుంది. ఈ నూతన ప్రతిపాదిత

క్రమబద్ధీకరణ వ్యవస్థలో ఆయా పాత్రల స్పష్టమైన విభజన, పారదర్శక స్వయం వెల్లడి, సాధికారత, సంస్థలకు స్వయం ప్రతిపత్తి, నాయకత్వ స్థానాల్లో అత్యున్నత అర్హతలున్న నిపుణుల నియామకం వంటివి నిధుల విడుదల సజావుగా, సత్వరంగా, పారదర్శకంగా జరిగేందుకు పొందుపరచబడ్డాయి.

26.6 . విద్యారంగంలో ప్రైవేటు దాతృత్వ కార్యకలాపాలకు మద్దతునివ్వాలని, ప్రోత్సహించాలని, పునరుద్ధరించాలని కూడా ఈ విద్యా విధానం పిలుపునిస్తోంది. ముఖ్యంగా ప్రభుత్వ విద్యా సంస్థలు తమకు ప్రభుత్వ బడ్జెట్ పరంగా, ఇతరత్రా అందుతున్న మద్దతుకు అతీతంగా విద్యాపరమైన అనుభవాలను పెంపొందించుకునేందుకు ప్రైవేటు దాతృత్వ నిధులను సమీకరించుకునేందుకు చర్యలు తీసుకోవచ్చు.

26.7 విద్య వాణిజ్యీకరణ అనే సమస్యని ఈ విద్యా విధానంలో వివిధ సంబంధిత విభాగాల్లో చర్చించడం జరిగింది. అందులో 'తేలికైనది కానీ బిగుతైనది' (లైట్ బట్ టైట్) అనే క్రమబద్ధీకరణ పద్ధతిలో అన్ని ఆర్థిక అంశాలను, పద్ధతులను, సంస్థ అందించే కోర్సులను, కార్యక్రమాలను, విద్యా ఫలితాలను బహిరంగంగా స్వయంగా వెల్లడించాలనే విధానాన్ని చట్టబద్ధం చేయడం, ప్రభుత్వ విద్యలో గణనీయమైన పెట్టుబడులు, అన్ని విద్యా సంస్థలకు మంచి పాలనా యంత్రాంగాలు మొదలైనవన్నీ వున్నాయి. అదేవిధంగా పేదలకు, బలహీనవర్గాలపై ప్రభావం పడకుండా అధిక ఖర్చుల వసూలు అవకాశాలను కూడా పరిశీలించడం జరుగుతుంది.

## 27. అమలు

27.1. ఏ విధానపు ప్రభావశీలత అయినా దాని అమలుతీరుపై ఆధారపడివుంటుంది. అలాంటి అమలుకు అనేక రకాల చర్యలు అవసరమవుతాయి, వాటిని వివిధ విభాగాలు సమన్వయంతో, క్రమబద్ధంగా నిర్వహించాలి. అందువల్ల ఈ విధానాన్ని అమలుచేసే బాధ్యతను మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ (ఎంహెచ్ఆర్డి), సెంట్రల్ అడ్వైజరీ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ (సిఎబిఇ), కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, రాష్ట్ర విద్యా శాఖలు, బోర్డులు, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టిఎ), పాఠశాల/ఉన్నత విద్యా నియంత్రణా సంస్థలు, ఎన్సిఇఆర్టి, ఎస్సిఇఆర్టి, పాఠశాలలు, ఉన్నత విద్యా సంస్థలు తీసుకుంటాయి. అవి ఈ విధానాన్ని దాని స్ఫూర్తికి, ఉద్దేశానికి అనుగుణంగా సమగ్రమైన ప్రణాళికతో, విద్యతో సంబంధమున్న విభాగాల సమన్వయంతో అమలు పరుస్తాయి.

27.2. ఈ అమలును దిగువ సూత్రాలు మార్గనిర్దేశనం చేస్తాయి. మొదటిది, ఈ విధానపు స్ఫూర్తిని, ఉద్దేశాన్ని అమలుపరచడం అనేది చాలా కీలకమైన అంశం. రెండవది, ఈ విధానాన్ని దశలవారీ పద్ధతిలో అమలుచేయడం ముఖ్యం, ఎందుకంటే ప్రతి విధానాంశంలో పలు చర్యలున్నాయి. ఒక చర్యను విజయవంతంగా అమలుచేసిన తరువాతే ఆ రెండో చర్య అమలుకు వీలవుతుంది. మూడవది, ప్రాధాన్యతల ప్రకారం ఈ విధానంలోని అంశాలను కచ్చితమైన వరుసలో అమలుచేయడం ముఖ్యం, అత్యంత ముఖ్యమైన అత్యవసరమైన వాటిపై ముందుగా చర్యలు తీసుకోవాలి తద్వారా ఒక బలమైన పునాదిని కల్పించేందుకు వీలవుతుంది. నాలుగవది, అమలులో సమగ్రత అత్యంత కీలకమైన అంశం, ఎందుకంటే ఈ విధానం పరస్పర అనుసంధానాలు కలిగి సమగ్రంగా వుంటుంది, విడివిడిగా కాకుండా పూర్తి స్థాయి అమలు ద్వారా మాత్రమే ఆశించిన లక్ష్యాలను సాధించేందుకు వీలవుతుంది. ఐదవది, విద్య వర్తమాన విషయం కాబట్టి చాలా జాగ్రత్తగా ఒక ప్రణాళిక ప్రకారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడి పర్యవేక్షణలో పరస్పర అవగాహనతో అమలుచేయాలి. ఆరవది, అవసరమైన మానవ, మౌలిక సదుపాయాలు, ఆర్థికపర వనరులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల స్థాయిలో సకాలంలో లభించేలా చేయడం అనేది ఈ విధాన సంతృప్తికర అమలుకు కీలకం. చివరగా, అనేక, సమాంతర అమలు చర్యల మధ్య అనుసంధానాలను జాగ్రత్తగా విశ్లేషించడం, సమీక్షించడం అన్ని చర్యలు సమర్థవంతంగా సాగేందుకు చాలా అవసరం. కొన్ని నిర్దిష్టమైన చర్యల్లో ప్రారంభ

పెట్టుపాఠశాల (ప్రారంభ బాల్య సంరక్షణ విద్య మౌలిక సదుపాయాల కల్పనకు) కూడా కలసి వుంటుంది. అన్ని తదనంతర కార్యక్రమాలు సజావుగా సాగేందుకు ఇది బలమైన పునాదిని నిర్మిస్తుంది.

27.3. విషయం (సబ్జెక్టు) వారిగా నిపుణులతో కూడిన అమలు కమిటీలను, ఇతర సంబంధిత మంత్రులతో సంప్రదింపులు జరిపి, వారి సహకారంతో ఏర్పాటు చేయడం జరుగుతుంది. తద్వారా ఈ విధానపు లక్ష్యాలను స్పష్టమైన దశలవారీ పద్ధతిలో సాధించేందుకు పై సూత్రాల ప్రకారం ఈ విధానంలోని ప్రతి విషయంపై సవివరమైన అభివృద్ధి ప్రణాళికలను అభివృద్ధిపరచడం జరుగుతుంది. ప్రతి చర్యకు నిర్ణయించిన టార్గెట్ల ప్రకారం ఈ విధానం అమలు ప్రగతిపై వార్షిక ఉమ్మడి సమీక్షలు నిర్వహించబడతాయి. వాటిని మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ (ఎంహెచ్ఆర్డి), రాష్ట్రాలు ఏర్పాటు చేసిన సాధికార బృందాలు నిర్వహిస్తాయి, ఆ సమీక్షలను సెంట్రల్ అడ్వైజరీ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ (సిఎబిఇ)తో పంచుకుంటారు. 2030-40 దశాబ్దిలో ఈ మొత్తం విధానం ఒక క్రియాశీలమైన పద్ధతిలో వుంటుంది. ఆ తదనంతరం మరో సమగ్రమైన సమీక్షను చేపట్టడం జరుగుతుంది.

# ఉపయోగించిన సంక్షిప్తాక్షరాల జాబితా

ఎబిసి : విద్యా బాంక్ ఆఫ్ క్రెడిట్

ఎఐ : ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ /కృత్రిమ మేధస్సు

ఎసి : అటానమస్ డిగ్రీ గ్రాంటింగ్ కాలేజ్ /స్వయంప్రతిపత్తిగల డిగ్రీ ప్రదానంచేసే కళాశాల

ఎఇసి : అడల్ట్ ఎడ్యుకేషన్ సెంటర్ /వయోజన విద్యా కేంద్రం

ఎపిఐ : అప్లికేషన్ ప్రోగ్రామింగ్ ఇంటర్‌ఫేస్

ఎవైయుఎస్‌హెచ్ : ఆయుర్వేద, యోగ, అండ్ నాచురోపతి, యునాని, సిద్ధ అండ్ హోమియోపతి (ఆయుష్)

బి.ఇడి : బాచ్‌లర్ ఆఫ్ ఎడ్యుకేషన్

బిఇఒ : బ్లాక్ ఎడ్యుకేషన్ ఆఫీసర్

బిఐటిఇ : బ్లాక్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టీచరణ ఎడ్యుకేషన్

బిఒఎ : బోర్డ్ ఆఫ్ అసెస్‌మెంట్

బిఒజి : బోర్డ్ ఆఫ్ గవర్నర్స్

బిఆర్‌సి : బ్లాక్ రిసోర్స్ సెంటర్

బి.వొక్ : బాచ్‌లర్ ఆఫ్ వొకేషనల్ ఎడ్యుకేషన్

సిఎబిఇ : సెంట్రల్ అడ్వైజరీ బోర్డ్ ఆప్ ఎడ్యుకేషన్

సిబిసిఎస్ : ఛాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టమ్

సిబిఎస్‌ఇ : సెంట్రల్ బోర్ట్ ఆప్ మాధ్యమిక ఎడ్యుకేషన్

సిఐఇటి : సెంట్రల్ ఇన్స్‌టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషనల్ టెక్నాలజీ

సిఎంపి : కెరీర్ మేనేజ్‌మెంట్ అండ్ ప్రొగ్రెషన్

సిఒఎ : కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్

సిపిడి : కంటిన్యుయస్ ప్రొఫెషనల్ డెవలప్ మెంట్

సిఆర్‌సి : క్లస్టర్ రిసోర్స్ సెంటర్

సిడబ్లుఎస్‌ఎన్ : చిల్డ్రన్ విత్ స్పెషల్ నీడ్స్

డిఎఇ : డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఆటమిక్ ఎనర్జీ

డిబిటి : డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ

డిఇఒ : డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ /జిల్లా విద్యాధికారి

డిఐఇటి : డిస్ట్రిక్ట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ ట్రెనింగ్

డిఐకెఎస్‌హెచ్ఎ : డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫర్ నాలెడ్జ్ షేరింగ్ /దిక్ష

డిఎస్‌ఇ : డైరెక్టొరేట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్

డిఎస్‌టి : డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ

ఇసిసిఇ : ఎర్లీ చైల్డ్‌హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ /ప్రారంభ బాల్య సంరక్షణ, విద్య

ఇఇసి : ఎమినెంట్ ఎక్స్‌పర్ట్ కమిటీ

జిసిఇడి : గ్లోబల్ సిటిజన్‌షిప్ ఎడ్యుకేషన్

జిడిపి : గ్రాస్ డొమెస్టిక్ ప్రొడక్ట్ /స్థూల దేశీయోత్పత్తి

జిఇసి : జనరల్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ /సాధారణ విద్యా మండలి

జిఇఆర్ : గ్రాస్ ఎన్‌రోల్ మెంట్ రేషియో /మొత్తం పాఠశాలలో చేరిన పిల్లల నిష్పత్తి

జిఇఆర్ : జనరల్ ఫైనాన్షియల్ రూల్ /సాధారణ ఆర్థిక నియమం

హెచ్ఇసిఐ : హయ్యర్ ఎడ్యుకేషన్ కమిషన్ ఆఫ్ ఇండియా /భారత ఉన్నత విద్యా కమిషన్

హెచ్ఇజిసి : హయ్యర్ ఎడ్యుకేషన్ గ్రాంట్స్ కౌన్సిల్/ఉన్నత విద్యా నిధుల మంజూరు మండలి

హెచ్ఇఐ : హయ్యర్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్ /ఉన్నత విద్యా సంస్థలు

ఐసిఎఆర్ : ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ /భారత వ్యవసాయ పరిశోధనా మండలి

ఐసిహెచ్ఆర్ : ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ హిస్టారికల్ రీసెర్చ్ /భారత చరిత్ర పరిశోధనా మండలి

ఐసిఎంఆర్ : ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ /భారత వైద్య పరిశోధనా మండలి

ఐసిటి : ఇన్‌ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ

ఐడిపి : ఇన్‌స్టిట్యూషనల్ డెవలప్‌మెంట్ ప్లాన్ /సంస్థాగత అభివృద్ధి ప్రణాళిక

ఐజిఎన్ఒయు : ఇందిరా గాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ /ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం

ఐఐఎం : ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్

ఐఐటి : ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ

ఐఐటిఐ : ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ట్రాన్స్‌లేషన్ అండ్ ఇంటర్‌ప్రెటేషన్

ఐఎస్ఎల్ : ఇండియన్ సైన్ లాంగ్వేజ్

ఐటిఐ : ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్

ఎంఇడి : మాస్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్

ఎంబిబిఎస్ : బాచ్‌లర్ ఆఫ్ మెడిసిన్ అండ్ బాచ్‌లర్ ఆఫ్ సర్జరీ

ఎంఇఆర్‌యు : మల్టీడిసిప్లినరీ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ యూనివర్సిటీస్

ఎంహెచ్ఎఫ్‌డబ్ల్యు : మినిస్ట్రీ ఆఫ్ హెల్త్ అండ్ ఫామిలీ వెల్ఫేర్

ఎంహెచ్ఆర్‌డి : మినిస్ట్రీ ఆఫ్ హ్యూమన్ రిసోర్స్ డెవలప్‌మెంట్ /మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ

ఎంఒఇ : మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్

ఎంఒఒసి : మాసివ్ ఓపెన్ ఆన్‌లైన్ కోర్స్

ఎంఒయు : మెమొరాండమ్ ఆఫ్ అండర్‌స్టాండింగ్ /అవగాహనా ఒప్పంద పత్రం

ఎంఫిల్ : మాస్టర్ ఆఫ్ ఫిలాసఫీ

ఎండబ్లుసిడి : మినిస్ట్రీ ఆఫ్ వుమెన్ అండ్ చైల్డ్ డెవలప్‌మెంట్

ఎన్ఎసి : నేషనల్ అక్రెడిటేషనల్ కౌన్సిల్

ఎన్ఎఎస్ : నేషనల్ అచివ్‌మెంట్ సర్వే

ఎన్‌సిసి : నేషనల్ కాడెట్ కార్ప్స్

ఎన్‌సిఇఆర్‌టి : నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ ట్రైనింగ్

ఎన్‌సిఎఫ్ : నేషనల్ కరిక్యులమ్ ఫ్రేమ్‌వర్క్ /జాతీయ పాఠ్య ప్రణాళిక

ఎన్‌సిఎఫ్ఎస్ఇ : నేషనల్ కరిక్యులమ్ ఫ్రేమ్‌వర్క్ ఫర్ స్కూల్ ఎడ్యుకేషన్/జాతీయ పాఠశాల విద్యపాఠ్య ప్రణాళిక

ఎన్‌సిఎఫ్ఎటిఇ : నేషనల్ కరిక్యులమ్ ఫ్రేమ్‌వర్క్ ఫర్ టీచరణ ఎడ్యుకేషన్/జాతీయ ఉపాధ్యాయ విద్యపాఠ్య ప్రణాళిక రూపురేఖ

ఎన్‌సిఐవిఇ : నేషనల్ కమిటీ ఫర్ ఇంటిగ్రేషన్ ఆఫ్ వొకేషనల్ ఎడ్యుకేషన్

ఎన్‌సిపిఎఫ్ఇసిసిఇ : నేషనల్ కరిక్యులమ్ అండ్ పెడగోగికల్ ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఎర్లీ ఛైల్డ్‌హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్

ఎన్‌సిటిఇ : నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్/ఉపాధ్యాయ విద్య జాతీయ మండలి

ఎన్‌సివిఇటి : నేషనల్ కౌన్సిల్ ఫర్ వొకేషనల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్/వృత్తి విద్య, శిక్షణ జాతీయ మండలి

ఎన్ఇటిఎఫ్ : నేషనల్ ఎడ్యుకేషనల్ టెక్నాలజీ ఫోరమ్

ఎన్‌జిఒ : నాన్-గవర్నమెంటల్ ఆర్గనైజేషన్ /స్వచ్ఛంద సంస్థ

ఎన్‌హెచ్ఇక్యుఎఫ్ : నేషనల్ హయ్యర్ ఎడ్యుకేషన్ క్వాలిఫికేషన్స్ ఫ్రేమ్ వర్క్

ఎన్‌హెచ్ఇఆర్‌సి : నేషనల్ హయ్యర్ ఎడ్యుకేషన్ రెగ్యులేటరీ కౌన్సిల్/జాతీయ ఉన్నత విద్య క్రమబద్ధీకరణ మండలి

ఎన్ఐఒఎస్ : నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూలింగ్

ఎన్ఐటి : నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ

ఎన్ఐటిఐ : నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా

ఎన్‌పిఇ : నేషనల్ పాలసీ ఆన్ ఎడ్యుకేషన్ /జాతీయ విద్యా విధానం

ఎన్‌పిఎస్‌టి : నేషనల్ ప్రొఫెషనల్ స్టాండర్డ్స్ ఫర్ టీచర్స్

ఎన్ఆర్ఎఫ్ : నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్

ఎన్ఎస్‌క్యుఎఫ్ : నేషనల్ స్కిల్స్ క్వాలిఫికేషన్స్ ఫ్రేమ్‌వర్క్

ఎన్ఎస్ఎస్ఒ : నేషనల్ శాంపిల్ సర్వే ఆఫీస్

ఎన్‌టిఎ : నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ

ఒబిసి : అదర్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ /ఇతర వెనుకపాఠశాలన కులాలు

ఒడిఎల్ : ఓపెన్ అండ్ డిస్టాన్స్ లెర్నింగ్ /సార్వత్రిక దూర విద్య

పిఎఆర్ఎకెహెచ్ : పర్ఫార్మెన్స్ అసెస్‌మెంట్, రివ్యూ అండ్ అనాలిసిస్ ఆఫ్ నాలెడ్జ్ ఫర్ హోలిస్టిక్ డెవెలప్‌మెంట్

పిసిఐ : ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా

పిఎఫ్ఎంఎస్ : పబ్లిక్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్

పిహెచ్‌డి : డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ

పిఎస్ఎస్‌బి : ప్రొఫెషనల్ స్టాండర్డ్ సెట్టింగ్ బాడీ

పిటిఆర్ : ప్యూపిల్ టీచర్ రేషియో /విద్యార్థి ఉపాధ్యాయ నిష్పత్తి

ఆర్ & ఐ : రీసెర్చ్ అండ్ ఇన్నొవేషన్

ఆర్‌సిఐ : రిహాబిలిటేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా

ఆర్‌పిడబ్ల్యుడి : రైట్స్ ఆఫ్ పర్సన్స్ విత్ డిసెబిలిటీస్ /వికలాంగ వ్యక్తుల హక్కులు

ఎస్ఎఎస్ : స్టేట్ అచివ్‌మెంట్ సర్వే

ఎస్‌సి : షెడ్యూల్డ్ కాస్ట్(స్) /షెడ్యూల్డ్ కులం (కులాలు)

ఎస్‌సిడిపి : స్కూల్ కాంప్లెక్స్/క్లస్టర్ డెవెలప్‌మెంట్ ప్లాన్స్/పాఠశాల సముదాయం/క్లస్టర్ అభివృద్ధి ప్రణాళికలు

ఎస్‌సిఇఆర్‌టి : స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్/రాష్ట్ర విద్య పరిశోధన, శిక్షణ మండలి

ఎస్‌సిఎఫ్ : స్టేట్ కరిక్యులర్ ఫ్రేమ్‌వర్క్/రాష్ట్ర పాఠ్యప్రణాళికా ఫ్రేమ్‌వర్క్

ఎస్‌సిఎంసి : స్కూల్ కాంప్లెక్స్ మేనేజ్‌మెంట్ కమిటీ/పాఠశాల సముదాయ యాజమాన్య కమిటీ

ఎస్‌డిజి : సస్టెయినబుల్ డెవలప్‌మెంట్ గోల్/నిలకడగల అభివృద్ధి లక్ష్యం

ఎస్‌డిపి : స్కూల్ డెవలప్‌మెంట్ ప్లాన్/పాఠశాల అభివృద్ధి ప్రణాళిక

ఎస్ఇడిజి : సోషియో-ఎకనమికల్లీ డిసడ్వాంటేజ్డ్ గ్రూప్/సామాజికంగా ఆర్థికంగా వెనుకపాఠశాల తరగతి

ఎస్ఇజడ్ : స్పెషల్ ఎడ్యుకేషన్ జోన్

ఎస్ఐఒఎస్ : స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూలింగ్

ఎస్ఎంసి : స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ

ఎస్‌క్యుఎఎఫ్ : స్కూల్ క్వాలిటీ అసెస్‌మెంట్ అండ్ అక్రెడిటేషన్ ఫ్రేమ్‌వర్క్

ఎస్ఎస్ఎ : సర్వ శిక్షా అభియాన్

ఎస్ఎస్ఎస్ : సింపుల్ స్టాండర్డ్ సాంస్క్రిట్/సాధారణ ప్రామాణిక సంస్కృతం

ఎస్ఎస్ఎస్ఎ : స్టేట్ స్కూల్ స్టాండర్డ్స్ అథారిటీ

ఎస్‌టి : షెడ్యూల్డ్ ట్రైబ్(స్)/షెడ్యూల్డ్ తెగలు

ఎస్‌టిఇఎం : సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్ అండ్ మాథమాటిక్స్

ఎస్‌టిఎస్ : సాంస్క్రిట్ థ్రూ సాంస్క్రిట్/సంస్కృతం ద్వారా సంస్కృతం

ఎస్‌డబ్ల్యుఎవైఎఎం : స్టడీ వెబ్స్ ఆఫ్ ఆక్టివ్ లెర్నింగ్ ఫర్ యంగ్ ఆస్పైరింగ్ మైండ్స్

టిఇఐ : టీచర్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్ /ఉపాధ్యాయ విద్యా సంస్థ

టిఇటి : టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్)/ఉపాధ్యాయ అర్హతా పరీక్ష

యు-డిఐఎస్ఇ : యునిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేషన్

యుజిసి : యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్

యుఎన్ఇఎస్‌సిఒ : యునైటెడ్ నేషన్స్ ఎడ్యుకేషనల్, సైంటిఫిక్ అండ్ కల్చరల్ ఆర్గనైజేషన్ (యునెస్కో)

యుటి : యూనియన్ టెరిటరీ /కేంద్రపాలిత ప్రాంతం

విసిఐ : వెటెరినరీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా

*****